# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, ఫిబ్రవరి 26, 2003

11వ శా. స. X స. వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 7

**WEDNESDAY, THE 26th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- II No. - 2**

7 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## బుధవారము, ఫిబ్రవరి 26, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సభా సమక్షంలో పెట్టిన పత్రము

7. స్పెషల్ మెన్షన్

8. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

చార్మినార్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పునరుద్ధరణ గురించి

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

బి.పి.ఎల్., జి.వి.కె. ఎక్స్‌పాన్షన్, కోనసీమ, ఓక్వెల్, గౌతమి, వేమగిరి విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టులకు సంబంధించిన విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాల గురించి

-----------

## సభా కార్యక్రమము

( సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు, సి.పి.ఐ(ఎం) పార్టీకి చెందిన సభ్యులు వారి స్థానాలలో నిలబడి 'వార్త' దిన పత్రికలో ''నకిలీ వేబిల్ స్కాం'' గురించి వచ్చిన వార్తను ప్రదర్శించసాగారు.)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకశిర): మేడమ్, రు. 4 వేల కోట్ల కుంభకోణం. రౌడీ మామూళ్లు. వారి రాజ్యాలు ఏర్పాటు చేసుకుని, కరప్ట్ ఆఫీసర్స్‌ను అడ్డం పెట్టుకుని, సంపాదించుకుంటున్నారు. ఖజానాకు రావలసిన సొమ్ము పోతోంది.

శ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం): పులివెందుల సంగతేమిట్టి

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః చేతనయితే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

MADAM SPEAKER: I have received two notices of Adjournment Motion.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding use of fake way bills in various check posts in the State by the officials of the Commercial Tax Department, thereby causing huge loss to the tune of Rs.4,000 crores per year to the exchequer, and also to place on the Table of the House telephone diary pertaining to Mr.Sukhram Sankla and

2. Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding use of fake way bills in various check posts in the State by the officials of the Commercial Tax Department, thereby causing huge loss to the tune of Rs.4,000 crores per year to the Exchequer have been disallowed.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వారి స్థానాలలో నిలబడి ప్రకటన ఇవ్వాలని అనసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః ఇంత పెద్దయెత్తున స్కాం జరిగితే, ప్రభుత్వం నుండి స్పందన లేదు.

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట)ః రు. 300 కోట్లు కరెంటుకు ఇవ్వమంటే ఇవ్వరు.

మేడమ్ స్పీకర్ః షార్ట్ నోటీస్ క్వశ్చన్ మీద మాట్లాడారు. డిస్కషన్ కావాలంటే మరొక ఫార్మ్‌లో రండి ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. వారు సిబిఐ డైరెక్టర్‌గా పని చేసి వచ్చారు. వారు కంట్రోల్ చెయ్యకపోతే ఎట్లా? వారు కంట్రోల్ చేస్తారనుకున్నాము. సిబిఐ డైరెక్టర్ మంత్రి అయితే ఖజానాను కాపాడగలుగుతారనుకున్నాము. రు. 4 వేల కోట్ల కుంభకోణమయితే వారికి చీమ కుట్టినట్లు కూడా లేకపోతే ఎట్లా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః మా ప్రభుత్వానికి ఇది మామూలే అని వారనుకుంటే మేము చెప్పేది ఏమీ లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారు పాజిటివ్‌గా రియాక్ట్ అవుతారని అనుకున్నాము. రోజూ పత్రికలలో వస్తోంది. ఈ రోజే కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇంత డబ్బు దుర్వినియోగం అవుతోంది. ఎట్లా? రు. 4 వేల కోట్లంటే నాలుగు నాగార్జున సాగర్ ప్రాజెక్టులు కట్టవచ్చును. స్పందన లేకపోతే ఎట్లా?

శ్రీమతి కొండా సురేఖః మంత్రిగారు సీరియెస్‌గా లేరు. నవ్వుతున్నారు. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయః ఇంతకంటే దారుణం మరొకటి ఏముంటుంది?

శ్రీమతి కొండా సురేఖః ఇటువంటి మొత్తాలను కరెంటుకు డైవర్ట్ చెయ్యమనండి.

శ్రీ వై. రామకృష్ణుడుః ప్రతి రోజూ ఈ రకంగా చెయ్యడం మంచిది కాదు. ...

( కాంగ్రెస్ మరియు సి.పి.ఐ(ఎం) సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః రు. 4 వేల కోట్లంటే మామూలు మాట కాదు.

శ్రీ వై. రామకృష్ణుడుః నిన్ననే కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారు క్వశ్చన్ వస్తే, దాని మీద ఆన్సర్ చేశారు. ఆ లిస్ట్ సప్లయ్ చేసింది వారే. కొత్తదనం లేదు. ఉందనుకుంటే వేరే ఫార్మ్‌లో వస్తే డిస్కస్ చేద్దాము.

SRI K.VIJAYA RAMA RAO: There is nothing new about it.

MADAM SPEAKER: Narasimhaiah Garu, please listen. What is this running commentary? Yesterday, Minister has sent the list to Dr.Mysura Reddy Garu.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః లిస్ట్ గురించి కాదు. ఆర్థిక శాఖా మంత్రిగారు పేదరికంలో ఉన్నారు. 2 వేల కోట్ల దివాలా. జాలి వేస్తోంది. రు. 4 వేల కోట్లు వస్తుంది.

SRI K.R.SURESH REDDY(Balakonda): We can have another round of Janma Bhoomi with that amount.

MADAM SPEAKER:Minister for Commerical Tax, do you want to say anything in this regard?

శ్రీ కె. విజయరామారావుః నిన్న మైసూరా రెడ్డిగారు ప్రశ్న వేసినప్పుడు ఆ కేసు డిటెక్ట్ అయిన దానికి సంబంధించిన సమాచారం నిన్ననే సభ ముందు చెప్పాను. అన్ని వివరాలు ఇచ్చాను. దర్యాప్తు జరుగుణొంది. విజిలెన్స్ వారు చేస్తున్నారు. దాని మీద ఉన్న సమాచారాన్ని బట్టి కమర్షియల్ ట్యాక్స్ కూడా దర్యాప్తు చేస్తోంది. అది పూర్తి కాగానే నేను మళ్లీ తెలియచేస్తాను అని నిన్ననే చెప్పాను. ఇది కొత్తగా చెప్పేది కాదు. మైసూరా రెడ్డిగారు డైరీ ఉందన్నారు. నేను వెంటనే చెప్పాను. నా వద్ద ఇక్కడ లేదన్నాను. ఈ రోజు మీకు ఇస్తానని అన్నాను. అది డైరీ కాదు. నిన్ననే లెటర్ వ్రాశాను. అది ఫోన్ నెంబర్లు ఉండే పుస్తకం. అంతే తప్ప దానిలో ఏ వివరాలు లేవు. కొన్ని విషయాలు చెప్పారు. దర్యాప్తు జరుగుతోంది. ఫోన్ నెంబర్లు లోకల్ ఏరియావి. స్కాంతో సంబంధం ఉందా అనేది వర్క్ చేస్తాము అని చెప్పాను. రు. 4 వేల కోట్లకు గండి అన్నారు. దానికి ఏ బేసిస్ మీద వచ్చారో తెలియదు. నిన్ననే పూర్తి వివరాలు ఇచ్చాను. కావలసినంత ఇచ్చాను. దర్యాప్తు చేసిన తరువాత చెబుతానని చెప్పాను. ఇందులో కొత్తదనం ఏమీ లేదు.

ఉ.8.40

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారూ, మంత్రిగారు మళ్లీ ఈ హౌజ్‌లో చెపుతాను అని అంటున్నారు.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఇవ్వాళ పేపర్లో చాల ప్రముఖంగా వచ్చింది. నాలుగు వేల కోట్ల రూపాయాలు కాకపోతే, ఇంకొంచెం తక్కువ కావచ్చు. We do not deny that. కాని ఇది ప్రజా ధనం అమ్మా. ప్రతి రూపాయి కూడ చాల ముఖ్యమైనది. వైట్ కాలర్ అఫెన్సెస్ విపరీతంగా జరిగిపోతున్నాయి. దొంగనోట్లు అయితేనేమి, చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్ కుంభకోణాలయితేనేమి ప్రతి రోజూ ఏదో ఒక స్కామ్ ఈ రాష్ట్రంలో జరుగుతూనే ఉన్నది. ఇటువంటివి మళ్లీ

మళ్లీ జరగకుండా ఉండటం కోసం మీరు ఫ్లోర్ లీడర్స్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని ఏదైన ఒక మీటింగ్ బిఫోర్ ది ఎండ్ ఆఫ్ ది సెషన్ ఏర్పాటు చేయగల్గుతారా?

శ్రీ కె . విజయరామారావు : బడ్జెట్ డిసకషన్ రాబోతున్నది, అంతేకాకుండా నిన్ననే ఈ ప్రశ్నపై చాల క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇంతవరకు తీసుకున్న చర్యలు, ఇక ముందు తీసుకోబోయే చర్యల గురించి కూడ చెప్పాను. దీని గురించి చర్చించడానికి నాకేమి అభ్యంతరం ? నేను ఒక్కటే చెపుతున్నాను, నిన్న చెప్పిన దాని గురించి ఒక సెక్షన్ ఆఫ్ ప్రెస్‌లో కొంత మంది పేర్లు వ్రాశారు. అయితే ఎవరు అనేది స్పష్టంగా తెలియకుండా ఒకరి మీద అభాండాలు వేయడం కరెక్టు కాదు. అందులో మన పేర్లు కూడ ఉండవచ్చు. ఉదాహరణకు అసెంబ్లీ ఫోన్ బుక్ తీస్తే అందులో మన పేర్లు ఉంటాయి. Does it mean that all of us are connected with theft or anything? కాబట్టి అందులో కొంత నిజం ఉండవచ్చు, కొంత లేకపోవచ్చు. అది దర్యాప్తులో తేలుతుంది. కాబట్టి తరువాత చెపుతాను అని నిన్ననే చెప్పాను.

(అంతరాయం )

SRI N.RAGHUVEERA REDDY: What is wrong in convening Floor Leaders' Meeting? I do not understand. మంత్రిగారు టైమ్ అండ్ అగేన్ నిన్నటి సమాధానమే చెపుతున్నారు. నిన్నటి దాని గురించి కాదు, ఈ రోజు ఇంత స్పెసిఫిక్‌గా పేపర్లో వచ్చింది. మీ చెక్‌పోస్టుల్లో కైంకర్యం జరుగుతున్న మాట వాస్తవం . మీరు కూడ ఒప్పుకోవలసిందే. కాబట్టి మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టండి. ....

MADAM SPEAKER: No, I will not allow.

(శ్రీ నోముల నరసింహయ్య నుండి అంతరాయం )

180, 90 మంది ఉన్న వారి కంటే ఇద్దరు ఉన్న మీకే ఎక్కువ ఛాన్స్ ఇవ్వడం జరుగుతున్నది. చాల ఎక్కువ ఇస్తున్నాను. You come in another form. 304 లో వస్తే అడ్మిట్ చేస్తాను, if you want to discuss it thoroughly.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టడానికి ఇబ్బంది ఏమిటి అధ్యక్షా?

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు........

శ్రీ నోముల నరసింహయ్య : మేడమ్, చాల అన్యాయంగా డే రాబరీ జరుగుతున్నది. తమరు వేసిన పి.ఎ.సి. కమిటీలోనే దీనికి సంబంధించి డిస్కషన్ జరిగింది. మినిస్టర్‌గారికే డబ్బులు లేకుండా పోతున్నది ఇటువంటి స్కామ్స్ వల్ల . అదే మా బాధ అంతా.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నిజామాబాద్‌లోని డైట్ కళాశాల

ప్రశ్న నెం.71 (5905-కె)

సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ(చార్మినార్), సయ్యాద్ సజ్జాద్(కార్వాన్) – గౌ. పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)రంగారెడ్డి జిల్లా వికారాబాద్ లోని ఉర్దూ మీడియం డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా ఉన్న విషయం వాస్తవమేనా?(ఆ) కళాశాలను నిర్వహించలేకపోతున్న ఒకే ఒక లెక్చరం మినహా గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు బోధించడానికి సబ్జెక్టు వారీగా లెక్చరర్‌లు ఎవరూ లేని విషయం కూడ వాస్తవమేనా?
(ఆ) కళాశాలను నిర్వహించలేకపోతున్న ఒకే ఒక లెక్చరం మినహా గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు బోధించడానికి సబ్జెక్టు వారీగా లెక్చరర్‌లు ఎవరూ లేని విషయం కూడ వాస్తవమేనా?
(ఇ) అయితే, ఈ విషయంలోప్రభుత్వం తసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎం . వేంకటేశ్వరరావు ) :**

(అ) వికారాబాదులోని జిల్లా విద్యా, శిక్షణ సంస్థకు చెందిన ఉర్దూ సమాంతర సెక్షన్‌లో 40 మంది విద్యార్థులను చేర్చుకొనే సామర్థ్యం వుంది. 2001-03 లో 39 మంది అభ్యర్థులు చేరారు. 2002-04 సంవత్సరానికి 39 కొత్త అడ్మిషన్లు జరిగాయి.
(ఆ) ప్రారంభించినప్పటి నుండి, ఎలాంటి ఉర్దూ లెక్చరరు పదవులు మంజూరు కాలేదు. ఇటీవలే ప్రభుత్వం 3-8-2002 తేది, విద్యాశాఖ ఎంఎస్ నంబరు 67 జి.ఓ. ద్వారా వికారాబాదులోని జిల్లా విద్యా, శిక్షణా సంస్థకు 5 ఉర్దూ లెక్చరర్ పదవులను మంజూరు చేసింది.
(ఇ) నాగార్జునసాగర్ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలోని లెక్చరర్ శ్రీ సలీం ఇక్బాల్, తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి ఉమ్మాతుల్ కుల్సుం గారలు వికారాబాదులోని జిల్లా విద్యా శిక్షణా సంస్థలో (ఉర్దూ విభాగం ) డెప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Minister in answer to (b) has stated that from the inception, no urdu lecturer post was sanctioned. It is a well known fact that if a DIET college is opened, the posts of lecturers should be sanctioned. But from the inception, no lecturer post was sanctioned. Then why should the DIET college be opened first of all? As against the total strength is 40, the strength of the students is 39. Five Urdu lecturer posts are sanctioned as per G.O.Ms.No.67. But only two lecturers are working. We would like to know as to when these vacancies will be filled up. Madam Speaker, in every DSC, many Urdu teacher posts, especially SGT posts are lying vacant. Every year, we have to wait for DSC notification. Madam Speaker, 60-40 ratio should be followed. We would like to know about the vacancy position in the remaining 7 DIETs and also as to when the said posts would be filled up. How long will the Government take to fill up the said vacancies. As the Government is not filling the said vacancies, students are suffering, and at the end of the day, Urdu language is suffering.

శ్రీ ఎం .వేంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా, మొత్తం డైట్ కళాశాలలకు 47 పోస్టులు మంజూరు అయ్యాయి. అందులో 12 మంది ఇప్పటికే పనిచేస్తున్నారు. 15 పోస్టులకు సంబంధించి డెప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. ఇంకా 20 ఖాళీలు అక్కడ ఉన్నాయి. సర్వీసులో ఉన్నటువంటి స్కూల్ అసిస్టెంట్స్ గాని, ఎస్.జి.టి. గాని ఎవరైతే క్వాలిఫైడ్ ఉన్నారో, వారిని అప్పుడప్పుడు సర్వీసులో తీసుకోవడం జరిగింది. ఈ మధ్యనే ఆ విధంగా ఇద్దరిని పోస్ట్ చేయడమయింది. హైదర్ ఖాసిం, షేక్ మౌలానాలను ఇదే కాలేజీలో పోస్ట్ చేయడం అయింది. ఎవరైతే ఎలిజిబుల్ ఉన్నారో వారితో ఈ 20 పోస్టులను

భర్తీ చేయవలసిందిగా ఆదేశాలివ్వడం జరిగింది. తొందరలోనే నోటిఫికేషన్ జారీచేయడమవుతుంది. ఒకవేళ సర్వీసులో ఉన్న వాళ్లల్లో క్వాలిఫైడ్ వాళ్లు లేకపోతే, కంట్రాక్టు బేసిస్ మీద అయినా భర్తీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో అయితే డైట్ కాలేజ్ లెక్చరర్ల పోస్టులను కాలేజీ సర్వీసు కమీషన్ ద్వారా భర్తీ చేయడం జరిగేది. అయితే ఇప్పుడు అది లేనందను పబ్లిక్‌సర్వీస్ కమీషన్ ద్వారా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . రెండింటికి నోటిఫై చేశాం, మిగతా వాటిని కూడ నోటిఫై చేసి, భర్తీ చేసేందుకు స్పీడ్‌గా ప్రాసెస్ చేయడం జరుగుతున్నది.

SRI ASADUDDIN OWAISI: Will the Minister be kind enough to fix time frame, say one or two months and fill the existing Urdu lecturer posts in the remaining DIETs as well.

శ్రీ పి. రఘునాథరెడ్డి (నల్లమడ): మేడమ్ స్పీకర్, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని డైట్ కళాశాలు ఉన్నాయి, ఎంత మంది ప్రతి సంవత్సరం డైట్ విద్యార్థులు బయటకు వస్తున్నారు? ఎస్.సి., ఎస్.టి. క్యాటగిరిల్లో డైట్ క్యాండిడేట్స్ లేనందున, అన్-ట్రైయిన్డ్ వాళ్లను తీసుకొంటున్నారు. కాబట్టి ఈ డైట్ కళాశాలలను ప్రోత్సహించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? రెండవది, ఉర్దూ మీడియం స్కూల్స్ ఎక్కువగా ప్రాథమిక స్థాయిలోనే ఉన్నాయి. ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో లేవు. దాని వల్ల ఎవరైతే ప్రాథమిక స్థాయిలో ఉర్దూ మీడియంలో చదివారో, వారు పై స్థాయిలో ఉర్దూ మీడియం లేక అర్ధాంతరంగా చదువును నిలిపివేయవలసి వస్తున్నది. కాబట్టి దయచేసి మంత్రిగారు దీని గురించి ఆలోచించాలి. తెలుగు మీడియంలోనే ఉర్దూ భాషను అడిషనల్ ల్యాంగ్వేజ్ గా పెట్టే ఆలోచన ఏమైన ఉందా?

శ్రీ ఎం . వేంకటేశ్వరరావు : అధ్యక్షా, ఓవైసీగారు అడిగినట్లుగా, ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. ఈ అకడమిక్ ఇయర్‌లోనే ఎంత మంది అవేలబుల్‌గా ఉంటే అంత మందిని తీసుకొని, మిగిలిన వాళ్లను కూడ అవసరమయితే కంట్రాక్టు పద్ధతిలో ఈ అకడమిక్ ఇయర్‌లోనే పోస్ట్ చేయడం జరుగుతుంది. రఘునాథరెడ్డిగారు మొత్తం జిల్లాల్లో ఎన్ని డైట్ సెంటర్స్ ఉన్నాయి అని అడిగారు. ప్రతి డైట్‌లో 80 సీట్లు ఉన్నాయి. అలాగే ఉర్దూలో కూడ 40 శాంక్షన్ స్ట్రెంథ్ ఉంటే, దానిని 50 కి చేయవలసిందిగా ఇటీవలనే ఎన్‌సిటిఇ కు ప్రపోజల్ పంపడం జరిగింది. పర్మిషన్ కోసం వేయిట్ చేయడం జరుగుతున్నది.
ఉ.8.50

## శాంతి ఫైర్ వర్క్స్ దుకాణం బేగం బజార్‌లో అగ్ని ప్రమాదం

ప్రశ్న నెం. 72(5905-ఎస్)

సర్వశ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్), వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి, పి. శంకరరావు(షాద్‌నగర్) - గౌ. హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) హైదరాబాద్,బేగం బజార్‌లో గల శాంతి ఫైర్ వర్క్స్ షాపును చాల కాలం నుండి ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, సంబంధిత శాఖలు ఈ విషయంలో ఏ విధమైన చర్యను తీసుకోకపోవడానికి గల కారణాలేమిటి?
(ఇ) 23-10-2002వ తేదీన సదరు షాపులో అగ్ని ప్రమాదం సంభవించి, అనేక మంది మరణించిన, కాలిపోయిన విషయం వాస్తవమేనా?
(ఈ)అయితే, ఏదేని నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగిందా?

(ఉ)బాధ్యులైన అధికారులపైన, దుకాణాం యజమానిపైన తీసుకున్న చర్య ఏమిటి?

**హోమ్ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్ ):**

(అ)లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఇ)అదే కాంప్లెక్స్‌లో మెస్సర్స్ శాంతి ఫైర్ వర్క్స్ పైన ఉన్న కార్తికేయ హోటల్ గదిలో నిద్రపోతున్న 12 మంది వ్యక్తులు మంటల్లో కాలి, ఊపిరి ఆడక పోవడం వల్ల మరణించారు. నల్గురు వ్యక్తులుకు గాయలయ్యాయి.
(ఈ ) ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించింది. దీనిని చెల్లించడమవుతున్నది.
(ఉ)నిందితులైన కీ.శే. అంబాజీరావు భూపే కుమారుడైన శ్రీ మాణిక్‌రావు భూపేను, మాణిక్‌రావు భూపే కుమారుడైన శ్రీ సంజయ్ కుమార్ భూపేలను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి రిమాండు చేయడమయింది. ప్రభుత్వం ఈ సంఘటనపై విచారణను జరపడానికి ఏక సభ్య సంఘాన్ని కూడ నియమించింది.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, హోమ్‌మినిస్టర్‌గారు సమాధానం ఇస్తూ, మేడమ్ మేము ఇచ్చిన క్వశ్చన్స్‌ను ఒకసారి చూడండి. " Whether it is a fact that Shanti Fire Works Shop, Hyderabad is running without trade licence since a long time?" ఇంకొక దానికి 12 మంది ఈ ఫైర్ యాక్సిడెంట్ వల్ల గాయాలై, చనిపోయారని చెప్పారు. అయితే నేను తమరి ద్వారా అడిగేది, ఆ ఇన్సిడెంట్ జరిగినపుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడకు రావడం జరిగింది. నేను చెప్పిన మాటలు కాదు మీ ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలే చెపుతున్నాను, లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని..........

ఒక అధికార పార్టీ సభ్యుడుః- 'మీ ముఖ్యమంత్రి '' ఏమిటి?

శ్రీ డి. నాగేందర్ః-అచ్చా, మన ముఖ్యమంత్రే. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, మన గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా........ ఇప్పుడు సంతోషంగా ఉందా? మన రాష్ట్ర ముఖ్యమంత్రి, మన దేశ ........

మేడమ్ స్పీకర్ : ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడండి....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఈ ఫైర్ యాక్సిడెంట్‌కు బాధ్యులైన వారిని.......

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ ఇదేమిటి? నాకు అవకాశం ఇచ్చి, మళ్లీ వారిని మాట్లాడమంటున్నారు .....

మేడమ్ స్పీకర్ : మీరు అనవసరమైనవి మాట్లాడుతుంటే ఎట్లాగండీ? ప్రశ్న అడగండి.

శ్రీ డి. నాగేందర్ : ఏమి చేస్తాం మేడమ్, ప్రభుత్వం అట్లా నడుస్తున్నది. మేడమ్ స్పీకర్, శాంతి ఫైర్ వర్క్స్ ఎక్స్‌ప్లోజివ్ లైసెన్సు తీసుకున్నదా? ఈ షాప్ హైదరాబాద్ నగరంలో అనేక సంవత్సరాల నుండి నగరం నడిబొడ్డులో నడుస్తున్నది. ఈ ఫైర్ యాక్సిడెంట్‌లో 12 మంది చనిపోయారు. తరువాత ఈ సంఘటనకు సంబంధించి అయిదు మందిని అరెస్టు చేయడం

జరిగిందని ''ఈనాడు '' పేపర్లో చూడటం జరిగింది. అంతేకాకుండా షాపు యజమానులు మాణిక్‌రావు భూపేను, సంజయ్‌కుమార్ భూపేలను అరెస్టు చేశామని మంత్రిగారు చెప్పారు. పై అయిదుగురిని అరెస్టు చేసి సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌లో పెడితే, అక్కడి నుండి తప్పించుకొనిపోయారని మా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్. ఆ విధంగా తప్పించుకొనిపోయి, అదే రోజు రాత్రి శాంతి ఫైర్ వర్క్స్ ఉన్న కాంప్లెక్స్ లో దొంగతనానికి పోయి అరెస్టు అయిన మాట వాస్తవమేనా? అది వాస్తవం కాకపోతే, హోమ్ మినిస్టర్‌గారిని సరిగ్గా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. నేను మళ్లీ అడుగుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మేడమ్, మొదటి ప్రశ్నకు లేదు అన్నారు. ఫైర్ వర్క్స్‌కు సంబంధించి ట్రేడ్ లైసెన్సు ఇచ్చే దాంట్లో కొన్ని పోలీసు శాఖ వారు, కొన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి, కొన్ని మిగతా శాఖల నుండి ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి బహుశా హోమ్ డిపార్టుమెంట్‌కు సంబంధించినంత వరకు లేదు అనే జవాబు వచ్చి ఉంటుంది. అయితే ఆ షాపుకు మిగతా లైసెన్సులు లేవని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో డిస్‌కస్ చేసినపుడు, అక్కడి వాళ్లు చెప్పడం జరిగింది. దానికి సంబంధించి వివరణ ఇవ్వాలి. దీనికి బాధ్యులైన వారిని అరెస్టు చేశామని చెప్పి పేర్లు ఇచ్చారు. వీరే కాకుండా కాంప్లెక్స్ తగలబడటానికి కారణం అయిన వారిని కూడ అరెస్టు చేశారు, ఐడెంటిఫై చేశారు. వాళ్ల యొక్క బ్యాంక్ గ్రౌండ్ ఏమిటి? ఈ విధంగా అరెస్టు అయిన వారికి ఏదైన ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉందా? సాయిబాబా గుడి బాంబు కేసుతోనూ, బెంగళూరు ఎక్స్‌ప్రెస్ విద్రోహ కేసుతోనూ వీరికి ఏమైన లింక్ ఉందా లేదా అనే విషయం కూడ చెప్పాలి.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, adjacent to Shanti Fire Works Shop at Begum Bazar, there is a Police station. It has been there for the past five years. We would like to know the reasons as to why the police have not checked up all these things. Right on the commercial road, there is Shanti Fire Works Shop and above the shop there is a hotel. The police has not stopped the Shanti Fire Works Shop. We would like to know the reasons as to why the police has not checked the said shop and cancelled its licence. We would like to know as to whether the said shop had the licence or not. The people who are dead had come all the way from Gujarat after losing everything. They came here to do some business. Also, is it a fact that one petty, small time thief by name Nayeem has been booked for burning this shop? We would like to know as to whether this is wrong or not. If it is correct, then what is the stage of investigation? Madam Speaker, We would also like to know the number of such other fire works shops in the city. Shanti Fire Works Shop is in the heart of the city. After twelve people are dead, the Hon'ble Chief Minister has issued blanket orders stating that all these Fire Works Shops should be shifted to outside the city limits. We would like to know about the steps being taken in this regard. What is stopping them from taking action? If they cannot stop these things which has happened right in front of the police station, how can they control the ISI activities?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మేడమ్ మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అసలు కాంప్లెక్స్‌లో ఫైర్ వర్క్స్ షాపు నిర్వహించుకోవడానికి లైసెన్స్ ఇవ్వడమే తప్పు. రాష్ట్రంలో ఏ కాంప్లెక్స్‌ల్లో అయినా ఫైర్ వర్క్స్ షాప్స్‌కు లైసెన్సులు ఇప్పటికే ఇస్తే, వాటిని రద్దు చేయండి. వాటన్నింటిని ఓపెన్ ప్లేసెస్‌కు షిఫ్ట్ చేయమని ఆదేశాలివ్వండి. మైసూరులో ఫైర్ వర్క్స్ షాప్స్ ఎక్కువ. అక్కడ కాంప్లెక్స్‌లో వాటిని నిర్వహించుకోవడానికి అనుమతినివ్వరు, ఓపెన్ ప్లేసెస్‌ల్లో మాత్రమే పెట్టుకోవాలి. కాబట్టి మీరు కూడ దానిని ఒక ప్రభుత్వ విధానంగా పెట్టండి. హైదరాబాద్ నగరంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి విధానాన్ని తీసుకొని వచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? రెండవది, నాలుగు నెలల్లో ఈ ప్రమాద బాధితులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. ఇంతవరకు ఇవ్వలేదు. ఎప్పటిలోగా ఇస్తారు? చనిపోయిన వాళ్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఎంత అమౌంట్ ఎప్పటిలోగా ఇస్తారో దయచేసి చెపుతారా? మూడవది, వన్ మాన్ కమీషన్ వేశామన్నారు. ఆ కమిటి రిపోర్టు ఏమైన ఇచ్చిందా? ఇచ్చినట్లయితే, వాట్ ఆర్ ది రికమెండేషన్స్ ? ఒకవేళ రిపోర్టు ఇవ్వకపోతే ఎప్పటిలోగా ఇస్తారు? నాలుగవది, ఇటువంటి ఎక్స్‌ప్లోజివ్స్ ప్రమాదాలను నివారించడానికి గాను అటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇటు స్టేట్ గవర్నమెంట్ కొన్ని ప్రివెంటివ్ రూల్స్ పెట్టింది. వాటిని

ప్ర్యూపలస్‌గా ఫాలో అవుతున్నారా లేదా? లేకపోతే, వాటిని ఏమైన మాడిఫై చేయడానికి గాను సంబంధిత చట్టానికి మార్పులు తీసుకొని వస్తూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఏమైన తీసుకొని వస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్‌స్పీకర్‌గారూ, గౌరవ సభ్యులు నాగేందర్, ఓవైసీ, ఇంద్రసేనారెడ్డి, రఘువీరారెడ్డి గారు చెప్పారు. టోటల్‌గా ఒకసారి మనం దీనిని చూసినట్లయితే, ఎక్స్‌ప్లోజివ్ లైసెన్స్‌ను ఆ షాప్‌కు ఇవ్వడం జరిగింది. అది దాదాపు 1969 సంవత్సరం నుండి నడుస్తూ ఉంది. ప్రతి సంవత్సరం వాళ్లు తమ లైసెన్స్‌ను రెన్యూ చేసుకొంటూ వస్తున్నారు. ఈ ఇన్సిడెంట్ జరిగిన తరువాత, పోలీసు వారు ఒకసారి థరోగా సిటీ అంతా చెక్ చేశారు. ఆ సందర్భంగా 44 కేసులు బుక్ చేశారు. 30 షాపుల యొక్క లైసెన్సులను క్యాన్సిల్ చేయడం జరిగింది. అదే విధంగా 45 మందిని అరెస్టు చేయడం జరిగిందని కూడ మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా ఆ రోజు ఈ ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఒక దొంగతనం కేసుకు సంబంధించి కొంత మందిని పట్టుకున్నారు. వారి యొక్క ఇంటరాగేషన్‌లో నయిముద్దీన్, He is a small petty criminal . అతను చెప్పాడు ఆ లాడ్జిలో మాకు 690 రూ.లు మాత్రమే దొరికాయని. ఈయనతోపాటు మరో ముగ్గురు కూడ ఆ లాడ్జికి వెళ్లారు. ఆ విధంగా వాళ్లు అందులోకి వెళ్లినపుడు కాకతాళీయంగా ఫైర్‌ను అక్కడ పడేసి వెళ్లడంతో ఈ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఆ తరువాత వారిని పట్టుకోవడం జరిగింది.

ఆతరువాత పోలీస్‌వారు సెక్షన్స్ కూడా మార్చారు. వీరి మీద కూడా కేసు పెట్టడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా రఘువీరారెడ్డి గారు చెప్పింది నూటికి నూరు శాతం కరెక్ట్. లైసెన్స్ కండిషన్స్‌ను చాలామంది వయొలేట్ చేస్తున్నారు. ఓపెన్ స్పేస్ వుండాలి. పైన కట్టడం వుండకూడదు మొదలైన కండిషన్స్ వున్నా చాలామంది పట్టించుకోవడం లేదు. లాస్ట్ యియర్ చాలా హెవీగా కేసెస్ బుక్ చేశారు. వారు చెప్పినట్లు సిటీలోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద ఆ రకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ సెంట్రల్ యాక్ట్ . వారు లైసెన్స్‌లు యిస్తున్నారు. యాక్ట్‌లో పొరబాటు లేదు. యాక్ట్ ప్రకారం లైసెన్స్‌లు యిస్తే మాకు సమస్యలు వుండవు. పర్మిషన్స్ తీసుకున్న తరువాత యిష్టంవచ్చినట్లు చేయడం జరుగుతోంది. ప్రమాదానికి అది కారణంగా నేను తెలియజేస్తున్నాను. లైసెన్స్ యొక్క కండిషన్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోను వయొలేట్ చేయకుండా ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసిందిగా డిపార్ట్‌మెంట్‌కు చెప్పడం జరిగింది. ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: కమిషన్ రిపోర్ట్ విషయం, ఎక్స్‌గ్రేషియా విషయం కూడా చెప్పండి.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, నయిమ్‌ను అతనితోపాటు మరొక ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు స్టేట్‌మెంట్‌లో చెప్పక పోవడం తప్పు కాదా? నయిమ్ అనే దొంగను సిఐడి ఆఫీసర్స్ తెచ్చి కంట్రోల్ రూంలో పెడితే, అక్కడి నుండి పారిపోయిన విషయం నిజం కాదా? సేమ్ డే ఈ సంఘటన జరిగిన విషయం వాస్తవం కాదా? డిపార్ట్‌మెంట్‌లో ఒక సమస్య వుంది. ఎక్కడైనా ఏదయినా క్రైమ్ జరుగుతే యిన్‌స్టెంట్‌గా రియాక్ట్ అవుతారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో నగల దొంగతనం జరుగుతే యిమీడియేట్‌గా వేరే నగలు తెచ్చి పెడతారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: లైసెన్సులు రెండు రకాలు వున్నాయి. ఎక్స్‌ప్లోజివ్స్ లైసెన్స్ మాత్రమే వారికి వుంది కాని ట్రేడ్ లైసెన్స్ లేదు. వారికి ట్రేడ్ లైసెన్స్ లేని మాట వాస్తవమా? మనం దాన్ని అడ్డం పెట్టుకొని రియల్‌గా బిజినెస్ చేసేవారిని యిబ్బందిపెడుతున్నాము. దాన్ని అడ్డం పెట్టుకొని యిబ్బంది పెట్టకుండా చూడవలసి వుంది. దీపావళికి ముందే వారి లైసెన్సులను క్యాన్సిల్ చేసి యిబ్బందిపెట్టడం జరిగింది. లైసెన్సులు యివ్వాలంటే ఏ టైమ్ లోపల అప్లికేషన్స్ పెట్టుకోవాలి? ఎన్ని రోజుల్లో వాటిని డిస్పోజ్ చేస్తారు? చెక్‌లిస్ట్ యివ్వండి. దీన్ని అడ్డం పెట్టుకొని చాలామంది పోలీస్ ఆఫీసర్స్ దీపావళికి ముందే చాలా

డబ్బు వసూలు చేశారు. వ్యాపారులు చాలావరకు నష్టపోయారు. అందువల్ల టైమ్ టేబుల్, రూల్స్ యిస్తారా? అగ్గిపుల్ల పెట్టినవారు ఎవరయితే వున్నారో వారు ఎవరు, వారి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటని అడిగాను. వారికి ట్రేడ్ లైసెన్స్ లేదనేది మొదటి విషయం . రాబోయే రోజుల్లో సమస్య లేకుండా లైసెన్స్ యిచ్చే సిస్టం అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

( శ్రీ డి. నాగేందర్ నుండి యింటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్: నాగేందర్, మీరు ప్రశ్నకు సంబంధించి అడగండి. ఓవైసి, రఘువీరారెడ్డి ఏమి మాట్లాడారు, మీరేం మాట్లాడుతున్నారు?

శ్రీ డి. నాగేందర్: క్రిటిసైజ్ చేయవద్దు, అప్రిషియేట్ చేయమంటే అట్లాగే అప్రిషియేట్ చేస్తాను. మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. వారి రిపోర్ట్ ఎప్పటివరకు పూర్తవుతుంది? ఫైర్ వర్క్స్‌కు ట్రేడ్ లైసెన్స్ యిచ్చే విషయంలో హైదరాబాదు సిటీలో క్యాన్సిల్ చేసి స్పేర్ ప్లేస్‌లో పెట్టడానికి అవకాశం కల్పిస్తారా? ఎక్స్‌గ్రేషియా అనేది క్రైటీరియా కాదు. అది రెగ్యులర్ ప్రాక్టీస్. ఎవరు చనిపోయినా ఎక్స్‌గ్రేషియా యిస్తాము. ఎంతమందికని యిస్తాము? అది గుడ్ ప్రాక్టీస్ కాదు. తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా యివ్వడం క్రైటీరియా కాదు, గుడ్ ప్రాక్టీస్ కాదు. ఇట్ ఈజ్ బ్యాడ్ ప్రాక్టీస్, ఐ యాం టెల్లింగ్. 30 లైసెన్సులు యిప్పటికే క్యాన్సిల్ చేసినట్లుగా గౌరవ మంత్రిగారు చెప్పారు. ఒక విషయం ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే, లక్ష రూపాయల కోసం ఆ విధంగా చేసుకుంటున్నారని అన్నారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ ఏమిటి? నయిం, మరొక ఐదుగురు జ్యుడిషియల్ కస్టడీలోనే వున్నారా? వారి పేర్లు చెప్పండి. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దీపావళి సందర్భంగా కమిషనర్ గారు లైసెన్సులు క్యాన్సిల్ చేశారు. ఎప్పుడు వారికి తిరిగి లైసెన్సులు యిస్తారు?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, while replying, the Hon'ble Minister for Home has stated that every year, they are issuing explosive substances licence. Then *suo motu,* they could have taken action. When licence is being issued, they could have noticed the fact that above the Shanti Fire Works Shop, there is a hotel functioning with 30 rooms. And they could have as well booked a case against them and they could have cancelled the licence according to the provisions of Explosive Substances Act. We would like to know as to the quantity of fire works one shop can keep with it as per the provisions of the Act. We would also like to know as to whether monitoring is being done. We wonder as to how a blanket permission can be given. We would like to know as to whether the Government is going to amend the Explosive Substances Act by ensuring that all the Fire Works Shops are shifted from within the city limits. Madam Speaker, this has to be done because we cannot play with the lives of the innocent people. Madam Speaker, on the same road, there are more than 45 Fire Works Shops doing their business. We are putting the lives of the people living there in peril. Madam Speaker, this is time for taking action. We want some action to be taken.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, రఘువీరారెడ్డిగారు ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు. ఆరోజే ప్రకటన చేయడం జరిగింది. నాగేందర్ గారేమో ఎక్స్‌గ్రేషియా యివ్వవద్దని అంటున్నారు.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, నాకు అవకాశం యివ్వండి, క్లారిఫై చేస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఒక కాంగ్రెస్ సభ్యుడేమో ఎందుకు డిలే జరిగింది, ఎందుకు ఎక్స్‌గ్రేషియా యివ్వలేదని అడిగారు. నాగేందర్ గారేమో ఎక్స్‌గ్రేషియా యివ్వవద్దని అంటారు. ఎవరేమన్నా మేము యిస్తాము అధ్యక్షా.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: కాంగ్రెస్‌లో వున్న కన్‌ఫ్యూజనే యిది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: వారి కన్‌ఫ్యూజన్‌తో మాకు సంబంధం లేదు. మేము చాలా క్లియర్‌గా వున్నాము. ఆసంఘటనలో చనిపోయిన వ్యక్తులకు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుందని చెప్పాను. ఆవిధంగా చనిపోయిన వ్యక్తికి లక్ష రూపాయల చొప్పున యిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది. సేఫ్టీ మెజర్స్ గురించి సూచించారు. సభ్యులు కావాలంటేతప్పకుండా యిస్తాము. ముఖ్యంగా ఇంద్రసేనారెడ్డిగారు పట్టుపడిన వారి పర్టిక్యులర్స్ గురించి అడిగారు.

ఉ.9.10

ఈ ముగ్గురు క్రిమినల్సు పాతవారే. సిబిసిఐడి ఆఫీసు నుంచి ఒక కేసులో తప్పించుకున్నారు. కాని తర్వాత ఆ ఇన్సిడెంట్ చేసినట్లు ఒప్పుకున్నారు. వాళ్లు ఎక్స్‌ట్రీమిస్టులు కారు. వేరే రాష్ట్రాల వారు కూడా కారు. హైదరాబాదుకు చెందినవారే. చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. వీరి మీద కేసులు పెట్టడం జరిగింది.

ఒవైసీ గారు లైసెన్సు కండిషన్సు వయొలేట్ చేస్తున్న విషయం గురించి అడిగేరు. నేనంగీకరిస్తున్నాను. నిన్న, మొన్న చూశాను. ఇంతకు ముందు కూడా చూశాను. అది వాస్తవమే. సూపర్‌విజన్ పెర్‌ఫెక్ట్‌గా లేదు. ఎఫెక్టివ్‌గా చేయమని చెప్పాము.

నాగేందర్ చెప్పినట్లు ఇవి ఎక్కడైనా ఓపెన్ ప్లేసెస్‌లో పెట్టాలని సూచన చేశారు గౌరవ సభ్యులు. ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టులో కండిషన్సు క్లియర్‌గా ఉన్నాయి. సేఫ్టీ మెజర్సు క్లియర్‌గా ఉన్నాయి. నిన్న రాత్రి కూడా చూశాను. ఆ ప్రకారంగా పెడితే ఇబ్బందులు ఉండవు. కనుక ఆ ప్రకారంగా ఉంటేటట్లు చర్య తీసుకుంటాము. అంతే కాకుండా ఇల్లీగల్‌గా ఆ యాక్టుకు వ్యతిరేకంగా, లైసెన్సు కండిషన్సుకు వ్యతిరేకంగా ఉంటే వాటిని క్లోజ్ చేయించడం జరుగుతుంది. పర్మిషను కూడా అటువంటి సందర్భాలలో ఇవ్వడం జరగదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నేను గవర్నమెంటుని రిక్వెస్టు చేసేది, ఇవి రెండు రకాల షాపులు. ఒకటి టెంపరరీగా దీపావళి ముందు పెట్టేవి. అవి ఓపెన్ గ్రౌండులో పెట్టుకోవచ్చు. రెండో రకం హోల్‌సేల్ స్టాక్సు పెట్టేవి. అవి పెరమనెంటు బిల్డింగ్సులోనే పెట్టేవి. ఆ విధంగా రెండు రకాలుగా పెట్టుకోడానికి రూల్సు, రెగ్యులేషన్సు ఇవ్వండి. వీటి గురించి ఎప్పుడు, ఎలా అప్లయి చేసుకోవాలని, ఎన్ని రోజుల ముందు చేసుకోవాలి అనేవి చెక్ లిస్టు ఒకటి ఇవ్వండి. దానిని ఆధారం చేసుకుని ఆఫీసర్సు వీరిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఆ రకంగా లేకుండా మీరివ్వండి. టెంపరరీ, పెరమనెంటు అని రెండు రకాల షాప్సున్నాయి. దేని లైసెన్సు దానికివ్వండి. సెపరేట్ చేసి ఇవ్వండి. చెక్ లిస్టు ఇవ్వండి. టైంటేబుల్ ఇవ్వండి.

SRI ASADUDDIN OWAISI: There can be no temporary shops, Sir. There cannot be any temporary shops under the Act. Whatever shops are there, kindly regulate them and ensure that all these are shifted away from Hyderabad. Otherwise many people are going to lose their life. Please act according to the Act. There should be coordination between the officials of Municipal Corporation of Hyderabad and the concerned officials before giving permission.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఇది రెగ్యులర్ ప్రాక్టీసుగా ఎందుకు మారిందంటే ప్రతి ఇన్సిడెంట్ జరిగినపుడు మేము ఎక్స్‌గ్రేషియా ఇచ్చామని చేతులు కడిగేసుకుంటున్నారు. దాని మీద థరో ఎంక్వయిరీ ఉందా? ఎక్స్‌గ్రేషియా క్రైటీరియా కాదని చెబుతున్నాను.

నేననేది, వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా ఉంది. ఎక్స్‌గ్రేషియా ఇచ్చామన్నారు. ఎక్స్‌గ్రేషియా క్రైటీరియా కాదని కేటగారికల్‌గా చెబుతున్నాను. వీరు ఎక్స్‌గ్రేషియా ఇచ్చాం అని చెప్పి, చేతులు కడుక్కుంటున్నారు. థరో ఎంక్వయిరీ చేయించాల్సిన అవసరం ఉందా లేదా? కల్‌ప్రిట్స్ మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందా లేదా? ఎంక్వయిరీ చేసి, అప్పుడు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. ఎక్స్‌గ్రేషియా ఇచ్చామని, మా పని అయిపోయిందని అనుకుంటే, ఇర్రెస్పాన్సిబుల్ కాదా? మీరు ఎనౌన్సు చేసి 5 నెలలు అయినా ఇప్పటివరకూ అందలేదు. న్యూస్‌పేపర్లకే పరిమితం అవుతోంది. మేము వద్దనట్టు చిత్రీకరిస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, నాగేందర్ ఈరోజెందుకో ఫైర్ అయిపోతున్నాడు. ఫైర్ వర్క్స్ అవుతున్నాయి. ఇంద్రసేనారెడ్డి గారు సిటీలో లైసెన్సు కండిషన్సు 2 రకాలన్నారు. చెక్‌లిస్టు ఇవ్వమని అన్నారు. ఎవరైతే లైసెన్సు కోసం అప్లయి చేసుకుంటారో వారికి క్లియర్‌గా చెక్‌లిస్టు ఇప్పిస్తాము. దాని ప్రకారం వారు చేసుకోవచ్చు. గోడౌన్సు సెపరేట్‌గా ఉంటాయి. పండగ టైములో చిన్నగా పెట్టుకునే వారికిటెంపరరీ లైసెన్సులు ఉంటాయి. టెంపరరీ లైసెన్సులకు కొన్ని కండిషన్సు ఉంటాయి. ఆ కండిషన్సు వయెలేట్ చేయకుండా చెక్‌లిస్టు ప్రకారం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం. ఒవైసీ గారు చెప్పిన దానిలో కూడా పాయింటు ఉంది. లొకాలిటీస్‌లో ఎవరు పడితే వారు షాప్పు పెట్టడం, రెసిడెన్షియల్ ఏరియాస్‌లో పెట్టడం వల్ల ఏ చిన్న ప్రమాదం జరిగినా మొత్తం రెసిడెన్స్‌లు దెబ్బ తింటాయి. ప్రాపర్ సూపర్‌విజన్ లేకుండా ఉండటం వల్ల ఈ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈసారి ఖచ్చితంగా లైసెన్సు కండిషన్సును ముందుగానే అందరికీ తెలియజేయమని చెబుతాము. లైసెన్సుల కొరకు అప్లయి చేసుకునే వారికి ఈ కండిషన్సు ప్రకారం ఉంటే తప్ప ఇవ్వడం జరగదు. క్రితం సారి మేము చూశాము. ముందే ఎడ్వాన్సులు ఇచ్చామని, అన్నీ తెచ్చేసుకున్నామని, ఈసారికి ఎలవ్ చేయమని రిప్రజెంటేషన్సు వచ్చాయి. ఈసారి ఎడ్వాన్సుగా చెప్పదలచుకున్నాము. లైసెన్సు కండిషన్సు వయిలేట్ చేసి ఎవరైనా షాప్పు పెడితే కేసులు పెట్టడం జరుగుతుంది. సీజ్ చేయడం జరుగుతుంది. ఖచ్చితంగా వీటిని పాటించాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, నాగేందర్ ఈరోజెందుకో ఫైర్ అయిపోతున్నాడు. ఫైర్ వర్క్స్ అవుతున్నాయి. ఇంద్రసేనారెడ్డి గారు సిటీలో లైసెన్సు కండిషన్సు 2 రకాలన్నారు. చెక్‌లిస్టు ఇవ్వమని అన్నారు. ఎవరైతే లైసెన్సు కోసం అప్లయి చేసుకుంటారో వారికి క్లియర్‌గా చెక్‌లిస్టు ఇప్పిస్తాము. దాని ప్రకారం వారు చేసుకోవచ్చు. గోడౌన్సు సెపరేట్‌గా ఉంటాయి. పండగ టైములో చిన్నగా పెట్టుకునే వారికిటెంపరరీ లైసెన్సులు ఉంటాయి. టెంపరరీ లైసెన్సులకు కొన్ని కండిషన్సు ఉంటాయి. ఆ కండిషన్సు వయెలేట్ చేయకుండా చెక్‌లిస్టు ప్రకారం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం. ఒవైసీ గారు చెప్పిన దానిలో కూడా పాయింటు ఉంది. లొకాలిటీస్‌లో ఎవరు పడితే వారు షాప్పు పెట్టడం, రెసిడెన్షియల్ ఏరియాస్‌లో పెట్టడం వల్ల ఏ చిన్న ప్రమాదం జరిగినా మొత్తం రెసిడెన్స్‌లు దెబ్బ తింటాయి. ప్రాపర్ సూపర్‌విజన్ లేకుండా ఉండటం వల్ల ఈ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈసారి ఖచ్చితంగా లైసెన్సు కండిషన్సును ముందుగానే అందరికీ తెలియజేయమని చెబుతాము. లైసెన్సుల కొరకు అప్లయి చేసుకునే వారికి ఈ కండిషన్సు ప్రకారం ఉంటే తప్ప ఇవ్వడం జరగదు. క్రితం సారి మేము చూశాము. ముందే ఎడ్వాన్సులు ఇచ్చామని, అన్నీ తెచ్చేసుకున్నామని, ఈసారికి ఎలవ్ చేయమని రిప్రజెంటేషన్సు వచ్చాయి. ఈసారి ఎడ్వాన్సుగా చెప్పదలచుకున్నాము. లైసెన్సు కండిషన్సు వయిలేట్ చేసి ఎవరైనా షాప్పు పెడితే కేసులు పెట్టడం జరుగుతుంది. సీజ్ చేయడం జరుగుతుంది. ఖచ్చితంగా వీటిని పాటించాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పారు. డిలే జరిగింది. ఎందుకంటే వారు గుజరాత్ నుంచి వచ్చారు. వారిని లొకేట్ చేయడం వంటి ఎడ్మినిస్ట్రేటివ్ డిలేస్ జరిగాయి. ఎక్స్‌గ్రేషియా త్వరగా ఇప్పించే ఏర్పాటు చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, దీపావళి పండగ సందర్భంగా క్రేకర్సును బాగా వాడే అలవాటుంది. Will the Government consider taking up publicity campaign asking the public to desist from using crackers, rather to use.... దీపావళి అంటే దీపాల పండగ. దీపాలు పెట్టడం వల్ల ఆరోగ్యానికి మంచిది. అలాగే ఇలాంటి ఇన్సిడెంట్సు కూడా జరగవు. క్రేకర్సు వల్ల ఎన్వైరన్మెంటల్ ప్రాబ్లెమ్సు చాలా వస్తున్నాయి. There is a general awareness. క్రేకర్సు యుసేజ్ చాలా తగ్గించాలని గట్టిగా ఉంది. అటువంటి పబ్లిసిటీ క్యాంపైన్ గురించి గవర్నమెంట్ ఏదైనా ఆలోచిస్తోందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- మేడమ్ స్పీకర్, రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లు ఈ క్రేకర్సు వల్ల చాలా విపరీతమైన పొల్యూషను, సౌండ్ పొల్యూషను, ఏర్‌పొల్యూషను చాలా వస్తోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇది సెంటిమెంటు. మరి గవర్నమెంటు నేషనల్ గేమ్సులో క్రేకర్సు ఎందుకు కాల్చింది?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- నేషనల్ గేమ్సులో కాల్చడం వేరు, మనం ఇంటి ముందు కాల్చడం వేరు. పొల్యూషను తక్కువ చేయాలనే ఉద్దేశంతో చెబుతున్నాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నా ఇంటి ముందు దీపావళి పండగను చేసుకోవద్దనడానికి మీరెవరు? You cannot hurt the sentiments of people.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- ఇంద్రసేనారెడ్డి గారు ఫైర్ క్రేకర్సు కాల్చుకుంటే కాల్చుకోమనండి. పక్క వాళ్లకు ఇబ్బంది కలగకుండా చూడాలి. వయొలేషను లేకుండా చూడాలి. అప్పీల్ చేస్తూ వుంటాము ప్రతిసారీ. ఈసారీ చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇది సెంటిమెంటల్ ఇష్యూ.

మేడమ్ స్పీకర్ :- వినండి. మనం ఇప్పుడు 2వ ప్రశ్నలో ఉన్నాం. ఇప్పుడు 9.20 అయింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇది సెంటిమెంటల్ ఇష్యూ. అధ్యక్షా, ఇక్కడ ఉండే అత్యధిక జనాభా జరుపుకునే పండగ ఈ దీపావళి . చిన్న, పెద్దా అందరూ చేసుకునేది. సంతోషంగా అందరూ టపాకాయలు కాల్చుకుంటారు. నేషనల్ గేమ్సులో లక్షల రూపాయలు ఖర్చు చేసి కాల్చాము. చిన్న ఇళ్ల వారు తక్కువగా కాల్చుకుంటారు. మీరు కాల్చవద్దు, ఎవాయిడ్ చేయండి అని చెప్పడం కరెక్టు కాదు. సేఫ్టీ విషయంలో మీరు చెప్పండి ఒప్పుకుంటాము. అసలు కాల్చవద్దని క్యాంపైన్ చేస్తే అది హిందూ సెంటిమెంటు. మీరెవరు కాల్చవద్దని చెప్పడానికి?

ఉ.9.20

డా.ఎం.వి. మైసూరారెడ్డి(కమలాపురం) :- మేడమ్ స్పీకర్, దీపావళికి టపాకాయలు కాల్చడం సెంటిమెంటు అంటున్నారు. నేను ఒక సూచన చేస్తున్నాను. రాజకీయ నాయకులు పోయినపుడు టపాకాయలు కాలుస్తున్నారు. దానిని ఎవాయిడ్ చేస్తారా?

శ్రీ ప్రేంసింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్) :- అధ్యక్షా, మీ ద్వారా కోరేది, ఈ శాంతి ఫైర్ వర్క్సు నా నియోజకవర్గంలో ఉంది. 40-50 సంవత్సరాల క్రితం లైసెన్సు ఇచ్చారు. ప్రతి సంవత్సరం కనీసం బిల్డింగు డెమాలిష్ చేసినపుడైనా ఫైర్‌బ్రిగేడ్ వారు, మునిసిపల్ అధికారులు లాడ్జింగు, బ్యాంకులకు పర్మిషను ఎట్లా ఇచ్చారు? అలాగే పాత లైసెన్సు ఎవరికి ఇచ్చారో వారికి రెన్యువల్ ఇస్తారా? ఇష్టం వచ్చినట్లు లైసెన్సులు ఇచ్చి, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్సు కట్టి ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తే బాగుంటుందా?

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు సెంటిమెంట్ అంటున్నారు. తప్పకుండా టపాకాయలు కాల్చుకోవచ్చును. అభ్యంతరం లేదు. అయితే వాటి వల్ల పొగ గాని, సౌండు గాని, వాసన గాని రాకుండా కాల్చుకోవాలి. ఈ మూడు లేకుండా కాల్చుకోవచ్చును.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, మన రామకృష్ణుడు గారు చెప్పినది సాధ్యమయ్యేది ఒక్క అసెంబ్లీలోనే. వారు చెప్పినవి ఏవీ లేకుండా ఫైర్ వర్క్స్ జరిగేది ఇక్కడే. ఇక్కడే చెల్లుబాటు అవుతుంది. బయట వుంటే చూపించండి. చూపిస్తే అక్కడ పాటిస్తాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు కాంగ్రెసు వారు ఏం మాట్లాడినా దానిని వ్యతిరేకించాలనే అనుకుంటారు. ఫైనాన్సు మినిస్టరు గారు ఆలోచించాల్సిన అవసరం ఉంది. వారు వీరి ప్రెషర్‌కు ఈల్డ్ అవుతారు. మా లీడరు గారు చెప్పింది పొదుపు గురించి. అసలే కరువు భయంకరంగా ఉంది. 'Saving is earning' అన్నారు. సేవ్ చేసుకోడానికి వారికి ప్రచారం చేయమన్నారు. వారికి ఈల్డ్ కాకుండా మీరు కంటిన్యూ చేయండి. పొల్యూషను ఎక్కువ అవుతుంది. ఆరోగ్య కారణాల దృష్ట్యా కూడా చూసి, వారి ప్రెషర్‌కి ఈల్డ్ కావద్దు. ప్రచారం కంటిన్యూ చేయాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– రఘువీరారెడ్డి గారు వారేం మాట్లాడినా బీజేపీ వారు వ్యతిరేకం అంటారన్నారు. కాంగ్రెసు వాళ్లు ఎప్పుడు మాట్లాడినా హిందువులకు వ్యతిరేకంగా కామెంట్ చేయడం, మాట్లాడటం చేస్తూ వుంటారు. దయచేసి వారిని అది మానుకోమనండి. వాళ్ల బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. నిన్న, మొన్న ఎప్పుడు చూసినా హిందువులను వ్యతిరేకిస్తూ మాట్లాడితే సెక్యులరిస్టులం అనుకుంటారనే ఆలోచన ఉంది. ఆ పద్ధతి మానుకోమనండి. వాళ్ల ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడతారు. హౌసులోనూ బయటా కూడా ఇట్లానే మాట్లాడతారు.

( కాంగ్రెసు పక్షానికి చెందిన శ్రీ డి. నాగేందర్, శ్రీ ఎన్. రఘువీరారెడ్డి, శ్రీ పొన్నాల లక్ష్మయ్య, శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి లేచి గట్టిగా అభ్యంతరాలు తెలిపారు.)

MADAM SPEAKER: What happened to you?

SRI D.NAGENDER: Nothing happened to me.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– అధ్యక్షా, హిందువులు అనేది బీజేపీ వారి జాగీరు కాదు. వాళ్ల నాయన సొమ్ము అంతకన్నా కాదు. మేమూ హిందువులమే. మేమూ దేవుడిని పూజిస్తాము. క్రిస్టియన్సు వారి దేవుణ్ణి పూజిస్తాము. ముస్లిములూ అంతే. మాకు హిందువులపైన గాని, దేశంలో ఉన్న ఏ కులాన్ని గాని, మతాన్ని గాని ద్వేషించే స్వభావం లేదు. అన్ని మతాలనీ, కులాలనీ గౌరవిస్తాము. ద్వేషించే విధానం వారి వద్ద ఉంది. అన్ని మతాలనూ గౌరవిస్తాము. అన్నింటినీ ప్రొటెక్టు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. Congress party is committed for that.

( శ్రీ డి. నాగేందర్ తమ నిరసన తెలియజేస్తూ, తమ బెంచీ మీద ఉన్న పుస్తకాలను, కాగితాలను ముందుకు విసిరివేసి, వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు.)

SRI Y.RAMAKRISHNUDU: I take strong objection, Madam. లాస్ట్ టైం ఇక్కడ నుంచి మెంబర్సు ఇటువంటివి చేసినపుడు కూడా I raised strong objection. మొన్న కూడా నాగేందర్ గారు స్పీడ్‌గా మాట్లాడుతూ మైక్ విసిరి ముందు పడేశారు. ఇది రెండవ సారి పుస్తకాలు విసిరివేయడం. కనీసం వాళ్ల లీడరు గారు వారిని ఎలర్టు చేయాల్సిన అవసరం ఉంది. మనకు ఉండే డీసెన్సీని, డెకొరాం ను పాటిస్తూ మాట్లాడవచ్చు. కాని ఇలా స్పీకరును చూస్తూ మైకును,

పుస్తకాలను విసిరివేయడం మొత్తం సభకు వ్యతిరేకం.  Through you I request the Leader of Opposition to alert their members not to repeat these things.

## గిరిజనుల కోసం వైద్య విధానం

ప్రశ్న నెం.73(5983)

శ్రీమతి ఎస్. హైమవతీదేవి(శృంగవరపుకోట),శ్రీ జి. నగేశ్ (బోథ్)– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని గిరిజనుల కోసం 1998లో ఒక ప్రత్యేక వైద్య విధానాన్ని రూపొందించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, సదరు విధానం క్రింద ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి ఒక అంబులెన్సును సమకూర్చాలని, ఇద్దరు వైద్యులను పోస్టు చేయాలని ప్రతిపాదన విషయం కూడా వాస్తవమేనా?

ఇ. సదరు విధానంలో ఉద్దేశించిన విధంగా ' సిహెచ్‌డబ్ల్యు ' ద్వారా గిరిజన గ్రామాలలో గిరిజన యువతీ యువకులను సామాజిక ఆరోగ్య కార్యకర్తలుగా నియమించిన విషయం కూడా నిజమేనా?

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి ( డా. కోడెల శివప్రసాదరావు) :-**

అ. లేదండీ. అయితే, రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల కోసం ప్రత్యేక సర్వీసు నియమావళిని రూపొందించడమయింది. ఆ నియమావళి కింద ప్రస్తుతం (115) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, (17) ప్రభుత్వ ఆసుపత్రులు, (25) మొబైల్ మెడికల్ యూనిట్లు, (15) ప్రభుత్వ డిస్పెన్సరీలు, (1) ఎస్‌హెచ్‌సి, (3) సిహెచ్‌సిలు ఉన్నాయి.

ఆ. ప్రస్తుతం, గిరిజన ప్రాంతాలలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్సును సమకూర్చే ప్రతిపాదన ఏదీ లేదు. అయితే, ఐటిడిఏ ద్వారా గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 1999 సంవత్సరంలో కుటుంబ సంక్షేమ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం(13) అంబులెన్సులను సమకూర్చింది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులను అంటే ఒక సివిల్ అసిస్టెంట్ సర్జను పోస్టును, ఒక మహిళా అసిస్టెంటు సర్జను పోస్టును మంజూరు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఇ. రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాలలో 1999 జనవరి నుండి అమలు పరచబడుతున్న సామాజిక ఆరోగ్య కార్యకర్తల పథకం కింద 8500 సామాజిక ఆరోగ్య కార్యకర్తల పదవులను మంజూరు చేయడమయింది. గ్రామీణ గిరిజనాభివృద్ధి ఏజెన్సీలు ఎంపిక చేసిన స్థానిక గిరిజన మహిళలను ముఖ్యంగా విద్యావంతులైన వారిని సామాజిక ఆరోగ్య కార్యకర్తలుగా నియమించడమయింది.

శ్రీమతి శోభ హైమవతీదేవి :- అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక ప్రణాళిక ద్వారా గిరిజన ప్రాంతాలలో మలేరియా, డయేరియా వంటి జబ్బులు నివారించగలుగుతున్నాం. అయితే మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ఇంకా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పిహెచ్‌సి లలో పూర్తిగా అంబులెన్సులు ఇవ్వడానికి ప్రతిపాదన లేదంటున్నారు. ఆ ప్రాంతంలో పిహెచ్‌సి పరిధిలో సీరియస్ కండిషన్సు వచ్చినపుడు కెజిహెచ్ వంటి ఆసుపత్రులకు, జిల్లా ఆసుపత్రులకు తరలిపోతున్నారు. అంబులెన్సులు లేకపోవడం వల్ల చాలా సమస్యగా ఉంటోంది. అదే విధంగా ఫ్యామిలీ ప్లానింగు ఆపరేషన్సు నెలకి రెండు సార్లు

కండక్టు చేస్తున్నారు. అటువంటప్పుడు అంబులెన్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అంబులెన్సులు ఎప్పుడిస్తారు? అలాగే కమ్యూనిటీ హెల్త్ వర్కర్సు (సిహెచ్‌డబ్ల్యు)ను గ్రామ స్థాయిలో ఎపాయింట్ చేసినపుడు వారికి చాలా రోజుల నుంచి జీతాలు పూర్తిగా రావడం లేదు.

ఉ 9 .30

అదేవిధంగా గత నాలుగయిదు మాసాలుగా మెడికల్ కిట్స్ ఐటిడిఏ నుండి రావడంలేదు . 4, 5 వేల జనాభా వున్న సబ్ సెంటర్లకు వాటిని ఇస్తున్నట్లుగా తెలిసింది . గిరిజన ప్రాంతాల విస్తీర్ణం ఎక్కువగా ఉండడం వలన సబ్ సెంటర్ల అవసరం ఎక్కువ ఉంది . కాబట్టి సబ్‌సెంటర్లు ఇచ్చే ప్రతిపాదన ఉందా ? అనంతగిరి మండలంలోని 24 పంచాయతీలకు 2 పిహెచ్‌సిలు మాత్రమే ఉన్నందున ఎటు వెళ్లాలన్నా 40 కిలోమీటర్లు వెళ్లాలి . అందువలన గుమ్మకోట పంచాయతీ పరిధిలో ఒక పిహెచ్‌సి మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . డాక్టర్ల పోస్టులు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు ?

శ్రీ కె అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ప్రభుత్వం గిరిజనులకు వైద్యసేవలు అందించాలని ఎన్ని ప్రయత్నాలు చేస్తునా క్రిందిస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి . గిరిజనులకు పుర్తి స్థాయిలో వైద్యసేవలు అందించాలంటే మొబైల్ వ్యాన్ల ద్వారా తప్ప సాధ్యంకాదు కాబట్టి మంత్రిగారు ఆలోచన చేసి ప్రత్యేకమైన వ్యాన్ల దారా అక్కడ వైద్యసేవలు అందించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను . ప్లెయిన్ ఏరియాలలో జీపులు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతాలలో ఒకచోట నుండి మరొకచోటకు వెళ్లాలంటే 10 కిలోమీటర్లు మినిమం ప్రయాణం చేయవలసి ఉంటుంది . కాబట్టి రాష్ట్రంలో వున్న అన్ని ఏజెన్సీ ప్రాంతాలలో పిహెచ్‌సిలకు జీపులు ఏర్పాటుచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . చాలాచోట్ల ప్రైవేటు జీపులు, అంబులెన్స్‌లు ఏర్పాటుచేస్తున్నారు . ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం చొరవతీసుకుని అంటులెన్స్ ఏర్పాటుచేస్తే మనం చేస్తున్న విధానానికి గిరిజనులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిపై మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను .

శ్రీమతి కొండా సురేఖ : అధ్యక్షా, సిటీ ఏరియాలలో ఎన్నో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నా సరైన వైద్యం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి . గిరిజన ప్రాంతాల విషయానికి వస్తే, వరంగల్ జిల్లా ఏటూరునాగారం ప్రాంతంలో పెద్ద పెద్ద కొత్త హాస్పిటల్ బిల్డింగులు కట్టారు . అక్కడ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ సరైన సమయంలో గ్రామీణప్రాంతాలకు వెళ్లకపోవడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది . గవర్నమెంట్ ఆఫీసర్ లోకల్‌గా ఉండాలని జివో ఉన్నా అది అమలుకావడంలేదు . ఇటువంటి పరిస్థితిలో డాక్టర్లుగానీ, స్టాఫ్‌గానీ లోకల్‌గా ఉండే ఏర్పాటుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అంతేకాకుండా స్థానికంగా చదువుకున్న యువతీ యువకులకు ట్రైనింగ్ ఇచ్చి సీనియారిటీ, మెరిట్‌తో సంబంధం లేకుండా హాస్పిటల్‌లో పోస్ట్‌చేస్తే స్థానికంగా అందుబాటులో ఉండి గిరిజన ప్రాంతాల సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉంది కాబట్టి దీనిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ అయ్యాజీ వేము, మానేపల్లి(నగరం) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలయిన పాడేరు, రంపచోడవరం ప్రాంతాలలో మలేరియా తీవ్రంగా ఉండడం వలన ల్యాబ్ టెక్నీషియన్‌ల కొరత ఉండి అధునాతన విధానంతో రక్తపరీక్షలు చేసి రోగనిర్థారణ చేసే విధానం లేకపోవడం వలన మలేరికు గురై గిరిజనులు మరణిస్తున్నారు . కాబట్టి గిరిజన ప్రాంతాలలో ఆధునిక మెషినరీ కొనుగోలుచేసి ఏర్పాటుచేసే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? మలేరియా తీవ్రతను తగ్గించడానికి ప్రభుత్వం ఏవిధంగా ప్రయత్నం చేస్తుంది ?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో సివిల్ అసిస్టెంట్ సర్జను, మహిళా అసిస్టెంట్ సివిల్ సర్జన్ల పోస్టులు త్వరలో భర్తీచేస్తామని మంత్రిగారు అన్నారు . ఏజెన్సీ ప్రాంతాలలో పిహెచ్‌సిలలో ఎన్నోపోస్టులు ఖాళీగా వున్నాయి . ఉన్న డాక్టర్లు కూడా రెండు మూడు పిహెచ్‌సిల బాధ్యతలు ఉండడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు . వా హన సౌకర్యం లేక కూడా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది . గిరిజనులు మూఢనమ్మకాలు, వనమూలికలను ఆశ్రయించే పరిస్థితి ఉంది . అక్కడ పనిచేసే సామాజిక కార్యకర్తలకు నెలకు ఇచ్చే రు 300 కూడా సక్రమంగా ఇవ్వడం లేదు కాబట్టి ఇప్పించే ప్రయత్నం చేస్తారా ? అంబులెన్స్‌లు ఏర్పాటుచేస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కె పి కొండారెడ్డి(మార్కాపురం)ః అధ్యక్షా, ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో 40 గ్రామాలలో చెంచులు వున్నారు . వైద్యసౌకర్యం లేక చెంచులు చర్మవ్యాధులు వచ్చి ఇబ్బందిపడుతున్నారు . వైద్యానికి సుదూరంగా ఉన్న వైద్యశాలలకు వెళ్లాలి . కాబట్టి చెంచులకు ప్రత్యేకమైన సంచార వైద్యశాల ఏర్పాటుచేస్తారా ? త్వరగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను .

శ్రీమతి బి శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, నా నియోజకవర్గం చాగలమర్రి మండలంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు . అక్కడ పిహెచ్‌సిని రౌండ్ ద క్లాక్ హాస్పిటల్‌గా శాంక్షన్ చేసినా, లేడీడాక్టరు హాస్పిటల్లో లేకపోవడం, అంబులెన్స్ కూడా శాంక్షన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను . ఇది కాకుండా ఎంపి నిధుల నుండి అంబులెన్స్ శాంక్షన్ చేయించుకున్నా దాని మెయిన్‌టెనెన్స్‌కు నిధులు మంజూరుచేయకపోవడం వలన చాలా ఇబ్బంది అవుతున్నది కాబట్టి వేరే నిధుల నుండి అంబులెన్స్ ఏర్పాటు చేసుకుంటే దాని మెయిన్‌టెనెన్స్‌కు ప్రభుత్వం శాంక్షన్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

డా కోడెల శివప్రసాద రావుః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత సరిగా లేకపోవడం వలన గానీ వైద్యం, ఆరోగ్యం పట్ల అవగాహన లేకపోవడం వలన , మూఢనమ్మకాలు, నాటు వైద్యాల వలన అనేక రోగాల బారిన పడుతున్నారు . దానికి ప్రభుత్వం ఇంతకుముందే చెప్పినట్లు ప్రత్యేకశ్రద్ధ వహించి వైద్యసేవలు విస్తృతంగా ఆ ప్రాంతాలకు విస్తరింపజేయడం జరిగింది . 24 మొబైల్ మెడికల్ యూనిట్లను, దానితోపాటు ప్రతిగ్రామానికి , నివాసప్రాంతానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను, రిలేటివ్ ఎడ్యుకేటెడ్ వుమెన్‌ను తీసుకోవడం జరిగింది . వీరికి ఆనరోరియం ఇవ్వడం కాక మందులు, హెల్త్ డైరీ ఇస్తున్నాము . తద్వారా వారు ఆ ప్రాంతప్రజలతో సమావేశం ఏర్పాటుచేసుకుని ఆరోగ్యం పట్ల అవగాహన, గర్భిణీస్త్రీలు తీసుకోవలసిన ఆరోగ్యచర్యల గురించి అవగాహన, చైతన్యం కలుగజేయడం వంటి ప్రత్యేకబాధ్యతలు సక్రమంగా జరుగుతున్నది . హెల్త్ డైరీల ద్వారా కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల శిక్షణ ఇస్తున్నాము . అంబులెన్స్ గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి చెప్పారు . చాలాకపోతే, డెన్సిటి ఆఫ్ పాప్యులేషన్, గిరిజనులలో ఎక్కువగా స్ప్రెడ్ అయినచోట అంబులెన్స్ సదుపాయం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . సబ్ సెంటర్లు అవసరం అయినచోట మంజూరుచేశాము . పోస్టుల ఖాళీలు చూచినపుడు మెడికల్ ఆఫీసర్ 32, స్టాఫ్ నర్సులు 14, ఫార్మాసిస్ట్‌లు 2 పోస్టులు ఉన్నమాట నిజం . ట్రైబల్ ఏరియాలలో పనిచేయడం కోసం, డాక్టర్లకు ప్రోత్సాహకంగా రు 5000 ట్రైబల్ ఎలవెన్స్ ఇస్తున్నాము . డాక్టర్లు ముందుకు రానందున గౌరవసభ్యులు సజెస్ట్‌చేసి, రికమండ్ చేస్తే వెంటనే అపాయింట్‌మెంట్ ఇస్తాము . జీపులు, వాహనాల మెయిన్‌టెనెన్స్‌కు ఇబ్బంది లేదు . ఐటిడిఏ ల ద్వారా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు తీసుకుంటున్నాము . నిధుల కొరతలేదు . వాహనాలు ఏర్పాటుచేసుకుంటే చేసుకోవచ్చు . మలేరియా వంటి అంటువ్యాధులు సహజం . అటువంటి అన్‌హెల్తీ వాతావరణంలో వారు ఉంటునందున బ్లడ్ టెస్ట్‌లు గానీ, యాంటీ మలేరియా డ్రగ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . ప్రకాశం జిల్లాలో కొండారెడ్డిగారు చెప్పారు . ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎక్కడ వైద్యసేవలు లేవో అక్కడ విస్తృతంగా విస్తరింపజేయాలి . డబ్బుల కొరత లేకుండా నిధులు ఏర్పాటుచేయడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . Let us try to provide best medical services in Girijan areas.

ఉ.9.40

## రాష్ట్రంలో అగ్నిమాపక శాఖ పనితీరు

ప్రశ్న నెం.74(6069)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర), జి.జైపాల్‌యాదవ్(కల్వకుర్తి), శ్రీమతి పి.సాయికల్పన(గిద్దలూరు) – గౌరవనీయులైన హోమ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఫైర్ సర్వీసు శాఖ లో సిబ్బంది చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా ?
(ఆ) ముగ్గురు చేయాల్సిన పనిని ఇద్దరు మాత్రమే చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?
(ఇ) అయితే, ఫైర్ సర్వీసు శాఖ పనిలో నాణ్యత దెబ్బతింటున్నదా ?
(ఈ) శాఖ యొక్క పని దెబ్బతినకుండా శాఖలోని అన్ని ఖాళీ పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**హోమ్ శాఖా మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్):**

(అ) కొన్ని పదవులు ఖాళీగా వున్నాయి. వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం అవసరమైన చర్య తీసుకుంటున్నది.
(ఆ) లేదండీ
(ఇ) లేదండీ
(ఈ) ఖాళీలను భర్తీ చేసే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు : అధ్యక్షా, ఫైర్ సర్వీసుల డిపార్ట్‌మెంట్‌లో అండర్‌స్టాఫ్ ఎక్కువగా వుండడంవల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాదాపుగా 4,831 పోస్టులు రాష్ట్రంలో వుండాల్సి వుంటే, 3421 పోస్టులు అంటే, దాదాపుగా 30 శాతం పోస్టులు ఖాళీగా వున్నాయి. The staff crunch is really working on the Department. అందుకని వీటిని త్వరగా భర్తీ చేయవలసిన అవసరం వుంది. ఎప్పటిలోగా ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? బాగా అండర్ స్టాఫ్ వున్న చాలా ప్రాంతాలలో చూస్తే ఫైర్ సర్వీసెస్ అవసరం కూడా చాలా ఎక్కువగా వుంది. అట్లాగే కొత్తగా ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. కొత్త స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా ? ఎందుకంటే కొన్ని నియోజకవర్గాలలో ఫైర్ స్టేషన్లు లేవు. అందుచేత, అటువంటి ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద వున్నట్లయితే, వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో తెలపాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారూ, గౌరవ శాసన సభ్యులు తెలియజేసినట్లుగా ఖాళీలు వున్నాయి, ఆ ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా కొత్త ఫైర్ స్టేషన్ల గురించి వారు అడిగారు. వాటికి కూడా రిక్విజిషన్స్ వున్నాయి, ఆల్‌రెడీ కమిట్ అయి, పూర్తి చేసినవి వున్నాయి, వాటిని ఓపెన్ చేయవలసి వుంది. అయితే స్టాఫ్ లేక వాటిమీద అటెండ్ కాలేకపోతున్నాము, మనకు స్టాఫ్ రాగానే వాటన్నిటినీ పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## జిల్లా కోర్టులలో న్యాయాధికారుల నియామకం

ప్రశ్న నెం.75(6306)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన న్యాయ, న్యాయస్థానముల శాఖ మంత్రిగారు దయచేసి సమాధానం ఇవ్వగలరా :

(అ) జిల్లా కోర్టులలో న్యాయాధికారుల నియామకాలలో ఏదైనా పద్ధతిని అవలంభిస్తున్నారా ?

(ఆ) న్యాయాధికారుల నియమకాలలో షెడ్యూల్డు కుల అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదా ?

(ఇ) అయినచో ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

**న్యాయ, న్యాయస్థానముల శాఖా మంత్రి ( శ్రీ పి.చంద్రశేఖర్ ):**

(అ) అవునండీ. జిల్లా కోర్టుల్లో న్యాయాధికారుల నియామకాలకు 6-12-2000 తేదీ గల న్యాయ శాఖ జి.ఒ.ఎంఎస్. నెం.187 లో జారీ అయిన ఆంధ్ర ప్రదేశ్ న్యాయాధికారుల (సర్వీసు నియామకాలు, నిబంధనలు) సూచనలు, 2000 లోని 5 వ సూచన వర్తిస్తోంది. ఆ సూచనల ప్రకారం --

(1) హైకోర్టుకు క్రింద వున్న అన్ని కోర్టుల్లో ట్రిబ్యునల్‌లలో న్యాయాధికారుల నియామకాలు, సంబంధిత జిల్లా కలెక్టరు చేసిన సిఫారసుల ఆధారంగా జరగాలి. ఆయన తన సిఫారసులు చేయడానికి ముందుగా సంబంధించిన జిల్లా, సెషన్స్ న్యాయాధీశుని అభిప్రాయాలను పొందాలి.

(2) జిల్లా కలెక్టరు ఆ పదవులలో వున్న వ్యక్తుల పదవీ కాల వ్యవధి ముగియడానికి సాధ్యమైనంత ముందుగా, న్యాయవాదుల జాబితాను ఒకదానిని తయారుచేసి పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి పంపాలి.

(ఆ) కాదండీ, పై సూచనలలోని 7వ సూచన ఇలా స్పష్టంగా పేర్కొంటోంది. న్యాయాధికారుల ఎంపిక ప్రాథమికంగా ప్రతిభ, యోగ్యతల ప్రాతిపదికపై జరగాలి. ఎంపిక చేయడంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల వారికి వరుసగా 15 శాతం, 6 శాతం, 25 శాతం న్యాయోచిత ప్రాతినిధ్యం వుండేలా చర్య తీసుకోవాలి. అన్ని క్యాటగిరీలలోనూ మహిళలకు యుక్తమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలి. ప్రతిభ, యోగ్యతలు సమానంగా వున్నప్పుడు షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు మరియు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చును. ప్రతి జోన్ నియామక యూనిట్‌గా పరిగణించబడుతుంది.

జిల్లా కలెక్టర్లు షెడ్యూల్డు కులాల అడ్వొకేట్ల జాబితాను రూపొందించినపుడు అందులో అర్హులైన, తగిన షెడ్యూల్డు కులాల అడ్వొకేట్లను ఆయా జిల్లాల కోర్టులలో ప్రభుత్వ న్యాయాధికారులుగా ప్రభుత్వం నియమిస్తుంది. ఈ జి.ఒ. అములులోకి వచ్చిన తేదీ నుండి అనగా 6-12-2000 నుండి ఈనాటి వరకు సివిలు మరియు క్రిమినల్ విభాగాలు రెండింటిలోనూ ప్రభుత్వ న్యాయాధికారులుగా మొత్తం 289 మందిని నియమించడం జరిగింది. రాష్ట్ర మంతటిలోనూ ప్రభుత్వ న్యాయాధికారులుగా 13 మంది అర్హులైన షెడ్యూల్డు కులాల అడ్వొకేట్లు నియమించబడ్డారు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా పెద్ద సమాధానం ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలకు పూర్వం షెడ్యూల్డు కులాలలో కాని, షెడ్యూల్డు ట్రైబ్స్‌లో కాని, సరియైన అభ్యర్థులు లేనందువల్ల ఈ రికమండేషన్స్ వుండేవి కాదు. దాదాపు 10, 15 సంవత్సరాల నుంచి ప్రతి జిల్లాలోనూ ఈ క్యాటగిరీల క్రింద అభ్యర్థులు వున్నారు. కాని, 10 సంవత్సరాలుగా వారు పోరాటం చేసిన తరువాత 2000 సంవత్సరంలో జి.ఒ. నెంబర్ 187 రావడం జరిగింది. సగటున ప్రతి జిల్లాలోనూ 20 లా ఆఫీసర్ పోస్టులు వుంటున్నాయి. కాని ఆ నిష్పత్తిని రాష్ట్ర స్థాయిలో సబ్ కోర్టులలో కాని, ఇతర విచారణా సంస్థలలో కాని పాటిస్తున్నారా అని అడుగుతున్నాను.

అదే విధంగా మా నెల్లూరు జిల్లాలో 10 కోర్టులు వున్నాయి. ఆ 10 కోర్టులలోనూ ఎక్కడా ఈ నిష్పత్తిని పాటించిన పరిస్థితులు ఈ రోజు వరకూ లేవు. మొన్న ఎండోమెంట్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ అపవిత్రం అయిపోయిందని అన్నారు. ఈ రోజు నేను అడుగుతున్నాను, న్యాయ వ్యవస్థ అన్నిటికీ అతీతంగా, పవిత్రంగా వుండవలసిన సంస్థ, నేడు రాజకీయ కాలుష్యంతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోతోందనేది వాస్తవం. అందువల్ల ఆ కాలుష్యం న్యాయ వ్యవస్థకు తగలకుండా వుండేందుకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

( బెల్ )

మొత్తం మీద నెల్లూరు జిల్లాలో 10 కోర్టులు వుండగా అందులో 20 పోస్టులు వున్నాయి. అయితే వాటికి కాలపరిమితి అయిపోయిందని చెప్పి, ఇద్దరిని యాబ్రప్ట్‌గా కలెక్టర్‌గారు తొలగించారు. అదే కాలపరిమితి వున్న వారు నెల్లూరు జిల్లాలో లేరా అని అడుగుతున్నాను. అదే విధంగా లా ఆఫీసర్స్ క్యాటగిరీలో, నెల్లూరు జిల్లాలో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తారా లేదా అనేది అడుగుతున్నాను. ఈ పరిస్థితి ఒక్క నెల్లూరు జిల్లాకే పరిమితం కాదు. మొత్తం ఆంధ్ర రాష్ట్రానికే సంబంధించింది. మొత్తం ఏ కోర్టులోనూ రిజర్వేషన్లను పాటించడం లేదు. న్యాయ వ్యవస్థను మనమందరమూ కలసి కాపాడవలసిన అవసరం ఎంతైనా వుందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తూ, నేను అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు ఇవ్వాల్సిందిగ మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ : అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. ఖచ్చితంగా ఎక్కడైతే ప్యానెల్స్‌లో నేమ్స్ వస్తున్నాయో, అర్హులైన క్యాండిడేట్స్ వున్నారో, వారిని దృష్టిలో పెట్టుకుని నింపడం జరుగుతోంది. గత ప్రభుత్వాలు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించని పరిస్థితులు వుండేవి. ఆ కాలంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాలో అవైలబుల్ పర్సన్స్ లేకపోతే జోనల్ సిస్టమ్ పెట్టుకుని, ఆ జోన్‌లోని అవైలబుల్ క్యాండిడేట్స్‌ను తీసుకోవడం జరుగుతోంది. ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగానే ప్యానెల్స్ పంపించమని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది.

ఎవరైనా 6 సంవత్సరాల టెర్మ్ పూర్తయిన తరువాత ఇంకా అక్కడే వుంటే వారిని ఆటోమేటిక్‌గా రిమూవ్ చేసి, ప్రక్క ఆఫీసర్స్‌ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టమని చెప్పడం జరిగింది. ఎక్కడా వీటిలో అవకతవకలు వుండకుండా తగు చర్యలు తీసుకుంటున్నాము. నెల్లూరు జిల్లాకు సంబంధించి, అక్కడ జిల్లా కలెక్టర్ గారు పంపించిన ప్యానెల్‌లో పేర్లు వుంటే వాటిని ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుంది. జోనల్ సిస్టమ్ పెట్టాము, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను సక్రమంగా అమలు చేయడం జరుగుతోంది.

ఉ.9.50

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :– అధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఇవ్వడం బాగాలేదు. జిల్లా నుంచి కలెక్టరు ఏ విధంగా పంపిస్తున్నారు అన్న మాట మనం మననం చేసుకోవాలి. ఎవరైతే వారి చుట్టూ తిరుగుతున్నారో, డబ్బు ఖర్చు పెడుతున్నారో వాళ్లకు మాత్రమే లిస్టులో పేర్లను వేయడంలో రెకమెండ్ చేయడం చేస్తున్నారు. రెకమెండేషన్ లేనట్లైతే ప్యానల్‌లో పేర్లు రావడం లేదు. రెకమెండ్ చేయబడిన వారి పేర్లు మాత్రమే ప్యానల్‌లో వుంటున్నాయి. తమరు అసలు మొత్తం పోస్టులు ఎన్ని? అందులో ఎన్నిటిని ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు, మహిళలకు ఇచ్చారు? ఎన్ని పోస్ట్‌లు రిజర్వేషన్ వున్న వారితో పూరించడం జరిగింది తెలియజేయాలి. తమకు అన్యాయం జరుగుతున్నదంటూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళలు అంతా 2000 సంవత్సరం అంతా పోరాడి రిజర్వేషన్ జి.ఓ. 187 ను ప్రభుత్వం నుండి వారు తెచ్చుకున్నారు. కాబట్టి అటువంటి స్థితిలో ఈ పోస్టింగుల విషయమై మాకు ఖచ్చితమైన నిబద్ధతతో కూడిన వాస్తవాలు కావాలి. అదే విధంగా నెల్లురు జిల్లాలో వాళ్ల టర్న్ అయిపోయినప్పటికీ , ఒక పోస్ట్‌లో ఒకరిని అలాగే వుంచడం, మరొకరిని మాత్రమే తీసి వేయడం అన్నది ఎందుకు జరిగింది? దీనికి ఏమైనా రాజకీయ కారణాలు వున్నాయా? సోమశిల, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ల చుట్టూ తిరిగితే తప్ప పోస్టులను ఇవ్వడం జరగదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ పి. చంద్ర శేఖర్ :– అధ్యక్షా, ఇందులో రాజకీయాలేమీ లేవు, వుండవు. జిల్లా జెడ్జి నుండి ప్యానల్ లిస్ట్ తయారైన తర్వాత, దానిని కలెక్టర్ ద్వారా ఇక్కడ కు పంపడం, అది పరిశీలించబడడం జరుగుతుంది . నెల్లూరు జిల్లా గురించి స్పెసిఫిక్‌గా వారు ప్రశ్న వేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఎస్‌సిలను ఈ పోస్ట్‌లలో మేము అపాయింట్ చేశాము. స్పెసిఫిక్‌గా ఇన్ఫర్మేషన్ కావాలంటే వారికి ఇస్తాను. ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంది. ప్యానల్ లిస్ట్‌లో పేర్లు వస్తేనే మేము చేస్తున్నాము. ప్యానల్‌లో పేర్లు వేయడంలో రాజకీయం ఏమీ లేదు. జిల్లా జెడ్జి పరిధిలో పని చేస్తున్న న్యాయవాదుల లిస్ట్ వారి వద్ద వుంటుంది కాబట్టి , జెడ్జి ప్యానల్ లిస్ట్ తయారు చేసి పంపడం జరుగుతుంది. ఆయన పంపించిన పేర్లనే, ప్యానల్‌లో వున్న వాటినే ఇక్కడకు పంపించడం జరుగుతుంది తప్ప మరొకటి కాదు. ప్యానల్‌లోని పేర్లనే వారు పంపుతున్నారు తప్ప మరొకటి కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :– మేడమ్ గారూ, ప్యానల్‌లో ఉంటేనే ఇస్తున్నాము అని మంత్రి గారంటున్నారు. ఒకటికి నాలుగు సార్లు వారు ఆ విషయం చెబుతున్నారు. రెకమెండ్ చేసేప్పుడు అన్ని వర్గాలకు సరైన నిష్పత్తి ఇవ్వవలసిన అవసరం వుందా లేదా? జి.ఓ వచ్చి రెండు సంవత్సరాలయింది. ఆ జిఓ ప్రకారం అపాయింట్‌మెంట్స్ ఇచ్చారా లేదా? అసలు ఎన్ని ఇచ్చారు? నేను నెల్లూరు జిల్లాను గురించి అడగడం లేదు. ఈ జి.ఓ ను ఖచ్చితంగా అమలు పరచాలని అడుగుతున్నాను.

శ్రీ పి. చంద్ర శేఖర్ :– అధ్యక్షా, జిల్లా జెడ్జ్ గారు ఎవరి రెకమెండేషన్ మీదా పేర్లు పంపించడం జరగదు. ఆయన తన సొంత విశేషాధికారాలను ఉపయోగించడం జరుగుతుంది. ఫలానా పేరు అని చెప్పి అందులో రాయించుకునే విధంగా ఇక్కడ ఎవరూ చేయడమూ లేదు, ఆ అధికారం ఎవరికీ లేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించి స్పెసిఫిక్‌గా వుండదు. ప్యానెల్ లో పేర్లు వస్తే తప్పకుండా కన్సిడర్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :– మేడమ్ స్పీకర్, మీద్వారా మంత్రి గారిని అడిగేది రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఎన్ని పోస్టులు వున్నాయి? వాటిలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బిసి లకు మహిళలకు ఎంతమందికి ఇచ్చారు? ఆ విషయాలను నిర్దిష్టంగా తెలుపవలసిందిగా అడుగుతున్నాము. అదే విధంగా రెకమెండ్ చేసేప్పుడు ఈ క్యాటగిరీలను పంపించమని మీరు ఏమైనా స్పెసిఫిక్‌గా ఆర్డర్స్ ఇవ్వబోతున్నారో లేదో తెలియ జేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్ర శేఖర్ :- అధ్యక్షా , రిజర్వేషన్స్ పాటించమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. రిజర్వేషన్స్‌ను పాటించడం జరిగింది. దాని ప్రకారం పేర్లు ప్యానల్‌లో పంపడం జరుగుతుంది ప్యానెల్‌లో వచ్చిన పేర్లను తప్పకుండా కన్సిడర్ చేస్తున్నాము. తెలియని విషయాలను తెలుసుకుని ఏ విధంగా చేయాలో తెలుసుకుని జిల్లా జెడ్జి పంపించిన ప్యానెల్ లిస్ట్‌లోని వారి పేర్లనే కన్సిడర్ చేయడం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్యానెల్‌కు ఎటువంటి సంబంధం లేదు. జిల్లా జెడ్జి ప్యానల్ లిస్ట్ పంపించాలి.

( అంతరాయం )

అధ్యక్షా, సభ్యుల ఆందోళన నాకు అర్థమైంది. మేము హైకోర్ట్ రిజిస్ట్రార్ ద్వారా జిల్లా జెడ్జ్‌లను కూడా రిక్వెస్ట్ చేయడం జరుగుతోంది. ఇక ముందు వచ్చే ప్యానెల్స్‌లో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- అధ్యక్షా,ఇప్పటికి కూడా మంత్రి గారు సరైనటువంటి సమాధానం ఇవ్వలేదు.

మేడమ్ స్పీకర్ :- ప్రశ్నకు సమాధానం చెబుతున్నపుడు దానిని మీరు వినాలి. మీరు చెబుతున్నపుడు మంత్రి గారు ఏ విధంగా వింటారో, వారు సమాధానం చెప్పినపుడు మీరు వినాలి. ఏమిటండీ ఇది. ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- అమ్మా , నేను వింటున్నాను. ఇయర్ ఫోన్ కూడా పెట్టుకుని వినడం జరుగుతోంది. ఇప్పటికీ మంత్రి గారు అడిగిన దానికి సరైన సమాధానం ఇవ్వలేదు. ఏ నిష్పత్తిలో ఇచ్చారు అన్నది వారు చెప్పాలి. మేము ప్యానల్‌లో పేరు వస్తే ఇస్తున్నామంటున్నారు. ఆ ప్యానెల్‌లో మీ ఇష్టమున్న వారి పేర్లు రాలేదని కలెక్టరు దగ్గర నుంచి ఎన్ని సార్లు ఈ రాష్ట్రంలో ప్యానెల్ లిస్ట్‌లు వెనుకకు పోయాయో ఒకసారి సభ దృష్టికి వస్తే వాస్తవాలు బయట పడతాయి. కరెక్టు నిష్పత్తి వారు చెప్పలేదు. ఎంత మందికి రిజర్వేషన్‌ను ఏ నిష్పత్తిలో ఇచ్చారో , ఎంతమంది ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు, మహిళలు వున్నారో సభకు తెలియజేయాలి. నేను మా నెల్లూరు జిల్లాకు సంబంధించి అడగడం లేదు. మొత్తం రాష్ట్రానికి సంబంధించి అడుగుతున్నాను.

( అంతరాయం )

శ్రీ పి. చంద్ర శేఖర్ :- అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను. 6.12.2000 నుంచి ఈనాటి వరకు దాదాపు 237 మందిని అపాయింట్ చేశాము. అందులో 144 మంది ఓ.సి లు, 72 మంది బిసి లు, 21 మంది ఎస్‌సిలు, 18 మంది మహిళలు ఉన్నారు. ఇది ప్రాతిపదిక అనుసారమే ఇవ్వడం జరిగింది. ఎన్ని పోస్టులు ఖాళీలు వున్నాయన్న విషయాలు తెలియదు. దీనిలో అపాయింట్ చేయడానికి ఒక టైము, రిటైర్‌మెంట్ ఒక టైము అంటూ ఏదీ వుండదు. ఎప్పుడు వెకెన్సీలు వస్తే అప్పుడు ఆ పోస్టును ఫిలప్ చేయడం జరుగుతుంది. వెకెన్సీలు వస్తే వెంటనే ప్యానెల్ రాదు. కలెక్టరు గారికి ప్యానెల్‌కు సంబంధించి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. వారు ప్యానెల్ లిస్ట్ వచ్చిన తర్వాత మాకు పంపుతారు. ఎవరైనా టర్మ్ పూర్తి చేసినట్లైతే, రెండవ టర్మ్ చేసినట్లైతే, అది పూర్తి కాగానే ప్రక్కన వున్న వాళ్లను ఇన్‌చార్జ్ చేసి, వీరిని తీసి వేయాల్సి వుంటుంది. అప్పుడు ప్యానెల్ పంపవలసిందిగా చెప్పడం జరుగుతుంది. ఆ ఖాళీలను పూరించడం జరుగుతుంది. ఖాళీలు స్పెసిఫిక్‌గా ఇన్ని అని చెప్పడానికి లేదు. 15 శాతం వుండాలి. కానీ అది ఇప్పుడు తక్కువ గా వుంది. దాదాపు 12 శాతమో, 13 శాతమో వచ్చింది.

మిగతా వాటిని కన్సిడర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ప్యానెల్‌లో పేరు రావాల్సి వుంటుంది. వచ్చినపుడు తప్పని సరిగా కన్సిడర్ చేయడం జరుగుతుంది. పేర్లు జిల్లా స్థాయిలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ ద్వారా వచ్చినట్లైతే తప్పకుండా కన్సిడర్ చేస్తాము. వారి ద్వారా ప్యానెల్‌లో పేర్లు రావాల్సి వుంటుంది. బలహీన వర్గాలం వారికి అన్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని వారంటున్నారు. ఈ ప్రభుత్వం రిజర్వేషన్స్ విషయంలో గత ప్రభుత్వాలు ఇవ్వని విధంగా ఈ ప్రభుత్వం రిజర్వేషన్స్ ఇవ్వడం జరుగుతోంది. కాంగ్రెసు పార్టీ వాళ్లు అప్పటి న్యాయ శాఖ వారు బిసి, ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు హీనంగా మాట్లాడారు. మరి అప్పుడు ఈ సభ్యులు మాట్లాడలేదు. ఈ రోజు మేము రిజర్వేషన్స్ ఇస్తూ వుంటే , వారి పేర్లను కన్సిడర్ చేస్తూ వుంటే దానికి గొడవలు పెడుతున్నారు. బలహీన ర్గాల, ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు తప్పకుండా మేము కన్సిడర్ చేయడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాము.

ఉ.10.00

(అంతరాయం)

శ్రీ ఎ.వివేకానందరెడ్డి :-అధ్యక్షా, గత ప్రభుత్వాలని అన్నారు. అది తప్పు. ఆ రోజు, ఆ సమయంలో ఎక్కువ మంది లేకపోవడం వల్ల ఈ జి.ఓ. రాలేదు.

(అంతారాయం)

మంత్రులు కూడా ఈపని చేస్తే ఎట్లా?

(అంతారాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, వివేకనందరెడ్డి గారు మాట్లాడుతూ, ఆ రోజు ఎక్కువ మంది లేకపోవడం వల్ల ఇవ్వలేదని అన్నారు. ఎక్కువ మంది లేకపోవడం కాదు, మంచి మనసు లేకపోవడం వల్లనే బలహీన వర్గాల వారికి ఇవ్వలేదు. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు లా ఆఫీసర్స్ నియామకాల్లో రూలాఫ్ రిజర్వేషన్ ఉండాలని స్పెసిఫిక్‌గా పెట్టి ప్రభుత్వం యింప్లిమెంట్ చేసింది. తరువాత వీరి (కాంగ్రెస్) ప్రభుత్వం వచ్చినప్పుడు, మేము (తెలుగుదేశం) ప్రతిపక్షంలో ఉండి యింప్లిమెంట్ చేయమని అడిగితే, సమరసింహారెడ్డి గారు మంత్రిగా ఉండి సమాధానం చెప్తూ, " Merit cannot be a casuality for the sake of reservation " అని అన్నటువంటి మహా వ్యక్తులు. ఆ రోజు కూడా ఈ సభలో ఉన్న సభ్యులే చాలా మంది ఉన్నారు. ఆ రోజు హౌజ్‌లో చాలా రభస జరిగింది. బలహీన వర్గాల వార్ని కించపరిచే విధంగా మాట్లాడారు. మీకు చిత్తశుద్ధి లేదు కాబట్టే రిజర్వేషన్ తీసేశారు. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వంకి చిత్తశుద్ధి ఉంది. కాబట్టే, ఈరోజు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ఇస్తాము. ఎక్కడ ఖాళీలు ఉంటే అక్కడ అవకాశాలు వీకర్ సెక్షన్స్ వారికి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, బలహీన వర్గాలంటే ఎవరికి ఏ మేరకు ప్రేమ ఉందన్న విషయమ్మై యనమల రామకృష్ణుడు గారు సర్టిఫికెట్ మాకు ఇవ్వాల్సిన అవసరం లేదు. కానీ, 2001వ సంవత్సరంలో అడ్వకేట్స్ చాలా రకాలుగా పోరాటం చేస్తేనే జి.ఓ.ఎమ్.ఎస్. నెం.187ని 2001వ సంవత్సరంలో విడుదల చేశారు. జి.ఓ. జారీ చేసిన తరువాత ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు మహిళలకు ఇవ్వాల్సిన కోటా మేరకు మీరు ఇచ్చారా? లేదా? ఇవ్వకపోతే ఎప్పటి లోపు ఇస్తారు. Let us come down to the broad facts. ఇప్పటికి ఇంకా ఎన్ని వేకెన్సీలు ఉన్నాయి. ఇచ్చే వేకెన్సీలను, including the vacancies of judges మొత్తం ఎస్.సి., ఎస్.టి. బి.సి. మరియు మహిళలకు ఇస్తారా? లేదా?

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. రిజర్వేషన్ ప్రకారంగా, ఏ ఏ వర్గాల వారికి వెకెన్సీలు రావాలో వారికి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. దీంట్లో అనుమానాలకు తావు లేదు. ప్యానల్‌కి జిల్లా జెడ్జిగారు పేర్లు పంపాలి. జిల్లాలో

అభ్యర్థులు దొరకడం లేదని జోనల్ సిస్టమ్ పెట్టాము. ఆ జోన్‌లో ఎక్కడ నుండి పేరు వచ్చినా కన్సిడర్ చేయడం జరుగుతోంది. ప్రభుత్వానికి బలహీన వర్గాలపైన, ఎస్.సి. ఎస్.టి. లపైన ప్రేమ, గౌరవం ఉంది. వారి అభివృద్ధి కోసం పాటు పడుతోంది. దీంట్లో అనుమానం అక్కరలేదు. దీనిని రాజకీయం చేయవద్దని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, వేకెన్సీలు ఉన్న జడ్జీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్లు, వీరికి సంబంధించిన పోస్టుల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ అయ్యే వరకు ఖాళీగా పెట్టి, సామాజిక వర్గాల వారికే ఇవ్వడానికి ఖచ్చితమైన కమిట్‌మెంట్ ఇస్తారా? లేదా? ఒకవేళ పర్టిక్యులర్ డిస్ట్రిక్ట్‌లో లేకపోతే, జోనల్ విధానం ద్వారా అమలుచేస్తున్నారని అంటున్నారు. ఫైన్ మాకు అభ్యంతరం లేదు. అంత వరకు ప్రతి వేకెన్సీ ఈ సామాజిక వర్గాల వారికి ఇవ్వడానికి మీరు కమిట్‌మెంట్ ఇస్తారా ? లేదా? చెప్పండి.

శ్రీ పి.చంద్రశేఖర్ :- సభ్యులు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఒక ప్లేస్‌లో మున్సిఫ్ మ్యాజిస్ట్రేట్ కోర్టు ఉంటే, అక్కడ రిజర్వేషన్ ప్రకారంగా ఆ జోన్‌లో ఒక వేకెన్సీ రావాలంటే, మున్సిఫ్ మ్యాజిస్ట్రేట్ కోర్టులో ప్యానల్ వచ్చినప్పుడు, ఆ కోర్టులో రిజర్వేషన్ కలవారు ఎవరూ ప్రాక్టీసెస్ చేయకపోతే ఆ ప్యానల్ ఆపివేయలేము. అందుకని బ్యాక్‌లాగ్ వేకెన్సీ ఉండదు. వేకెన్సీ ఎప్పుడు వస్తుందో కూడా చెప్పలేము. ఒక కోర్టులో ఒక రకంగా వేకెన్సీ క్రియేట్ ఔతుంది. కాబట్టి తప్పకుండా చేస్తామని చెపుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇవి పూర్తిగా పొలిటికల్ అప్పాయింట్‌మెంట్స్. జుడీషియల్ ఆఫీసర్స్‌కి సంబంధించి కన్వెన్షన్ ఉంది. ఈ మధ్య జరిగింది. వారికి జరుగుతున్న అన్యాయాలను ఈ ప్రభుత్వం లెఖ్ఖ చేయమని తీసుకోవడం లేదు. జోనల్ విధానం అమలు పరుస్తోంది, ఒక పర్టిక్యులర్ కోర్టులో వేకెన్సీ వస్తే, ప్రక్క కోర్టు నుంచి అడ్వకేట్స్‌ని తీసుకురావావడానికి వీలు లేకపోయినా, కలక్టర్‌గారు పర్టిక్యులర్ ప్యానల్‌ని పంపించినప్పుడు ఈ క్యాటగిరికి సంబంధించిన అభ్యర్థులు లెకపోతే ఆ ప్యానల్ మళ్లీ తిప్పి పంపించడానికి అధికారం ఉన్నా, ఇది చేస్తాని క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇవ్వకపోవడానికి నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :- మంత్రి గారు క్యాటగారికల్‌గా చెప్పినా, ఏదో ప్రొటెస్ట్ చేయాలనే ఉద్ధేశ్యంతో వీరు చేశారు. మళ్లీ ఒకసారి ప్రభుత్వం తరఫున క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. ఒక వేళ ప్యానల్‌లో వారు రాకపోతే, Governement will give clear instructions to all the persons who are sending panel to see that names of the weaker sections should be sent to the Government for filling up of the weaker section posts. క్యాటగారికల్‌గా చెపుతున్నాము. కొన్ని ఫిలప్ చేశారు. భవిష్యత్తులో కూడా ఫిలప్ చేస్తాము. ఇంకా ఎక్కడైనా వేకెన్సీలు ఫిలప్ చేయాల్సి వచ్చినప్పుడు, అవన్నీ కన్సల్‌టేషన్ చేసి, ఒకవేళ జిల్లాలో లేకపోతే State as a whole కన్సిడర్ చేసి ఆ పర్సంటేజీ ఫిలప్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుంది.

## రాష్ట్రంలో కేంద్ర పథకాల అమలు

ప్రశ్న నెం.76(7216)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కేంద్ర పథకాలను రాష్ట్రాలకు బదిలీ చేయాలని కేంద్రం ప్రతిపాదిస్తున్న విషయం వాస్తవమేనా ?
(ఆ) అయితే, ఆ పథకాల వివరాలు ఏమిటి?
(ఇ) రాష్ట్రంలో అమలు పరుస్తున్న కేంద్ర పథకాలు ఎన్ని ?

**ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ వై.రామకృష్ణుడు ):**

(అ) అవునండి.
(ఆ) ఈ క్రింది తొమ్మిది పథకాలను బదిలీ చేయాలని ప్రతిపాదించడం అయింది.

1. గ్రామీణ కుటుంబ సంక్షేమ కేంద్రాలు
2. పోస్టుమార్టమ్ సెంటర్లు
3. గ్రోత్ సెంటర్ పథకం
4. సామాజిక/ఇన్‌స్టూషనల్ బయోగ్యాస్ ప్లాంట్లు
5. మెరుగు పరచిన పొయ్యిలు
6. జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం (ఎస్.ఎస్.ఎ.పి.)
7. అన్నపూర్ణ
8. వికలాంగుల ఉపాధికల్పన

మొదటి నుండి ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకోవడం జరిగింది. Centrally sponsored schemes ఏవైతే ఉన్నాయో ఇవన్నీ అబాలిష్ చేసి ఆ ఈక్వల్ అమౌంట్‌ని స్టేట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలని all States demand చేస్తున్నాయి.
ఉ.10.10

దాంట్లో భాగంగానే 49 సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ డిస్‌కంటిన్యూ చేయాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకోవడం జరిగింది. 159 సెట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్స్ 52 సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్స్‌గా మెర్జి చేయడం జరిగింది. అదే విధంగా 9 సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్స్ రాష్ట్ర ప్రభుత్వానికి ట్రాన్సుఫర్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏప్రియల్ ఒకట తేదీ, 2002 సంవత్సరం నుంచి 195 స్కీమ్స్ ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి. ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియపరుస్తున్నాము. సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్స్ అన్నీ కూడా ఎబాలిష్ చేసి వాటికి సంబంధించిన ఎమౌంట్ స్టేటు గవర్నమెంటుకు ఇచ్చినట్లయితే స్టేట్ గవర్నమెంటు ప్రయారిటీస్‌ను బట్టి ఆ యొక్క ఎమౌంటును యాలకేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. I want to reiterate our stand once again through this House.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు:అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ద్వారా స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే డబ్బు సద్వినియోగం అవుతుందో, దుర్వినియోగం అవుతుందో అనేది రాష్ట్ర ప్రభుత్వాలకు అజమాయిషి కాని దానికి సంబంధించిన వివరాలు కాని తెలియకపోవడం వల్ల చాలా నష్టం జరుగుతోంది. జాతీయాభివృద్ధి మండలి సబ్‌కమిటిలో సభ్యులుగా ఎవరు ఉన్నారో దానికి చేసిన సిఫార్సులు కొన్ని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇచ్చిన డబ్బు గ్రాంటు ఇన్ ఎయిడ్‌గా మార్చే ఆలోచన ఏమైనా వుందా? పార్లమెంటు సభ్యులకు కేంద్ర ప్రభుత్వ పథకాలకు పర్యవేక్షణ అధికారాన్ని కట్టబెడుతున్నారు. దాంట్లో భాగంగా శాసన సభ్యులను కూడా ఇన్‌వాల్వుచేసే ఆలోచన ఏమైనా ఉన్నదా, మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, రూరల్ డిపార్టుమెంటు మినిస్ట్రి ఈ మధ్యనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎక్కడైతే గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కీమ్స్ ఉంటాయో అక్కడ ఎంపిస్‌కు కొంత ఆథరైజ్ చేస్తూ రెవ్యూ చేయడానికి వాళ్లకి ఇచ్చారు. ఎంఎల్ఏలును ఇన్‌వాల్వు చేయాలంటే వాళ్లే నిర్ణయం తీసుకోవాలి. I would like to inform the Government of India about the mood of the House.

## కార్నియా మార్పిడులకై వ్యవసాయ కార్మికులకు రాయితీలు

ప్రశ్న నెం .77(5978)

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో చాలా మంది పిల్లలు కంటి జబ్బులతో బోధ పడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఆ) నేత్రదానాలు, విషయంలో ప్రభుత్వం ఉద్దేశించిన ప్రత్యామ్నాయ చర్యలు గురించి సరి అయిన అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిన విషయం వాస్తవమేనా?
ఇ) వ్యవసాయ కూలీలు, కార్మికులకు కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం రాయితీలు ఇచ్చే/తక్కువ ధరలను నిర్ణయించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

**డా. కోడెల శివప్రసాదరావు:**

అ) అవునండి.
ఆ) లేదండి.
ఇ) పేద రోగులకు కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో సహా అన్నీ ఆపరేషన్లను ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేయడం జరుగుతున్నది.

డా. కె.లక్ష్మణ్:అధ్యక్షా, వాస్తవంగా రాష్ట్రం మొత్తం మీద పిల్లలేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పేద వర్గాలు చాలా మంది దీనివల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరం వుంది. మనకు

కార్నియల్ ఎవైల్‌బుల్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మనం గమనిస్తున్నాము. రాష్ట్రంలో కార్నియల్ మార్పు అవసరం వున్న సంఖ్య ఏ మేరకు వుంది. అందుబాటులో ఉన్న కార్నియల్ సంఖ్య ఎంత వుంది. అవసరాలకు అందుబాటులో ఉన్న అవసరాల వ్యత్యాసాన్ని పూడ్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు ఏమిటి? నేత్రదాన ఉధ్యమం వ్యాప్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? హైద్రాబాదులో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో రమా, రమి 15 వేల మంది దాకా చనిపోతున్నారు. అందులో 50 శాతం మేరకు నేత్రదానం చేయడం జరగడం లేదు. దీనిని ఉద్యమం వ్యాప్తిగా తీసుకోడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? ప్రత్యేకంగా మనకు ఉన్న సేవా సంస్థలు ద్వారా ఐ బ్యాంక్‌లు ఏర్పాటు చేయాలి. అసెంబ్లీ నుంచే ఐ డొనేషన్సు ప్రారంభం అయితే ముఖ్యమంత్రిగారు మొదలు కొని శాసన సభ్యులు కూడా ఐ డొనేషన్ చేయడానికి మనం స్ఫూర్తిగా వుంటాము. కాబట్టి దాని పట్ల ప్రభుత్వం చొరవ తీసుకోడానికి సిద్ధంగా వున్నారా, మీ ద్వారా అడుగుతున్నాను.

డా. కోడెల శివప్రసాద్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాల ముఖ్యమైన ప్రశ్న లేవనెత్తారు. రాష్ట్ర జనాభాలో 1.84 శాతం అంటే దాదాపు 15 లక్షల మంది అంధత్వంతో ఉన్నారు. అదే విధంగా 8.09 శాతం అంటే 65 లక్షల మంది తీవ్రమైన దృష్టిదోషంతో ఉన్నారు. 16 సంవత్సరాల లోపల పిల్లల్లో అందత్వంతో ఉన్నారు. దీనికి ప్రధాన కారణాలు చూసినట్లయితే 44 శాతం శుక్లాలతోటి, తీవ్రమైన దృష్టిలోపంతో అంధత్వం వచ్చిన వాళ్లు 16.3 శాతం మంది ఉన్నారు. 8.2శాతం రెటినియల్ డిసీజ్‌తో 10.9 శాతం అంధులు అయినటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. దీనికి కావలసిన వైద్యం గురించి నట్లు ఆలోచించినట్లయితే లక్ష్మణ్‌గారు చెప్పినట్లు ట్రీట్‌మెంట్సుతోబాటు కార్నియల్ గ్రాఫ్ట్స్ చేయవలసిన అవసరం వుంది. దానినే నేత్ర మార్పిడి అంటారు. రాష్ట్రంలో కార్నియల్ కలక్షన్సు చూస్తే సంవత్సరానికి 1800 మాత్రమే చేస్తున్నాము. కార్నియల్ గ్రాఫ్ట్స్ ఆపరేషన్సు చూసినట్లయితే సుమారుగా 1300 ఆపరేషన్సు చేస్తున్నాము. ఇంకాదీనిని పెంచడం కోసం కార్నియల్ కలక్షన్సు కోసం కార్నియల్ గ్రాఫ్ట్స్ కోసం కాని ట్రాన్సుప్లాంటేషన్ పాలసీని కొత్త విధానం చేయాలని ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అసెంబ్లీలోని శాసన సభ్యులు అందరూ నేత్ర దానం చేసినట్లయితే it will be an inspiration for all others. ముఖ్యమంత్రిగారు నేత్రదానం చేశారు, నేను నేత్ర దానం చేశాను. అందరు కనుక చేసినట్లయితే at least some people will come forward. అంధత్వంతో బాధపడే వాళ్లకి అనేక మందికి చూపు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. దానికి ప్రమోట్ చేయడం కోసం ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్సుతో హైద్రాబాదులో ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రిలో ఒక నేత్ర బ్యాంక్‌ను ఏర్పాటు చేశాము. రాష్ట్రంలో 6చోట్ల రీజనల్ ఐ బ్యాంక్స్ , రాష్ట్రంలో ఎక్కడైనాసరే ఎవరైనా నేత్ర దానం చేయాలంటే వాళ్లు ఇచ్చే నేత్రాన్ని తీసుకోవడం ఒక ఎత్తు అయితే, దానికి స్టోరు చేయడం నేత్ర దానం చేయడం చేసి కార్నియల్ గ్రాఫ్ట్స్ ఇచ్చినట్లయితే చూపు వస్తుంది. అంటే అక్కడ ఆపరేషన్ చేయడం కోసం డాక్టర్సు ట్రైనింగ్ , ఐ బ్యాంక్ ఏర్పాటు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు ఈ ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. Andhra Pradesh Right to Eye Society ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగారు దానికి అధ్యక్షులుగా , డా. జి. నాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల రాష్ట్రంలో నేత్ర వైద్యానికి నేత్రాలు గురించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం కోసం చిన్న పిల్లలో చూసినట్లయితే దాదాపు 10 per cent school going children are having some sort of eye problem. వాటిని కూడా మనం నివారించవలసిన అవసరం వుంది. అలాంటి వాళ్లకి సంవత్సరానికి కనీసం ఒకసారి అయినా నేత్ర పరిక్షలు చేసి తగు జాగ్రత్తలు చేయవలసిన అవసరం వుంది ఈ దిశలో ప్రభుత్వం కృషి చేస్తావుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ఔషధ సేకరణకోసం నిధుల కేటాయింపు

ప్రశ్న నెం .78(7051)

సర్వశ్రీ డి. శివరామ్(కందుకూరు), కాగిత వెంకటరావు, డి. నరేంద్రకుమార్ (పొన్నూరు)- గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2002-2003 సంవత్సరానికి ఆరోగ్య రంగం కోసం రూ.1588.57 కోట్ల బడ్జెటు కేటాయింపు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అందులో నుండి ఎ.పి.హెచ్.ఎం .హెచ్.ఐ.డి.సి. ద్వారా మందుల సేకరణ పరికరాల కొనుగోలు కోసం ఏ మేరకు నిధులను కేటాయించారు?

**డా. కోడెల శివప్రసాదరావుః**

అ) 2002-2003 ఆర్థిక సంవత్సరం బడ్జెటులో రూ.1549.03 కోట్లను కేటాయించడం జరిగింది.
ఆ) ఆరోగ్య రంగానికి కేటాయించిన బడ్జెటులో నుండి మందుల సేకరణ కోసం 2002-2003 సంవత్సర బడ్జెటులో రూ.81 కోట్లను కేటాయించడమైంది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా 2002-2003 సంవత్సరంలో పరికరాల కొనుగోలు కోసం ఎట్టి బడ్జెటును కేటాయించలేదు. అయితే ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృ హనిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మందులను సేకరిస్తున్నదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.డి.శివరామ్:అధ్యక్షా, మంత్రిగారు సమాధానం కొంతవరకు కరెక్టుగా వుంది. కాని బడ్జెటు పెంచడం జరిగింది అందుకు నేను ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. ఈ వైద్య, విధాన పరిషత్తు ఆసుపత్రులలో అవి ఇవి కట్టి మంచి స్ట్రక్చర్సు ఇచ్చిన తరువాత అక్కడ డాక్టర్సు మాత్రం కౌన్సిలింగ్‌లో పోస్టు చేస్తున్నారు. కౌన్సిలింగ్ అయిన తరువాత వచ్చి చేరడం లేదు. కందుకూరులో డాక్టరును వేస్తే కౌన్సిలింగ్ ప్రమోషన్ మీద వారు వచ్చారు. అక్కడికి వచ్చిన 120 రోజుల సర్వీస్‌లో 108 రోజులు ఆయన సెలవులో పోయినారు.
ఉ.10.20

వీటిమీద ఎలాంటి యాక్షన్ తీసుకుంటున్నారు? మందుల డిస్ట్రిబ్యూషన్ చాలా లోపభూయిష్టంగా ఉన్నది. గతంకన్నా మందుల సరఫరా బాగా పెంచారు. క్వార్టర్‌కు రూ.25,000 చొప్పున సంవత్సరానికి రమారమి లక్ష రూపాయల మందులు ఒక్కొక్క పి.ఎ.సి.కి ఇస్తున్నారు. వీరు క్వార్టర్లీ ఇచ్చే పద్ధతి చూస్తుంటే వీరు ఇచ్చే టైమ్‌కే క్వార్టర్ అయిపోతోంది. వీలైనంత తొందరలో, క్వార్టర్ బిగినింగ్‌లోనే మందులు డిస్ట్రిబ్యూట్ చేసే అవకాశాన్ని మంత్రిగారు ఎగ్జామిన్ చేసి దానిని వేగతరం చేస్తే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా పరికరాల కొనుగోలులో కొన్ని లోపభూయిష్టమైన పరికరాలు కూడా వస్తున్నాయి. వాటిని రిపెయిర్ చేయించాలంటే చాల టైమ్ పడుతోంది. 1999లో రిపెయిర్‌కు వచ్చింది 2002 సంవత్సరానికిగాని రిపెయిర్ కావటంలేదు. Unless you provide some money to them, వెంటనే వీటిని రిపెయిర్ చేసుకునే పద్ధతి లేకపోతే లక్షలాది రూపాయలుపెట్టి కొనుగోలు చేసిన ఈ పరికరాలు రూ.5,000 వంటి చిన్న మొత్తం కూడా పెట్టి రిపెయిర్ చేయించుకోనందున నిరుపయోగంగా ఉండిపోయి ఆ లక్షలాది రూపాయలు వేస్ట్ అయ్యే అవకాశం ఉన్నది. ఈ అవరోధాన్ని దాటే విషయం మంత్రిగారు ఆలోచించాలి. రూ.1500 కోట్ల పెద్దమొత్తానికి బడ్జెట్ పెంచుకుని డాక్టర్సను ప్రొవైడ్ చేయలేకపోతే ప్రయోజనం ఉండదు. మందులు కావాలి, డాక్టర్స్ కావాలి, పేషంట్స్ కావాలి. ఈ లింక్ లేకపోతే ఆరోగ్య వ్యవస్థే దెబ్బతింటుంది. డాక్టర్స్, నర్స్‌లు సక్రమంగా విధులకు హాజరయ్యే విధానాన్ని మంత్రిగారు ఏవిధంగా తీసుకువస్తారని అడుగుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు: ప్రభుత్వం మందుల కోసం గతంలోకంటే చాలా ఎక్కువ మొత్తాన్ని కేటాయించింది. 1998-99 సంవత్సరంలో కేవలం రూ.23.74 కోట్లు ఉంటే దానిని 2002-03 సంవత్సరం వచ్చేసరికి రూ.81 కోట్లకు పెంచటం జరిగింది. ఎ.పి. వైద్య విధాన పరిషత్ హాస్పటల్‌లోగాని, టీచింగ్ హాస్పటల్‌లోగాని ఒక్కొక్క పడకకు క్వార్టర్‌కు రూ.2,000 చొప్పున సంవత్సరానికి రూ.8,000 మందుల కోసం ఇస్తున్నాము. డాక్టర్స్‌గురించి చెప్పారు. డాక్టర్స్ ఎవరైనా మూడు నెలలకంటే ఎక్కువ సెలవుపెడితే టెర్మినేట్ చేయటానికి సిఫారసు చేస్తున్నాము తప్పితే లాంగ్ లీవ్‌ను పర్మిట్ చేయటంలేదు. ఎందుకంటే లాంగ్ లీవ్ పెట్టేవారిలో జెన్యూన్ రీజన్స్ ఉన్నవారికంటే నాన్‌జెన్యూన్ రీజన్స్ ఉన్నవారే ఎక్కువ ఉన్నారు. కనుక ఆవిధంగా ఎంకరేజ్ చేయటంలేదు. పి.ఎ.సి.లు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కంట్రోల్‌లో ఉన్న హాస్పటల్స్ ఉన్నాయి. ఒక్కొక్క ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు రూ.18,000 నుండి రూ.65,000 వరకు క్వార్టర్లీ మందుల కోసం ఇస్తున్నాము. ఆవిధంగా మందుల కొరత లేకుండా చేస్తున్నాము. మందులు అయిపోయే ముందే డాక్టర్స్, సూపరింటెండెంట్స్ ఇండెంట్ పంపించినట్లయితే కంటిన్యూటీలో మందులు సరఫరాచేయటానికి ప్రయత్నిస్తున్నాము. గ్యాప్ రాకుండా ముందుగానే ఇండెంట్ పంపించమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాము. ఎక్విప్‌మెంట్‌గురించి చెప్పారు. ఎ.పి.ఆర్.పి., ఎ.పి. ఫస్ట్ రిఫరల్ సిస్టమ్‌లో కానీయండి అనేక కోట్ల రూపాయలుపెట్టి ఎక్విప్‌మెంట్ కొంటున్నాము. ఆ ఎక్విప్‌మెంట్ పనిచేసేప్పుడు ఏదైనా రిపెయిర్ వస్తే వాటిని రెక్టిఫై చేయటానికి మన డిపార్ట్‌మెంట్‌లో ఒక మెయింటెనెన్స్ ఇంజనీర్ ఉన్నారు. ఎప్పటికప్పుడు ఈ రిపెయిర్స్ చేయటానికి తగినటువంటి శ్రద్ధ తీసుకుంటున్నాము.

## కర్నూలు జిల్లాలో బనవాసి జెర్సీ పశుగణ క్షేత్రం ఏర్పాటు

ప్రశ్న సంఖ్య.79(5946)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవ పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

అ) కర్నూలు జిల్లాలో బనవాసి జెర్సీ పశుగణ క్షేత్రాన్ని ఏ తేదీన స్థాపించారు?

ఆ) దానిని స్థాపించినప్పుడు సదరు క్షేత్రం అధీనంలో ఉన్న భూమి ఎంత? ఇప్పుడు దాని అధీనంలో ఉన్న భూమి ఎంత?

ఇ) సదరు క్షేత్రానికి సంబంధించిన భూమిని అనేక ఇతర శాఖలకు అప్పగించిన మాట వాస్తవమేనా? అయితే, వాటికి అప్పగించిన భూమి విస్తీర్ణంతోపాటు ఆ శాఖల వివరాలు ఏమిటి?

ఈ) సదరు క్షేత్రంలో మేలురకం జాతి పశువుల అభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాలకు, వాటివల్ల భంగం వాటిల్లుతున్న మాట కుడా వాస్తవమేనా?

ఉ) అయితే సదరు క్షేత్రం భవిష్యత్తు ఏమిటి?

**పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధిశాఖామంత్రి (శ్రీ నిమ్మల కిష్టప్ప):**

అ) 4-1-1956వ తేదీన స్థాపించడమయినది.

ఆ) ఈ క్షేత్రాన్ని స్థాపించినప్పుడు దాని అధీనంలో ఉన్న భూమి విస్తీర్ణం 2094 ఎకరాలు. దీని అధీనంలో ప్రస్తుతం ఉన్న భూమి విస్తీర్ణం 2029 ఎకరాలు.

ఇ) అవునండీ.

వివిధ సంస్థలు / శాఖలకు కేటాయించిన భూమి వివరాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి:-

1. జవహర్ నవోదయ విద్యాలయానికి --- 34.00 ఎకరాలు

2. ఆంధ్రప్రదేశ్ బాలికల నైవాశిక పాఠశాలకు --- 21.87 ఎకరాలు

3. ఆంధ్రప్రదేశ్ డి.డి.సి. మిల్క్ ఛిల్లింగ్ సెంటర్‌కు --- 4.88 ఎకరాలు

4. స్టోన్ కట్టర్ల పునరావాసానికి --- 4.25 ఎకరాలు

మొత్తం --- 65.00 ఎకరాలు

డి.పి.ఎ.పి. / వాటర్‌షెడ్ కార్యక్రమం క్రింద అటవీ పెంపకాన్ని చేపట్టేందుకోసం 1350 ఎకరాల భూమిని వినియోగించేందుకు జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం అనుమతించింది.

ఈ) లేదండీ. 65 ఎకరాల భూమి కేటాయింపు, క్షేత్రం అభివృద్ధికి ఆటంకంగా లేదు. అటవీ పెంపకానికి 1350 ఎకరాల కేటాయింపు, పర్యావరణం, నీటిస్థాయిలు మెరుగుపడటంలో దోహదపడుతుంది. లభ్యంగా ఉన్న 679 ఎకరాల మిగులుభూమి, క్షేత్రంలో పశు ఉత్పాదన నిర్వహణకు సరిపోతుంది. దరిమిలా, ప్రభుత్వం క్షేత్రం తదుపరి అభివృద్ధి కోసం దానిని 1-9-2000 తేదీన ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి ఏజెన్సీకి బదిలీచేసింది.

ఉ) ప్రణాళిక ప్రకారం 2005 నాటికి ఆబోతుల సంఖ్య 61 నుండి 150కి పెంచాలని ప్రతిపాదించడమయినది. జెర్సీ పశువుల సంఖ్యను పెంచేందుకు, ఒంగోలువంటి దేశీయ పశు ఉత్పాదనలను ప్రవేశపెట్టేందుకు కూడా ప్రణాళికను రూపొందించడమయినది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: చాలా సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు. కాని అందులో ఫిగర్స్ ఫ్యాక్ట్ కాదు. ఆస్ట్రేలియానుండి జెర్సీ జాతి ఆవులను; పంజాబ్, హర్యానాలనుండి బొర్రా జాతి పశువులను, దరిదాపు 1000 పశువులను తీసుకువస్తే ఈనాడు వాటి సంఖ్య 150 పడిపోయింది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. బనవాసీ ఫామ్‌కు చెందిన భూమి అనేక రకాలుగా ఇతరులకు పంచిపెట్టిన తరువాత కేవలం కొంతమేరకు మాత్రమే ఈ డిపార్ట్‌మెంట్‌కు ఉన్నది. ఆయన చెప్పినప్పుడు డి.పి.ఎ.పి.కి ఇచ్చింది కౌంట్ చేసుకోలేదు. డి.పి.ఎ.పి.కి దరిదాపు 1400 ఎకరాలు ఇచ్చారు. అదేదో ఫారెస్ట్రీ డెవలప్‌మెంట్ కోసమని చెప్పారు. ఫారెస్ట్ డెవలప్‌మెంట్‌కే అయినా మీ అవసరానికి అది ఉపయోగపడదు. దానిని మీరు ఇన్‌క్లూడ్ చేసి చెప్పాలి. ఈవిధంగా అన్ని రకాలుగా పంపిణీ చేసిన తరువాత ఆ కొద్ది భూమిని మాత్రమే ఈ బనవాసీ క్షేత్రం ఉపయోగించుకుంటుందా అని అడుగుతున్నాను. గోరుచుట్టుపై రోకలిపోటు అన్నట్లు నియోజకవర్గ ఎమ్.ఎల్.ఎ, ప్రస్తుత మంత్రి అయిన బి.వి. మోహన్‌రెడ్డి మిగిలిన కొద్ది భూమిలో కూడా లెదర్ పార్క్ నెలకొల్పటానికి 150 ఎకరాల పొలం కావాలనే ఉద్దేశ్యంతో కర్నూలు జిల్లా కలెక్టర్‌గారికి ఒక దరఖాస్తు ఇచ్చారు. ఆయన లెదర్ ఇండస్ట్రీ అంటే చాలా ఇంటరెస్ట్ కాబట్టి అది వచ్చినా వస్తుంది. దయఉంచి దానిపై మంత్రిగారు ఏమి చెబుతారో చెప్పాలి. అలాగే ఈ బనవాసీ ఫామ్ పర్యవేక్షణకు గతంలో ఒక డెప్యూటి డైరెక్టర్, నల్గురు అసిస్టెంట్ డైరెక్టర్స్, ఎనిమిది మంది వెటర్నరీ డాక్టర్స్, ఇద్దరు అగ్రికల్చురల్ ఆఫీసర్స్ ఉంటే ప్రస్తుతం ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్స్, కొంతమంది లేబర్ ఉండటం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అలాగే మరొక ముఖ్యమైన విషయం ఉన్నది. రెండు దేశాలమధ్య ఉన్న డిస్‌ప్యూట్ ఇది. బనవాసీ క్షేత్రానికి మేలుజాతి పశువులను దిగుమతి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్ట్రేలియానుండి దరిదాపు 200 పైగా జెర్సీ మరియు హోల్‌స్టీమ్ ఫీజియన్ అనే రెండు రకాల పశువులను మీరు దిగుమతి చేసుకుంటే ఆస్ట్రేలియాకు, భారతదేశానికి మధ్య వచ్చిన డిస్‌ప్యూట్ కారణంగా మద్రాసు హైకోర్ట్ అధీనంలో ఉంచటం జరిగింది. అందులో కొన్ని మరణించాయి. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మీరు ఒక సంవత్సరంనుండి ఈ కోర్టు డిస్‌ప్యూట్‌ను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారు? కొన్ని లక్షల ఖరీదుపెట్టి ఈ రెండు రకాల మేలుజాతి పశువులను సుమారు రెండు వందలు తెప్పించినప్పటికీ వివాదం కారణంగా కోర్టు అధీనంలో ఉన్న అవి చనిపోతున్నాయి. ఒక సంవత్సరకాలం గడచినప్పటికీ ఆ వివాదాన్ని ఎందుకు పరిష్కరించుకోలేకుండా ఉన్నారు? ఎప్పటిలోగా ఆ పశువులను రిలీజ్ చేపిస్తారు? వ్యవసాయానికి సంబంధించి ఎప్పటికప్పుడు విత్తన మార్పిడితో అధిక దిగుబడులను సాధిస్తారు. అలాగే ప్రస్తుతం బనవాసీ ఫామ్‌లో ఉన్న ఈ లైవ్ స్టాక్‌ను మీరు రీప్లేస్ చేసి క్రొత్త వాటితో రీస్ట్రక్చరింగ్ చేయటానికి మీరు పూనుకుంటున్నారా, లేదా? పశువుల దాణాకు సంబంధించి గ్రీన్ ఫాడర్ డెవలప్‌మెంట్ కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీరు బిల్డప్ చేసుకుంటున్నారా, లేదా?

ఉ.10.30

అధ్యక్షా, చివరిగా..బనవాసి క్యాటిల్ ఫామ్‌లో బుల్ స్ట్రెంగ్త్ మరియు అనిమల్ స్ట్రెంగ్త్ పెంచుతామంటున్నారు కాబట్టి ఏ మేరకు పెంచుతారో,అలా పెంచడానికి గాను అవసరమైన స్టాఫ్‌ను, సఫిసియంట్ ఫండ్స్‌ను రిలీజ్ చేయడం జరుగుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్ప: అధ్యక్షా, గౌ.సభ్యులన్నట్లు ఒకప్పుడు జెర్సీ మరియు ముర్రా జాతి పశువుల సంఖ్య ఎక్కువగా వున్న మాట వాస్తవమే. అయితే ఆ రోజుల్లో లిక్విడ్ సెమెన్ ఉపయోగించుకునే పద్ధతి ఉండడం వల్ల వాటిని ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవడం జరిగింది. అయితే ఇప్పటి పరిస్థితుల్లో అ పద్ధతి ద్వారా ఎక్కువ సంవత్సరాల పాటు ఉపయోగించుకునే వీలు లేనందువల్ల నాలుగు ఫ్రోజెన్ బ్యాంకులను ఏర్పాటు చేసి అక్కడే అనిమల్స్‌ను ప్రొవైడ్ చేయడం ద్వారా వాటిని డెవలప్ చేయడం జరుగుతున్నది. అదేవిధంగా 1350 ఎకరాలు DPAP కి కేటాయించడం జరిగిందన్నారు. వాటర్‌షెడ్స్ ప్రోగ్రామ్ చేయడం కోసం రు.3 కోట్లు వారికి కేటాయించినట్లు తెలుస్తున్నది. అయితే అది శాశ్వతంగా వారికివ్వలేదు.వాటర్‌షెడ్ యాక్టివిటీస్ పూరియిన తరువాత మళ్లీ యానిమల్ హస్బెండ్రీ డిపార్ట్‌మెంటుకు అప్పగించే పద్ధతిలో దానిని వారికివ్వడం జరిగింది. అదేవిధంగా లెదర్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఏదీ ఈ డిపార్ట్‌మెంటుకు రాలేదు. అక్కడ స్టాఫ్ తక్కువగా వున్న మాట నిజమే. DDsకు, ADsకు ప్రమోషన్లు ఇచ్చి త్వరలోనే పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. ఆస్ట్రేలియా నుండి దిగుమతి చేసుకున్న HF జెర్సీ పశువుల గురించి అడిగారు. ఆ అంశం కోర్టు పరిధిలో వున్నందున దాని గురించి చెప్పడం సబ్‌జుడిస్ అవుతుంది. అదేవిధంగా రీస్ట్రక్చరింగ్ చేయడం కోసమే ఆస్ట్రేలియా నుండి బుల్స్ తీసుకురావడం జరిగిందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

## బుర్రిపాలెం గ్రామంలో వంతెన పునర్నిర్మాణం

ప్రశ్న నెం.80(7099)

శ్రీమతి జి. ఉమ (తెనాలి)- గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) బుర్రిపాలెం గ్రామంలో డ్రైనేజ్ కాలువపై ఉన్న వంతెన అధ్వాన్నస్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా పునర్నిర్మించటం జరుగుతుంది?

**భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) అవునండీ.
ఆ) ప్రస్తుతం సాగునీరు, ఆయకట్టుప్రాంత అభివృద్ధిశాఖ వంతెనను పునర్నిర్మించే కార్యక్రమం ఏదీలేదు.

శ్రీమతి జి. ఉమ: అధ్యక్షా, మంత్రిగారు వంతెన అధ్వాన్న స్థితిలో ఉందని అన్నారు. అయితే వంతెనను పునర్నిర్మించే కార్యక్రమం ఏదీ లేదన్నారు. 1962లో బ్రిక్ మేషనరీతో ఈ వంతెన నిర్మించటం జరిగింది. ఆ వంతెనపై బళ్లు, ట్రాక్టర్స్ పోలేని పరిస్థితి ఉన్నది. ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రిగారు కూడా ఆ వంతెనను సందర్శించటం జరిగింది. ముఖ్యంగా రేపల్లె

డ్రైయిన్‌మీద వంతెన ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితి ఉంది. నీటిపారుదలశాఖ నిధులతో ఈ వంతెనను పునర్నిర్మించే అవకాశం లేకపోతే ఇతరత్రా నిధులతో ఆ వంతెనను పునర్నిర్మించే అవకాశం పరిశీలించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్ స్పీకర్, ఆ వంతెన పంచాయితీరాజ్‌శాఖవారికి సంబంధించినది. కృష్ణా డెల్టాలోని అన్ని డ్రైయిన్స్ కూడా శిధిలావస్థలో ఉన్న మాట వాస్తవం. దానికొరకు సి.డబ్ల్యు.సి. వారికి ఏడున్నర కోట్లతో మరమ్మత్తులు చేయటానికి ఒక ప్రతిపాదన పంపించటం జరిగింది. అది ఇంకా మంజూరుకాలేదు. బుర్రిపాలెం వంతెనకు సంబంధించి ఇరిగేషన్‌శాఖ నిధులతోగాని లేదా ఇతరత్రా నిధులనుగాని సమకూర్చి పునర్నిర్మించే అంశం పరిశీలన చేస్తాము.

## కడప జిల్లాలో చెరువుల మరమ్మతులకు నిధుల మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య:80–ఎ(7612–ఐ)

శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్), శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్)– గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖామాంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) 2001 సంవత్సరంలో సంభవించిన వరదలమూలంగా కడప జిల్లాలో గండ్లుపడిన చెరువులకు తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించేందుకోసం 50% నిధులను మాత్రమే మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, మిగిలిన 50% నిధులను ఎప్పటికి మంజూరుచేయటం అవుతుంది?

**చిన్నతరహా సాగునీటిశాఖామాంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ) లేదండీ. 66% నిధులను ఇదివరకే విడుదలచేయడమైనది.
ఆ) మిగిలిన నిధులను త్వరలో విడుదలచేయటమౌతుంది.

శ్రీమతి కె. విజయమ్మ: అధ్యక్షా, 2001 అక్టోబర్‌లో వచ్చిన వరదలవల్ల కడప జిల్లాలోని కడప, రాజంపేట, కోడూరు, బద్వేల్ నియోజకవర్గాలలోని చాలా చెరువులు తెగిపోయాయి. అప్పుడు మినిష్టర్‌గారు సి.ఇ.గారిని పంపించి వాటి మరమ్మత్తులకోసం చేపట్టవలసిన చర్యలగురించి చెప్పటం జరిగింది. నీటిసంఘాలద్వారా వాటికి అవసరమైన చిన్నచిన్న మరమ్మత్తులను చేపట్టమని సి.ఇ. ఆదేశించిన ఫలితంగా నీటిసంఘాలవారు ఆ మరమ్మత్తు పనులను చేపట్టటం జరిగింది. వాటికి సంబంధించి మార్చ్, 2002 వరకు కేవలం 45% నిధులు మాత్రమే విడుదలచేయటం జరిగింది. మిగిలిన నిధులు విడుదలచేయనందున రైతులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఈ జిల్లాలో కేవలం 60% రిలీజ్‌చేశామని మంత్రిగారు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. 45% మాత్రమే అనగా రూ.39.35 లక్షల మొత్తానికిగాను రూ.17.67 లక్షలు మాత్రమే విడుదలచేశారు. మిగతా నిధులు విడుదలచేయమని అప్పటి రిలీఫ్ కమిషనర్‌ను అడిగినప్పుడు వారు పంపించామని చెప్పారు. అవి ఇంతవరకు మాకు అందలేదు. కనుక వాటిని వెంటనే విడుదలచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య: మేడమ్ స్పీకర్, 2001 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో వచ్చిన వరదలవల్ల జిల్లాలో 300 పైచిలుకు చెరువులు తెగిపోయాయి. 150 పైచిలుకు చెరువులకు గండ్లుపడ్డాయి. వాటి మరమ్మత్తుల నిమిత్తం 50% నిధులు మాత్రమే విడుదలచేసి మిగిలిన నిధులు విడుదలచేయని కారణంగా సంవత్సరంనర కాలంనుండి రైతాంగం చాలా

ఇబ్బందులుపడుతున్నారు. అదేవిధంగా జిల్లాలోని నామాలవంక, దుద్యాల, ఎల్లంరాజు చెరువు మొదలైన చెరువులు గండ్లుపడి ఆ గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఊరిలోకి ప్రవేశించలేని స్థితిలో ఉన్నారు. వాటిని ఇంతవరకు రెస్టోర్ చేయలేదు. ఇప్పుడు రెండవ సంవత్సరం కూడా ప్రవేశించింది. కాబట్టి వాటిని రెస్టోర్ చేసి మరమ్మత్తుల నిమిత్తం విడుదలచేయవలసిన నిధులను వెంటనే విడుదలచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: మేడమ్ స్పీకర్, అక్టోబర్ 2001లో సంభవించిన వరదల కారణంగా రాష్ట్రంలో 350 చెరువులకు గండ్లుపడ్డాయి. అయితే కడప జిల్లాలోని 112 చెరువులకు గాను గండ్లుపడిన 49 చెయవులకుతాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం రూ.110 లక్షలు మంజూరు చేయటం జరిగింది. దానికోసం పునరావాస కమిషనర్ రూ.48.21 లక్షలు ఇవ్వటం కూడాజరిగింది. నాన్‌ప్లాన్ క్రింద రూ.25 లక్షలు విడుదలచేయటం జరిగింది. ఈవిధంగా మొత్తం రూ.73.21 లక్షలు విడుదలచేయటం జరిగింది. ఇది 50% కంటే ఎక్కువగా అనగా 66% వరకు విడుదలచేయటం జరిగింది. ఇదికాక రాష్ట్రంలో గండ్లు పడిన మొత్తం 457 చెరువులను శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయు నిమిత్తం రూ.55 కోట్ల నిధులను జి.ఓ.నెం.76 ద్వారా విడుదలచేయటం జరిగింది. ఇప్పటికి 405 చెరువులకు మరమ్మత్తులు మొదలుపెట్టి 197 చెరువుల మరమ్మత్తులు పూర్తిచేయటం జరిగింది.
ఉ.10.40

మిగతా పనులన్నీ కూడా టేకప్ చేస్తున్నాం . కేవలం కడప జిల్లాలో 51 చెరువులకు గాను రూ. 645 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అందులో 42 పనులు పూర్తి అయ్యాయి. 45 చెరువులకు సంబంధించిన పనులు కూడా చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బ్యాలెన్స్ మూడు లక్షల రూపాయలు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. బడ్జెటులో ఇంకా ఎమౌంటును పెట్టుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తప్పుడు టీకా మందు ఇవ్వటంవల్ల గొర్రెలు, మేకలు చనిపోవుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 80-బి(7612-ఎం)

సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, ఎస్. రాజయ్య - గౌరవనీయులైన పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2002-2003 సంవత్సరంలో తప్పుడు టీకాలు ఇవ్వడం మూలంగా రాష్ట్రంలో వేల సంఖ్యలో గొర్రెలు, మేకలు మృతి చెందిన విషయం ప్రభుత్వానికి తెలుసా? అయితే, వాటి వివరాలు, అందుకల గల కారణాలేమిటి?
ఆ) అందుకు బాధ్యులైన వారి మీద తీసుకున్న చర్య, నష్టపోయిన గొర్రెలు, మేకల పెంపకందార్లకు వాటిల్లిన నష్టాన్ని పూడ్చడానికి పరిహారం చెల్లింపు కోసం తీసుకున్న చర్య ఏమిటి?
ఇ) అట్టి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకోసం ఏవైనా చర్యలు తీసుకున్నారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్పః

అ) తప్పుడు టీకాలు ఇవ్వడం మూలంగా వేల సంఖ్యలో గొర్రెలు, మేకలు చనిపోయిన మాట వాస్తవం కాదు. ఎంటరోటోక్సేమియా టీకాలు ఇచ్చిన తర్వాత 2.2.2003 తేదీ నుండి 10.2.2003 తేదీ వరకు గల మధ్య కాలంలో కడప జిల్లాలో కమలాపురం మండలం, వసంతపురం గ్రామంలో 528 గొర్రెలు, వల్లూరు మండలం పెద్దలబాక గ్రామంలో 96 గొర్రెలు, పెద్దముడియం మండలం, బోడి తిప్పన్నపాడు గ్రామంలో 53 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలు తప్పుడు టీకాల మూలంగా చనిపోలేదని ప్రాథమిక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే, టెటానస్ స్పోర్స్ అనే ఆకస్మిక భూమి కాలుష్యం మూలంగా నాలుగు మేకలు మాత్రమే మృతి చెందినట్లు తెలియవచ్చింది.
ఆ) సవివరమైన విచారణ పెండింగులో వుండగా ఇద్దరు లైవ్‌స్టాక్ అసిస్టెంట్లను సెస్పెన్షన్‌లో వుంచడమైంది. గొర్రెల కాపరులు అంగీకరించిన విధంగా నష్టపోయిన గొర్రెలకు బదులుగా కొత్త వాటిని ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఇ) అవునండీ.

1. సాయిల్, థెయికల్ కాలుష్యాన్ని నివారించేందుకోసం ముఖ్యంగా గొర్రెలకు, టీకాలను తోక దగ్గర ఇవ్వడానికి బదులుగా ఫ్లాంక్ ప్రాంతంలో ఇవ్వాలని క్షేత్ర సిబ్బంది అందరికీ సూచించడమైంది.

2. సాంప్రదాయ పరంగా తోక దగ్గర బదులుగా ఫ్లాంక్ ప్రాంతాలలో మాత్రమే టీకాలు ఇవ్వాలని గొర్రెల కాపర్లకు కూడా సూచించడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం పూర్తిగా అవాస్తవంగా లేదనను గాని అంకెల గారడి చేశారని మాత్రం చెప్పదలుచుకున్నాను. నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. కర్నూలు జిల్లా, గోస్పాడు మండలం లో గల ఒంటివెలుగు గ్రామంలో 1500 గొర్రెలు చనిపోయాయి. ఆదిలాబాదు జిల్లా, సారంగపూర్ మండలంలో గల ధనిలో 500, కడప జిల్లాలో గల వల్లూరు, పెద్దముడియం లో వెయ్యి గొర్రెలు మొత్తం సుమారుగా మూడు వేలు చనిపోయాయి. కాని మంత్రిగారి లెక్క అంతా చూస్తే కేవలం 600 లకే వచ్చింది. మీవాళ్లు అక్కడికి వెళ్లి చూశారా? ఈ లెక్కలు సరిజేసుకుంటారా? లేదా?

అదే విధంగా ''బి'' ప్రశ్నకు సమాధానం చెబుతూ, లైవ్‌స్టాక్ అసిస్టెంటును సస్పెండ్ చేశామని చెప్పారు. అధ్యక్షా, తమరి ద్వారా చెప్పేదేమంటే, జిల్లా అధికారులకు తెలియకుండా వ్యాక్సిన్ క్రింద వున్న లైవ్‌స్టాక్ అసిస్టెంట్లకు చేరదు. జిల్లా స్థాయిలో వుండి వ్యాక్షిన్ విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల మీద ఏమి చర్యలు తీసుకున్నారు? క్రింది స్థాయిలో వుండే వారికి ఏవిధమైన ట్రెయినింగ్ ఇచ్చారు? ఏదో వ్యాక్సిన్ ఇస్తే సరిపోతుందా? బాధ్యతారహితంగా వ్యవహరించిన జిల్లా స్థాయిలో వుండే అధికారులను ఎందుకు చర్యలు తీసుకోకుండా వదిలారు? వీళ్ల మీద ఎందుకు మీకంత ప్రేమ? నష్టపోయిన గొర్రెలకు బదులుగా గొర్రెల కాపరులకు కొత్త వాటిని ఇచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. గొర్రెల కాపరి కట్టె క్రింద పడేశాడు, వృత్తి పోగొట్టుకున్నాడు. అటువంటి వాడికి వెంటనే కొత్త వాటిని కొనియ్యడానికి ఏమి ఇబ్బంది? గతంలో రూ. 86కోట్లు ఇస్తామని కేవలం రూ. 6కోట్లు మాత్రమే ఇచ్చి మిగతా రూ. 80 కోట్లను దిగమింగిన విషయం విదితమే. నష్టపోయిన వారికి కొత్త గొర్రెలను ఇవ్వకుండా ఇంకా పరిశీలిస్తున్నామని చెప్పడం శోచనీయం . మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, ఎప్పటిలోగా కొత్త వాటిని ఇస్తారు? దాదాపుగా మూడు వేలు చనిపోతే కేవలం ఆరు వందల గొర్రెలే చనిపోయాయని చెబుతున్నారు. ఈ విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరించిన జిల్లా అధికారులను ఎందుకు సస్పెండ్ చేయలేదు? మీరు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వడానికి అడ్డం ఏముంది? గతంలో రూ. 86కోట్లు ఇస్తామని చెప్పి, కేవలం ఆరు కోట్లు ఇచ్చి రూ. 80కోట్లు దిగమింగినట్లుగా దీన్ని కూడా ఎగ్గొట్టే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా?

శ్రీ నిమ్మల క్రిష్టప్పః అధ్యక్షా, కడప జిల్లాలో చనిపోయిన గొర్రెల విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొచ్చాను. ఆరోజు కేవలం వ్యాక్సిన్ ఇంజెక్ట్ చేయడం వల్ల అవి చనిపోలేదనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేశాను. మిగతా జిల్లాల్లో కూడా గొర్రెలు చనిపోయినట్లుగా గౌరవ సభ్యులు చెప్పారు. కేవలం ఇతర వ్యాధుల వల్లే అవి చనిపోయాయే గాని వ్యాక్సిన్ వల్ల చనిపోలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వెటర్నరీ అసిస్టెంట్లను మాత్రమే సస్పెండ్ చేశారు, మిగతా వాళ్లను ఎందుకు సస్పెండ్ చేయలేదని గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఆరోజు ఇంజక్షన్ ఇచ్చే సమయంలో ఒక చోట ఇవ్వడానికి బదులు మరో చోట ఇచ్చినందుకుగాను వెటర్నరీ అసిస్టెంట్ల మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఈ వ్యాక్సిన్ విషయంలో జిల్లా అధికారులు కూడా తప్పు చేసినట్లుగా వివరాలు తెలిస్తే వారి మీద కూడా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నష్టపోయిన గొర్రెల కాపర్లకు కొత్త వాటిని ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పాం . ఇప్పటికే కలెక్టర్ డిఆర్‌డిఏ ద్వారా రూ. 7లక్షలతో కొత్త గొర్రెలను కొనుగోలు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ డబ్బును శాంక్షన్ చేయడం జరిగింది. ఒక పదిహేను రోజుల్లో ఆ కార్యక్రమం పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో రూ. 86 కోట్లకు గాను రూ. 6కోట్లు ఇచ్చి మిగతా రూ. 80 కోట్లు దిగమింగారని వారన్నారు. గౌరవ సభ్యులు విషయాన్ని అర్థం చేసుకొని మాట్లాడాలని కోరుతున్నాను. గతంలో రూ. 86కోట్లు కేటాయించిన వాస్తవమే గాని మనకు కంటిన్యూగా కరువు రావడం వల్ల దాన్ని ఇంప్లిమెంటు చేయలేకపోయామని గత సమావేశాలల్లోనే చెప్పాం, నిధులను దిగమింగిన విషయం వాస్తవం కాదు. మాట్లాడేటపుడు ఏమి మాట్లాడుతున్నామనే విషయాన్ని ఒకసారి ఆలోచన చేయాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం ఏదేమైనా సరే వెలుగు క్రింద గాని, ఇతర ప్రోగ్రాముల క్రింద గాని ఈ రూ. 86కోట్ల స్కీమును ఇంప్లిమెంటు చేయాలనే ఆలోచనతో వున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా అస్పష్టంగా వుంది. ఎందుకుంటే అనేక గ్రామాలలో వేలాది గొర్రెలు, మేకలు చనిపోతే కేవలం నాలుగు మాత్రమే టెటానస్ స్పోర్స్ అనే ఆకస్మిక భూమి కాలుష్యం మూలంగా చనిపోయాయని చెప్పారు. ఇది సభను తప్పుదోవ పట్టించే విధంగా వుంది. ప్రభుత్వం తన వైఫల్యాలను ఒప్పుకుని వాళ్లను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. తప్పుడు టీకాల వల్ల వేలాది గొర్రెలు, మేకలు చనిపోయాయి. టీకాలు ఇచ్చిన చోట వేలాది గొర్రెలు, మేకలు చనిపోతే, టీకాలు ఇవ్వని చోట వ్యాధుల బారిన పడి దిక్కూమొక్కూ లేక వేలాది గొర్రెలు, మేకలు చనిపోయాయి. పశుసంవర్ధక శాఖ నిద్రావస్థలో వుంది. వెటర్నరీ డాక్టర్లు, కాంపౌండర్ల సకాలంలో స్పందించడం లేదు. గొర్రెల పెంపకాన్ని వృత్తిగా చేపట్టిన వారి బాధలు ఆవిధంగా వుంటే, రైతులు కూడా వ్యాధులు వచ్చినపుడు తమ పశువులను హాస్పిటల్స్‌కు తీసుకెళితే, అక్కడ వేస్తున్న యూజర్ ఛార్జెస్‌ను భరించలేక, వందల రూపాయలు పెట్టి మందులు కొనలేక దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వుంది. కాబట్టి ఈపరిస్థితులన్నింటినీ చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గొర్రెల కాపర్లకు నష్టపరిహారం ఇవ్వాలని ఈసందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, కడప జిల్లాలో రెండు గ్రామాలలో వ్యాక్సిన్ వేసినందు వల్ల కాదు, టెటానస్ వ్యాధి సోకినందు వల్ల గొర్రెలు చనిపోయాయని మంత్రిగారు చెప్పారు. మీరు శ్యాంపిల్స్ తెచ్చారు గదా, దానికి సంబంధించి మీ శాఖ ఏమి రిపోర్టు ఇచ్చింది? ఆ విషయాన్ని సభకు వివరించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఒకచోట వ్యాక్సిన్ ఇవ్వడానికి బదులు మరొక చోట ఇచ్చినందున టెటానస్ వచ్చిందని చెబుతున్నారు. నాకు తెలిసినంత వరకు అన్ని వందల మేకలకు, గొర్రెలకు ఒకేసారి టెటానస్ వచ్చే అవకాశం లేదు. ఇది పూర్తిగా వ్యాక్సిన్ ఫాల్టే నని తెలుస్తోంది. కాబట్టి మళ్లీ ఏమైనా రిపోర్టు వచ్చిందా? నష్టపోయిన గొర్రెల కాపర్లకు నష్టపరిహారం ఇస్తున్నారు గదా దాన్ని పూర్తి సబ్సిడీతో ఇస్తున్నారా లేక సగం సబ్సిడీ కాంపోనెంట్ క్రింద, మిగతాది లోన్ కాంపోనెంట్ క్రింద ఇస్తున్నారా? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, వ్యాక్సినేషన్ అన్నది డిపార్టుమెంటులో నిరంతరం కొనసాగే ప్రక్రియ . కాబట్టి ఈ వ్యాక్సినేషన్‌కు సంబంధించిన అన్ని విషయాలను ఎప్పటికపుడు అప్రమత్తంగా వుంటూ తెలుసుకోవడానికి, వ్యాక్సిన్ యొక్క ఎక్స్‌పైరీ డేట్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడానికి ఏదైనా ఒక విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? లేకపోతే ఆ దిశలో చర్యలు తీసుకుని విజిలెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 1999-2000 సంవత్సరంపలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ గొర్రెల అభివృద్ధి కోసం రూ. 86కోట్లు కేటాయించడం జరిగింది. అందులో కేవలం రూ. 6కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి మిగతా రూ. 80కోట్లను ఖర్చు చేయలేదు. ఇప్పుడు కూడా మీరు బడ్జెటులో చూపించలేదు కాబట్టి ఏవిధంగా ఖర్చు చేస్తారు? లేకపోతే దాన్ని సప్లిమెంటరీ బడ్జెటులో ఇన్‌కార్పోరేట్ చేస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.50

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రి గారు డి.టి. వాక్సినేషన్ ద్వారా కాకుండా వ్యాధుల వల్ల వేలాది గొర్రెలు కర్నూలు, అదిలాబాదు, కడప జిల్లాలలో చనిపోయాయని చెప్పారు. అది వాస్తవమైతే ఈ యొక్క పశు సంవర్థక శాఖ డైరెక్టరు ఆర్. మోహన్‌రావుగారు ఏప్రిల్ 15వ తేదీన డి.టి. వాక్సినేషన్ విషయమై జరిగిన పొరపాట్లను ఏ విధంగా సరిదిద్దాలి అనే విషయంపై వారు జాయింట్ డైరెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినటువంటి విషయం వాస్తవం కాదా? అయితే నష్టపరిహారం ఏ మేరకు చెల్లిస్తారు? వాటినన్నింటిని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారో లేదో కూడా మంత్రి గారు సూటిగా మీ ద్వారా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్): మేడమ్ స్పీకర్, ముఖ్యంగా ఈ వాక్సినేషన్ విషయం అయితేనేమి, యాంటిబయాటిక్స్ మందుల కొనుగోలు విషయం అయితేనేమి ఈరోజు ఇక్కడ గ్రామాలలో చాలా కష్టంగా వుంది. దీనికి ముఖ్య కారణం ఏమిటంటే 20 సంవత్సరాల క్రితం ఒక ఇంజెక్షన్ లేదా వాక్సిన్ అయిదు నుంచి ఆరు రూపాయలు ఉంటే ఇప్పుడు ఇరవై రూపాయల వరకు పెరిగింది. కాని బడ్జెట్ కేటాయింపులలో మాత్రం ఇరవై సంవత్సరాల నుంచి ఇప్పటివరకూ ఒకటే కేటాయింపులో వున్నాము. కాబట్టి దానికి అనుగుణంగా, పెరిగిన రేట్లకు అనుగుణంగా మనము బడ్జెటును కూడా కేటాయించుకుని సక్రమంగా సరఫరా చేసేటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ గొర్రెలు టెటనస్ వల్ల చనిపోయాయా, వాక్సిన్‌వల్ల చనియాయా అని అడిగారు. ప్రాథమిక నివేదికలో టెటనస్ వల్ల చనిపోయిందన్న విషయాన్ని మేము రిపోర్టు ద్వారా తెలుసుకున్నాము. అయితే వాక్సినేషన్ ఒక్క జిల్లాలోనే కాదు బ్యాచ్ నెం.15 లో చాలా జిల్లాలకు ఇవ్వడం జరిగింది. చాలా జిల్లాలలో ఉపయోగించడం జరిగింది. ఎక్కడా కూడా, వేరే ఇతర జిల్లాలలో ఈ విధంగా ఫిర్యాదులు రాలేదు. కేవలం కడప జిల్లాలో మాత్రమే వచ్చాయి. అయినా ఆ వాక్సిన్ యొక్క సాంపుల్స్‌ను రెండు లాబరేటరీలకు పంపడం జరిగింది. రిపోర్ట్సు రాలేదు. వచ్చి న వెంటనే ఎందువల్ల జరిగింది అనేటువంటి విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. అదే విధంగా చనిపోయినటువంటి స్థానంలో కొత్తగా ఇచ్చేవి పూర్తి సబ్సిడీలలో ఇస్తున్నారా లేదా లోన్‌పోర్షన్‌ఏమైనా పెడుతున్నారా అని అడిగారు. ఇది పూర్తి గా సబ్సిడీలోనే ఇస్తున్నాము. ఇప్పటికే ఒక కమిటీని వేసి ఏడు లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. వాటిని మొత్తం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేస్తే బాగుంటుదని రఘువీరా రెడ్డి గారు చెప్పారు. ఇప్పటి వరకు వాక్సినేషన్ టెస్ట్ అనేటువంటిది ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఏ విధంగా దీనిని ఉపయోగించుకోవాలి, ఎంతవరకు దీనిని ఉపయోగించుకోవాలి అనేటువంటిది ఉంది. విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేస్తే

బాగుంటుందని గౌరవ సభ్యులు చెప్పారు. దానిని కూడా తప్పకుండా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను. అదే విధంగా వేణు గోపాల రెడ్డి గారు మాట్లాడుతూ బడ్జెట్ సరిపోవడం లేదు, దీనిని పెంచే అవకాశం వుందా అని అడుగుతూ ధరలు పెరగడంవల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. మనము బడ్జెటులో ఇచ్చినటువంటి మొత్తాన్నే కాకుండా ప్రతి జన్మ భూమి కార్యక్రమంలో నుంచి నాలుగైదు కోట్ల రూపాయలు డివార్మింగ్ కోసంకాని, ట్రీట్‌మెంట్ కోసంకాని, మందుల కొనుగోలు విషయంలోకాని శాంక్షన్ చేయడం జరుగుతోందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రి గారు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు. గొర్రెల కోసం, వాటి వాక్సినేషన్ కోసం కోట్లు ఖర్చు పెట్టలేదు. ఇక్కడ ఏదో నిర్ధారణ అంటున్నారు. నేను ఒకటి చెప్పదలచుకున్నాను. ఇక్కడ clear cut orders ఉన్నాయి. వాక్సినేషన్ ఫెయిల్యూరని పత్రికలో కూడా వచ్చింది. ఇంకా కూడా మంత్రి గారు తెలుసుకుంటున్నారంటే ఏమి తెలుసుకుంటున్నారు? బడ్జెటు ప్రతి సంవత్సరం మనము పెడుతున్నాము. కాని ఈ గొర్రెల పెంపకందార్లకు మాత్రం 3 ఏళ్లకు ఒకసారి బడ్జెటు ఉంటుంది. నాకు తెలవదని చెబుతున్నారు, మంత్రి గారికి బాగా తెలుసంటున్నారు. అందుకని మంచిగా సమాధానం ఇవ్వనందుకు, మోసగించే పద్ధతిలో చెప్పినందుకు నిరసన వ్యక్తం చేస్తున్నాము.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ అయిపోయింది, ఇప్పుడు జీరో అవర్

## జీరో అవర్

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, నేను సభ దృష్టికి తీసుకొచ్చే విషయం పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించిన విషయం. మా శాయంపేట నియోజక వర్గం పరిధిలో 1994వ సంవత్సరం JRY నిధుల నుంచి శాయంపేట మండలం కొప్పుల నుండి రేగొండ మండలం గోరుకొత్తపల్లి వరకు 25 లక్షల రూపాయలతో బి.టి. రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. ఈ వర్క్ ఇప్పుడు ZPTC ఆధ్వర్యంలో 3 బినామి పేర్లతో వి.డి.సి.కి ఇవ్వడం జరిగింది. కాని అక్కడ ఇటువంటి పని చేయకుండానే రూ.8 లక్షల బిల్లు డ్రా చేయడం జరిగింది. తరువాత కొప్పుల నుండి పర్కాల వయా ముల్లతాళ్ల వరకు రూ.8.50 లక్షలతో గ్రావల్ వర్క్ శాంక్షన్ చేయడం జరిగింది. అదే పార్టీ వి.డి.సి. తీసుకుని పని చేయించకుండానే అయిదు లక్షల రూపాయలను డ్రా చేయడం జరిగింది. 1995 అక్టోబర్ లో ఈ వర్క్స్ మీద విజిలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. అప్పుడు వాళ్లు వీడియో రికార్డింగ్ కూడా చేయడం జరిగింది. అప్పుడు పనులలో నిధుల దుర్వినియోగం జరిగినట్లుగా ఎంక్వయిరిలో తేలడం, దాని మీద యాక్షన్ తీసుకొని అయిదు మంది ఆఫీసర్లను సస్పెండ్‌చేయడం జరిగింది. వారు తిరిగి ఇప్పుడు వారి యొక్క ఉద్యోగాలలో జాయినై విధులు నిర్వహిస్తున్నారు. కాని మన విజిలెన్స్ డిపార్టుమెంటు వారు దుర్వినియోగం అయిన నిధులను కాంట్రాక్టర్ల దగ్గర నుంచి రికవరీ చేయాలని ఆర్డర్స్ పాస్ చేయడం జరిగింది. ఎనిమిద సంవత్సరాలు గడచిన తరువాత కూడా ఒక్క పైసా కూడా రికవరీ కాలేదు. మరి రోడ్డు విషయానికి వస్తే అది మూడు మండలాల ప్రజలకు అవసరమైన రోడ్డు. శాయం పేట మండంలోని ప్రజలు ములుగు ఆర్.డి.ఒ ఆఫీసు కార్యాలయానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగా వెళ్లవలసిన అవసరం వుంది. అసలు సమస్య ఏమిటంటే ఆ సస్పెండ్ అయిన ఉద్యోగులను విధులకు ఎందుకు తీసుకున్నారని అడగడం లేదు. డబ్బు ఎందుకు రికవరీ చేయలేదని అడగడం లేదు. మనకు ఉన్న సమస్య అదే కాబట్టి అధ్యక్షా, విజిలెన్సు ఎంక్వయిరీ వుండడంవల్ల ఆ రోడ్డుకు ఇప్పటివరకూ కూడా ఎటువంటి నిధులు కేటాయించకపోవడంవల్ల, మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల ఆ రోడ్డు మీద మనుషులు కాని, పశువులు కాని నడిచివెళ్లే పరిస్థితి లేదు. ఆ విధంగా ఉండడంవల్ల మా గ్రామాలకు వెళ్లిన తరువాత ప్రజలు ఈ రోడ్డు విషయం మా దృష్టికి తీసుకువచ్చినప్పటికీ మేము ఏమి చేయలేని పరిస్థితిలో వున్నాము. కాబట్టి వెంటనే ఈ విజిలెన్సు ఎంక్వయిరీ రిపోర్టు ఏదైతే వుందో ఆ ఫైల్ దయచేసి క్లోజ్ చేయండి. మీరు ఎమౌంట్ రికవరీ చేయకపోయినా ఫర్వాలేదు. వెంటనే దానికి సంబంధించిన డిపార్టుమెంటు నుంచి మరి ఏ నిధులైనా సరే వెంటనే ఆ రోడ్డు మరమ్మత్తులకు కేటాయించి ఆ మూడు మండలాలకు

సంబంధించిన అన్ని గ్రామాల ప్రజలకు కూడా ఆ రోడ్డు మీద నడిచేటువంటి అదృష్టాన్ని కలిగించాలని మీ ద్వారా సంబంధిత మంత్రి గారికి కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది మేము నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి చెప్పి మేము చర్య తీసుకుంటాము.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి : అధ్యక్షా, నేను అడగబోయేది రవాణామంత్రి గారికి సంబంధించింది. మా ప్రాంత ప్రజాప్రతినిధిగా ఉంటూ లోక్‌సభ స్పీకర్‌గా పదవీబాధ్యతలు నిర్వహించిన బాలయోగిగారు ఆశయ సాధనకు తోడు జాతీయ రహదారి 214కు మా కోనసీమ ప్రాంతాన్ని కలుపుతూ ఈ కోనసీమను జాతీయ స్రవంతిలోకి తీసుకురావడం జరిగింది. ఈ మధ్య కాలంలో పాచర్లపూడి బోర్డర్‌స్కూల్ వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని గత సంవత్సర కాలం క్రితం 30 కోట్ల రూపాయలు ఈ వంతెన నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వం నుంచి అనుమతి పొందారని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు కుడా ఆ వంతెన వైనతేయ నదిపై జాతీయ రహదారి 214న ఆనుకొని వున్న ఈ రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకోలేదు. పనులు పూర్తి కాలేదు. దివంగత బాలయోగి ఆశయ సాధన కోసం ప్రభుత్వం కష్టపడి పని చేయాలి. సంవత్సర కాలం గడుస్తున్న ఈ తరుణంలో కనీసం ఆయన ఆశయంలో ఒకటైన ఈ వంతెన నిర్మాణాన్ని త్వరలో శంకుస్థాపన చేయాలని దీని మీద గౌరవ మంత్రి గారు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అయిన తు మ్మల నాగేశ్వరరావు గారు దీని మీద స్పందించి కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన చేయించవలసిందిగా కోరుతున్నాను. ఉ.11.00

వంతెన నిరాణం తొందరగా చేయాల్సిందిగా కోరుతున్నాను . శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు స్పంధించి వెంటనే నిర్మించాలి .

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః- డీటేల్స్ నాకు పంపిస్తే ప్రభుత్వ పరంగా చర్య తీసుకుంటాము .

جناب اکبر الدین اویسی - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر داخلہ کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ ریاست آندھرا پردیش میں اقلیتوں بالخصوص مسلمانوں کی عبادت گاہوں پر بعض شر پسند اور فرقہ پرست عناصر کی جانب سے بے حرمتی کی جارہی ہے 24 جنوری کے روز رات کے 8 بجے چند شر پسند عناصر نے ضلع میدک میں رام چیٹھ قصبہ کلواکندہ کے اندر ایک مسجد کو نقصان پہونچایا اور وہاں پر قرآن شریف کی بے حرمتی کی گئی اور اس کو پھاڑ کر اس کے اوراق پر چپل رکھے گئے ایسے واقعات نہ صرف ضلع میدک میں کلواکندہ بلکہ دیگر مقامات پر جیسے تانڈور ، پدامنگلارم اور ہندپور وغیرہ میں بھی رونما ہوئے اور وہاں پر مسلمانوں کے بستیوں اور دوکانوں کو جلایا گیا - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ کیا صرف آئی ایس آئی اور لشکر طیبہ ہی دو تنظیمیں ہیں جن کی کارکردگی ہی کو دہشت پسندی قرار دیا جارہا ہے - ایسے کئی شر پسند عناصر ہیں جو پر امن فضاء کو مکدر کر رہے ہیں کیا وہ دہشت پسند نہیں ہیں؟ یہ شر پسند عناصر جو وشوا ہندو پریشد، بجرنگ دل اور آر ایس ایس سے تعلق رکھتے ہیں وہ مسلمانوں کے صبر اور ضبط کا امتحان لے رہے ہیں- مجلس اتحاد المسلمین پوٹا قانون کے خلاف ہوتے ہوئے بھی مطالبہ کرتی ہے کہ ان شر پسند عناصر کے خلاف پوٹا قانون استعمال کیا جائے اور انھیں سخت سے سخت سزا دی جائے - حکومت آندھرا پردیش ایسے فرقہ پرست تنظیموں کو جو پر امن فضاء کو خراب کرنا چاہتے ہیں انہیں یہ پیغام دے کہ وہ انہیں اس بات کی اجازت نہیں دے گی -

جناب ٹی-دیویندر گوڑ - ابھی اکبر الدین اویسی صاحب نے میدک ڈسٹرک کے واقع کے بارے میں جو کہا ہے ہم اس پر ضرور کاروائی کریں گے - اس سے پہلے بھی ایسے واقعات ہوئے ہیں اسپر ہم کاروائی کرچکے ہیں اور آئندہ جو بھی واقعات ہونگے اس پر سخت سے سختکاروائی کریں گے -

---

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, ఇది కోపరేటివ్ సొసైటీలలో పనిచేసే వేలాది మందికి సంబంధించింది . సెక్షన్ 166 (సి) ప్రకారంగా నిర్వహిస్తున్న పెట్టుబడులు రెండు శాతం అయినా వసూలు చేయకపోతే వెంటనే వేతానాలు ఆపివేయడం జరుగుతున్నది . ఉద్యోగులకు భద్రత లేకుండా పోయింది . ప్రత్యేకించి, డిసిబి కి సంబంధించి ఇప్పటివరకు వున్న సమస్యలు తగ్గాలంటె, సరళీకృత విధానాల వల్ల రైతులకు పూర్తిగా లాభం చేకూరుతుంది అన్నారు . గిట్టుబాటు ధరలు లేక బకాయిలు తక్కువ చెల్లించడం జరుగుతున్నది . అటువంటి పరిస్థితులలో వున్నారు . ఇక్కడ 2 పర్సెంటు స్థూల పెట్టుబడి మరియు 30 పర్సెంటు రికవరి చేయాలంటున్నారు . ఇది కాలేదు కాబట్టి, వారికి జీతాలు లేవు అంటున్నారు . సరళీకృత విధానాలు ప్రపంచబ్యాంకుతో అంగీకరించి చర్యలు తీసుకుని, ఉద్యోగులను తొలగించేటటువంటి పరిస్థితి వస్తుంది . అసలు సహకార వ్యవస్థే లేకుండా రద్దు చేయడానికి పెద్ద కుట్ర జరుగుతున్నది . ఈరోజు వున్న పరిస్థితుల్లో అన్నిరకాలుగా అడ్డుపడాల్సిన అవసరం వుంది . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం, సహకార రంగం అని మూడు రంగాలు ఉన్నాయి . దేశానికి అన్ని రకాలుగా ఉపయోగకరంగా వుంటుంది అంటె, అది జరగడం లేదు . పని చేస్తున్న ఉద్యోగులు వారి జీతాలు వేసుకోవాలని అంటున్నారు . ప్రభుత్వం ప్రజలకు పెట్టింది లేదు . పెద్దలకు ఒక రూలు, ఉద్యోగులకు ఒక రూలు అనడం అన్యాయం . సహకార మంత్రిగారు తగిన విధంగా స్పందించి సమాధానం ఇవ్వవలసిందిగా తమద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎస్ . చంద్రమోహన్ రెడ్డి ః- గౌరవసభ్యులు , నర్సింహయ్యగారు చెప్పినదానిని నోటు చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి తెలియచేసి చర్యలు తీసుకుంటాము .

శ్రీమతి అన్నె విజయలక్ష్మి (వుయ్యూరు)ః- ఇది ఆర్ .అండ్ బి . మినిస్టరుగారికి సంబంధించింది . మా నియోజకవర్గంలో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి . ప్రజలు ఇబ్బంధులకు గురి అవుతున్నారు . ఏలూరు రోడ్డును

ప్రత్యేకంగా వెడల్పు చేయవలసిన అవసరం వుంది . పీలేరు కాలువకు రిటర్ను వాల్వు ఏర్పాటు చేయడం అత్యవసరంగా వుంది . చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి . దానికి తగిన చర్య చేపట్టవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః– గౌరవసభ్యురాలు చెప్పిటనువరి రోడ్డును వైడెనింగు విషయం తప్పకుండా పరిశీలిస్తాము .

శ్రీమతి కె . అచ్చమాంబ (బూర్గంపూడి)ః– అధ్యక్షా, గోపవరం మండలంలో , ఏజెన్సి స్కూలు – యుపిసి స్కూలు వుంది . ఇందులో 170 మంది విద్యార్థులు ఉన్నారు . కాని, 720 మంది విద్యార్థులు చదువుతున్నట్లుగా , 18 మంది ఉపాధ్యాయులు వున్నట్లుగా స్కూలు నడుపుతున్నారు . రెండు,మూడు సంవత్సరాల నుంచి ఇది తప్పుడు హాజరు చూపించి ఫీజులు స్వాహా చేస్తున్నారు . మేనేజ్మెంటుపై పాఠశాల విద్యామంత్రిగారు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను .

శ్రీమతి కె . అచ్చమాంబ (బూర్గంపూడి)ః– అధ్యక్షా, గోపవరం మండలంలో , ఏజెన్సి స్కూలు – యుపిసి స్కూలు వుంది . ఇందులో 170 మంది విద్యార్థులు ఉన్నారు . కాని, 720 మంది విద్యార్థులు చదువుతున్నట్లుగా , 18 మంది ఉపాధ్యాయులు వున్నట్లుగా స్కూలు నడుపుతున్నారు . రెండు,మూడు సంవత్సరాల నుంచి ఇది తప్పుడు హాజరు చూపించి ఫీజులు స్వాహా చేస్తున్నారు . మేనేజ్మెంటుపై పాఠశాల విద్యామంత్రిగారు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎస్ . చంద్రమోహన్‌రెడ్డి ః– గౌరవసభ్యురాలు చెప్పిన వివరాలను నోటు చేసుకున్నాను . చర్యలనిమిత్తం సంబంధిత మంత్రిగారికి పంపుతాను .

## అర్జీల సమర్పణ

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః– అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖ మంత్రిగారికి సబంధించింది . కడపలో ఇంటర్‌మీడియేట్ కోర్సు సబ్జెక్టు కన్‌వర్షన్ చేస్తున్నారు . కుప్పంలో సెంటరు వుంది . ఆ సెంటర్‌ను ఇప్పుడు తీసివేశారు . 2002 నుంచి ఆ సెంటరును ఏర్పాటు చేయాలని ఈ పిటిషన్‌ను ఇస్తున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాసు (మిర్యాలగుడ)– సూర్యాపేట పట్టణంలో రుద్రంగిలో ఒక హత్య జరిగింది . ఎటువంటి చర్యలు తీసుకోలేదు . ప్రజానీకం భయాందోళన చెందుతున్నారు . హోం మినిష్టరుగారు చర్యలు తీసుకుని హంతకులను పట్టుకోవలసిరిదిగా తమద్వారా కోరుతున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఎం . ధర్మారావు (హన్మకొండ):- అధ్యక్షా, అంధ విద్యార్థులకు సంబంధించి డిఎస్‌సి . లో వారికి ఇవ్వాల్సిన ఉ-ద్యోగాలు లభించకుండా వున్నాయి . దానివిషయంలో పిటిషన్‌ను పంపిస్తున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్ .ఎస్ .డి.పి . అప్పల నర్సింహరాజు(భీమునిపట్నం) :- నా నియోజకవర్గరిలో ఇంటర్‌మీడియెట్ కాలేజీ ఏర్పాటు కొరకు ప్రపోజల్స్ పంపించారు . దానికి సంబంధించిన పిటిషన్ పంపిస్తున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ పి . రాజయ్య :- వరంగల్లు జిల్లాలో డిగ్రీ కళాశాలలు వున్నాయి ........

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: The Paper is deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its Meeting held on 25th February, 2003.

MADAM SPEAKER: Now the House is adjourned for ten minutes for the break.

(The House then adjourned for the break)

-----------

(సభ టీ విరామానంతరం తిరిగి ఉదయం గం. 11.28 ని.లకు సమావేశమైంది.
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

స్పెషల్ మెన్షన్

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఇది హోం శాఖకు సంబంధించిన సమస్య. కడపలో జువినైల్ హోం అంటే బాల నేరస్థులకు సంబంధించిన ప్రభుత్వ గృహము. ఇందులో పరిస్థితి ఎంత భయంకరంగా ఉందంటే, ఈ ఫిబ్రవరి నెలలో మొదటి వారంలో పెద్దన్న అనే బాలుడు మృతి చెందాడు. సరైన వైద్య సదుపాయం లేక, డాక్టర్ ఉన్నా, కావలసిన మందులు లేక చనిపోవడం జరిగింది. ఆ జువినైల్ హోంలో 65 మంది స్టాఫ్, 150 మంది బాల నేరస్థులు ఉన్నారు. వారి పరిస్థితి నేను ప్రత్యేకంగా చూశాను. ఆ హోంను విజిట్ చేశాను. నిజంగా ఎక్కడయినా గుహలలో బతికే మనుషుల మాదిరిగా ఉన్నారు కానీ మామూలు మనుషులుగా కనిపించలేదు.

ఉ.11.30

ముఖ్యమంత్రి గారూ – వాళ్ల కప్ బోర్డ్స్ ఎట్లా ఉన్నాయంటే చిన్న అరుగులు ఉన్నాయి. అరుగుల క్రింద గుహల మాదిరిగా ఉండి వారికి ఉన్న ఛేంజెస్ మార్చుకునే బట్టలు ఆ ఛేంజెస్ కూడా వారికి ఒకటే ఉంది అంత కన్నా ఎక్కువ లేవు. పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఇప్పటికి ఒక అబ్బాయి చచ్చిపోయాడు. రోజుకు 10, 20 మంది హాస్పిటల్‌కు పోవడం నిత్యకృత్యం అయిపోయింది. ఇక్కడ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ''అధ్వాన్న పరిస్థితిలో కడప జువైనల్ హోమ్'' నరక కూపం జువినైల్ హోమ్ – రాష్ట్రంలో కడప ఒక్కటే అధ్వాన్న స్థితి '' ఇవి నేను చెప్పినది కాదు. మీ మంత్రి సరస్వతి గారే చెప్పినది. ముఖ్యమంత్రి గారికి క్లిప్పింగ్స్ పంపిస్తున్నాను. స్పెషల్ మెన్షన్‌గా తీసుకున్నప్పుడు హోమ్ మినిస్టర్ గారు లేరు. ముఖ్యమంత్రి గారు చెబితే మంచిది. అక్కడున్న పరిస్థితులకు దానికి సంబంధించి ప్రత్యేకమైన ఎంక్వయిరీ వేయండి. అక్కడ ఉన్న స్థితి గతులను మెరుగుపరచడానికి ఏవైనా చర్యలు తీసుకోండి. ముఖ్యమంత్రి గారికి ఈ క్లిప్పింగ్స్ పంపిస్తున్నాను.

(ముఖ్యమంత్రి గారికి పేపర్ క్లిప్పింగ్ అందజేయడమైనది)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ సబ్జెక్టు వుమన్ వెల్ఫేర్ మినిస్టర్ గారికి వస్తుంది.

శ్రీమతి ఎస్. సరస్వతి:- అధ్యక్షా, జువినైల్ హోమ్స్‌కి సంబంధించి కడప జువైనల్ వెల్ఫేర్ హోమ్ విషయం గురించి గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు ప్రస్తావన చేశారు. ఈ హోమ్‌కి సంబంధించి అక్కడ పెద్దన్నకు హెల్త్ సరిగా లేక 8.2.2003 లో అతనిని హాస్పిటల్‌లో చేర్పించడం జరిగింది. హాస్పిటల్‌లో అతని కండిషన్ బాగాలేక అతనకి రెండు సార్లు హార్ట్ ఎటాక్ రావడం వల్ల అతను చనిపోవడం కూడా జరిగింది. అయితే వెంటనే ఉన్నతాధికారులు, అదే విధంగా నేను కూడా స్పందించి అక్కడ కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ వివరాలను అన్నిటినీ వారికి సబ్మిట్ చేస్తాను అని కూడా తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఎంక్వయిరీ వేయించండి.

శ్రీమతి ఎస్. సరస్వతి:- ఆల్‌రెడీ రిపోర్టు ఇచ్చారు. దాని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. అక్కడ సూపరింటెండెంట్‌ను ట్రాన్స్‌ఫర్ చేశాము. అక్కడ కండిషన్స్ మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నాము.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
## చార్మినార్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పునరుద్ధరణ గురించి

శ్రీ ఎన్ చంద్ర బాబు నాయుడు:- అధ్యక్షా, చార్మినార్ బ్యాంక్ గురించి ఒక స్టేట్‌మెంట్ అందరి ముందూ పెట్టడం జరిగింది. ఎక్జాక్ట్‌గా ఒక సంవత్సరం క్రితం 25.2.2002 న చార్మినార్ బ్యాంక్ ఛైర్మన్ ఆత్మహత్య చేసుకోవడం అదే కాకుండా డీలింగ్స్‌లో కూడా కొన్ని అవకతవకలు జరగడం దానిపైన ప్రజలలో ఆందోళన వచ్చి అప్పటికప్పుడు అందరు డబ్బులు డ్రా చేసుకోవడానికి రష్‌అప్ కావడం ఆ విధంగా ఒక పానిక్ రియాక్షన్ స్టార్ట్ అయ్యి అక్కడ నుంచి బ్యాంకు ప్రాక్టికల్ ట్రాన్సాక్షన్ క్లోజ్ చేయడం జరిగింది. అప్పటి నుంచి ఆపరేషన్స్ అన్నీకూడా రికవరీ మొత్తం చేస్తూ వచ్చారు . గవర్నమెంటు ఎట్టి పరిస్థితులలో ఇందులో వుండే వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో యాక్ట్ చేశాము. ఇందులో చాలా మంది బలహీనవర్గాల వారు ఉన్నారు . స్మాల్ డిపాజిటర్స్ ఉన్నారు . ఆర్.బి .ఐ.తో చాలాసార్లు మాట్లాడడం జరిగింది. ఆర్.బి .ఐ . గవర్నరుగారితో కూడా మాట్లాడాము. ఒక సంవత్సరం తరువాత ఇదే రోజున మళ్లీ స్టార్ట్ చేసుకొనే అవకాశం ఏర్పడింది . ఈ బ్యాంకుకు 19 బ్రాంచ్‌స్ ఉన్నాయి. ఈ బ్యాంకు షెడ్యూల్డ్ బ్యాంకు క్రింద ఫారిన్ ఎక్సేంజ్ 3 ఎ.టి.ఎమ్ లు పెట్టుకున్నారు . ఈ 19 బ్రాంచ్‌లలో హైదరాబాద్ కాకుండా నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో రెండు బ్రాంచీలు ఉన్నాయి. రు . 297.35 కోట్ల డిపాజిట్ వుంది . మొత్తం డిపాజిటర్స్ 1,20,364 మంది ఉన్నారు . లక్ష రూపాయల కంటె తక్కువ వున్న డిపాజిటర్లు 97.48 శాతంగా వున్నారు. అంటే మొత్తం 1,17,329 మంది వున్నారు . ఆ విధంగా రు.140 కోట్లు డిపాజిట్ చేయడం జరిగింది . ఇది కాకుండా లక్ష రూపాయల కంటె ఎక్కువ వున్న వారు రు.156.63 కోట్లు డిపాజిట్ చేశారు . వీరి నెంబరు 3,035 వుంది . ఇది కాకుండా ఎన్ ఆర్.ఐ. డిపాజిటర్స్ 3,860 మంది . వీరు రు.64.34 కోట్లు డిపాజిట్ చేశారు. 10 అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు రు.20.90 కోట్ల రూపాయలు, 89 కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు రు.1,352 లక్షలు దీనిలో డిపాజిట్ చేయడం జరిగింది. ఈ రోజు బ్యాంకు ఎసెట్స్ ఒకసారి చూస్తే మొత్తం కలిసి ఫిక్స్‌డ్ డిపాజిట్స్ రు.10.62 కోట్లు వున్నాయి. అదర్ ఎసెట్స్ రు.4.08 కోట్లు వున్నాయి. ఇదే కాకుండా డబ్బు రు. 41 కోట్లు ఉంది. ఇవి కాకుండా అడ్వాన్సెస్ రు.304.34 కోట్లు ఉన్నాయి. ఇప్పటివరకు బ్యాంక్ అక్యూమలేటెడ్ లాసెస్ రు.151.23 కోట్లు వచ్చింది. ఇవన్నీ చూసుకున్న తరువాత బ్యాంక్‌ను పునరుద్ధరించడానికి ఎక్స్‌పర్ట్ కమిటీ నర్సింహమూర్తి గారితో వేయడం జరిగింది. వీరు యుటిఐ అండ్ ఐడిబిఐ బ్యాంకులో డైరెక్టరుగా ఉన్నారు. నర్సింహమూర్తి గారు ఇంకా కొంతమంది ఈ కమిటీలో ఉన్నారు. వారందరూ కలసి ఎనలైజ్ చేశారు. ఎందుకు ఈ బ్యాంకు కొలాప్స్ అయింది, రాబోయే రోజులలో ఏ విధంగా బ్యాంకును రివైవ్ చేయాలన్నప్పుడు వారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ముఖ్యంగా అర్బన్ బ్యాంక్స్ చూస్తే చాలా పద్ధతి లేకుండా ఏదైతే డిపాజిట్స్ ఇస్తున్నారో, లోన్స్ ఇస్తున్నారో అవన్నీ కూడా ఎలా అంటేఅలా ఇవ్వడం ఒక పద్ధతి లేకుండా ఆర్గనైజ్ చేయడం అదీ కాకుండా ప్రొఫెషనిస్ట్‌లు కాకుండా కాంపిటెన్సీ లేకుండా పోవడం ప్రాపర్ సిస్టం కాని, క్రెడిట్ అప్రైజల్ కాని, కరక్ట్ అడ్మినిస్ట్రేషన్ కాని, మానిటరింగ్ సిస్టమ్స్ కాని చాలా వీక్‌గా ఉండడం, అంతే కాకుండా అన్‌హెల్దీ కాంపిటిషన్‌తో డబ్బును అట్రాక్ట్ చేయడం కోసం విపరీతమైన వడ్డీలు ఇవ్వడం వల్ల ఈ బ్యాంక్స్ అన్నీ కూడా ఉపయోగపడకుండా అవుతున్నాయి. లెండింగ్‌లో ఒక మానిటరింగ్ లేకుండా ఎవరికి పడితే వారికి డబ్బులు ఇస్తు_న్నారు. ఇవన్నీ ప్రాబ్లమ్స్ వచ్చాయి. చార్మినార్ బ్యాంక్‌ను రివైవ్ చేయడం కోసం అనేక సార్లు ఆర్‌బిఐ అధికారులతో మీటింగ్ పెట్టాము. ఆర్‌బిఐ గవర్నరు గారిని కలిశాము. ఆయన వచ్చినప్పుడు రెవ్యూ చేశాము. ఆ విధంగా చూసిన తరువాత సంవత్సరం అంతా మనం చేసిన ఎఫర్ట్స్ వల్ల ఈ బ్యాంక్‌ను రివైవ్ చేసుకుంటున్నాము అని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఈ బ్యాంక్ 3.3.2003 నుంచి రీకన్‌స్ట్రక్షన్ ప్లాన్‌తో ఈ బ్యాంక్ ఆపరేట్ అవుతుంది. ఈ బ్యాంక్‌ను ఆ విధంగా రివైవ్ చేస్తున్న దానిలో ఎవరైతే ముందు లక్ష రూపాయలకంటే తక్కువ డబ్బు తీసుకున్నారో వారికి డి.ఐ.సి.జి.సి ఇన్స్యూరెన్స్ క్రింద మొత్తం డబ్బు రీఇంబర్స్ చేస్తున్నాము. ఆ విధంగా 99.23 శాతం వారికి లక్ష రూపాయలు వస్తుంది. లక్ష రూపాయల కంటే ఎక్కువ డిపాజిట్స్ ఎవరికైతే ఉన్నయో ఇన్స్యూరెన్స్ ఎమౌంట్ అదీ చూసుకుని ఒక ప్యాకేజీ వర్కవుట్ చేయడం జరిగింది. ఆ విధంగా రు. లక్ష నుంచి 5 లక్షల వరకు ఎవరైతే ఉన్నారో దానిని ఎనిమిది అర్థ వార్షిక వాయిదాలలో మూడు సంవత్సరాల మారిటోరియం కాలం తరువాత ఇవ్వడం జరుగుతుంది. ఈ రెండిటికీ మొత్తం రు.186 కోట్లు డి.ఐ.సి.జి.సి ఇమీడియట్‌గా శాంక్షన్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా డబ్బులు శాంక్షన్ చేస్తున్నారు. ఈ రు.186 కోట్లు ఈ ఆర్గనైజేషన్ ఇస్తున్న దానిని రీ పే చేయడం కోసం దీనిని ఇనిషియల్ మారిటోరియం పేరుతో మూడు సంవత్సరాలు తీసుకున్న తరువాత ఎనిమిది అర్థ వార్షిక వాయిదాలలో ఏదైతే డబ్బు తీసుకుని ఇస్తున్నారో ఆ డబ్బు అంతా కూడా

కలక్టు చేసి ఈ డబ్బును రికవర్ చేయడం జరుగుతుంది. రు.5.00 లక్షల కంటే ఎక్కువ ఎవరైతే తీసుకున్నారో దానిని కూడా 5 సంవత్సరాల మారిటోరియం పెట్టి 5 సంవత్సరాల తరువాత ఎనిమిది అర్థ వార్షిక వాయిదాలలో తీసుకుని ఆ విధంగా వారి డబ్బు పే చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను.

ఉ.11.40

అదేమాదిరిగా ఎవరయితే డిపాజిటర్స్ రెన్యూ చేస్తున్నారో, వారికి యస్‌బిఐ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ తీసుకొని దాని పైన ఒక పర్సెంట్ ఎక్కువ వడ్డీ యిచ్చి వారిని ఆదుకుంటున్నారు. ఆ విధంగా వారికి ట్రస్ట్ యిస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. లోన్ రికవరీస్‌కు ఒక ప్యాకేజ్ యివ్వడం జరిగింది. నాన్‌పెర్‌ఫార్మెన్స్ యన్‌పీస్ తీసుకొని 31.3.02 నాటికి 18 పర్సెంట్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ తీసుకొని చేయడం జరిగింది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మాకు యిచ్చిన నోట్‌లో ఈ పర్టిక్యులర్స్ లేవు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: రికవరీస్ మీకు యిచ్చాము. నేను డిటెయిల్స్ పంపుతాను. వీరందరికీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ యిచ్చాము. 60 రోజుల్లో వారు అప్లయ్ చేసుకోవలసిన అవసరం వుంది. 60 రోజుల లోపల అప్లయ్ చేసుకొని యన్‌పీస్ 31.3.02 నాటికి 18 శాతం యింటరెస్ట్‌తో వర్క్ అవుట్ చేసిన తరువాత ఒకసారి పే చేసిన వారికి 20 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ రిబేట్ యిస్తున్నాము. 20 శాతం యిమీడియేట్‌గా పే చేసి 80 శాతం విథిన్ 6 మంత్స్ పే చేస్తే 10 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌తో రిబేట్ యిస్తున్నాము. ఈ రెండు స్కీమ్స్ కాకుండా 36 యిన్‌స్టాల్‌మెంట్స్ తీసుకొని మొత్తం డబ్బు పే చేస్తే 15 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌తో కన్సెషన్ యిస్తారు. ఆవిధంగా కూడా ఈ స్కీమ్‌ను వర్కవుట్ చేశామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఇద్దరు డెప్యూటీ రిజిస్ట్రార్స్, 8 మంది సేల్స్ ఆఫీసర్స్‌తో బ్యాంక్ రివైవ్ చేయడం కోసం స్ట్రెంగ్తెన్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. క్రిమినల్ యాక్షన్ కూడా మనం తీసుకుంటున్నాము. క్రిమినల్ యాక్షన్ డిటెయిల్స్ యిస్తాను. ఈయొక్క బ్యాంక్ యిన్ ది ప్రొవిజన్స్ ఆఫ్ సెక్యురిటీస్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెస్‌మెంట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీస్ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద మార్పులు తెచ్చి , ఎవరయితే ప్రాపర్టీస్‌ను సెక్యూరిటీగా పెట్టారో, నేరుగా వారి ప్రాపర్టీస్‌ను కాన్ఫిస్కేట్ చేసి సెక్యూరిటీస్‌ను సేవ్ చేస్తే ఆటోమేటిక్‌గా డబ్బు వస్తుంది. రీసెంట్ ఎమెండ్‌మెంట్ ప్రకారం ఎవరయితే లోన్ తీసుకొని సెక్యూరిటీ పెట్టారో, వాటిని కాన్ఫిస్కేట్ చేసి సెక్యూరిటీస్‌కు రిఫర్ చేస్తున్నాము. బోర్డ్ ద్వారా మొత్తం రన్ చేయాలని అనుకుంటున్నాము. స్టేక్ హోల్డర్స్ ఎవరయినా వుంటే వారిని కూడా యిన్‌వాల్వ్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

ఎంప్లాయిస్ సర్‌ప్లస్ వున్నారు. లా ప్రకారం ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలో ఆవిధంగా చేసి, సర్‌ప్లస్‌గా వున్నవారిలో కొంతమందిని తీసివేసి , మిగతా వారిని ఎలా పెట్టుకోవాలనేది లా ప్రకారం యాక్ట్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అన్నింటిని స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం కొత్తగా ఎనాక్ట్‌మెంట్ తేవాలని అనుకుంటున్నాము. త్వరలో యాక్ట్ వస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఎక్స్‌పర్ట్ కమిటీ వారు రిపోర్ట్ యిచ్చారు. ఆ రిపోర్ట్‌ను బేస్‌గా చేసుకొని త్వరలో చట్టం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. క్రిమినల్ యాక్షన్ క్రింద మూడు కేసులు బుక్ చేశాము. ఫస్ట్ కేసులో 93 మందికి గాను 56 మందిని అరెస్ట్ చేశాము. మిగతా వారిని అరెస్ట్ చేయవలసి వున్నది. అందరినీ త్వరలో అరెస్ట్ చేస్తామని తెలియజేస్తున్నాను. క్రిమినల్ కేస్ 2 కి సంబంధించి కొంతమందిని అరెస్ట్ చేశాము. రు. 4 కోట్ల 50 లక్షలు తీసుకొని ఛీట్ చేసిన వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆవిధంగా అరెస్ట్ చేయడమే కాకుండా ఎటాచ్‌మెంట్ ఆఫ్ ప్రాపర్టీస్ పెద్ద ఎత్తున చేయడం జరిగింది. ఆ విధంగా వారి ప్రాపర్టీస్‌ను ఎటాచ్ చేశామని తెలియజేసుకుంటున్నాను. 132 ప్రాపర్టీస్ యిండివిడ్యువల్స్‌వి కానివ్వండి, కంపెనీస్‌వి కానివ్వండి ఎటాచ్ చేయడం జరిగింది. ఈమూడు కేసులలో ఎవరు దొరకని వారు వున్నారో, వారి

విషయంలో కూడా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఒకవైపు రికవరీ చేస్తూ మరొకపక్క డిపాజిటర్స్‌ను ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. అత్యవసరం అవుతే ఆర్‌బిఐతో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కూడా మాట్లాడుతున్నాము. వీరిలో విల్‌ఫుల్ డిఫాల్టర్స్ పేర్లను ఆర్‌బిఐకి సర్క్యులేట్ చేసి, రాబోయే రోజుల్లో ఎక్కడా రుణాలు యివ్వకుండా వుండే విధంగా చేసేందుకు ఆలోచన చేస్తున్నాము. చట్టపరంగా ఏమి చేయాలనేది చేయాలనేది ఆర్‌బిఐతో మాట్లాడుతున్నాము. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ రాబోయే రోజుల్లో రుణాలు యివ్వకుండా చేయగలుగుతే చాలావరకు ఉపయోగపడుతుంది. అది కూడా ఎగ్జామిన్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. దీన్ని ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుంది. మూత పడిన 12 నెలల్లో భారతదేశం మొత్తంలోనే ఏదయినా బ్యాంక్‌ను రివైవ్ చేస్తున్నారంటే అందులో మొదటిది చార్మినార్ బ్యాంకేనని తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఇంతకు ముందు కొన్ని బ్యాంక్స్ రివైవ్ చేసినప్పటికీ, అంతకంటే బెటర్ ప్యాకేజ్‌తో , గవర్నమెంట్ యింటరెస్ట్ తీసుకొని చేయడం జరుగుతోంది. ఇంకా డిటెయిల్స్ కావాలంటే సభ్యులకు యిస్తాను. మీరంతా సూచనలు యివ్వగలుగుతే వాటిని దృష్టిలో పెట్టుకొని చార్మినార్ బ్యాంక్ మాత్రమే కాకుండా మిగతా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్‌ను కూడా స్ట్రీమ్ లైన్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఎవరయినా మిస్‌యూజ్ చేస్తే ఏవిధంగా డీల్ చేయాలో ఆ విధంగా ఫర్మ్‌గా డీల్ చేయడం కోసం అడ్మినిస్ట్రేటివ్‌గా కూడా చేయాలని అనుకుంటున్నాము. మీ అందరి సహకారం అవసరమని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, చార్మినార్ బ్యాంక్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు సవివరమైన వివరణ యిచ్చారు. చాలా ఫైనాన్స్ కంపెనీలు విజేత గ్రూప్ కానీయండి,నాగార్జున ఫైనాన్స్ వారు కానీయండి డిపాజిటర్స్‌కు డబ్బు యివ్వడానికి చెప్పులరిగేలా తిప్పుతున్నారు. కానీ డబ్బు మాత్రం యివ్వడం లేదు. వీరిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటారు? కృషీ బ్యాంక్ వారు కూడా డిపాజిటర్స్‌ను మోసం చేశారు. గతంలో యిదే శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. మీ స్టేట్‌మెంట్‌లో ఇటువంటి యితర సంస్థలు వుంటే చేస్తామని చెప్పారు కాబట్టి అడుగుతున్నాను. సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈరోజు చార్మినార్ కోఆపరేటివ్ బ్యాంక్‌ను తిరిగి రివైవ్ చేయడం కోసం ముందుకు వచ్చి అగ్రిమెంట్ చేయడం చాలా సంతోషకరమైన విషయం . రు. 1 లక్షలోపు డిపాజిట్స్ కలిగిన చిన్న డిపాజిటర్స్‌కు యిమీడియేట్‌గా యిస్తామన్నారు. ఇందువల్ల 97 శాతం వరకు మేజర్ రిలీఫ్ దొరుకుతుంది. రు. 1 లక్ష కంటే ఎక్కువ డిపాజిట్ వుంటే వన్ పర్సెంట్ యింటరెస్ట్ యాడ్ చేసి యిస్తామనడం బాగుంది. ఎవరికైనా అత్యవసరమైతే లోన్ తీసుకోవచ్చునని ఆ ప్రొవిజన్ క్రియేట్ చేస్తే బాగుంటుంది. స్పెషల్ ఆఫీసర్స్‌ను వేస్తామన్నారు. కానీ చాలా సందర్భాల్లో స్పెషల్ ఆఫీసర్స్‌ను వేసినప్పుడు వారివల్ల ప్రాబ్లమ్స్ వస్తూ వున్నాయి. అందువల్ల స్పెషల్ ఆఫీసర్స్‌ను బాధ్యులుగా చేయాలి. వారు ఆరు నెలలో, ఒక సంవత్సరమో వుండి, అనవసరమైన ఖర్చులు పెట్టి , సమస్యలను సృష్టించే పక్షంలో వారిపై బాధ్యత కూడా వుండే విధంగా మానిటర్ చేయాలని కోరుతున్నాను. వన్ టైమ్ సెటిల్‌మెంట్ విషయం మీరు చెప్పారు. క్రిమినల్ యాక్షన్ విషయం చెప్పారు. తప్పు డాక్యుమెంట్స్ పెట్టి డబ్బు తీసుకున్న వారు యిమీడియేట్‌గా రిపే చేస్తే , డబ్బు రిపేమెంట్‌కు ప్రాధాన్యత యిచ్చి క్రిమినల్ యాక్షన్ డ్రాప్ చేసే ఆలోచన చేయండి. వయబుల్ కాని బ్రాంచెస్ తగ్గించినట్లుగా చెప్పారు. తగ్గించవలసిన అవసరం వుందని నేను కూడా భావిస్తున్నాను. అదే రకంగా యింప్లిమెంటేషన్ అండ్ మానిటరింగ్‌కు సంబంధించి స్టేట్ గవర్నమెంట్ ఆర్డర్స్ యిష్యూ చేసినట్లుగా చెప్పారు. మనం ఈ బ్యాంక్‌ను చక్కగా మానిటర్ చేస్తే చాలా సమస్యలు సాల్వ్ అవుతాయి. మనం పదేపదే యిటువంటి సమస్యల గురించి డిస్కస్ చేయకుండా వుండడానికి వీలుంటుంది. బ్రాంచెస్ ఎక్కువగా పెట్టి ఉద్యోగాలు అమ్ముకునే

వారు కూడా వున్నారు. వీలైనంతవరకు బ్రాంచెస్ తక్కువగా వుండాలి. మిగతా ప్రాబ్లమేటిక్‌గా వున్న బ్యాంక్స్ విషయంలో , రిజర్వ్ బ్యాంక్ ద్వారా హెల్ప్ చేసి , సమస్యాత్మకంగా మారకుండా వుండే విధంగా చేస్తే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను.

ఉ.11.50

SRI ASADUDDIN OWAISI : Sir, the revival of Charminar Bank is very late in coming. Anyhow, I am thankful that it has come. Sir, through you, I want to draw the attention of the Hon'ble Chief Minister to third line of paragraph-1, wherein it was stated that " it was necessitated as a result of severe liquidity crisis arising out of rush of depositors to withdraw their deposits in the bank in wake of suicide of Chairman of the Bank."

Sir, my question is, why did he commit suicide ? Because, he was involved in illegal activities, because, he was going against RBI guidelines, because he was flouting the rules of Registrar of Co-operative Societies. There was no talk by the Government with regard to the report of Registrar, Co-operative Societies. Sir, the with regard to the functioning of the bank, irregularities were noticed even before this bank has become a Scheduled Bank. Therefore, now the responsibility from both ends squarely rests upon the Government, because they have not checked the audit reports properly.

Sir, through you, I would like to request the Hon'ble Chief Minister to go through the report given by the Reserve Bank of India, 7 to 8 months prior to the suicide incident. But Government had simply not acted on that. Sir, the Government talk about paying Rs.186 crores deposits from DICGL. I would also ask the Hon'ble Chief Minister to make his comments on loans worth Rs.350 given bythe Bank. 70% of the securities offered by them are totally farce. What value does these securities have ? In fact, they have no value at all.

SRI N. CHANDRABABU NAIDU : I wanted to bring to your notice that it is a very good package. జనరల్‌గా అయితే ఇటువంటి సంఘటనలు జరిగాక, క్లోజ్ చేయడానికే ప్రాధాన్యత ఇచ్చే వాళ్లం . అయితే డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఆర్‌బిఐ ఆఫీసర్స్‌తో అనేకసార్లు మాట్లాడి, ...finally we are reviving. We are trying to sincerely revive this bank. That you are not appreciating. You have asked as to how we are going to revive the bank ? My answer is, we have to see all the possible things. There is a possibility that this bank may be revived. That is what we are doing.

SRI ASADUDDIN OWAISI : Sir, I am thankful to the Chief Minister for his kind words. But if the same sincerity and diligence is shown when the Chairman had committed suicide, then people would have not suffered this much.

(Interruptions for Treasury Benches)

Sir, that is the reality. That is crux of the matter. Unfortunately, the Government did not want to accept that. Moreover, what are the securities that were given for Rs.350 crores ? The securities given to the bank were only a farce. Let the Government confidently tell that they would get back these Rs.350 crores, if they will sell these securities. What is the use of having securities, which are not in relation to the loans offered by them ?

Sir, it is not that I am against reviving this bank. The revival is the responsibility of whom? It is Government's responsibility and the Government should not expect us to patronise that thing. They are in the Government and they are expected to do that. Because of their insincerity and callousness, this bank went down. Now, they are thinking that they are doing favour to us. No, it is not like that. It is their bounden duty to revive that bank. Anyhow, we will welcome that. But if they want us to praise

them for the said revival proposal, we will not do that. Because, it is their duty and they are expected to do that.

Sir, from the beginning I am reiterating the fact that there is a big connection in between Krishi Bank and Charminar Bank. People have given Rs.30 crores to the Krishi Bank and till this time, Krishi Bank investigation was not done properly. If the Government have done the inquiry properly, they could have found the link. The securities of the bank have not been auctioned so far, because they are not in relation to the deposits that were taken by the bank.

Sir, lastly I want to say that the Government want to revive the bank and it is a good thing. At the same time, I would advise them not to expect patronization from any body. Afterall, it is their duty and they are performing it.

Sir, with these few words I want to take leave. Thank you Sir.

శ్రీ సి. కృష్ణ యాదవ్ : అధ్యక్షా, చార్మినార్ కోఆపరేటివ్ బ్యాంక్‌ను రివైవ్ చేసి, మూడు వేల మంది డిపాజిటర్ల అభద్రతా భావాన్ని దూరం చేసే ఉద్దేశ్యంతో చార్మినార్ బ్యాంక్‌ను రివైవ్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్‌బిఐ అధికారులతో చర్చించి, నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమని తెలియచేస్తున్నాను. ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షాతిరేకం )

గత సంవత్సరం నుండి ఈ బ్యాంక్ డిపాజిటర్లు చాల బాధతో ఉన్నారు. అదే విధంగా ఎన్‌ఆర్‌ఐ లు, కొంత మంది ఈ బ్యాంక్‌లో చిన్న చిన్న డిపాజిట్లు చేసిన వారు కూడ ఉన్నారు. అదే విధంగా తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం లక్ష రూపాయల లోపు డిపాజిట్లు చేసిన వారు కూడ ఉన్నారు. వీరు మొత్తం బ్యాంక్ డిపాజిటర్లో దాదాపు 97 శాతం మంది . వారందరికీ ఈనాడు గౌ.ముఖ్యమంత్రిగారు తీసుకొని వచ్చిన రివైవల్ ప్యాకేజ్ ద్వారా ధైర్యాన్ని ఇచ్చినట్లయింది. అందుకు వారిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా చార్మినార్ బ్యాంక్ యొక్క బ్రాంచీలు హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల్లో విపరీతంగా విస్తరింపబడ్డాయి. వీటి మీద కూడ సమగ్రమైన విచారణ చేసి, ఒకవేళ సర్‌ప్లస్ స్టాఫ్ ఉన్నట్లయితే, వారిని సర్దుబాటు చేయడానికి కూడ చర్యలు తీసుకొంటామంటూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కూడ అభినందనీయం . అదే విధంగా ఇల్లీగల్ డాక్యుమెంట్స్ పెట్టి ఈ బ్యాంక్ ద్వారా లోన్స్ తీసుకొన్న విషయం వాస్తవం . వారు, ఎంత పెద్ద వారయినా పరవాలేదు, వారి మీద వెంటనే క్రిమినల్ కేసులు పెడతామని, వారి నుండి లోన్స్ రికవరీ చేస్తామని కూడ ప్రభుత్వం ప్రకటించడం వల్ల డిపాజిటర్లకు ఎంతో సంతోషాన్ని కల్గించే విషయం . ఈ రోజే మనం పేపర్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూశాం, డిపాజిటర్లు కొంత మంది ఆగ్రహంతో నిన్న రిజిస్ట్రార్ కార్యాలయం మీద దాడి చేశారని. ఆ విధంగా ఆగ్రహంతో ఉన్న డిపాజిటర్లకు ఈనాడు ప్రభుత్వం ప్రకటించిన రివైవల్ ప్యాకేజ్ సంతోషాన్ని కల్గిస్తుందని విశ్వసిస్తూ, ఆ విధంగా ప్రభుత్వం స్పందించినందుకు గాను ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్): అధ్యక్షా, sooner the done better it is. I hope better wisdom will prevail on the Government. They should see, at least some thing should be done. అయితే ఒకటి అధ్యక్షా, లక్ష రూపాయాలు డిపాజిట్ చేసుకున్న వారు దాదాపు 97.48 శాతం ఉన్నారు, వారందరికీ డబ్బు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఏ తేదీ లోపల ఇస్తారు? అదే రకంగా, లక్ష రూపాయలు పైన డిపాజిట్ చేసిన వారికి లక్ష రూపాయలు రిటర్న్ చేసి, అక్యుమలేటెడ్ అయిన ఇంటరెస్టును షేర్ క్యాపిటల్ కింద కన్‌వర్ట్ చేసి ప్రిన్సిపాల్ అమౌంట్‌ను మూడు సంవత్సరాల తరువాత 8 ఈక్వల్ హాఫ్ ఇయర్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్ క్రింద మూడు సంవత్సరాల తరువాత పే చేస్తామని ఈ ప్యాకేజ్‌లో ప్రకటించారు. దీనికి స్టేట్ గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తుందా? మూడవది, ఇందాక ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా ఏదైన అత్యవసరాలు తీర్చుకోవడానికి గాను తాము

డిపాజిట్ చేసుకున్న అమౌంట్‌లో నుండి ఋణాన్ని డిపాజిట్‌దార్లకు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఏదైన గ్యారంటీ ఇస్తుందా? ఆ తరువాత ఇంకొక విషయం అధ్యక్షా, ప్రత్యేకంగా హైదరాబాద్ తరువాత చార్మినార్ బ్యాంక్‌లో ఎక్కువుగా డిపాజిట్ చేసుకున్న వారు నా నిజామాబాద్ నియోజకవర్గంలోనే ఎక్కువుగా ఉన్నారు. అప్పటికే నిజామాబాద్ జిల్లా టౌన్ బ్యాంక్ దెబ్బతిని భయాందోళనలతో ఉన్న వారు, మళ్లీ ఈ చార్మినార్ బ్యాంక్ దెబ్బ తినవలసి వచ్చింది. చాల గమ్మతైన విషయం ఏమిటంటే అధ్యక్షా, ప్రభుత్వం యొక్క 4 కోట్ల రూపాయాల పైగా డిపాజిట్లు అందులో ఉన్నాయి.

మ. 12.00

వాటి సంగతి కూడా ఏమైందో తెలియదు ఇంతవరకూ. దీనిలో ఇన్‌వాల్వు అయిన వారు, బాధ్యులు అయిన వారు మీ పార్టీలో చాలా ముఖ్యులు ఉన్నారు. పేర్లు చెప్పను. మరి వారి మీద ఏం యాక్షను తీసుకున్నారు? దానికి భయపడి చార్మినార్ బ్యాంకులో రేటాఫ్ ఇంట్రస్టు బాగా వస్తుందని డిపాజిట్ చేస్తే వారికి ఈ గతి పట్టింది. ఎట్లా అయితేనేమి చర్య తీసుకున్నారు. ఎన్‌పి అయిన వారికి రాయితీలు ఇస్తున్నారు. ఎన్‌పి అయిన ఎకౌంట్స్ మీద ఇతర ఋణాలు రీపే చేయాల్సినవి వుంటే వారికి రేటాఫ్ ఇంట్రెస్టు ఏం ఛార్జి చేస్తారు? చార్మినార్ బ్యాంక్ ఫిక్సు చేసిన రేట్సా? లేదా ప్రజెంట్‌గా ఉన్న పరిస్థితులలో బ్యాంకులలో ఈవేళ ఉన్న రేట్సు ప్రకారం ఇస్తారా?

రెండవది, మా వద్ద ఈవేళ టౌన్ బ్యాంకు వంటివి కాక అనేక కోఆపరేటివ్ బ్యాంక్సు ఉన్నాయి. ఓవైసీ గారు చెప్పినట్లు కృషి బ్యాంకుకి, చార్మినార్ బ్యాంకుకి లింక్ ఉంది. రూ.30 కోట్లు డిపాజిట్ చేశారు. ఈ ఫైనాన్సెస్ రెగ్యులర్ ఫీచర్సు అయ్యాయి. నాగార్జున ఫైనాన్సు, విజేత ఫైనాన్సు వంటివి చాలా ఉన్నాయి. వీటన్నిటి మీద ఒకే సమయంలో విచారణ జరిపించి, సీరియస్ యాక్షను తీసుకోగలుగుతారా? డిపాజిటర్సును ప్రొటెక్టు చేయడానికి గవర్నమెంటు తీసుకున్న స్టెప్స్ ఏమిటి?

గవర్నమెంటు ఇతర కోఆపరేటివ్ బ్యాంక్స్ ఇష్యూస్ అన్నింటినీ వాళ్ల కంట్రోల్‌లోకి తీసుకుని డిపాజిటర్సుకు గ్యారంటీ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా? ఈ కోఆపరేటివ్ బ్యాంక్సుకు లైసెన్సులు ఇచ్చే వ్యవహారం దయచేసి పరిశీలించవలసిన అవసరం ఉంది. అడ్డగోలుగా కోఆపరేటివ్ బ్యాంక్సుకు కావాలని లైసెన్సులు ఇస్తూ పోతున్నాము. ఈ రకంగా జరుగుతున్నపుడు ఇటువంటి వాటి మీద రెస్ట్రిక్షన్సు పెడతారా? ఎలా కంట్రోల్ చేస్తారు? తెలియజేయాలి. ఇది ఏదో 5-6 సంవత్సరాల నుంచి జరుగుతూ వస్తోంది. అంతకు ముందు ఈ కోఆపరేటివ్ బ్యాంక్సు దివాళాలు తీయలేదు. మీ ప్రభుత్వం వచ్చేక అనదలచుకోలేదు. 5-6 సంవత్సరాల నుంచి ఎక్కువ జరుగుతున్నాయి. దయచేసి కంట్రోల్ చేయండి. కంట్రోల్ చేసి ప్రజలకు కోఆపరేటివ్ బ్యాంక్సుకి నారమ్సు ఫిక్సు చేసి, మేము ఈ రేట్ ఆఫ్ ఇంట్రెస్టు ఇస్తామని అంటున్నపుడు, దానిలో ఇంటర్‌వీన్ కావడం గవర్నమెంటు డ్యూటీ. ఈ రకంగా అంత ఇంట్రెస్టు ఎట్లా ఇస్తావని ప్రశ్నించాలి. ఆర్‌బిఐ ఫిక్సు చేసిన గైడులైన్సు ప్రకారం దానికి ఒక పర్సంట్ గాని ఒకటిన్నర పర్సంట్ గాని ఎక్కువ అయితే మనం అర్థం చేసుకోవచ్చు గానీ, ఇష్టం వచ్చిన రేట్స్ ఆఫ్ ఇంట్రెస్టు ఇస్తామని ఈ రకంగా చేస్తున్నారు. దీనిపైన ప్రత్యేకంగా చార్మినార్ బ్యాంకు తో బాటు, ఇది వరకు ఇదే హౌసులో రెండు సార్లు కోరడం జరిగింది. నిజామాబాదు టౌన్ బ్యాంకు వ్యవహారం, దానికి బాధ్యులు ఎవరు అనే దాని మీద, ప్రభుత్వం డిపాజిట్సు కలెక్షన్సు వాపసు అయ్యాయా? వారికి సంబంధించిన ఆస్తులు ఆక్షను చేశారా? అది కూడా ఏం చేశారో చెప్పాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం):- అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని చార్మినార్ బ్యాంకును పునరుద్ధరించి, డిపాజిట్ దారుల హక్కులను పరిరక్షించి, నష్టం రాకుండా చేసినందుకు చాలా సంతోషం. ఈ చార్మినార్ బ్యాంక్ మూత వేసినపుడు అంతకు ముందు డిపాజిట్‌దారులు తమ డబ్బు వస్తుందా రాదా అనే బాధతో నిన్న కూడా నగరంలో కోఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రారు కార్యాలయానికి వెళ్లి వారి యొక్క ఆవేదన తెలియజేశారు. ఈ సహకారోద్యమ స్ఫూర్తికి చార్మినార్

బ్యాంక్ మూత వల్ల విఘాతం కలిగే పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చింది. ఈ సహకారోద్యమం పట్ల ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి వచ్చింది. ఇటువంటి అవస్థను నివారించి, చార్మినార్ బ్యాంక్‌ని పునరుద్ధరించం వల్ల ఆ ఉద్యమ స్ఫూర్తిని పొందగలుగుతుందని భావిస్తున్నాను. ఈ సహకార బ్యాంకుల వారి యొక్క పని తీరును పర్యవేక్షించే రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా దఫదఫాలుగా వారి యొక్క నివేదికలను ఇప్పటికీ ఇస్తోంది. ఆ నివేదికలలో ఇప్పటికే ఈ రాష్ట్రంలో ఉన్న అనేక పట్టణ కోఆపరేటివ్ బ్యాంకులు వీక్ బ్యాంక్సుగా ఆర్‌బిఐ తన నివేదికలలో చెప్పింది. రాష్ట్రంలో ఎన్ని బ్యాంకులు వీక్ బ్యాంకులుగా ఆర్‌బిఐ తన నివేదికలో ఇచ్చింది? ఆ విధంగా ఎన్ని ఉన్నాయి. ఈ బలహీనమైన బ్యాంకులు రాబోయే రోజులలో ఈ చార్మినార్ బ్యాంక్ బాటలోనే నడవకుండా ఏం చర్యలు తీసుకుంటున్నాము? డిపాజిటర్సు హక్కులను పరిరక్షించబోతున్నామా? ఈ మానిటరింగ్ కమిటీ బాధ్యత దీనికి కూడా వర్తిస్తుందా?

మరో విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎప్పుడైతే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్యాంకులు అవకతవకలు జరిగాయని చెప్పి, నిబంధనలు పాటించకుండా ఫ్లోట్ చేస్తున్నాయని మీ దృష్టికి బలహీనమైన బ్యాంకులుగా తన నివేదికలలో తెలియజేస్తున్నదో వాటిని ప్రజల దృష్టికి వెంటనే తెచ్చినట్లయితే ప్రజలు, డిపాజిటర్లను రక్షించినట్లవుతుందని, ఆ విధంగా చర్య తీసుకుంటారా అని ముఖ్యమంత్రి గారిని వివరణ కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం ఈ ప్రైవేటు కోఆపరేటివ్ బ్యాంక్సు మీద చాలా ఔదార్యం ప్రదర్శిస్తోంది. ఈ బ్యాంక్సు ఎప్పటికప్పుడు ఇస్తున్న ఆడిట్ రిపోర్టులను మానిటర్ చేయకపోవడం వల్ల, ఆ బ్యాంకులలో ఉన్న స్థితిగతులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇవి జరుగుతున్నాయి. ఇది ఒకటే కాదు. కంటిన్యువస్‌గా జరుగుతోంది. రేపటి రోజు ఇంకా ఏ కోఆపరేటివ్ బ్యాంకు చేతులెత్తేస్తుందోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు. ప్రజలకు వీటి మీద విశ్వాసం పోయింది. వారిలో విశ్వసనీయత పెంచడానికి చేస్తున్నారు. It is good. మిగిలిన బ్యాంకులలో విశ్వసనీయత పెంచడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

రెండవది, ఈ కోఆపరేటివ్ బ్యాంక్సులో ఛైర్మన్ గా గాని, ఎం.డి. గా గాని, డైరెక్టర్సుగా గాని ఎవరైతే అవతున్నారో వారిని కానిస్టిట్యూట్ చేసేటప్పుడు వాళ్ల పర్సనల్ ప్రొఫైల్ ఎగ్జామిన్ చేస్తున్నారా? ఎందుకంటే అడ్డగోలుగా సంపాదించినవాళ్లు లేక చాలా బ్యాడ్ బ్యాక్‌గ్రౌండు ఉన్న వాళ్లు నలుగురు చేరడం వల్ల ఈ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. ఎవరైతే ఈ బ్యాంకులలో ఛైర్మన్, డైరెక్టర్సు అవుతున్నారో వాళ్ల పర్సనల్ ప్రొఫైల్స్ చూసి, పర్మిషన్ ఇచ్చి, వాళ్లు సరైన వ్యక్తిత్వం ఉన్న వాళ్లా, శఠగోపం పెట్టేవాళ్లా, నిజంగా సహకారోద్యమ స్ఫూర్తితో నడిపేవారా చూడాల్సిన అవసరం ఉంది. వారి మీద ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు, ఇంకా కొంతమంది చెప్పిన దాని మీద చూస్తే, మొత్తం 97.48 శాతం, అనగా 1 లక్షా17 వేల329 మంది లక్ష రూపాయల లోపు వారు ఉన్నారు. కాబట్టి వాళ్లందరికీ వస్తుంది. ఇందులో మిగిలిన వాళ్లను చూస్తే 3,038 మంది డిపాజిటర్సు రూ.156 కోట్లు అంటే బిగ్ డిపాజిటర్సు ఉన్నారు. వీళ్లు కాక ఎన్నారై డిపాజిటర్సు 3,560 మంది రూ.64 కోట్ల 34 లక్షలకు ఉన్నారు. వీరు కాకుండా 10 అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్సు గాని, 82 కోఆపరేటివ్ సొసైటీలు గాని ఉన్నాయి.

ఇంతకు ముందు కృషి బ్యాంకు గురించి సభ్యులు చెప్పారు. కృషి బ్యాంకును కూడా మనం లిక్విడేట్ చేశాము. రికవరీకి పోతున్నాం. కేసు నడుస్తోంది. అంతలోగా రికవరీస్ వస్తే దీనికి కూడ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ రోజు రాష్ట్రంలో 145 అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్సు ఉంటే దానిలో 38 సిక్ బ్యాంక్సు ఉన్నాయి. 51 వీక్ బ్యాంక్స్‌గా కమిటీ వేసి గుర్తించాము. వీటి పేర్లు చెప్పడం

లేదు.  అనవసరమైన ప్యానిక్ వచ్చి రియాక్షను వస్తుందని.  లేనిపోని సమస్యలు వస్తాయి.  51 వీక్ బ్యాంక్సులో 25 బ్యాంక్సును ఏ విధంగా లిక్విడేట్ చేయాలో ప్రాసెస్ వర్కవుట్ చేస్తున్నారు.

ను 12 . 10

ఇది ఏదయితే లిస్ట్ ఉందో దానిని  ఆర్‌బి ఐ, కోపరేటివ్  డిపార్ట్‌మెంట్  రెండూ క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నారు .   దీనిపై ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేశాము .   వారందరూ వర్కవుట్ చేసి దీనిని ఏవిధంగా  రివైవ్ చేయాలి, ఏ విధంగా ముందుకు పోవాలనే అంశాల మీద  టైం టు టైం  రిపోర్టు తెప్పించుకుని  ప్రిన్సిపల్ సెక్రటరీ,  కోపరేటివ్  పూర్తిగా   ఈ పని మీదనే ఉన్నారు . ఇంకొకవైపు ఆర్‌బి ఐ  నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అని చెప్పారు .   దీనికి రాష్ట్రప్రభుత్వంతో సంబంధం లేదు .   దీనిపై చట్టం చేస్తూ,  పోలీసుకేసులు బ్యాంకు ఐపిఎస్  క్రింద ప్రొటెక్షన్ ఆఫ్  డిపాజిట్ యాక్ట్  క్రిందకు వస్తుంది కాబట్టి  ప్రతిరోజు రెగ్యులర్‌గా మానిటరింగ్  ఆర్‌బి  ఐ  చేస్తున్నది  .        ఈ  రోజు  స్పెషల్  ఆఫీసర్  గురించి  చెప్పారు  .   ఒక  ప్రొఫెషనల్‌ను  చేయాలని అనుకుంటున్నాము .  చాలామంది  డైరెక్టర్స్ మంచివారిని  పెట్టడం,  డైరెక్టరుగానీ, ఎండి గానీ ప్రొఫెషనల్స్‌ను పెడితే కొంత రికవరీ వస్తుంది  అనే  ఆ విధంగా అపాయింట్ చేస్తున్నాము .   టెన్యూర్ గానీ, గ్యారంటీ గానీ తీసుకుని , బ్యాంకులలో రిక్రూట్  చేసే ప్రొసీజర్ ఫాలో  చేయాలని భావిస్తున్నాము .   ఎవరయితే డబ్బు రీపే చేయరో  వారికి మూడు ఆప్షన్స్ ఇచ్చాము .   కొంతమంది మిత్రులు  ఇంటరెస్ట్ రేటు వివరాల గురించి అడిగారు .  అది 21, 22, 25  గా వుంది  .  18 శాతం  తీసుకుని  ఆ  విధంగా ఎంత వస్తుంది అని చూసుకుని  25 శాతానికి  100 శాతం  పే  స్కీము  ఇచ్చి దానికి 10 శాతం ఇచ్చాము .   36  వాయిదాలలో ఎవరయితే ఇస్తారో వారికి  15 శాతం ఇచ్చాము .  ఈ మూడు స్కీముల క్రింద  ఎవరయితే రారో , ఎవరయితే కావాలని చేస్తారో వారిపై  క్రిమినల్ యాక్షన్  తీసుకుంటున్నాము .    గ్యారంటర్ ప్రాపర్టీ సీజ్ చేస్తాము . ఇదేవిధానం కంటిన్యూ అవుతుంది . ఇంతకు ముందు ఇంద్రసేనా రెడ్డిగారు అడిగారు .  మొదటి ప్రయారిటీ  రీపేమెంట్‌కు ఇస్తున్నాము కాబట్టి  వచ్చిన డబ్బుల కలక్షన్ వారికి ఇస్తున్నాము .    డబ్బులు  పే చేయకుండా విల్‌ఫుల్‌గా  ఎవాయిడ్ చేస్తే  యాక్షన్ తీసుకుంటాము .   కాబట్టి మొదటి ప్రాధాన్యత రికవరీకి ఇస్తాము .   అర్బన్ కోపరేటివ్  బ్యాంకుల అన్నింటిపైన  మానిటరింగ్ కమిటీ వేశాము .   ఏదయితే డిపాజిట్స్‌పై లోన్స్  ఇవ్వమని అడిగారో ఇది సమస్య అవుతుంది .   ఇందులో  ఆర్‌బి ఐ ఉంది కాబట్టి  వారు అనుమతి ఇవ్వవలసి ఉంటుంది .   ఇది అవసరం అయితే టేకప్ చేస్తాము .   కానీ హామీ ఇవ్వలేమని తెలియజేస్తున్నాను .   ఒవైసీకి ఎంత కోపం ఉందో, ఎంత కక్ష ఉందో  ఇక్కడ  అదే మాట్లాడుతున్నారు .   నేనేదో ఆయన క్లాప్స్ కొడితే ఆనందపడాలని  లేదు .   మీ క్లాప్స్ కోసం ఎవరూ  ఎదురు చూడడంలేదు .  వాస్తవాలు  డైజెస్ట్ చేసుకోలేకపోతే బాధ కలుగుతుంది తప్ప  ఇంకొకటి కాదని మనవిచేస్తున్నాను .   సెక్యూరిటీ లు వీక్‌గా ఉన్నాయని,  బోగస్ గ్యారంటీ లు  చేశారని చెప్పాము .   ఇదే హౌస్‌లో చెప్పడం జరిగింది .   కావాలంటే రికార్డు చూడండి .    ఏ మాత్రం  దాపరికం లేకుండా  చెప్పాము .  కేసులు పెట్టాము .   అరెస్టులు చేశాము .    ఎవరినీ వదిలిపెట్టకుండా రేపు రాబోయే రోజుల్లో  ఎవరయినా ఎగగొడితే, కావాలని మోసం  చేస్తే  ఏ విధంగా ట్రీట్ చేయాలో చేయడానికి సిద్ధంగా వున్నాము .    అదేవిధంగా యాక్షన్ తీసుకుంటాము .  తప్పకుండా  రికవరీ చేయడం, చేయలేకపోతే, ఎవరయితే మోసం చేస్తారో  ారిపై  చాలా ఫరంగా  డీల్ చేయడం జరుగుతుంది  ఇందులో కాంప్రమైజ్ కావలసిన అవసరం లేదు .   చాలామందిని అరెస్ట్ చేశాము .    ఈ కేసులో ఇంతమందిని అరెస్ట్ చేసినందుకు ఆర్‌బి ఐ అప్రిషియేట్ చేశారు .  ఆంధ్రప్రదేశ్ చేసినంత ఫరం యాక్షన్  భారతదేశంలో  ఎక్కడా జరగలేదని తెలియజేస్తున్నాను .   ఎవరినీ వదిలిపెట్టే సమస్య లేదు .   సమాజంలో అత్యంత ఆశకు పోయి  విలాసవంతమైన  జీవితాలకు పోయినందువలన  లేనిపోని సమస్యలు తెచ్చుకుని  ప్రజలను మోసం చేసి  జన్యుయన్ డిపాజిటర్స్‌ను   కావాలని  మోసంచేసే పరిస్థితికి వచ్చారు .   వారిని  ఏమి చేసినా తక్కువ కాదు .   ఇంకా ఫరంగా యాక్షన్ తీసుకోవలసిన అవసరం  ఉంది .   చట్టంలో ఇంకా మార్పులు తేగలిగితే , ప్రాపర్టీలు అంతా  వారి బంధువుల, బినామీ పేర్ల మీద వున్నవాటిని  రీపే చేయించగలిగితే  మరింత  ప్రయోజనం ఉంటుంది .  దీనికి  భారతప్రభుత్వం ఒప్పుకోవలసి ఉంది .    ఆ డైరెక్షన్‌లో పోవాలి .   ఎన్నిరోజులలో ఇస్తున్నారు అని శ్రీనివాస్‌గారు అడిగారు .   మూడవ తేదీ ఆపరేషన్‌కు వస్తుంది .  30 రోజుల నుండి  40 రోజులలో  ఒక లక్ష డిపాజిట్ ఎవరయితే చేశారో వారందరికీ ఇవ్వవలసి ఉంది . ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము .

గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తుందా అన్నారు . గ్యారంటీ ప్రభుత్వం ఇవ్వలేదు . ఆర్‌బి ఐ రివైవల్ ప్యాకేజి ప్రకారం చేస్తున్నాము . ఇంతకుముందు నిజామాబాద్ గురించి అడిగారు . ఆ డీటెయిల్స్ ప్రస్తుతం నా దగ్గర లేవు . కనుక్కుని ఇన్‌ఫాం చేస్తాను . హరిబాబుగారు మాట్లాడుతూ – ఆర్‌బి ఐ ఏదయితే ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తుందో అందులో ఇంటర్‌స్టేట్ బ్యాంకుగా రిజిస్టర్ చేశారు . బాధ్యత మొత్తం ఆర్‌బి ఐ కు వస్తుంది దీనిని రెవ్యూ చేశాము . ఆర్‌బి ఐ గవర్నరుతో, ఆఫీసర్స్‌తో చాలా క్లోజ్‌గా మానీటర్ చేసిన తరువాత తప్పకుండా కమిటీ పెట్టి ఆర్‌బి ఐ ని ఇన్‌వాల్వ్ చేసి మిగిలిన బ్యాంకులలో అవకతవకలు జరగకుండా ఈ విధంగా రెవ్యూ చేయాలని చేశాము . ఏ బ్యాంకు అయినా స్క్రూటినీ ఎనౌన్స్ చేస్తే , ప్రజలకు తెలియజేస్తే ఫీడ్‌బ్యాక్ వస్తుంది, చాలా చర్యలు తీసుకోవచ్చు అన్నారు ఇది చాలా సబబుగా ఉంది . రాబోయే రోజులలో ఏ బ్యాంకు ఎక్కడ ఓపెన్ చేయాలో ప్రజలకు తెలియజేయడం, బ్యాంకు ఫైనాన్షియల్ పొజీషన్ ప్రజలముందు పెట్టాలని అంటాము . కొన్నిబ్యాంకుల ఆ విధంగా చేయనందున లేనిపోని సమస్యలు వచ్చినందున ఇకముందు డిపాజిటర్స్ ఇంటరెస్ట్ దృష్ట్యా, ప్రజల ఇంటరెస్ట్ దృష్ట్యా యాక్ట్‌చేయడం జరుగుతుంది . రాబోయే రోజులలో ఎప్పటికప్పుడు బ్యాంకుల ఫైనాన్సియల్ పొజిషన్ ప్రజలముందు పెడతాము . ఈరోజు కోపరేటివ్ బ్యాంకులకు నేను క్రెడిట్ తీసుకోవడం కాదు బాధ్యతగా చేస్తున్నాను . అది కూడా ఎవరో చెబితే చేయడం కోసం కాదు . జన్యుయన్ డిపాజిటర్స్ చాలామంది పేదవారు ఉన్నారు . కృష్ణాయాదవ్ గారు చెప్పారు . పిల్లల చదువు కోసం బ్యాంకు బాగా రన్ అవుతుంది అని డబ్బులు ఒక లక్ష, రెండు లక్షలు వస్తే అక్కడ డిపాజిట్ చేసి మోసపోయారు . అలాంటి డిపాజిటర్స్ కోసం ప్రభుత్వం సిన్సియర్‌గా పనిచేసి రివైవ్ చేయించి వీలయినంత త్వరగా ఈ డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తు మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను .

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కూర్చోండి ప్లీజ్, ఇంకా రెండవ 304 ఉంది, జనరల్ డిస్కషన్ ఆన్ బడ్జెట్ ఉంది . కూర్చోండి .

డా ఎం వి మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, నాగార్జున ఫైనాన్స్, విజేత , ఇవి ప్రభుత్వం క్రిందికి రావని తెలుసు . మెచ్యూరిటీ అయిన డిపాజిట్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దీనికి దానికి సంబంధం ఏమిటి ?

డా ఎంవి మైసూరా రెడ్డి : కేసు నమోదు ప్రభుత్వం చేయాలి . కేసు ప్రాపర్ సెక్షన్ల క్రింద నమోదు చేయడానికి ప్రభుత్వం పోలీసుస్టేషన్లకు ఇనస్ట్రక్షన్స్ ఇస్తారా అని అడుగుతున్నాను . అంతకంటే వేరే లేదు .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, గవర్నమెంట్ తరపున ఎవరు స్టేట్‌మెంట్ ఇచ్చినా, దానిమీద 1, 2 క్లారిఫికేషన్లు అడగాలి తప్ప స్టేట్‌మెంట్‌కు సంబంధం లేని నాగార్జున ఇంకా చాలా అడుగుతున్నారు . కావాలంటే వేరే ఫాంలో రమ్మనండి . తప్పకుండా గవర్నమెంట్ సమాధానం చెబుతుంది గానీ ఇది కరక్టు కాదు . నిన్న కూడా ఒకే ఇష్యూ మీద ఎక్కువసేపు ప్రొలాంగ్ చేయడం వలన బడ్జెట్ మీద డిస్కషన్ రాలేదు . ఇప్పటికి సమయం 12 . 30 కావస్తున్నది . ఇంకొక 304 ఉంది . అది కూడా కావాలి . ఆ తరువాత బడ్జెట్ డిస్కషన్ ప్రారంభించవలసి ఉంది . అందుచేత I request the Hon'ble Deputy Speaker to go to the next item of the agenda.

మ.12.20

SRI ASADUDDIN OWAISI: Sir, the Hon'ble Chief Minister has stated that out of Rs.186 crores claimed from the Deposit Insurance & Credit Guarantee Corporation, an amount of Rs.120 crores will

be paid to the depositors. But still there will be a left over of 65-70 crores of rupees. I would like to inform the Government that they have to be more diligent for the depositors who have deposited over Rs.5-10 lakhs.

I once again reiterate what I have said earlier. What are the securities that these loanees have deposited with the bank? The depositors who have deposited more than Rs.5-10 lakhs will get back their money only if the loanees come forward to pay their loans. Other wise, nothing will happen. The Government is proposing to give Rs.1-00 lakh to the depositors. It will give lot of relief as an interim measure. But for the depositors who have deposited Rs.5-10 lakhs what are the securities that are there? The Hon'ble Chief Minister can get the report from the CBCID. They have arrested some people and they can reveal the facts about the securities available with the bank. You please look into it.

శ్రీ డి.శ్రీనివాస్ ః అధ్యక్షా, నేను ఒక విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రాదలచాను. Is there any possibility of amalgamation of Charminar Bank because of the huge deposits available with it. చార్మినార్ బ్యాంక్‌కు చాలా హ్యూజ్ డిపాజిట్స్ వున్నాయి. కనుక ఏదైనా కమర్షియల్ బ్యాంక్‌తో ఎమాల్గమేట్ చేసే అవకాశం వుందా ? కనీసం దానిని పరిశీలిస్తామని చెప్పండి.

(శ్రీ ఎం.వి కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, శ్రీనివాస్ గారు చెప్పినట్లు అది కూడా ఎక్స్‌ప్లోర్ చేసాము. కాని ఏ కమర్షియల్ బ్యాంకూ కూడా ముందుకు రాలేదు. అన్నీ ఎక్స్‌ప్లోర్ చేసిన తరువాత ఇప్పుడు రివైవల్ ప్యాకేజ్ క్రింద రివైవ్ చేస్తున్నాము. ఒవైసీ గారు అడిగారు ఎంత డిపాజిట్స్ వున్నాయని. ఇంతకు ముందు సెక్యూరిటీస్ ఎంత పెట్టారు, ఏమిటి అనేది ఎవేల్యువేషన్ చేస్తున్నారు. I will send a copy to him. ఎవరెవరు గ్యారంటీ ఇచ్చారు, ఎవరెవరు ఎంతెంత లోన్స్ తీసుకున్నారు అనే వివరాలు కూడా మీకు ఇస్తాను. నా దగ్గర టాప్ 10 వున్నాయి కాని మిగతా ఇన్‌ఫర్మేషన్ లేదు, మీకు తరువాత పంపిస్తాను.

| | | | | |
|---|---|---|---|---|
| | | | | రు. కోట్లలో |
| 1. శ్రీపాద దేశ్‌పాండే, సన్ ఆఫ్ మాణిక్యరావు | | | .... | 12.35 |
| 2. అజీజ్ అహ్మద్, | " | గులాం అహ్మద్, టోలి చౌకి | .. | 3.25 |
| 3. కరీం | " | నవాజ్ ఖాన్ | .... | 3.17 |
| 4. నరసింహా రావు | " | ఎస్.వి.కె. మూర్తి | .... | 3.10 |
| 5. కృష్ణ కిషోర్ | " | జయచంద్రారెడ్డి | .... | 3.08 |
| 6. యు.ఎస్.నారాయణ | " | వెంకట నర్సయ్య | .... | 2.06 |
| 7. శోభన్‌బాబు | " | రాయన్న | .... | 2.05 |
| 8. సయ్యద్ ముంతాజ్ | " | | .... | 2.94 |
| 9. మీర్ జుల్ఫికర్ ఆలీ | " | | .... | 2.94 |
| 10. సుధీర్ | " | విఠల్ | .... | 2.83 |

రు.186 కోట్లే కాకుండా, యాజ్ ఆన్ టు డే రు.41 కోట్లు రికవర్ చేసాము. ఇంకా రికవర్ చేయవలసిన అవసరం వుంది. I will send the details of recoveries made. మీకు కావాలంటే మొత్తం అన్ని వివరాలతో ఒక బుక్‌లెట్ తయారు చేసి, I can give it to you and also make it available for every body. There is no problem at all.

CHAIRMAN: Now, I will take up the 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## బి.పి.ఎల్., జి.వి.కె. ఎక్స్‌పాన్షన్, కోనసీమ, ఓక్వెల్, గౌతమి, వేమగిరి విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టులకు సంబంధించిన విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాల గురించి

*డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇంతై అంతై వటుడంతంతై అన్నట్లు మొత్తం భూమండలాన్ని ఆక్రమించిన విధంగా వుంది. ఈ ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కూ, ప్రభుత్వానికి వున్న నెక్సస్ మొత్తం మీద ఈ రాష్ట్రానికి సంబంధించి జి.వి.కె. స్పెక్ట్రమ్, కొండపల్లిలలో కనపడుతున్నాయి. Enron is a very glaring example. ఏ విధంగా మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు ఎన్ని రకాలైన ఇబ్బందులు పడిందో అందరికీ తెలుసు.

అధ్యక్షా, సి.ఎ.జి. మన రాష్ట్రానికి సంబంధించి జి.వి.కె., స్పెక్ట్రమ్‌ల వల్ల ప్రతి సంవత్సరం ఎ.పి.జి.పి.సి.ఎల్.తో కంపేర్ చేస్తే, ఆల్‌మోస్ట్ క్వాసీ గవర్నమెంట్ సెక్టార్‌లో వున్న ఎ.పి.జి.పి.సి.ఎల్. కు పవర్ private ప్రొడ్యూసింగ్ ఫెసిలిటీకి ఇస్తున్న ప్రొడక్షన్ కాస్ట్‌కు కంపేర్ చేస్తే, సంవత్సరానికి దాదాపు రు.200 కోట్లు జి.వి.కె., స్పెక్ట్రమ్ లకు ఎక్కువగా ఇస్తున్న కార్యక్రమాన్ని చాలా విశదంగా తన రిపోర్ట్‌లో ఒకసారి కాదు, రెండు సార్లు చాలా ఖచ్చితంగా చెప్పినా, దీనిని రీ-నెగోషియేట్ చేయవలసిన అవసరం వుంది అన్నా, దొంగకు తేలు కుట్టినట్లుగా ఎప్పుడూ పట్టించుకోలేదు. అసెంబ్లీలో ఎన్ని సార్లు చర్చకు వచ్చినా దానిని రీ-నెగోషియేట్ చేయాలనే ఆలోచన లేదు.

మనకు తెలుసు, మన కళ్ల ముందే కనపడింది. స్పెక్ట్రమ్‌కు సంబంధించిన కిక్‌బాక్స్ బ్రిటిష్ ఐలాండ్స్‌లో రు.120 కోట్లు ఒకే ఒక రోజు వచ్చిన అంశాన్ని డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో ఇదే హౌజ్‌లో మేము చూపించినా, ఇది మాకు సంబంధం లేని వ్యవహారం, మాకైతే అగ్రిమెంట్ వరకే సంబంధం, ఆ కంపెనీలో పార్ట్‌నర్స్ కొట్లాడుకుంటే, వారి ఇంటర్నల్ అఫైర్స్‌ను బయటకు తీసుకొచ్చి ఈ అగ్రిమెంట్స్‌ను రీ-నెగోషియేట్ చేయమంటే ఎట్లా, మా మీద ప్రజలకు కాని, ప్రమోటర్స్‌కు కాని కాన్ఫిడెన్స్ పోతుంది అంటారు.

అధ్యక్షా, ఒక కంపెనీ తాను చేస్తున్న నిర్వాకాలు పూర్తిగా మోసపూరితమైతే, ఒక మెగావాట్ కాస్ట్ రు.3 కోట్లు కావలసింది, రు.4 1/2 కోట్లు ఇచ్చినపుడు, దానిని ప్రభుత్వం ఒప్పుకుని, ఆ రు.4 1/2 కోట్ల రిటర్న్ వచ్చేటట్లు చేసి, దానికి సంబంధించిన రిటర్న్ పర్ యూనిట్ కాస్ట్ ఎలక్ట్రిసిటీ బోర్డు పైనా, రాష్ట్ర ప్రజలపైనా అధిక భారం అయ్యేటట్లు వుంటే, వారి నడ్డి విరిగేటట్లు వుంటే, దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరం వుందా లేదా అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

---

* An asterisk before the name indicates confirmation by the Member

బి.పి.ఎల్. విషయానికి వస్తే, మీరు ఇచ్చిన నోట్ ప్రకారం, it was selected through international competitive bidding అని అంటున్నారు, 500 మె.వా. పవర్ ప్రాజక్ట్ కోసం. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన విషయాలను చూస్తే, ఏ విధంగా ఇంటర్నేషనల్ కాంపిటీటివ్ బిడ్డింగ్‌ను అవహాస్యం చేసారో తేటతెల్లం అవుతోంది. ఆరోజు కోట్ చేసిన మిగిలిన ముగ్గురు డవలపర్ల కంటే బి.పి.ఎల్.కు ఈ ప్రాజక్ట్ అలొకేట్ చేయడం జరిగింది. ఎందుకంటే వీరు అతి తక్కువ ధరకు మొత్తం 500 మె.వా. రు.1603 కోట్ల క్యాపిటల్ కాస్ట్‌తో చేస్తామని, ఇంప్లిమెంటేషన్ కూడా 39 నెలల్లో చేస్తామని, అన్నిటికంటే ముఖ్యంగా ఈ ప్రాజక్ట్‌లో వీరికి ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కంపోనెంట్ కేవలం 15 శాతం మాత్రమే వుంటుంది కాబట్టి మొత్తం ఈ ప్రాజక్ట్ కాస్ట్ చాలా తక్కువగా వస్తుందని వారికి ఇవ్వడం జరిగింది.

కాని, 1994 సంవత్సరంలో ఈ అగ్రిమెంట్ ఎన్ని రకాలుగా మార్పులూ చేర్పులూ చెందిందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. 1994లో గ్లోబల్ కాంపిటీటివ్ బిడ్డింగ్ ప్రకారం కేవలం 15.56 శాతంగా వున్న ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కంపోనెంట్‌ను ఇప్పుడు 38.32 శాతానికి పెంచుకోగలిగారు. దానివల్ల గ్లోబల్ కాంపిటీటివ్ బిడ్డింగ్ పూర్తిగా అవహాస్యమైంది. 1994లో ఆ రోజు వున్న డాలర్ విలువ ప్రకారం రు.1603 కోట్లు మొత్తం ప్రాజక్ట్ కాస్ట్ అయితే 500 మె.వా.కు పెర్ మెగావాట్‌కు 3.20 లక్షలు అవుతుందనుకుంటే, ఆ రోజు 1997లో సి.ఇ.ఎ. అప్రూవల్ ప్రకారం రు.2,804 కోట్లు అయి, పెర్ మెగావాట్ కాస్ట్ రు.5.39 కోట్లు అయింది. దాని తరువాత ఈవాళ అప్రూవ్డ్ రేటు ప్రకారం ఈ రు.2,804 కోట్లకు కూడా మళ్లీ పెరిగి రు.2,876 కోట్లు 520 మె.వా. కు అయి, పెర్ మెగావాట్ 5.53 కోట్లు అయింది.

ఇక్కడేమో 5.53 కోట్లు మెగావాట్‌కు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీకి కాస్ట్ అవుతోంది. అయితే ప్రక్కన ఈ మధ్యనే ఆర్.టి.పి.పి. స్టేజ్-2కు రు.3.57 కోట్లు చొప్పున చైనీస్ కంపెనీకి ఇస్తున్నామని ఇదే ప్రభుత్వం చెప్పింది.

మ.12.30

ఈ నెల మొదటి వారంలో ఒక విషయం చదివాము. కర్నాటక రాష్ట్రంలోని రాయచూరులో రూ. 3.15 లక్షలకు పవర్ జనరేషన్ కాస్ట్‌తో ఎలక్ట్రిసిటీ బోర్డు స్థాపించింది. ఆర్.టి.పి.పి. గాని రాయచూరు థర్మల్ కానీ ఆల్‌రెడీ ఎక్స్‌ప్యాన్షన్ ప్రోగ్రామ్ క్రింద ఉన్నాయి. బి.పి.ఎల్. క్రొత్త ఫెసిలిటీ. దానికి సంబంధించిన ల్యాండ్ డెవలప్‌మెంట్ తదితరాలు ఎక్కువగా ఉంటాయని, ఖరీదు ఎక్కువ అవుతుందని అన్నారు. దీనికి రూ.5కోట్ల53 లక్షలైతే, ప్రభుత్వ ఆధీనములో ఉన్న ఎన్.టి.పి.సి. సహకారంతో సింహాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఖరీదు, పర్ మేగావాట్ కాస్ట్ నాలుగు కోట్ల 18 లక్షల రూపాయలు మాత్రమే. ఇది అవాస్తవమా? అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్.టి.పి.సి. ద్వారా పర్ మేగావాట్ 4 కోట్ల18 లక్షలైతే, ఇక్కడ రూ.5 కోట్ల53లక్షలకు ఈ రోజు అప్రూవ్ చేయాల్సిన అవసరమేమి వచ్చింది.

నాకు తెలిసినంత వరకు, నాలుగైదు సంవత్సరాలుగా జనరేషన్ ప్లాంట్‌కి సంబంధించిన ఖరీదు పెరగలేదు. కాంపటీషన్ కూడా ఎక్కువగా ఉంది. per unit ఫిక్స్‌డ్ కాస్ట్‌టజీ పర్ మేగావాట్ ప్రాజక్టు కాస్ట్ డిసైడ్ చేస్తుంది. సి.ఇ.ఏ. ఫార్ముల్యా ప్రకారంగా, ఫిక్స్‌డ్ కాస్ట్ ఏ విధంగా డిసైడ్ అవుతుందంటే, ఉదాహరణకు, రూ.5కోట్ల 50 లక్షలో, ఆరు కోట్లో అయితే, దీనికి సంబంధించి లోన్ కాంపోనెంట్ 70 శాతమైతే, ఆ లోన్‌పైన వడ్డీ, రీపేమెంట్ ఆఫ్ ఇన్‌స్టాల్‌మెంట్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, ఫారెన్ ఎక్చేంజ్ ఫ్లక్చుయేషన్స్‌లో 30శాతం ఈక్విటీ అనుకొంటే ఆ 30 శాతం పైన 16 శాతం return on equity and PLF 68% లేక 80% అనే దానికి, ఇవన్నీ కలిపి పర్ యూనిట్ ఫిక్స్‌డ్ కాస్ట్ డిసైడ్ ఔతుంది. We have Fixed cost. దానితోబాటు వేరియబుల్ కాస్ట్ (అంటే cost of fuel) ఈ రెంటినీ కలిపితే, బి.పి.ఎల్. ప్రాజక్టు యూనిట్ రేటు రూ.2.70 పైసలు అవుతుంది. ఇది అవాస్తవమా? ఇదే మొదటి సంవత్సరానికి ఎన్.టి.పి.సి. సింహాద్రి రేటు 2.16 పైసలే ఔతోంది. ఇది అవాస్తవమా? అంటే 54

పైసల డిఫరెన్స్ ఉంది. సంవత్సరానికి 3644 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగితే, ఈ 54 పైసల తేడా ప్రతి సంవత్సరానికి 196.78 కోట్ల రూపాయలు వస్తుందన్న మాట అవాస్తవమా? ఈ విధంగా ఈ బిపిఎల్ కి ఎన్.టిపి.సికి కంపేర్ చేస్తే, దీనిని ఇంత ఎక్కువకి ఇవ్వడాకి కల కారణం ఏమిటి? బి.పి.ఎల్. పిట్ హెడ్ పవర్ స్టేషన్. ఎన్.టి.పి.సి. విశాఖపట్టణం దగ్గర ఉంది. అక్కడ పిట్ హెడ్ లేదు. They have to import all the coal. They have to get by way of sea from Talcher. తక్కువ రేటుకి రావడానికి ప్రయత్నం చేయాలి. ఎన్.టి.పి.సి. కంటే 54 పైసలు అధికంగా ఇచ్చి, రూ.200కోట్లు బి.పి.ఎల్.కి అధికంగా ఇవ్వడానికి కారణమేమిటని అడుగుతున్నాను. మొన్న జరిగిన ఇ.ఆర్.సి. క్లియరెన్స్‌లో must run condition కూడా 80% నికి పెట్టుకొన్నారు. వీరు పవర్ ప్రొడ్యూస్ చేసినా, చేయకపోయినా, 80 శాతం వీరి దగ్గర నుండి తప్పక తీసుకోవాలి. తీసుకోకపోతే, ఈ 80శాతం వారు ప్రొడ్యూస్ చేసినట్లుగా అనుకొని, దానికి సంబంధించిన ఫిక్స్‌డ్ కాస్ట్‌ని వారికి ఉచితంగా ఇవ్వాలి. ఈ Must run condition ఎందుకు తగ్గించుకోలేదు. ఆ ప్రయత్నం ఎందుకు చేయలేదు. పి.ఎల్.ఎఫ్. ఇంతకు ముందు అగ్రిమెంట్ ప్రకారం 68½% ఉండేది. దానిని 80% చేశారు. మేము గొప్ప కార్యక్రమం చేశామని, దాని వల్ల రూ.60 కోట్లు సంవత్సరానికి మిగిలిందని నోట్‌లో ఇచ్చారు. ఒకవేళ, 1994వ సంవత్సరంలో, ఒరిజినల్ అగ్రిమెంట్‌లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సిరిదిద్దుకొని, ఎందుకంటే, ఒరిజినల్ అగ్రిమెంట్ ప్రకారం, ఫైనాన్షియల్ క్లోజర్ స్టిప్యులేటెడ్ టైమ్‌లో చేయలేకపోయారు. కాబట్టి, ఆ రోజు తప్పు జరిగిఉంటే, దాన్ని సరిదిద్దుకోడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు. పి.ఎల్.ఎఫ్. 80శాతమే ఎందుకు పెట్టుకొన్నారు. 85శాతం ఎం దుకు పెట్టుకోలేదని అడుగుతున్నాను. నేడు గవర్నమెంట్ కంపెనీ ఎ.పి.జన్‌కో 95% 96% పి.ఎల్.ఎఫ్. ఎఛీవ్ చేస్తోందంటే, మీరు 80 %నికి ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది. 85 శాతమో, 90 శాతమో ఎందుకు పి.ఎల్.ఎఫ్. స్టిప్యులేట్ చేయలేదు. మేము గొప్ప కార్యక్రమం చేశామని, దాని వల్ల ప్రాజక్టు కాస్ట్‌లో సంవత్సరానికి 60కోట్ల రూపాయలు సేవింగ్ చేస్తున్నామని అంటున్నారు. ఇది సేవింగ్ కాదు. ఒరిజినల్‌గా మీరు అనుకొన్న మేరకు, అంటే 68.5 శాతం నుండి 80 శాతం చేసినందువల్లే ఈ రూ.60కోట్ల సేవింగ్స్ వచ్చాయి. 85 శాతం చేసి ఉండి ఉంటే ఇంకా ఎక్కువ వచ్చేది కదా. నాకు తెలిసి ఈ పవర్ ప్రొడ్యూసింగ్ ఫెసిలిటీలు, వీటి నార్మల్ లైఫ్ 20 నుండి 30 సంవత్సరాల వరకు ఉంటుంది. బ్యాంకులు ఇచ్చే ఋణాలు, రీ పేమెంట్ షెడ్యూలు, కేవలం పది నుండి 12 సంవత్సరాల వరకే లిమిట్ చేస్తారు. ఆ 10,12 సంవత్సరాల లెఖ్ఖ తీసుకొని, డిప్రీసియేషన్ కూడా లెఖ్ఖ వేస్తారు. బిపిఎల్ 7.84 శాతం డిప్రీసియేషన్ అలౌ చేస్తారు. మొదటి మూడు సంవత్సరాలు మారటోరియం ఉంటుంది. మిగిలిన 12 సంవత్సరాలు రీ పేమెంట్ పిరియడ్ ఉంటుంది. దానికి సంవత్సరానికి 7.84 శాతం చొప్పున డిప్రీసియేషన్ లెఖ్ఖిస్తే, 12 సంవత్సరాలకు ఆల్‌మోస్ట్ 90 పర్సెంట్ పైన డిప్రీసియేషన్ అలౌ చేస్తే, మిగిన లెఖ్ఖచూస్తే, పది శాతం స్క్రాప్ వ్యాల్యూ ఉంటుందని వారి లెఖ్ఖ. థర్మల్ పవర్ పర్చేజింగ్ ఫెసిలిటీలు ఎఫెక్టీవ్ లైఫ్ 20 నుంచి 30 సంవత్సరాలు ఈజీగా ఉంటుంది. దీన్ని లెఖ్ఖలో తీసుకొంటే 7.84 కాకుండా 3శాతం, నాలుగు శాతం డిప్రీసియేషన్ లెఖ్ఖ కట్టుకొంటే, దానికి సంబందించి, కనీసం లెఖ్ఖించుకొన్నా సంవత్సరానికి వంద కోట్లకు పైగా మిగులు తుంది. ప్రతి సంవత్సరానికి 30 నుండి 35 పైసలు పర్ యూనిట్ కాస్ట్‌కి సేవింగ్ ఉంటుంది. పవర్‌ని, పరిశ్రమలకు, వ్యవసాయానికి, కన్జ్యూమర్‌కి డొమెస్టిక్ యూజర్స్‌కి ఎంత తక్కువకి వీలుంటే అంత తక్కువకి ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. మీ ఇన్‌ఫ్లూయన్స్‌ని ఉపయోగించి ఇంకా తక్కువ రేటుకి వినియోగదారునికి ఇచ్చే ఎర్పాటు చేయాలి. తక్కువకి యూనిట్ రేటు వచ్చే ఏర్పాట్లను మీరు చేయడం లేదు. Return on equity 16% కి లెఖ్ఖ తీసుకొంటున్నారు. Liberalisation వల్ల ఇంట్రస్ట్ రేటు 16 శాతానికంటే తగ్గుతుంది. అంతకే ఇ.ఆర్.సి. ద్వారా ఇవ్వాల్సి వస్తుంది. దానిని ఇంకా పర్ యూనిట్‌కి తగ్గించే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు. ఇక బి.పి.ఎల్. కి సంబంధించి కేవలం ఎన్‌టిపిసి కి బిపిఎల్‌కి మాత్రమే పోలిస్తే సంవత్సరానికి రెండు వందల కోట్ల తేడా వస్తుంది ఇది కేవలం రాష్ట్ర ప్రజలను దోచుకోవడం తప్ప మరొకటి కాదని చెపుతున్నాను. ఈ రెండు వందల కోట్ల రూపాయలు దోపిడీకి గురి కాకుండా ఎన్.టి.పి.సి. కంటే తక్కువ రేటుకే రావడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు.

మ. 12.40

ఎపి జెన్కో 3 శాతం, 4 శాతం వద్దకే జపాన్ నుంచి లోను తీసుకునే ఆనవాయితీ వున్నది. ఈ ప్రైయివేట్ ఫెసిలిటీస్ వారికి 12 శాతం, 14 శాతం రుణాల లెక్కగట్టి వారికి వడ్డీ ఇప్పించవలసిన పరిస్థితి ఎందుకు వస్తున్నది? బిపిఎల్ కి సంబంధించిన పరిస్థితి చూసినట్లైతే జివికె ఎక్స్‌పాన్షన్, గౌతమీ, కోనసీమ, ఇపిఎస్ ఓక్ పవర్, వేమగిరిపవర్ జనరేషన్‌కు సంబంధించిన PPA లు కూడా ఇఆర్‌సి క్లియరెన్స్ చేసే కార్యక్రమం చాల పెద్ద ఎత్తున జరుగుతున్నదని వార్తాపత్రికలలో పుంఖాను పుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిక్స్‌డ్ కాస్ట్ ప్రతి సంవత్సరం దాదాపు రూ. 1200 కోట్లు వుంటే, జివికె , స్పెక్ట్రమ్ ల అనుభవం కాకుండా ఉండాలి. ఈ రోజు 2001 లో ఎలక్ట్రిసిటీ యాక్ట్ ఒకటి వుంది. అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన యాక్ట్. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని చట్టంగా తీసుకు వచ్చే కార్యక్రమం జరగాలి ఈ సెషన్‌లో వస్తుందని వార్తా పత్రికలలో వస్తున్నాయి. ఆ చట్టం వస్తే తప్పని సరిగా ప్రొడ్యూస్ చేయాలి. చేయక పోయినా ఎపిజెన్కో, ప్రక్కన పెట్టి ప్రొడక్షను తగ్గించుకొని ప్రయివేట్ యూనిట్స్ కాస్ట్ ఎక్కువ అయిన వారి వద్ద తీసుకునే బాధ పోతుంది. పెద్ద ఎత్తున ట్రాన్స్‌మిషన్ లైన్స్ వల్ల ఏ రాష్ట్రానికైనా, ఎక్కడైనా అమ్ముకునే అవకాశం వుంటుంది. ఎవరైనా అతి తక్కువ రేటుకు పవర్ ఇస్తే తీసుకోవడానికి అవకాశం వుంటుంది. అల్టిమేట్‌గా వినియోగదారునికి తక్కువ ధరకు వచ్చే అవకాశం వుంటుంది. కాబట్టి ఈ పవర్ ఫెసిలిటీస్ అన్నింటికీ ఇఆర్‌సి క్లియరెన్స్ ఇవ్వకుండా చట్టం వచ్చిన తర్వాత దీనిలో వుండే అవకాశాలు మేళ్లను వాడుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ప్రతి విషయంలోనూ ప్రభుత్వానికి సంబంధించిన జనరేషన్ కెపాసిటీ పనికి రానివి . ఎపి జెన్‌కో అంత పనికి మాలింది ఇంకొకటి లేదు. కేవలం ప్రైయివేట్ పవర్ ప్రొడ్యూసెస్ మాత్రమే బాగా ఎఫిషియెంట్ గా పని చేస్తారన్న ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తున్నది. కానీ ఎపి ట్రాన్స్‌కో కన్నా బాగా ఎక్కువగా డబ్బులు ఇస్తున్నాము. ఎపి జెన్‌కోను నిర్వీర్యం చేసే మరొక కార్యక్రమం జరుగుతున్నది. ఇండో యుఎస్ కోల్ వాషరీస్ అనే కంపెనీతో ఈ రోజు ఎపి జెన్‌కోను బలవంతం చేసి ప్రతి టన్ను 115 రూ వాషష్ట్ కోల్ తీసుకొనడానికి ఒక అగ్రిమెంట్ ఎపి జెన్కో మెడలు వంచి ఈ ఇండో యుఎస్ కోల్ వాషర్స్‌తో చేసిన కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇదే వాష్డ్ కోల్ మిగిలిన చోట్ల రూ . 90 , 95 లేక 100 లకు లోపు వుంటే దానికి సంబంధించిన చార్జీలు ఇప్పుడు రూ. 115 లకు ఒప్పందం కుదుర్చుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఛైర్మన్ ఈ మధ్య స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒరిజినల్‌గా హిందుజా కోసం ఉద్దేశించినది, ఆ హిందుజా పవర్ గాలిలో కలిసి పోతే ఏమీ చేయలేని వారు ఎలక్ట్రిసిటీ బోర్డు పైన రుద్దే కార్యక్రమం చేస్తున్నారు.

ఎలక్ట్రిసిటీ బోర్డ్‌ని నిర్వీర్యం చేస్తున్నారు. బోర్డు నష్టాల ఊబిలో వుంది . ఎపి జెన్కోను నష్టాల ఊబిలో తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. దయచేసి వెంటనే దీనిని గమనించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఖచ్చితంగా క్యాటగారికల్‌గా ఇప్పటికే బిపిఎల్‌కి సంబంధించిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ క్యాన్సిల్ చేయాలి సంవత్సరానికి రూ .200 కోట్లను అదనంగా ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఇచ్చే పరిస్థితి లేదు. గవర్నమెంటు ప్రతి సంవత్సరం రూ. 2 వేలు లేక 3 వేల కోట్లు సబ్సిడీ ఇవ్వవలసిన అవసరం ఏమాత్రం లేదు. గడచిన 7 సంవత్సరాలలో 8 సార్లు ఈ ఎలక్ట్రిసిటీ బోర్డు రేట్లు పెంచవలసిన అవసరం ఏ మాత్రం లేదు. మీరు దానిని ఆపండి. అడ్డగోలుగా చేస్తున్న పిపిఎలను ఆపండి. దీని గురించి ప్రభుత్వం కేటగారికల్‌గా హామీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది.

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, ముఖ్యంగా 304 గురించి రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు తెలియపరచడం జరిగింది. మేము కూడా వారు చెప్పిన దాని మీద క్లియర్‌గా ప్రభుత్వం తరపున వారికి సమాధానం ఇస్తున్నాము. స్పెక్ట్రమ్ విషయంలో ఏవైయితే కిక్ బాక్స్ ఉన్నాయని అనుమానం ఆ నాడు అసెంబ్లీలో వ్యక్తపరచినపుడు మేము ప్రభుత్వ పరంగా చర్య తీసుకున్నామని చెప్పడం జరిగింది. ఆ విధంగా దానిని సిబిసిఐడికి రెఫర్ చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గడచిన మూడు సంవత్సరాలుగా ప్రతి అసెంబ్లీలో కూడా జివికె , స్పెక్ట్రమ్ విషయాలను రాజశేఖర రెడ్డి గారు అనేక సందర్భాలలో అడగడం, దానవికి మేము సమాధానం చెప్పడం జరిగింది. అయినా వారు

మళ్లీ ఈ రోజు కూడా వాటికి రూ. 200 కోట్లు పైబడి అదనంగా డబ్బులు చెల్లిస్తున్నారని అభియోగం చేయడం జరిగింది. అది సరైన విధానం కాదు. అనేక సందర్భాలలో వీటి గురించి నేను చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. జివికె గానీ, స్పెక్ట్రమ్ గానీ ఈ 2 ప్రాజెక్టులు మొట్టమొదటి సారిగా 1993 నుంచి కాంగ్రెసు హయాములో ఇవి రావడ ం జరిగింది. తర్వాత మా ప్రభుత్వం వచ్చింది. అప్పుడు వాటిని రెడ్యూస్ చేసి, అవకాశం వున్నంత మేరకి తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. జివికె కి రూ.144 పైసలు ఫిక్సడ్ రేట్ వుంటే దానిని కేవలం 129 పైసలుచేయడం, అంటే 15 పైసలు తగ్గించడం జరిగింది. దాని మూలంగా సంవత్సరానికి సుమారు రూ. 25 కోట్లు ఈ ప్రభుత్వం ఆదా చేసింది. అదే విధంగా స్పెక్ట్రమ్ వారు కూడా ఆ నాడు 136 పైసలు పిపిఎ చేస్తే దానిని 5 పైసలు తగ్గించి సంవత్సరానికి సుమారు రూ. 8 కోట్లను ఆదా చేశాము. ఆ విధంగా ప్రాజెక్ట్‌లపై జివికె పై రూ. 450 కోట్లు ఆదా చేశాము, స్పెక్ట్రమ్ పై రూ 144 కోట్లు ఆదా చేయడ ం జరిగిందని, పూర్తి స్థాయిలో ఆదా చేయడం జరిగిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా రూ. 200 కోట్లకు పైబడి చెల్లిస్తున్నా ఫిక్స్‌డ్ కాస్ట్ కింద అన్న మాట పూర్తిగా అవాస్తవం . ఎందుకంటే జివికె కి సాలీనా మేము చెల్లించే ఫిక్స్‌డ్ కాస్ట్ కేవలం రూ. 195 , స్పెక్ట్రమ్ కి రూ. 183 కోట్లుగా నేను తమకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా జివికె , స్పెక్ట్రమ్ ప్రాజెక్ట్‌లు కాంగ్రెస్ హయాములో వచ్చినప్పటికీ వీలైనంతవరకూ తర్వాత రెడ్యూస్ చేసి మరి ఎంత వరకు చేయాలో అంతవరకు చేసి ముందుకు వెళుతున్నాము. అంతేగానీ జివికెకు గానీ , స్పెక్ట్రమ్ కు గానీ ఈ ప్రభుత్వం ఫేవర్ చేయడం లేదని తెలియజేస్తున్నాను.

అలాగే ముఖ్యంగా బిపిఎల్ విషయంలో ఈ నాడు దానిని బాగా హైక్ చేసి ఉద్దేశ్య పూర్వకంగా బెనిఫిట్స్ ఇస్తున్నాం అన్న మాట సరైనది కాదు. బిపిఎల్ ప్రాజెక్ట్ కాంగ్రెసు హయాములో 1993 సంవత్సరంలో మొదలైన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ నాడు వారు మొట్టమొదటగా పిపిఎలు అన్నింటి మీదా సంతకాలు చేశారు. పిపిఎ లకు ఎంతవరకు మనం రెడ్యూస్ చేయగలుగుతామో, ఎంతవరకు అవకాశం వుంది అన్న విషయాలను అన్ని విధాలుగా పరిశీలన చేసి ముఖ్యంగా మొట్టమొదటిసారిగా దానిని అగ్రిమెంట్ చేసే సమయంలో మేము రూ. 84 కోట్ల తగ్గింపు చేసి అగ్రిమెంట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బెనిఫిట్స్‌ని సాలీనా రూ. 84 కోట్లకు మేము తగ్గించి అగ్రిమెంట్ చేసిన విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.12.50

ఈ ప్రాజెక్టు ఎపిఇఆర్‌సి రికమెండు చేసిన తరువాత పరిశీలన చేసి మరల 60 కోట్ల రూపాయల వరకు సేవ్ చేసి రెడ్యూస్ చేశామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మొట్టమొదటసారిగా సంతకం పెట్టినప్పుడు మేము 84 కోట్ల రూపాయలు సేవ్ చేశాము. మరలా ఎపిఇఆర్‌సి ఏర్పాటు చేసుకోవడం మూలంగా తిరిగి ఎపిఇఆర్‌సికి పంపించినప్పుడు మేము ఇచ్చిన సూచినల మేరకు అదనంగా 60 కోట్ల రూపాయలు ఆదా చేసినటువంటి విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన పి.పి. కంటే తగ్గించాము పెంచిన విషయం ఎక్కడ కూడా లేదు. మేము ఆదా చేసినటువంటి విషయాన్ని గమనించాలి. 60 కోట్ల రూపాయలు అంటే 1800 కోట్ల రూపాయలు ఆదా అవుతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. పి.పి. విషయంలో మెగావాటికి 5కోట్ల రూపాయల పైబడి ఉన్నదని గౌరవ సభ్యులు చెప్పారు, అది సరైనది కాదు. బిపిఎల్ ప్రాజెక్టులో 369.30 కోట్ల రూపాయలు డాలర్ రూపంలో మనకు ఆ నాడు అగ్రిమెంటులోనే ఉన్నది. అదే విధంగా 1073.5 కోట్ల రూపాయలు మనీ రూపంలో వున్నది అదే కంటిన్యూ అవుతుంది తప్పా ఎక్కడ కూడా ప్రభుత్వం ఒక్క పైసా కూడా వాళ్లకి సహకరించడానికి చర్యలు తీసుకోలేదు. ఈ నాడు పెరిగినటువంటి వ్యత్యాసం కూడా డాలర్ ఫ్లక్చ్యుయేషన్‌లోనే వచ్చిన వేరియేషన్ తప్ప ఒక్క పైసా కూడా పెంచలేదు. ఆ నాడు 35.50 రూపాయలు డాలరు రేటు వుంటే అది ఈ నాడు 48.50 పైసలు పెరగడం మూలంగా వచ్చిన వేరియేషన్ 480 కోట్ల రూపాయలు పెరుగుదల తప్ప మేము వారికి ప్రత్యేకంగా ఫేవర్‌చేసింది ఏమి లేదు. నూటికి నూరు శాతం కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం హయామ్‌లో చేసిన పి.పి.ఎకి

అనుగుణంగానే మేము చేసిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎన్.టి.పి.సి. విషయంలో గౌరవ సభ్యులకు తెలియపర్చడం జరిగింది. ఈనాడు పరిస్థితుల్లో డాలర్ వేరియేషన్ కొద్దిపాటి రేటు ఎన్‌టిపిసి కన్నా అదనంగా వుంది తప్ప వేరే విధానం కాదు. అంతేకాకుండా ఎన్‌టిపిసి ప్రాజెక్టు 25 వేల మెగావాట్లు పవర్ సామర్ధ్యం కలిగివుంది. దానికి కొన్ని బెనిఫిట్సు , జనరల్‌గా గవర్నమెంటు ఆఫ్ ఇండియా సొంత ప్రాజెక్టు కావడం మూలంగా దాని ఇంటరెస్టు రేటులో ఆదనపు బెనిఫిట్సు వాళ్లకి రావడానికి కొన్ని అవకాశాలు ఉన్నాయి. ఆ విధంగా కొంత డిఫరెంట్స్ కొంత వేరియేషన్ ఉండడానికి స్కోపు వుంటుంది. బిపిఎల్‌కు ఫేవర్ చేశామని అనుకోవడం సరైన విధానం కాదు. పిఎల్‌ఎఫ్ విషయంలో రాజశేఖరరెడ్డి చెప్పడం జరిగింది. పిఎల్ఎఫ్ విషయంలో 90 శాతం ఎందుకు వెళ్ల కూడదు, 100 శాతం ఎందుకు వెళ్ల కూడదు అనే విషయంలో వారు గట్టిగా అడగడం జరిగింది. వారు(కాంగ్రెస్ వాళ్లను ఉద్దేశించి) ఇచ్చిన అగ్రిమెంటులో ఏమి ఉన్నదో మరొకసారి చూసుకొంటే బాగుంటుంది. ఉన్నటువంటి స్థాయిలో మ్యాగ్జిమమ్ పిఎల్‌ఎఫ్‌కు వెళ్లే విధంగా ఖచ్చితంగా చర్యలు తీసుకొని చేయడం జరిగింది. ఆ విధంగా మ్యాగ్జిమమ్ ఎంతవరకు చేయగల్గుతామో అంతవరకు మేము చేయడం జరిగింది. బిపిఎల్ టారిఫ్ చాలా ఎక్కువగా వుంది అనేది సరైనటువంటి విధానం కాదు. బిపిఎల్ ప్రాజెక్టుకు 30 సంవత్సరాలు లైఫ్ ఉన్న విషయం గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రెండు రూపాయల చిల్లర ప్రతి సంవత్సరం టారిఫ్ పరిస్థితులు దాని లెవలేజ్ టారిఫ్ గాని మనం చూసినప్పుడు బిపిఎల్ టారిఫ్ 1.90పైసలు వుంటుంది. అప్పు తీరిన తరువాత చాలా లోయిస్టు ప్రయిస్‌కు బిపిఎల్ నుంచి మనకు వచ్చేటటువంటి అవకాశం వుంది. లెవలేజి టారిఫ్ చూసినప్పుడు 1.90 పైసలు పైబడి టారిఫ్ కూడా పెరగడానికి అవకాశం లేని విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మేము అన్నీ రకాలుగా జాగ్రత్తలు తీసుకొని ఖచ్చితంగా ఎంతవరకు బెనిఫిట్సు చేయగల్గుతామో ఎంతవరకు సేవ్ చేయగల్గుతామో ఆ మేరకు చర్య తీసుకుంటామని, మేము తీసుకొనేటటువంటి చర్యలు మూలంగా వచ్చేటటువంటి బెనిఫిట్సు మేము చెప్పడం జరిగింది. 84 కోట్ల రూపాయలు సంవత్సరానికిఆదా, 60 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఆదా, రమారమి 4 వేలకోట్ల రూపాయలు పైబడి ఖర్చులు కాస్టు తగ్గించిన విషయాన్ని రాజశేఖరరెడ్డిగారు గమనించాలని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను. ఎటువంటి వేరియేషన్ లేకుండా ఫేవర్టిజం లేకుండా అన్నీ రకాలుగా ఖచ్చితంగా నిర్దిష్టంగా చర్యలు తీసుకొన్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. 1994 నుంచి ఇప్పటివరకు ఎక్కడ ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్నీ జాగ్రత్తలు తీసుకొని ఎంత తగ్గించడానికి అవకాశం వుందో అంతవరకు తగ్గించి వీలైనంతవరకు తక్కువ రేటు టారిఫ్‌కు మేము అన్ని రకాలుగా ఖచ్చితమైన ప్రయత్నాలు చేయడం జరిగింది. జివికె ఎక్స్‌టెన్షన్ వేమగిరి, కోనసీమ గ్యాస్ ప్రాజెక్టులు అన్నీ తక్షణం నిలుపదల చేయాలి, హరీ, బరీగా ఈ ప్రాజెక్టులు అమలు చేయడం సరైన విధానం కాదు అని చెప్పడం జరిగింది. గ్యాస్ అథారిటీ ప్రాజక్టు గత సంవత్సరంమో, రెండు నెలల క్రితమో మొదలు పెట్టలేదు , 1995లో మొదలు పెట్టడం జరిగింది. మీ అందరికి తెలుసు 1995లో నాఫ్తా క్రింద ఈ ప్రాజెక్టులు గ్లోబల్ టెండర్సులో మనం ఇవ్వడం జరిగింది. తరువాత నాఫ్తా రేటు పెరిగిపోయినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుగారు ఆలోచన చేసి నాఫ్తా ప్రాజెక్టులు అమలు పరిస్తే టారిఫ్ ఎక్కువగా పెరగడానికి అవకాశం వుంది కనుక ఆల్టర్‌నేటి సోర్సు ఏదైనా చేయడానికి అవకాశం ఉంటుందని ఆలోచన చేయడం తరువాత గ్యాస్ రావడం మూలంగా నాఫ్తా లో ఉన్న ప్రాజెక్ట్సు అన్నీ గ్యాస్‌గా కన్‌వర్టు చేసినటువంటి విషయాన్ని నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నాఫ్తా నుంచి గ్యాస్ చేయడం వల్ల ఆదా 36 వేల కోట్ల రూపాయలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

గ్లోబల్ టెండర్సులో ఫిక్సుడు కాస్టు కొన్ని 1.40 పైసలు, 1.92 పైసలు, 1.20 పైసలు ఈ విధంగా వున్నాయి. గౌతమీ టారిఫ్ లోయస్టు ప్రైయిస్ 99 పైసలకు తగ్గించి ఆ విధంగా ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవడం, అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది. గౌతమీ టారిఫ్ విషయానికి వస్తే గ్యాస్ ప్రాజెక్ట్సు తక్షణమే ఇంప్లిమెంటు చేయడం మంచిదని రాజశేఖరరెడ్డిగారు కూడా ఈ హౌస్‌లో అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ విధంగా చేయడం మూలంగా వేరియేషన్ అన్నీ ప్రాజెక్ట్సు 99 పైసలకు తీసుకురావడం మూలంగా 36 వేల కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా గ్యాస్ ప్రాజెక్ట్సు కూడా జాతీయ స్థాయిలో మనం చూసినప్పుడు భారత దేశంలో

లోయస్టు ప్రైయిస్‌కి గ్యాస్ పవర్‌ను తీసుకొని వస్తున్న విషయాన్ని మీకు తెలియపరుస్తున్నాను. ఒక యూనిట్ 1.80 పైసలకు లోబడి మనకు వస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

మ.1.00

ఎలక్ట్రిసిటి బిల్లు క్రొత్తగా వస్తోంది కాబట్టి ఈ గ్యాస్ ప్రాజెక్ట్‌లన్నీ రద్దుచేయాలని అనటం సరైన విధానం కాదు. ఈనాడు 1.80 పైసల లోపు పొందగలిగే మంచి అవకాశాన్ని మనం విడిచిపెట్టటం మంచి విధానం కాదు. అదేవిధంగా ఎలక్ట్రిసిటి బిల్లు విషయంలో కూడా మీకు రెండు విషయాలు తెలియపరుస్తున్నాను. విద్యుదుత్పత్తి చేయాలనుకుంటున్న థర్మల్ పవర్ ప్రాజెక్ట్స్ ఎలక్ట్రిసిటి బిల్లులోని సెక్షన్ 73 లోని క్లాజ్ (బి) ప్రకారం అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగి ఉన్నట్లయితే తప్పనిసరిగా లైసెన్స్ అవసరం లేకుండా వారు చేసుకోవటానికి అవకాశం ఉన్నది. దానికి మేమెవ్వరం కాదనేది లేదు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఏమి చదువుతున్నారు? బిల్లు చదువుతున్నారా, యాక్ట్ చదువుతున్నారా? ఆ క్లాజ్ ఏమిటో, సెక్షన్ ఏమిటో క్లియర్‌గా చెప్పమనండి సర్.

శ్రీ కె. సుబ్బారాయుడు: బిల్లులోని క్లాజ్-7, సెక్షన్ 73. నోట్ చేసుకున్నారా, మరలా చెప్పమంటారా? అదేవిధంగా సెక్షన్ 62 (1) మరియు (ఎ) ప్రకారం రెగ్యులేటరి కమిషన్ విద్యుత్ పంపిణీ చేసే కంపెనీలకు, డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్‌దారులకు విద్యుత్ సరఫరాచేయుటకు టారిఫ్ నిర్ణయిస్తుంది. అంటే సెక్షన్ 62(1) ప్రకారం మరియు (ఎ) ప్రకారం కూడా రెగ్యులేటరీ కమిషన్ పరిధిలోకి వస్తాయని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అదేవిధంగా సెక్షన్ 86 (1)(ఎ) ప్రకారం విద్యుదుత్పత్తికి, ట్రాన్స్‌మిషన్ మరియు బిల్లింగ్ పల్స్ గాని, రిటైల్‌గాని టారిఫ్ విషయంలో రెగ్యులేటరీ కమిషన్‌కు అవకాశం ఉన్న విషయాన్ని కూడా మీద్వారా గౌరవసభ్యులందరకూ మనవిచేస్తున్నాను. సెక్షన్ 86 (1) ప్రకారం డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్‌దారులు కొనుగోలుచేయు విద్యుత్ మరియు ప్రొక్యూర్‌మెంట్ విధానం అనగా ఉత్పత్తిచేయు కంపెనీలు లేక లైసెన్స్‌దారులు లేక ఇతర మార్గాలనుండి విద్యుత్ కొనుగోలుచేసి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, పంపిణీ చేయు విషయంలోకూడా రెగ్యులేటరీ కమిషన్ నియంత్రించే హక్కు కలిగి ఉండే విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. రిఫామ్ యాక్ట్ క్రింద పి.పి.ఎ.లపై రెగ్యులేటరీ కమిషన్ అనుమతి ఉంది. అదేవిధంగా క్రొత్త యాక్ట్ క్రింద కూడా ఖచ్చితంగా పి.పి.ఎ.లపై రెగ్యులేటరీ కమిషన్‌కు పూర్తి హక్కు ఉన్న విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈనాడు వచ్చినటువంటి క్రొత్త బిల్లు మూలంగా బి.పి.ఎల్. ప్రాజెక్ట్‌గాని, లేకపోతే గ్యాస్ ప్రాజెక్ట్స్‌కుగాని ఎటువంటి ఆటంకమూ లేదని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తూ నేను శెలవుతీసుకుంటున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: సర్, క్లాజ్-7 అన్నారు, సెక్షన్-63 అన్నారు. ఇక్కడ మాకు క్లాజ్-7లో ఒక సెక్షన్ మాత్రమే ఉంది. ఏమి సెక్షన్లు చదివారో, ఏమి క్లాజ్‌లు చదివారో మాకు అర్థంకావటంలేదు. మొత్తం అన్ని క్లాజ్‌లు 55 మాత్రమే ఉన్నాయి. 80 అంటున్నారు, 85 అంటున్నారు, నాకైతే అర్థంకావటంలేదు. నావద్ద యాక్ట్ ఉన్నది, దాంట్లో లేవు.

శ్రీ వై. రామకృష్ణుడు: మైసూరారెడ్డిగారివద్ద ఏ బిల్లు ఉన్నదో నాకు తెలియదుగాని మా చేతుల్లో ఉంది as introduced in Lok Sabha, Bill No.82 of 2001. మరి మీవద్ద ఏమి ఉంది? This Bill has been introduced in the Lok Sabha. It has not yet been passed. That is why we called it as Clauses, not Sections. ఈ బిల్లులో మీరు చూసినట్లయితే 180 క్లాజెస్ ఉన్నాయి. కాబట్టి 180 క్లాజెస్‌లో 73(బి) క్లాజ్ ఉంది, 7వ క్లాజ్ ఉంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఎనర్జీ మినిష్టర్‌గారు చెప్పింది ఏమిటి? లోక్‌సభలో ఇంట్రడ్యూస్ చేసిన బిల్లుగురించి చెప్పారంట. అయితే రాష్ట్ర ప్రస్తావన ఎందుకు? బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు, పాస్ కావాలి. ఆ బిల్లులో ఏమైనా అభ్యంతరం

ఉందా? ఆ నమూనా బిల్లు మాకు సప్లై చేయాలి కదా? రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావించి ఉండవచ్చు. మీరు అందరికీ ఆ నమూనా బిల్లు ఇవ్వాలి కదా?

శ్రీ పై. రామకృష్ణుడు: మినిష్టర్‌గారు క్లాజెస్, సబ్‌క్లాజెస్ చదువుతుంటే మైసూరారెడ్డిగారు నా బిల్లులో లేవని చెప్పటం జరిగింది. ఆయనవద్ద ఉన్న బిల్లు ఏమిటో మాకు అర్థంకావటంలేదు. ఇది లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు. లోక్‌సభలో ఇటువంటి బిల్లు వస్తోంది కదా అని రాజశేఖరరెడ్డిగారు రిఫర్ చేశారు. ఇటువంటి బిల్లు లోక్‌సభలో వస్తోందని నిన్న పేపర్లో కూడా వచ్చింది. మొన్న మీరు కూడా అన్నారు. ఆ బిల్లు వచ్చేప్పుడు ఈ బిల్లు అవసరం ఏమిటని అన్నారు. దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు. Why do you get further confused?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నాకే మి కన్‌ఫ్యూజన్ లేదు. నేను బాగానే ఉన్నాను. మంత్రిగారు చెప్పేముందు కేంద్రప్రభుత్వం లోక్‌సభలో ప్రతిపాదించబోయే బిల్లులో ఉండే సెక్షన్స్ అంటే నాకు బాగానే అర్థమౌతుంది. మంత్రిగారు ఏమి చెబుతారో అర్థంచేసుకోవటానికే మాకు ప్రాణం పోతోంది. అందుకనే నేను మిమ్మల్ని ఏ బిల్లు అని అడిగాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పాసైన బిల్లు నావద్ద ఉన్నది. కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు అని ఆయన కరెక్ట్‌గా చెబితే నాకు అర్థమయ్యేది. అట్లా చెప్పలేదు. వారే కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు.

శ్రీ పై. రామకృష్ణుడు: పోనీ రాజశేఖరరెడ్డిగారిని వారు ఏ బిల్లుగురించి మాట్లాడారో చెప్పమనండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మంత్రిగారు చెప్పాలి కదా?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, మా మిత్రులు డాక్టర్ రాజశేఖరరెడ్డిగారు, డాక్టర్ మైసూరారెడ్డిగారు వృత్తిరీత్యా వైద్యులు. అంతేకాకుండా వారు ఎలక్ట్రిసిటీకి సంబంధించి చాలా రీసెర్చ్ చేసిన స్కాలర్స్‌లాగా ఉన్నారు. వారిని కనుక కన్‌సల్టెంట్స్‌గా పెట్టుకుంటే పరిస్థితి ఏమైనా మారుతుందేమో ఒక్కసారి ఆలోచించమని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఫీజు ఇవ్వాలి. ఫీజు ఇస్తే కన్‌సల్టెంట్‌గా పోతాను, ఫీజు ఇవ్వకపోతే పోను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, ఈరోజు పవర్ సెక్టార్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అనేక మార్పులు వస్తున్నాయి. విద్యుచ్ఛక్తి లేనిదే ఏ రాష్ట్రంగాని, దేశంగాని ముందుకుపోలేని పరిస్థితి ఉన్నది. విపరీతంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపిణీమీద ఆధారపడ్డ విషయం మనం ఒక్కసారి గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఇదే సభలో గత 8, 9 సంవత్సరాలుగా మనం చూస్తున్నాము. అనేక ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఇది అనేకసార్లు చర్చకు వచ్చినది.
మ.1.10

అధ్యక్షా, ఆనాడు కేంద్రంలో శ్రీ పి.వి.నరసింహారావుగారు ప్రధానిగా వున్నప్పుడు చేసిన మార్పుల ఫలితంగా విద్యుచ్ఛక్తి రంగంలో సమృద్ధిని సాధించడం కోసం కేంద్రం ఇచ్చిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలే ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్మిషన్‌తో నిర్ణయం తీసుకోవచ్చని కేంద్రం నిర్ణయించినందున గతంలో లాగా కేంద్రం చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. ఇదే సభలో శ్రీ రోశయ్య గారు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా వున్నప్పుడు గతంలో ఈ పవర్ ప్రాజక్టుల గురించి చెప్పిన విషయాలు అందరికీ గుర్తుండే వుంటుంది. కేంద్రం ఇచ్చిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగానే అయా రాష్ట్ర ప్రభుత్వాలుఈపవర్ ప్రాజక్టుల అనుమతికి సంబంధించిన కార్యాచరణకు శ్రీకారం చుట్టి ముందుకెళ్లాయి. ఏ వ్యక్తికైనా, సంస్థకైనా

అప్పు ఇవ్వాలంటే వారి వ్యాపారం లాభసాటిగా వుంటేనే ఇస్తారు. వారు ఆ అప్పును తిరిగి చెల్లించగలరన్న భావనతో వున్నప్పుడే వాళ్లకు అప్పు లభిస్తుందన్న విషయాన్ని మనం ఇక్కడ గమనంలోకి తీసుకోవాలి. గౌ.సభ్యులు రాజశేఖర రెడ్డి గారు long Islands అన్నారు. బహుశా అవి వారి పార్టీ నాయకుల మధ్య వున్న వైరుధ్యాలగురించి, వాటికి సంబంధించిన కిక్‌బ్యాక్స్ గురించి ఆరోపణ చేసివుంటారు. వాటితో మాకు సంబంధం లేదు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే ఈరోజున విద్యుచ్ఛక్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటే ముందుకుపోతున్న విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః సర్, 304 మీద మా పార్టీ నోటీసు ఇచ్చింది కాబట్టి మా లీడర్ గారు మాట్లాడిన తరువాత మంత్రి గారు రిప్లయ్ ఇచ్చారు. తరువాత మిగిలిన సభ్యులెవరైనా సరే క్లారిఫికేషన్స్ అడుగుతారు. అయితే దీనిపై ఇంతవరకు ఎవరూ క్లారిఫికేషన్ అడగలేదు. కాని వారైతే స్పీచ్‌లు ఇస్తున్నారు. మీరు క్లారిఫికేషన్ అడగడానికి పర్మిషన్ ఇచ్చారా, లేక స్పీచ్ ఇవ్వడానికి పర్మిషన్ ఇచ్చారా?

ఛైర్మన్: బుచ్చయ్య చౌదరి గారూ, please make it short. Please seek clarifications.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి ః అధ్యక్షా, మిత్రులు రఘువీరా రెడ్డి గారు ఇదే సభలో గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. వారు సభ్యులుగా వున్నప్పుడు 304 మీద క్లారిఫికేషన్స్ తీసుకున్నారా లేకపోతే ఒక సబ్జెక్ట్ మీద మాట్లాడేటప్పుడు ఎక్స్‌ప్లెయిన్ చేశారా? నేను తెలుగుదేశం పార్టీ తరపున సిగ్నేటరీని.

చైర్మన్ః బుచ్చయ్య చౌదరిగారూ, మీరుమాట్లాడండి.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఆనాడు ఎలక్షన్లు రాబోతున్నాయని తెలిసి అంతకు కొన్ని రోజుల ముందేBPLకు ఎటువంటి క్లియరెన్స్ లేకుండానే ప్రాజెక్ట్ ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ వారిది.

SRI N.RAGHUVEERA REDDY: If you allow him, you please allow me also. I need one hour.

CHAIRMAN: You need not direct me like this. Please cooperate with the Chair. Chowdary Garu, you please seek clarifications.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి ః అధ్యక్షా,ఏదైనా ఒక విషయం మీద మాట్లాడేటప్పుడు దానిలో క్లారిటీ వుండాలంటే దానికి సంబంధించినపూర్వాపరాల గురించి కూడా కొన్ని విషయాలు తప్పకుండా మాట్లాడవలసివస్తుంది. ఇదే సభలో వారు ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి.

(అంతరాయం)

ఛైర్మన్: బుచ్చయ్య చౌదరి గారూ, మీ క్లారిఫికేషన్ let it be short. Otherwise, every Member will give speech.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి ః అధ్యక్షా, ఇది మా పార్టీ ఒక్కదానికే వర్తిస్తుందా లేక కాంగ్రెస్ పార్టీ వారికి కూడా వర్తిస్తుందా?

చైర్మన్ః అందరికీ వర్తిస్తుంది.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, అందరికీ వర్తిస్తుందంటే మీరు చెప్పినట్లే చేస్తాను. అధ్యక్షా, ఈ ఆరోజు ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు పవర్ ప్రాజెక్ట్‌ను BPL వారికి ఇస్తూ అగ్రిమెంట్ చేయడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

SRI N.RAGHUVEERA REDDY: What is the clarification that he is asking the Minister?

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఆరోజు కాంగ్రెస్ పార్టీవారు అధికారంలో వున్నప్పుడు రాబోతున్నఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అప్రూవల్ లేకుండా, ఎలాంటి ఫిక్స్‌డ్ కాస్ట్ నిర్ణయించకుండా, టెక్నికల్ క్లియరెన్స్ లేకుండా హడావిడిగా బి.పి.ఎల్.కు ధారాదత్తం చేస్తూ సంతకం చేశారు. ఇలాంటి పవర్ ప్రాజెక్ట్స్ అగ్రిమెంట్స్ చేసుకోవాలంటే ఫిక్స్‌డ్ కాస్ట్ నిర్ణయించవలసి ఉంటుంది. ఫిక్స్‌డ్ కాస్ట్, పవర్ టారిఫ్ నిర్ణయించకుండానే బి.పి.ఎల్. వారికి దఖలుపరిచారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ విషయాలను గమనించి ఆ ప్రాజెక్టుకే కాకుండా మొత్తం అన్ని ప్రాజెక్టులకు ఫిక్స్‌డ్ కాస్ట్‌ను 99 పైసలుగా నిర్ణయించటం జరిగింది. ఈ ధర భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువగా లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో ఏ రాష్ట్రం కూడా ఒక్క రూపాయిలోపు ఫిక్స్‌డ్ కాస్ట్‌ను నిర్ణయించలేదని తెలియచేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులనుండి చప్పట్లు)

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు(కడియం): అధ్యక్షా, పొలిటికల్ స్పీచ్ ఇవ్వమంటే మేము కూడా అన్ని విషయాలు మాట్లాడగలము. క్లారిఫికేషన్స్ అడగకుండా స్పీచ్‌లు ఇస్తారేమిటి?

CHAIRMAN: I have already requested him to make it short. Please Chowdary Garu you seek clarifications.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: అధ్యక్షా, మాకు కూడా ఆ విధంగా మాట్లాడడానికి అవకాశమిస్తారా?

ఛైర్మన్: వారిని ఏవిధంగా ట్రీట్ చేశామో మీకు కూడా ఆవిధంగానే ట్రీట్ చేస్తాము.

శ్రీమతి కె. సురేఖ: అధ్యక్షా, 304 ఇచ్చింది ఆయనా, లేక కాంగ్రెస్ పార్టీనా? క్లారిఫికేషన్స్ అడగకుండా ఆయన ఉపన్యాసాలు ఇస్తున్నారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, 31.10.94న అధికారంలో వున్నది ఎవరు అధ్యక్షా?

(కాంగ్రెస్ సభ్యుల నుండి )

ఛైర్మన్: బుచ్చయ్య చౌదరి గారూ, మీకు ఇంకా ఐదు నిమిషాలే టైమ్ వుంది. తొందరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, కాంగ్రెస్‌వారు గతంలో కూడా ఎన్.టి.ఆర్.గారి మీద హిటాచి కుంభకోణానికి సంబంధించిన ఆరోపణలు చేశారు. ఈ రాష్ట్రంలో ప్రస్తుతం అనేక సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ పరిపాలనలో సమూలమైన మార్పులు తీసుకువస్తున్న ఈ తెలుగుదేశం పార్టీని వారు విమర్శించటం సబబుకాదు. నేను వాస్తవాలు మాట్లాడుతుంటే వారు వినడానికి సిద్ధంగా లేరు.వాస్తవాలు ప్రజలకు తెలియనివ్వండి. నేను మాట్లాడిన తరువాత

అందులో ఏదైనా కాంట్రాడిక్టరీ వుంటే అప్పుడు మీరు మాట్లాడుదురుగాని. నిజాలు మాట్లాడుతుంటే వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వాస్తవాలు మాట్లాడితే ఇంత ఉలుకుపాటుతనం ఎందుకు? వారిహయాములో ఫిక్స్‌డ్ కాస్ట్ నిర్ణయించకుండా ప్రాజక్టుకు అనుమతినిస్తే ఈ ప్రభుత్వం భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఫిక్స్‌డ్ కాస్ట్‌ను 99 పైసలుగా నిర్ణయించడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఒక పారిశ్రామికవేత్త. ఆయనకు ఈ రాష్ట్రంలోనేకాకా అనేక రాష్ట్రాలలో పవర్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి.

మ. 1.20

రాజశేఖర్ రెడ్డిగారే చెప్పారు వాళ్ల అబ్బాయి సరస్వతి ప్రాజెక్టును పెట్టాడని. అదే విధంగ ఈరోజు కర్ణాటకలోని సందూర్ ప్రాజెక్టుకు సంబంధించి అగ్రిమెంటు తీసుకున్నారు. అధ్యక్షా, వీటన్నింటి గురించి కొంచెం చర్చించాలి, చర్చించవలసిన అవసరం కూడా వుంది. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో చేసుకున్న అగ్రిమెంట్లు లోపభూయిష్టంగా వున్నాయని, రేట్లు తగ్గాలని అంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను, ఈ రాష్ట్రానికి ఒక న్యాయం, కర్ణాటకకు మరొక న్యాయమా? మరొక చోట మరొక న్యాయమా? మనం 99 పైసలకు త గ్గించుకోగలిగాము పెరిగిన ధరలతోబాటు. తమిళనాడులో సుజన ప్రాజెక్టు వాళ్లు ఫిక్స్‌డ్ కాస్ట్ పదహారు పైసలు పెట్టారు. వేరియబుల్ కాస్ట్ రూ. 3.10 పైసలు . వారు కొంటున్న ధర రూ. 4.26 పైసలు. సుజన గ్రూపు రూ. 4.26 పైసలకు వెళ్లింది. అదే కర్ణాటకలో పన్నీర్‌బావి వచ్చేసరికి రూ. 5.46 పైసలు వాళ్లు కొనుగోలు ధర తీసుకున్నారు. ఫిక్స్‌డ్ కాస్ట్ రూ. 2.10 పైసలకు పెంచుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో 99 పైసలకే ఇస్తుంటే ఏదో లోపాలున్నాయని, కిక్‌బ్యాక్స్ పుచ్చుకున్నారని, వేల కోట్ల రూపాయలు దోచిపెడుతున్నారనే భావనలో ప్రచారం చేయడంలో వారి ఉద్దేశ్యం ఏమిటో చెప్పమని అడుగుతున్నాను. ఇప్పటికే పెట్టుబడి తగ్గి అనేక ప్రాజెక్టులు నిర్మాణంలోకి రాక ఉన్న వాటిని సద్వినియోగం చేసుకోవాలనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా వారితో సంప్రదింపులు చేసి రామగుండంలో గల బిపిఎల్ ప్రాజెక్టుకు సంబంధించిన కాస్ట్ ఇప్పటికే తగ్గించుకోవడం జరిగింది. దీని పర్యవసానంగా సాలీనా మనం రూ. 144కోట్లు పొదుపు చేసుకోగలుగుతున్నాం . ఇంకా తగ్గించుకోవాలంటే పెట్టుబడిని ప్రైవేటు రంగ సంస్థలు బయట నుంచి తెచ్చుకోవలసిన అవసరం వుంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేస్తున్నటువంటి ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంటు ఏదైతే వుందో దానికి సంబంధించి డాలర్ వ్యాల్యూ పెరిగినప్పుడెల్లా పెట్టుబడి తప్పకుండా పెరుగుతుందనే కనీస ఇంగిత జ్ఞానంతో నాయకులు ఆలోచించవలసిన అవసరం వుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు ఇదే సభలో అనేక విషయాల మీద మాట్లాడుతూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ. 42వేల కోట్ల అప్పు చేసిందని, ఈ రాష్ట్రాన్ని దివాళా తీయించిందని చెబుతున్న నాయకులు ఈరోజు ఏవిధంగా అరుస్తున్నారో ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను. మనం తెచ్చిన అప్పులో రూ. 10వేల కోట్లను కేవలం విద్యుచ్ఛక్తి రంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశాము . అప్పు తేవడం తప్పని చెప్పిన వారు ఈరోజు వరల్డ్ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొచ్చి ప్రాజెక్టులు చేపడుతున్నారు.

SRI K.R.SURESH REDDY: Sir, I am on a Point of Order?

CHAIRMAN: Yes, under what Rule?

SRI K.R.SURESH REDDY: Sir, few decisions relating to the subjects posted under Rule 304 were taken in the first meeting of the Business Advisory Committee. It was decided that one Member from the party which has proposed the 304 will initiate discussion. Then the concerned Minister will give reply and subsequently, if other Members whose names were listed can only seek clarifications. It is being followed till today. In today's 304, the Leader of the Opposition has put forward his views. Then

the Minister has replied. Now, the Members can seek clarifications. But for the last 22 minutes, the Member is going on speaking. He is telling as though he is giving reply to the House and it is becoming a new precedent. Sir, in spite of your direction to the Hon'ble Member, he is still continuing his speech. Kindly direct him to seek clarifications. We also have another subject posted under Rule 304 which has to be taken up. Budget discussion has been initiated and we are in the third day. Kindly direct him to stick to clarifications.

CHAIRMAN: Chowdary Garu, Iam requesting you to make it short. Do not go into the subject.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా,క్లారిఫికేషన్ అడిగే ముందు జరిగిన సంఘటనల గురించి, ఫిగర్స్ గురించి తెలుసుకోవాలి. వాళ్లకు కూడా తెలియాలి, అదే విధంగా ప్రజలకు కూడా తెలియాలి కదా. నిన్న మీ పార్టీ(కాంగ్రెస్) తరపున ఇచ్చిన 304లో నాగేందర్ సిగ్నెటరీ కాకపోయినా ప్రతిపక్షనాయకులు పట్టుబట్టి ఆయన చేత మాట్లాడించారు. సిగ్నెటరీ కాకుండానే మాట్లాడారు నాగేందర్ గారు. మీకొక రూల్, మాకొక రూలా? దీన్ని ఇక ముందుకూడా పాటిస్తారా? 304లో ప్రతిసారీ మీరు ఏవిధంగా మాట్లాడుతున్నారో చెప్పండి. ఈ రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల నిర్మాణానికి మొట్టమొదట క్లియరెన్స్ ఇచ్చింది అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ . జివికె–133 పైసలు, స్పెక్ట్రమ్–133 పైసలు, కొండపల్లి–123 పైసలకు ఇచ్చారు. ఇప్పుడు మీ నాయకులు అనవచ్చు, ఆరోజు మావాళ్లే ఇచ్చారు గాని మాకు సంబంధం లేదని రాజశేఖర్‌రెడ్డిగారు అనవచ్చు. ఆరోజున ఇష్టం వచ్చినట్లుగా రేట్లు ఇచ్చారు. ఈరాష్ట్ర ప్రభుత్వం ఆ ఫిక్స్‌డ్ కాస్ట్ ను తగ్గించడం కోసం చర్యలు తీసుకున్న మాట యదార్థమా? కాదా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో బిఎస్ఇఎస్‌కు 99 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ పెడితే, వేరియబుల్ కాస్ట్ కేవలం 79.04 పైసలు అంటే 1.78 పైసలు మాత్రమే ఈరోజు బిఎస్ఇఎస్‌కు టోటల్‌గా పే చేసే పరిస్థితుల్లో వున్నాం . గౌతమి–175పైసలు, వేమగిరి పవర్ ప్రాజెక్టు–1.77పైసలు, కోనసీమ–1.78పైసలు, జివికె–173.40 పైసలు, స్పెక్ట్రమ్–173.40 పైసలు.................

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రాజశేఖర్‌రెడ్డిగారిని ఒక్కటే అడుగుతున్నాను. సరస్వతీ పవర్ ప్రాజెక్టు హైడల్ ప్రాజెక్టు అయినప్పటికీ ఈరోజు మీరు వేరియబుల్ కాస్ట్ 3.32 పైసల చొప్పున వసూలు చేసుకుంటున్నారు గదా , ఎలాంటి పెట్టుబడులతో ఇంత వసూలు చేస్తున్నారని అడుగుతున్నాను. ఈ సంవత్సరం రూ. 3.45 పైసలు వసూలు చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను . కర్ణాటక రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టుకు సంబంధించి మెగావాట్ రూ. 6కోట్ల చొప్పున............

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఛైర్మన్ః చౌదరిగారూ, మీరు తొందరగా ముగించండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. కర్ణాటకలో 22.5 మెగావాట్ల సందూర్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు సంబంధించి రూ. 134 కోట్ల ఎస్టిమేషన్‌తో అగ్రిమెంటు చేశారు. మీ రేటు మెగావాట్‌కు రూ. 5.95లక్షలు . అదే ఆంధ్రప్రదేశ్‌కు వస్తే మెగావాట్‌కు రూ. 4 కోట్లు వుంటే, దాన్ని కూడా తప్పు పడుతున్నారే, అటువంటపుడు మీ హైడల్ పవర్ ప్రాజక్టుకు సంబంధించి మెగావాట్ రూ. 6కోట్లకు ఏవిధంగా అగ్రిమెంట్ చేశారని అడుగుతున్నాను. అంటే మీ స్వార్థానికి మాత్రం ఏరేటైనా కావచ్చు, ఎస్.ఎం . కృష్ణకు ఎంత కిక్‌బ్యాక్స్ ఇచ్చి రూ. 134కోట్ల ప్రాజెక్టు తీసుకున్నారని అడుగుతున్నాను. దయచేసి చెప్పండి.

మ. 1.30

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : పవర్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అమ్ముకొన్నారని స్టేట్‌మెంట్ ఇచ్చారా లేదా?....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : నువ్వు కూర్చో, నీ చరిత్ర ఎంత కావాలన్నా చెపుతాను. ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారికి చెప్పేది ఏమిటంటే మనం రైతాంగానికి తక్కువ ధరకు కరెంటు ఇవ్వాలంటే మన రేట్స్ కొంత తగ్గించుకోవాలి. ఈరోజున హైడల్ ప్రాజెక్టుల సరాసరి ఖర్చు 81 పైసలుగా మనం నిర్ధారించుకొన్నప్పుడు రూ. 3.34 పైసలు వస్తే దానిని కూడా తగ్గించుకోవలసిన అవసరం ఉందా లేదా అని అడుగుతున్నాను. రైతాంగానికి సబ్సిడీ మీద ఇవ్వాలన్నప్పుడు యూనిట్‌కు రెండు రూపాయలు లాభం తీసుకోవడం న్యాయమా అని అడుగుతున్నాను. ఏ విధంగా మీరు న్యాయం చేస్తారని అడుగుతున్నాను. అదే సందర్భంలో వరల్డ్ బ్యాంక్‌నుంచి అప్పులు తేవడం తప్పనీ, వరల్డ్ బ్యాంక్ జీతగాడిగా ముఖ్యమంత్రిగారిని వర్ణించినవారు వరల్డ్ బ్యాంక్ దగ్గర అప్పులు ఎట్లా తెచ్చుకొన్నారని అడుగుతున్నాను. అదేమిటంటే మాకు ఈడా వాళ్లు ఇస్తున్నారని అన్నారు. ఈడా వారి ఎగ్రిమెంట్‌లో మీరు సంతకం పెట్టారు. వరల్డ్ బ్యాంక్ ఈడా వారి బోర్డ్ తగిలించుకోవాలి. బహుషా మీరు 40 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టుకోగలుగుతున్నారు. అప్పుకు గ్యారెంటీ ఇవ్వాలి. మీ అదృష్టం . మేము అడుగుతున్నాం, ముఖ్యమంత్రిగారూ, మా ఎం .ఎల్.ఏ. లందరికీ కూడా 0.5 మెగావాట్ల ప్రాజెక్టులు ఇస్తే మా జీవితాలు తెల్లవారిపోతాయి, మాకు వేరే ఎలాంటి ఆదాయాలూ అక్కరలేదు, యూనిట్‌కు రెండు రూపాయల చొప్పున వస్తే హాయిగా మా పిల్లలు, మేము సస్యశ్యామలం అవుతాం . మీరు ఆరోపణలు చేసే ముందు ఈ రాష్ట్ర ప్రగతిని దృష్టి లో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రం ముందుకువెళ్లాలంటే పవర్ ప్రాజెక్టులు రావలసిన అవసరం ఉంది. ఇప్పటికే రిటర్న్స్ వస్తాయన్న గ్యారెంటీ లేక అనేక పవర్ ప్రాజెక్టులు వెనక్కిపోతున్నాయి. దయచేసి ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఈ రాష్ట్రాన్ని ముందుకు వెళ్లనీయకుండా ఆపవద్దని మాత్రం నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఇప్పటికే హిందూజావి పోయాయి. ఈనాడు జివికె గాని, స్పెక్ట్రంగాని వచ్చారు, తగ్గించిన రేట్లతో గ్యాస్ మీదికి వెడుతున్నాం, నాఫ్తా ఆధారిత కేంద్రాలనుంచి 5 రూపాయలకు, 4 రూపాయలకు కొనే పరిస్థితి ఉంటే మనం కేవలం 2 రూపాయలకే కొనే పరిస్థితికి తెచ్చుకోగలిగాం . గతంలో అనేక ఆరోపణలు చేసారు, హిటాచీ కుంభకోణం అన్నారు. దయచేసి ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉండకూడదు, మనం ముందుకు వెళ్లాలి. 37 మెగావాట్ల యూనిట్లను మీరే పెట్టండి. బిపిఎల్ కు సంబంధించి కాదు, చైనా కంపెనీ వచ్చినప్పుడు కూడా ఎన్నో ఆరోపణలు చేసారు. చైనా కంపెనీనుంచి పెట్టుబడుల కోసం మనం ప్రయత్నం చేస్తుంటే ఇదే అసెంబ్లీలో ఎన్నెన్ని ఆరోపణలు చేసారు? ఈరోజు ఆ పెద్ద మనుషులు ఆర్.టి.పి.సి. కి వచ్చేసరికి చాలా తక్కువలో చేయగలుగుతున్నారని చెపుతున్నారు. ఆరోజున ఎన్ని ఆరోపణలు చేసారో ఒకసారి రికార్డ్స్ తీయమని మిమ్ములను అడుగుతున్నాను....

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ఆరోజు అదే ఎక్కువ.....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : రాజశేఖర్‌రెడ్డిగారూ, ప్రతి మెగావాట్‌కు 6 కోట్ల రూపాయలు ఖర్చయ్యే విధంగా కర్నాటకలో ప్రాజెక్టును కడుతున్నారు, అక్కడ ఆవిధంగా చేస్తున్నారు, ఇక్కడ ఏమంటారని అడుగుతున్నాను. రూ. 3.34 పైసలు, ఈ సంవత్సరంనుంచి రూ. 3.48 పైసలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ట్రాన్స్‌కో దగ్గరనుండి ముక్కు పిండి బిల్లులు వసూలు చేసుకొంటున్నారు. ప్రభుత్వం ఎట్లా భరిస్తుంది? ఇలాంటి పరిస్థితులలో 3400 కోట్ల రూపాయల మేరకు క్రాస్ సబ్సిడీని పెంచవలసిన అవసరం ఉంది. ఈ సందర్భరలో నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఒకటే. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏదైతే

బిల్లును తేబోతున్నదో దానివల్ల ఎవరైనా పవర్ జనరేషన్‌ను స్వేచ్ఛగా చేసుకోవచ్చుననే భావన వస్తోంది. ఈ పరిస్థితులలో మన రాష్ట్రానికి దెబ్బ తగలకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. పరిశ్రమల దగ్గరనుంచి కమర్షియల్
యాస్పెక్ట్‌వరకు మనం క్రాస్ సబ్సిడీ ఇస్తున్నాం . అయితే ఇకముందు ఎవరికి వారు ప్రాజెక్టులు కట్టి ఇష్టా రాజ్యంగా అమ్ముకొంటే క్రాస్ సబ్సిడీని ఎవరు భరిస్తారని అడుగుతున్నాను. ఈవేళ 1500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరించాలంటే కష్టమౌతోంది, రేపు 4 వేల కోట్ల రూపాయలు భరించే శక్తి ఎవరికి ఉంటుందో ఒకసారి ఆలోచించమని మనవిచేస్తున్నాను. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి కూడా తగిన సూచనలు ఇవ్వాలి, దీని మీద కూడా చర్చించవలసిన అవసరం ఉందని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను. దయచేసి ఆరోపణలు మాని ఎంత వీలైతే అంతమేరకు ఖర్చులను తగ్గించుకొనే ప్రయత్నం చేయాలి, ఈ ప్రాజెక్టులకు కావలసిన పెట్టుబడులు తేవడానికి ప్రయత్న ం చేయాలి. మేము ఈవిధంగానే ఆరోపణలు చేస్తుంటాము, రావలసిన ప్రాజెక్టులు రాకుండా ఆగిపోతాయి, మాకు ప్రయోజనం కలుగుతుంది అనుకోవడం సరైంది కాదు, ఇలా అయితే అంధకారమే మిగులుతుంది. రేపు అంధకారం రాకుండా ఉండాలంటే మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేయాలని మనవిచేస్తున్నాను. ఇక ముందైనా ఆరోపణలు మానండి, తప్పుడు ఆరోపణలు చేయవద్దని మిత్రులకు విజ్ఞప్తి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం తేబోతున్న బిల్లులోని క్లాజులను ఒకసారి స్టడీ చేసి ఈ రాష్ట్ర రైతాంగానికి నష్టం జరగకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం జరగకుండా, సామాన్య రైతాంగంపై పెనుభారం పడకుండా ప్రభుత్వానికి తగిన సూచనలను అందజేయవలసిందిగా కూడా మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు : అధ్యక్షా, నా పేరు తీసారు. ఈ సభలో నైతిక విలువలు పాటించాలని యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉండగా పదే పదే చెప్పేవారు. ...

ఒక గౌరవ సభ్యుడు : అప్పుడు మీరు సభలో లేరు....

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు : మేము చదువుకొన్నాం కాబట్టి బయట పేపర్ చూసేవాణ్ణి... హై కోర్టులో స్పీకర్ సంగతి తేల్చివేస్తామని అప్పట్లో ఈయన స్టేట్‌మెంట్....

(అంతరాయం)

నైతిక విలువలు అంటే ఈమధ్యన అర్బన్ బ్యాంక్‌లో ఓడిపోయి, మునిసిపల్ వార్డ్‌లో ఓడిపోయి మతి చలించి ఉన్నాడు ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదు. ఇదే ముఖ్యమంత్రిగారు పవర్ ప్రాజెక్టులను అమ్ముకొన్నారని ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ మీకు పంపుతాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్రాన్ని విదేశాలకు అమ్మివేస్తున్నారు, పవర్ ప్రాజెక్టులను అమ్మివేస్తున్నారు అని పదే పదే ప్రకటనలు ఇచ్చిన ఆయన ఈరోజున ఇంత చక్కగా క్లారిఫై చేస్తుండడం ఆశ్చర్యం . ఆయన ఇచ్చిన ప్రకటనలు చదివి వినిపిస్తాను. ప్రతిపక్షంలో ఉండి మేమెవరం కూడా అటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. ప్రతిపక్ష నాయకులు కూడా ఇవ్వనటువంటి విధంగా , అంత నీచమైన ప్రకటనలు ఇచ్చి ఈనవాడు ఎట్లా రాజీపడిపోయాడో ఆయన, ఆయన ఇచ్చిన ప్రకటనలు చదివి వినిపిస్తాను....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : పాయింట్ ఆఫ్ ఆర్డర్.... స్పెసిఫిక్‌గా నేను సబ్జక్ట్ మీద డిస్కస్ చేసాను.....

శ్రీ ఎన్. దివాకర్‌రావు : రాంమోహన్‌రావుగారికి మైక్ ఇవ్వండి....

చైర్మన్ ః ఆయన (శ్రీ జి. బుచ్చయ్య చౌదరిగారు) పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారండి....

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి ః పవర్ ప్రాజెక్టుల గురించి అనేకసార్లు సభలో ఆరోపణ చేసిన వ్యక్తి....

చైర్మన్ ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద చెప్పండి....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి ః ఇది పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన విషయం .....
మ.1.40

శ్రీ జక్కంపూడి రామ్ మోహనరావు ః– మీరు, ఇదే ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు గారు పవర్ ప్రాజెక్ట్సుకు అన్యాయం గా కోట్లాది రూపాయలు తీసుకున్నారని అన్నారు . అన్నారా లేదా? లేదు అంటె, నేను మీ కాళ్లమీద పడతాను . లేదా మీరు 10 గుంజీలు తీయండి.

శ్రీ ఇ . దాయకరరావు (వరదన్నపేట)ః– అధ్యక్షా, వ్యక్తిగతంగా బుచ్చయ్య చౌదరిగారిని విమర్శించడం పద్ధతికాదు . బుచ్చయ్య చౌరిగారు చెప్పింది రాజశేఖరరెడ్డిగారు పవర్ ప్రాజెక్ట్సు తీసుకున్నాడా లేదాయని – రెండవది , కర్నాటక ప్రభుత్వంలో తీసుకున్నాడా లేదా చెప్పండి?

(ఇంటరప్షన్స్ )

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి ః– పర్సనల్ క్లారిఫికేషన్ అయిన తరువాత , వారిది అయిన తరువాత మళ్లీ నేను క్లారిఫికేషన్ అడుగుతాను ........

ఛైర్మన్ – సరె .....

డా .వై.ఎస్ .రాజశేఖరరెడ్డి ః– ఆయన క్లారిఫికేషన్ అడిగిన తరువాత నేను క్లారిఫికేషన్ అడుగుతాను . బుచ్చయ్యచౌదరిగారు, దయాకరరావుగారు మాట్లాడుతూ, నాకుగాని, లేక నా కుటుంబానికి గాని..... నా పేరు మీద వుండవు జనరల్గా . ఎన్.టి. రామారావుగారు 60 వ సంతవ్సరం తరువాత – వ్యాపారం పూర్తిగా మానుకున్నట్టె, నేను 20 సంవత్సరాల కిందే అంటే 35 సం . వయస్సు రాకముందే నేను అన్ని వ్యాపారాలు మానుకున్నాను . నేను ఇంతకు ముందు కూడా చెప్పాను . నా రాజకీయాలకు , ఖర్చులకు కూడా మా తండ్రిగారు బ్రతికి వున్నంతకాలం ఆయన సంపాధించారు . ఆయన చంపబడిన తరువాత నా కొడుకు సంపాదిస్తున్నాడు – తప్పు ఏమో చెప్పండి? ఏ ఒక్కరి జేబులో మాత్రం చేతులు పెట్టడం లేదు . బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ నాకు సరస్వతి పవర్ ప్రాజెక్టు వుందన్నారు . కరింనగర్లో వుందన్నారు . సండూర్ పవర్ ప్రాజెక్టు మరొకటి తీసుకున్నారన్నారు . ఆయనగారు చెప్పేది చత్తిస్గడ్లో మరొకటి వుందన్నారు . ఈ మూడు కాక ఇంకొకటి కూడా వుందండి . హసన్ దగ్గర మరొ చిన్న పవర్ ప్రాజెక్టు వుంది . అది ప్రొడక్షన్ మొదలు పెట్టి రెండు సంవత్సరాలు అయింది . 1.5 మె . వా . అనుకుంటాను . సరస్వతి పవర్ ప్రాజెక్టు కరింనగర్లో 2.6 మె. వా. వుండవచ్చు . దాని ప్రొడక్షన్ మొదలు పెట్టి కూడా సంవత్సరం దాటిపోయింది . సండూర్ ప్రాజెక్టు, ఉడిపి దగ్గర, కర్నాటకలో, దానికి సంబంధించిన పనులు మొదలు పెట్టి 5 మాసాలు అయింది . ఉత్తరాంచల్లో 22.5 మె . వా . – దానికి సంబంధించి కంపెని టేకోవర్ చేసకోవాలి . ఇంకా పనులు మొదలు కాలేదు . సరస్వతి పవర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, దానికి సంబంధించి రు

. 3.30 పైసలు చొప్పున యూనిట్‌కు వసూలు చేసున్నారు మీరు . ప్రభుత్వం నుంచి ముక్కు పిండి, చెవులు పిండి వసూలు చేస్తున్నారని అంటున్నారు . ఏమైనా తగ్గించుకునే ఏర్పాటు చేసుకోండి మంచిదే . నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . మీరు, మీ పాలసీలో ఎంతవరకు మిని హైడల్ పవర్ రేట్లు తగ్గిస్తారో అంత కంటె తక్కువకు తగ్గించండి. అంటె, 3.30 నుంచి 1 .30కి చేయండి. నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు . ఇంకొకటి అన్నారు అధ్యక్షా, సండూర్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి పర్ మెగావాట్‌కు రు . 6 కోట్లు ఇరిడా దాగ్గర ఎట్లా యాక్సప్టు చేయించుకున్నారు . అయ్యా, అక్కడ రు . 6 కోట్లు ఎక్సెస్ గా ఎప్రూవ్ చేసి వుండి, వుంటె, బుచ్చయ్య చౌదరిగారు, మీ ముఖ్యమంత్రిగా రికి కేంద్రప్రభుత్వంలో మంచి ఇన్‌ఫ్లుయెన్సు వుంది . ఆయనగారిచే ప్రత్యేకంగా ఒక సిబిఐ . ఎంక్వయిరి వేయించండి. ఒక్క రూపాయి అయినా ఎడిషనల్‌గా ఎప్రూవ్ చేసి వుంటె, మీ ఇష్టం వచ్చిన చర్య తీసుకోమనండి. శ్రీ ఎస్ .ఎం . కృష్ణకు ముడుపులు ఇచ్చానంట. ఇరిడా లోన్ శాంక్షన్ చేసింది . తెలియకుండా వుంటె తెలుసుకోండి. అందులో ఏమైనా ఎక్సెస్ శాంక్షన్ చేస్తే మీ ముఖ్యమంత్రిగారికి వున్న విపరీతమైన ఇన్‌ఫ్లుయెన్సుతో కేంద్రప్రభుత్వంద్వారా ఎంక్వయిరి వేయించ ండి. ఉత్తరాంచల్‌కు సంబంధించిన మరొక 22 మె.వా.కు సంబంధించిన పవర్ ప్రాజెక్టు ఇంకా కంపెని టేక్‌ఓవర్ చేసే కార్యక్రమంలో వుంది . పూర్తి అయిన తరువాత చెప్పుతా . దానికి సంబంధించిన ఇర్రెగ్యులారిటీస్ చెప్పండి.(శ్రీ ఎన్. జనార్ధన్ నుండి అంతరాయం) నాగం నీ ఇష్టం వచ్చిన పని చేసుకో .

డా. ఎన్ .జనార్ధన్ రెడ్డి :- నేను అడిగింది .... మీరు కేవలం 3 రూపాయలు యూనిట్‌కు ఖర్చుచేసి 3.32 పైసలు తీసుకుంటున్నారన్నది కరెక్టు కాదా .దాని తరువాత రు.134 కోట్లు వాటా వుంది . వరల్డు బ్యాంకు నుంచి ఎంత తెచ్చారు . దానికి సమాధానం ఇవ్వండి? మాటిమాటికి వరల్డు బ్యాంకు, వరల్డు బ్యాంకు జీతగాల్లు అంటున్నారు . మీకు వున్న వరపతి ఏమిటి? రాష్ట్ర పరువు కోసం వినియోగించుకోవాలని కోరుతున్నాను . మేము చేస్తున్నది, సామాన్యప్రజానీకం కోసం, పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టడానికి, రాష్ట్ర అభివృద్ధికోసం వరల్డు బ్యాంకుకు వెళ్తుతున్నాము తప్ప మరొకటి కాదు . అది తప్పు కాదు . ఆయన స్వంత కుటుంబం కోసం వరల్డు బ్యాంకు దగ్గరకు పోతే మంచిది . ఈనాడు చాలా మేలు చేస్తున్నాడు . దానికి సమాధానం ఇవ్వండి. వరల్డు బ్యాంకు నుంచి మీరు ఏమి పెట్టి తెచ్చారు . దానికి గ్యారంటి ఏమిటి? అది చెప్పమనండి అధ్యక్షా.....

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇంతకు ముందు కూడ చె ప్పాను . సరస్వతి పవర్ ప్రాజెక్టుకు సంబంధించి 3.30 పైసలు అని చెప్పాను . ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అని బుచ్చయ్య చౌదరిగారన్నారు కదా.... 3.30 పైసలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన గైడ్‌లైన్సు ప్రకారం ఈ రాష్ట్రం చెల్లిస్తుంది . ఇది వాస్తవం కాదు అనడం లేదు . మీ ఇష్టం వచ్చిన రేటుకు తగ్గించుకోండి. నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు అని చెప్పాను . కర్నాటకకు సంబంధించి ఇరిడా లోన్ తీసుకోవడం జరిగింది . ఆ ప్రాజెక్టుకు సంబంధించి 135 కోట్లు ప్రాజెక్టు అయితే అరవై ఆరు కోట్లు , ఆంధ్రా బ్యాంకు నుంచి మరొక 25 కోట్లు లోన్ తీసుకోవడం జరిగింది . ప్రమోటర్సుకు సంబంధించి, 40 కోట్లు వుంది . ఇంకా ఏమైనా కావాలా?

మ. 1.50

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఛైర్మన్: హరిబాబు గారూ మాట్లాడండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నేను కంప్లీట్ చెయ్యలేదు. దీనికి సంబంధించి నా కుటుంబం ఎక్కడయితే ఇన్‌వాల్వ్ అయిందో, ఇక్కడ కానీ, బయట రాష్ట్రాలలో కానీ ఎక్కడయినా, ఏ విధమయిన ఇర్రెగ్యులారిటీస్ చేసినా, రాష్ట్రంలో ప్రభుత్వం మీది, కేంద్ర ప్రభుత్వం మీది, మీ ఇష్టం వచ్చిన విధంగా ఎంక్వయిరీ చేసుకోండి, నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. కానీ ఒకటే. 1978లో రాజకీయాలలోకి నేను వచ్చినప్పుడు నా ఆస్థి ఎంత, ఇప్పుడు నా ఆస్థి ఎంత అనే దాని మీద కూడా ఎంక్వయిరీ చెయ్యండి. చాలాసంతోషిస్తాను. బుచ్చయ్య చౌదరి గారు, జనార్ధన రెడ్డిగారూ ఆలోచించండి. మీ ముఖ్యమంత్రిగారికి కూడా 1978లో ఎంత ఆస్థి ఉంది, ఇప్పుడెంత ఆస్థి ఉంది అనే విషయం ఎంక్వయిరీకి మీరు సిద్ధమయితే అది కూడా చెప్పండి. అయినా, కాకపోయినా నాకేం ఫరవాలేదు. చెయ్యాలనుకుంటే నా ఆస్థి మీద 25 సంవత్సరాలలో ఎంత ఉందనేది ఎంక్వయిరీ చెయ్యండి. నేను రాజకీయాలలోకి ఫిబ్రవరి, 27, 1978లో వచ్చాను. ముఖ్యమంత్రిగారు కూడా అదే రోజు ప్రవేశించారు. మధ్యలో ఆయనకి గ్యాప్ వచ్చింది. నాకు రాలేదు. ఈ 25 సంవత్సరాలలో ఆస్థులు పెరిగాయో, లేదో అనే విషయం మీద ఎంక్వయిరీ చేసుకోండి. నాకు అభ్యంతరం లేదు. నాకు సంబంధించిన ప్రాజెక్టులకు సంబంధించి ఇష్టం వచ్చిన ఎంక్వయిరీ చేసుకోండి. రేట్స్ తగ్గించాలనుకుంటే, మీ ఇష్టం వచ్చినట్లు తగ్గించండి. అభ్యంతరం లేదు.

( ఇంటరప్షన్ )

ఛైర్మన్ః అనవసరమయినవి ప్రస్తావిస్తున్నారు. ఇదే రకంగా కంటిన్యూ అయితే, హౌస్ అడ్జర్న్ చెయ్యాల్సి వస్తుంది.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా , ఒకటే పాయింట్. సందూర్ హై డల్ ప్రాజెక్టులో .....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వేణుగోపాల రెడ్డిః వారికిస్తే, మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః ఎందుకు ఆందోళన చేస్తున్నారు? సందూర్ హైడల్ ప్రాజెక్టు టోటల్ ప్రాజెక్ట్ కాస్ట్ రు. 134 కోట్లు. కర్నాటకలోని ప్రాజెక్టుకు 28.5 మెగావాట్లు శాంక్షన్ అయింది. దీనిలో ఒక మెగావాట్‌కు రు. 5కోట్ల 95 లక్షలు అంటే రు. 6 కోట్లు చొప్పున లెక్క వేస్తే, రు. 134 కోట్లు ప్రాజెక్ట్ కాస్ట్ ప్రాజెక్ట్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా?

శ్రీ పి. వేణుగోపాల రెడ్డిః ఇప్పుడే చెప్పారు కదా?

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః దానిలో రు. 65 కోట్ల 55 లక్షలు లోన్. రు. 65 కోట్లలో ఇరిడా నుండి రు. 3.55 కోట్లు, ప్రపంచ బ్యాంక్ సెకెండ్ లైన్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రు. 62 కోట్లు. ఈ సందూర్ పవర్ ప్రాజెక్ట్‌కు లోన్ తీసుకున్న మాట వాస్తవం అవునా కాదా? రాజశేఖర రెడ్డి గారి ప్రాజెక్టులో గ్యారంటీలను కూడా క్లియర్‌గా చెప్పారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి, పి. శ్రీనివాస రావు,హరీష్, కుమారతీ, జె.ఎస్. రెడ్డి. ఈ అయిదుగురు డైరెక్టర్లు. గ్యారంటీ ఇచ్చిన వారిలో రాజశేఖర రెడ్డి ఒకరు. నేను అనేది ప్రపంచ బ్యాంకు నుండి ఈ రాష్ట్రంలో వెలుగు పథకం క్రింద అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అప్పు చేస్తే, ప్రభుత్వాన్ని ప్రపంచ బ్యాంకు జీతగాడు అని మాట్లాడారు. స్వంత ప్రాజెక్టుకు రు. 62 కోట్లు తెచ్చుకుంటే ఏం సమాధానం చెబుతారు ? రెండవది. 30 పైసలు ఒక యూనిట్ తయారుచెయ్యడానికి తీసుకుంటే, రు. 3 యూనిట్‌కు ఆదాయం పొందుతున్నారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా ఉండి ఈ రకంగా చేస్తున్నారు. ఫిక్సడ్ కాస్ట్, వేరియబుల్ కాస్ట్ కలిపి టోటల్‌గా రు. 1 చిల్లర పడితే, థర్మల్‌లో గ్యాస్ బేస్డ్ ప్రాజెక్ట్ క్రింద బి.పి.ఎల్‌కు 10 సంవత్సరాలకు కలిపి ఏవరేజ్ యూనిట్ కాస్ట్ రు. 1.97 చెల్లిస్తున్నాము. కోల్ ఇన్‌పుట్ క్రింద వాడుకోవాలి. ట్రాన్స్‌పోర్ట్ ఉండాలి. 30 పైసలు పెట్టి వారు రు. 3.32

తీసుకుంటున్నారు. ఏప్రెల్ నుంచీ రు. 3.48 తీసుకోడానికి సిద్ధమవుతున్నారు. వారి స్వంతానికి రు. 3 చిల్లర ఆదాయం తీసుకుంటున్నారు. మిగతా ప్రాజెక్టులు – థర్మల్ కానీ గ్యాస్ బేస్డ్ కానీ ఫైనాన్షియల్ రిసోర్సెస్ లేక ఫైనాన్షియల్ క్లోజర్, అనేక పర్మిషన్స్ తీసుకుని కూడా ప్రాజెక్టులు రావడం లేదు. పవర్ షార్టేజి ఉంది. వాటిని నెగోషియేట్ చేసి, కొన్ని కోట్ల ఆదాయం తెస్తే, మళ్లీ తగ్గించండి, తగ్గించండి అనే మాట మాట్లాడినప్పుడు నాకు అనిపిస్తుంది, స్వంత ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకోవాలని. రైతులకు రు. 2000 కోట్లకు పైగా సబ్సిడీ ఇస్తున్నాము. యూనిట్‌కు 30 పైసలు చొప్పున ఇస్తున్నాము. నిన్న కాక మొన్న రాజశేఖర రెడ్డిగారు ఇక్కడ మాట్లాడారు. ఈ రాష్ట్రంలో హైడల్ పవర్ అంతా రైతులకు ఇస్తే, సబ్సిడీలు ఇచ్చే అవసరం లేదన్నారు. వారు మాత్రం రు. 3.32 యూనిట్‌కు తీసుకోవచ్చు. రైతులకు 30 పైసలకు ఇస్తున్నా, ఇంకా తగ్గించమంటారు. వారు ఆదర్శంగా ఉండి ఎప్పుడూ కూడా తగ్గించమని అడగలేదు. ఈ రోజు ప్రశ్న వస్తే, తగ్గించండి అంటూ ఉదారంగా అంటున్నారు. బి.పి.ఎల్‌కు జి.వి.కెకు తగ్గించాలని ఎన్నో సార్లు 304 నోటీసులిచ్చారు. ఈ భారత దేశంలో అన్నిటి కంటే తక్కువ రేటుకు అగ్రిమెంట్ అయింది మన రాష్ట్రంలోనే. పదే పదే మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఇంత కంటే హయ్యె స్ట్ రేటు పే చేస్తున్నది. దాని గురించి మాట్లాడరు. కర్నాటకలో మెగావాట్‌కి రు. 6 కోట్లు ఇస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ లోన్ రు. 62 కోట్లు తెచ్చుకున్నారు. రాష్ట్రాన్ని గురించి విమర్శలు చేస్తారు. సమయానికి ఏ రకంగా కావాలంటే ఆ రకంగా మాట్లాడతారు. వారికొక నీతి, రాష్ట్రానికి మరొక నీతా? కాదని మనవి చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు వారి పార్టీలో సభ్యులకు మెసేజ్ ఇచ్చే అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఇరిడాకు సంబంధించి రు. 66 కోట్లు లోన్ వస్తే, అందులో ఇరిడా నుంచి వచ్చిన లోన్ రు. 3 కోట్లు, ప్రపంచ బ్యాంకు రు. 63 కోట్లు అన్నారు. నాకు తెలిసి, ఇరిడా అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. డబ్బును మొబిలైజ్ చేసుకోడానికి ఇరిడాకు చాలా మెథడ్స్ ఉంటాయి. నాకు తెలిసి లోన్ ఇచ్చేది ఇరిడా. వారికి ఎక్కడెక్కడ నుంచి లోన్ వస్తుందో చంద్రబాబు నాయుడుగారికి తెలుసు. చంద్రమోహన్ రెడ్డిగారికి తెలుసు. నాకు తెలియదు. వారు తెలుసుకోవాలనుకుంటే తెలుసుకోండి. నాకేం అభ్యంతరం లేదు. It is none of my business.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అని ఒకటి ఉంది. మినీ హైడల్ పవర్ ప్రాజెక్టులు నాకు తెలిసి, 30 శాతం, 40 శాతం, 45 శాతం, 50 శాతం ప్లాన్‌లో ఫ్యాక్టర్ వస్తే చాలా గొప్పగా వచ్చినట్లు. థర్మల్ అయితే 90 శాతం, 95 శాతం, 97 శాతం, 100 శాతం, 102 శాతం కూడా రావచ్చు. ప్లాన్ లోడ్ ఫ్యాక్టర్ ఆ రకంగా వస్తుంది. దానిని బట్టి పెర్ యూనిట్ కాస్ట్ ఎక్కువో, తక్కువో ఉంటుంది. రు. 3.32 పైసలు యూనిట్‌కు మినీ హైడల్ ప్రాజెక్టులకు గాను కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విషయం వాస్తవమా? కాదా? సరస్వతీ పవర్ ప్రాజెక్ట్ అందులో ఒకటి.మినీ హైడ ల్ ప్రాజెక్టులు తెలుగుదేశం పార్టీ వారికి చాలా మందికి ఉన్నాయి. మిగతా వారికి చాలా మందికి ఉన్నాయి. ఏ విధంగానూ మాకు అభ్యంతరం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే ఇస్తున్నారు. తగ్గించండి కావాలంటే నాకేం అభ్యంతరం లేదు. తెలియక పోతే తెలుసుకోవాలి. నేనయినా తెలియచెబుతాను.

మ.2.00

మిగిలిన రాష్ట్రాలు ఓపెన్ టెండర్స్‌కు కూడా పోతున్నాయి. మేము రు.3.30 లకు ఇవ్వము, రు.2.50 లకే ఇస్తాము. రు.2.30 లకే ఇస్తాము, మీరు కావాలంటే సోర్సెస్ ఐడెంటిఫై చేసుకోండి అని ఓపెన్ టెండర్లు ఇచ్చిన రాష్ట్రాలు ఉన్నాయి. ఆ విధంగా కూడా అప్లికేషన్స్ కూడా కాల్‌ఫర్ చేశాయి. There is nothing wrong. మీకు విషయాలు తెలియకపోతే తెలుసుకోండి. As far as Saraswathi project is concerned....నా పక్కనే ఉన్న ఉత్తమ కుమార్ రెడ్డి తండ్రి గారు ఒరిజినల్‌గా ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్‌లో ఆయన అప్లయ్ చేసుకుంటే ఫస్ట్ కమ్‌లో వారికి అలాట్ చేస్తే ఇది పెద్దగా వయబుల్ ప్రాజెక్ట్

కాదని వారికి వచ్చిన ప్రాజెక్టును మళ్లీ గవర్నమెంటుకు రిటర్న్ చేస్తే, తరువాత గవర్నమెంట్ అడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తే ఆ అడ్వర్టయిజ్‌మెంట్‌లో ఈశ్వర్‌రావు అనే ఆయనకు వస్తే వారి దగ్గర నా కొడుకు టేకోవర్ చేసుకున్న ప్రాజెక్ట్. దీనిలో ఏ విధమైన ఇర్రెగ్యులారిటీస్ in the form of execution లో ఉంటే మీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి. మీరు అధికారంలో ఉన్నారు కదయ్యా? ఇర్రెగ్యులారిటీస్ చేసుంటే దాని పైన చర్యలు తీసుకోలేనంత దద్దమ్మలా? వాజమ్మలా? చేత కాని వారా? తీసుకోండి. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. తీసుకో. నీ ఇష్టం వచ్చిన పని చేసుకో నాగం. నీ ఇష్టం వచ్చిన పని చేసుకోవద్దు అన్నానా? దద్దమ్మలా, వాజమ్మలా? మీ ఇష్టం వచ్చినట్లు ఎందుకు వ్యవహారం చేస్తారు అని అడుగుతున్నాను.

(అంతరాయం)

నా కొడుకు వ్యాపారాల గురించి మాట్లాడారు. ఫైన్. నా కొడుకు వ్యాపారం చేసుకోవద్దా? ముఖ్యమంత్రి గారి స్వంత భార్య వ్యాపారం చేసుకుంటున్నదే. దేశంలో ప్రతి చోట డైరీలు నష్టాలలో ఉన్నాయి. బాంబే డైరీ, ఆంధ్ర ప్రదేశ్ డైరీ స్వయంగా అమ్మేస్తున్నారు. కాని ముఖ్యమంత్రి గారి డైరీ వచ్చి ప్రతి సంవత్సరం లాభాలలో ఉంది. ప్రతి సంవత్సరం రు.2.00 కోట్లు లాభాలు పెరుగుతాయి. అది రు. 4.00 కోట్లకు, 8 కోట్లకు, 12 కోట్లకు పెరిగింది. ఈ సంవత్సరం రు.16 కోట్లు వస్తుందా ముఖ్యమంత్రీ? చెప్పండి. మీ స్వంత భార్య వారి స్వంతానికి ఇష్టం వచ్చినట్లు వ్యాపారాలు చేసుకోవచ్చా? ఏమటండీ?

(అంతరాయం)

చైర్మన్:- రాజశేఖర రెడ్డి గారూ క్లోజ్ చేయండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను మళ్లీ ఒకసారి మనవి చేస్తున్నాను. 1978 సంవత్సరం నుంచీ ఇంతవరకు 1981-82 ఆ మధ్యలో రెండు సంవత్సరాలు నేను అధికారంలో ఉన్నాను. తరువాత ఎప్పుడూ అధికారంలో లేను.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మళ్లీ మనవి చేస్తున్నాను. My life is an open book. 1978 నుంచి ఇవ్వాళ 2003 లో ఉన్నాము. 25 సంవత్సరాలు రాజకీయాలలో ఉన్నాను. 25 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఉన్నాను. ఆ రోజు నా ఆస్తులు ఎంత? ఈ రోజు వారి ఆస్తులు ఎంత అన్న విషయాలలో మళ్లీ ఒకసారి అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారూ మీకు చేతనైతే మీకు అటువంటి ఆలోచన ఉంటే ఏమి చేయగలిగితే మీరు ఎంక్వయిరీ చేయించండి. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ సిటింగ్ హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ వేయించండి. దానితోబాటు మీ ఆస్థికి సంబంధించి 1978 నుంచి ఇంతవరకు ఎంక్వయిరీ వేయించగలిగితే మరీ సంతోషిస్తాను. లేకపోతే మీ ఆస్థికి వేయించకపోతే మీ ఇష్టం అనుకుంటాను. కనీసం నా ఆస్థి పైన ఎంక్వయిరీ వేయించండి అని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా,

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారి వారి మధ్యనేనా? మాకు అవకాశం ఇవ్వరా?

CHAIRMAN:- I am going to adjourn the House by 2.15 p.m.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, we have been sent to this august House to set an example to the people of Andhra Pradesh. ఆవేశంతో, ఇరిటేట్ అయ్యి, ఈనాడు అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడడం సమంజసం కాదు.

(అంతరాయం)

వినండి. అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడడం మంచిది కాదు. ఎవరైనా మాట్లాడినా both the Leader of the House and the Leader of the Opposition have to set an example in the House. గురుతరమైన బాధ్యత ఉంది పార్టీ లీడర్స్ పైన. దద్దమ్మలు అని ఉచ్చరించడం మంచిది కాదు. I request him to withdraw the statement. The way in which he has addressed the Leader of the House is also not good. I request him to withdraw. Let us put an end to this sort of mud-slinging against each other. I appeal to Sri Rajasekhara Reddy. He mentioned about- సరస్వతి ప్రాజెక్ట్ అన్నారు. తరువాత సందూరు ప్రాజెక్టు అన్నారు. You have just mentioned them.

(అంతరాయం)

You have just quoteld the projects... Have patience to hear. ఎదుటి వారి పైన ఆరోపణ చేసేటప్పుడు మనం ఏమి చేస్తున్నామో ఒకసారి ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. సందూరు ప్రాజెక్ట్ మెగావాట్ కాస్ట్ రు.6.00 కోట్లు అని మీరే ఫైల్ చేసుకున్నారు. మీరే లోన్స్ క్లెయిమ్ చేసుకున్నారు. అలాగే సరస్వతీ ప్రాజెక్టుకు రు.4.00 కోట్ల చిల్లర అని చెప్పి మీరే చేసుకున్నారు. This itself clearly shows that as per the situation...

(Interruptions)

Why are you in a hurry, I cannot understand. You yourselves have claimed. ఇవ్వాళ కాదు. మీ హయాములో స్పెక్ట్రమ్‌కు, జివికే కు పిపిఏస్ కు సైన్ చేసింది మీరు. మా ప్రభుత్వం వచ్చాక తగ్గించి ఇవ్వాళ కాంపిటీటివ్‌గా మొత్తం భారత దేశంలో ఆదర్శంగా ఇవ్వాళ పిపిఏలు సంతకం చేస్తూ ఫిక్స్డ్ కాస్ట్ తగ్గిస్తే దానిని పట్టుకుని ఆరోపణలు చేస్తున్నారు. అది చేశారు, ఇది చేశారు అని ఇష్టానుసారం బురద చల్లుకుంటూ వెళితే... Can you justify two different project costs? అని అడుగుతున్నాను. అదే కాకుండా అధ్యక్షా, he should realise that Spectrum and G.V.K. were the first two companies in private sector to enter. వారు ఆ విధంగా ఈ దేశంలో పెట్టడానికి ముందుకు వచ్చాక అనేకమంది ఆదర్శంగా తీసుకుని ఈనాడు పవర్ షార్టేజ్‌లో ఉందని ముందుకు వస్తె దానిని విమర్శిస్తూ బురద చల్లడం ఎంతవరకు సమంజసం? అసలు ముందు వారు కాస్ట్ ఫిక్స్ చేసి సైన్ చేసిన పిపిఏలు. వారు ఫిక్స్ చేసిన కాస్ట్‌ను తగ్గించింది ఎవరు? Don't you realise that? ప్రతిసారి అసెంబ్లీలో మాట్లాడుతూ... they have no other subject except Spectrum and G.V.K. Who funded these two?

(అంతరాయం)

మీకు తెలిసింది అంతవరకే. అంతవరకే రఘువీరా రెడ్డి నీకు తెలిసింది. ప్రజలు ఏమనుకుంటున్నారో తెలిస్తే మీరు ఒక్క క్షణం ఆలోచిస్తే ఇలా మాట్లాడరు. అందుకని దయచేసి I appeal to you... మీరు అనవసరమైన ఆరోపణలు చేసే ముందు మీ చరిత్ర ఏమిటి, మీ ఘనత ఏమిటీ అని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ మీరు రు.3.35 లకు ఛార్జ్ చేశారు అది NEDCAP అన్నారు. బికాజ్ పిఎల్ఎఫ్ తక్కువ ఉంటుంది. కాబట్టి యూనిట్ రేటు ఎక్కువ ఉంటుంది అని రాజశేఖర రెడ్డి గారు చెప్పారు.
మ.2.10

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ . నాకైతే ప్రభుత్వాన్ని గాని, ప్రభుత్వంలో వున్న వారినెవరిని కూడా '' దద్దమ్మలు ''అనిగాని ''వాజమ్మలు'' అనిగాని అనే ఆలోచన లేదు. ఐ యాం విల్లింగ్ టు విత్‌డ్రా దట్. '' అంత చేత కానివాళ్లా'' అనవచ్చు కదయ్యా. అంతవరకు అభ్యంతరం లేదు కదా. '' అంత చేతకానివాళ్లా '' అంటే అభ్యంతరం లేదు కదా.

శ్రీ కె. విద్యాధర రావు: అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

నో, నో, నేను యింకా మాట్లాడలేదు. ''దద్దమ్మలు, వాజమ్మలు'' అనడం బాగాలేదంటే విత్‌డ్రా చేసుకుంటున్నానని అన్నాను. అందుకు నాకు అభ్యంతరం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అధ్యక్షా, విద్యాధరరావు గారి అమాయకత్వానికి సంబంధించి ముఖ్యంగా జాలిపడుతున్నాను. సరస్వతి పవర్ ప్రాజెక్ట్ రిపోర్ట్, సందూర్ పవర్ ప్రాజెక్ట్ రిపోర్ట్ దగ్గర పెట్టుకొని చూడండి. ఈ ప్రాజెక్ట్‌కు కాస్ట్ రు. 4 కోట్లు పర్ మెగావాట్. ఆ ప్రాజెక్ట్‌కు కాస్ట్ రు. 6 కోట్లు పర్ మెగావాట్. ఇందులో ఏమిటి మతలబు అని అడుగుతున్నారు. ఆయన అమాయకత్వం తప్ప మరొకటి కాదు. సరస్వతి ప్రాజెక్ట్ కేవలం కెనాల్ పైన వున్న ప్రాజెక్టు. కెనాల్ పైన మామూలుగా వున్న డ్రాప్‌లో పెట్టిన ప్రాజెక్ట్. దానికి 2.7 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ టన్నల్ వుంది. 7 మీటర్స్ డయామీటర్ వున్న టన్నల్. యాక్చువల్‌గా 22 మెగావాట్ల ప్రాజెక్టు కూడా కాదు. పైన వున్న ''వరాహి'' అనే రెగ్యులర్ ప్రాజెక్ట్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్. అది 220 మెగావాట్ల కెపాసిటీ గల గవర్నమెంట్ ప్రాజెక్ట్. దానికి సంబంధించి సివిల్ వర్క్స్ Peak Load కోసం 375 మెగావాట్లకు చేశారు. 375 మెగావాట్లకు సివిల్ వర్క్స్ చేసినందున అందులో వచ్చే నీరు పికప్ చేసుకొని 2.7 కిలోమీటర్ల టన్నల్ చేసి, అందులో డ్రాప్ క్రియేట్ చేసి కార్యక్రమం చేశారు. అందులో పది శాతం ప్రొడక్షన్ యిందులో వస్తుంది. 375 మెగావాట్లకు సివిల్ వర్క్స్ చేశారు కాబట్టి , ఈ ప్రాజెక్టుకు కూడా 37.1/2 మెగావాట్లకు సివిల్ వర్క్స్ చేయవలసిన అవసరం వచ్చింది. 2.7 కిలోమీటర్ల టన్నల్ అయింది. అంతా మీ యిష్టం కదా. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన గవర్నమెంట్ అంతా మీ చేతిలో వుంది కదా. ముఖ్యమంత్రిగారు ప్రతిరోజు ఢిల్లీలోని అందరితో కన్సల్టేషన్‌తో వుంటారు కదా. అది టెక్నికల్‌గా వయబుల్ కాకపోతే , టెక్నికల్‌గా సౌండ్ కాకపోతే, ప్రాజెక్ట్ కాస్ట్‌ను మేము బూస్టప్ చేశామని అనుకుంటే, మీకు యిష్టం వచ్చినట్లు ఎంక్వయిరీ చేసుకోండి, మాకు అభ్యంతరం లేదు. ఎన్నిసార్లు చెప్పాలి ఆ విషయం?

చైర్మన్: త్వరగా క్లోజ్ చేయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, జివికె, స్పెక్ట్రమ్‌తో ఎలా పోలుస్తారు? కానీ దీన్ని జివికె, స్పెక్ట్రమ్‌తో మీరు పోలుస్తున్నారు. దానికి రు. 4 కోట్లు మెగావాట్ వ్యయం వుంటే దీనికి కరీంనగర్‌లో రు. 6 కోట్లు మెగావాట్ వ్యయం వుంది. దీనికి జివికె అండ్ స్పెక్ట్రమ్‌తోబాటు 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్రిమెంట్ చేసింది. జివికె, స్పెక్ట్రమ్ తరువాత కన్‌సెప్షన్‌లోకి వచ్చింది ఎపిజిపిసియల్ అనే గవర్నమెంట్ కంపెనీ. ఇదీ జీవికె, స్పెక్ట్రమ్ పక్క పక్కనే వున్నాయి అధ్యక్షా.

( ఇంటరప్షన్స్)

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మా సభ్యులకు అవకాశం యివ్వండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: ఎపిజిపిసియల్ గవర్నమెంట్ కంపెనీ. సేమ్ ఫ్యూయల్, ఇ అండ్ యం కూడా సేమ్.ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎక్విప్‌మెంట్ ఒకటే. అన్ని రకాలుగా ఈక్వల్ కండిషన్స్ వున్నాయి. అటువంటప్పుడు గవర్నమెంట్ ప్రాజెక్ట్‌కు ఎక్కువ కాస్ట్ అవుతుందా? ప్రైవేట్ ప్రాజెక్ట్‌కు కాస్ట్ ఎక్కువ అవుతుందా? గవర్నమెంట్ టోటల్‌గా యిన్‌ఎఫిషియంట్‌గా వుందని, ప్రైవేట్‌గా ఎఫిషియెన్సీ వుందని కదా ప్రైవేట్ వాటికి యిస్తున్నారు. ప్రైవేట్ వారు పెర్ మెగావాట్ కాస్ట్ ఎక్కువకు చేయాలా, తక్కువకు చేయాలా అధ్యక్షా? గవర్నమెంట్ కంపెనీ కంటే ప్రైవేట్ కంపెనీలకు పెర్ మెగావాట్ కాస్ట్ ఎక్కువైన దానివల్ల యూనిట్ కాస్ట్ ఎక్కువ అవుతే , ఈ రిఫార్మ్స్‌కు కాని, డిజ్‌యిన్వెస్ట్‌మెంట్‌కు గాని అర్థం వుందా అని అడుగుతున్నాను. దానికి దీనికి సంబంధం లేదండీ.

అధ్యక్షా, నేను ఒకటి మనవి చేస్తున్నాను. 1994లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు వారు యిచ్చిన పెర్ మెగావాట్‌కాస్ట్ రు. 4 కోట్లు అనుకుందాము. ఆతరువాత స్పెక్ట్రమ్ విషయంలో చాలా క్లియర్‌గా – అది యిన్వెస్ట్‌మెంట్ కాదు – రు. 120 కోట్ల పేమెంట్ ఒకేసారి యిచ్చారు. ఈ రకంగా కిక్‌బ్యాక్స్ వచ్చాయని డాక్యుమెంటరీ ఎవిడెన్స్ యిస్తే అప్పుడైనా తప్పుడు అగ్రీమెంట్‌ను క్యాన్సిల్ చేయవలసిన అవసరం వుందా, లేదా? ఎన్రాన్‌కు మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్యారంటీ వుంది. స్టేట్ గవర్నమెంట్ గ్యారంటీ మాత్రమే కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్యారంటీ కూడా ఎన్రాన్‌కు వుంది. అటువంటి ఎన్రాన్ విషయంలో ఈ గ్యారంటీ మేము ఒప్పుకోము అని చెప్పారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

304 నిబంధన క్రింద మాట్లాడడానికి మా సభ్యులకు అవకాశం యిచ్చారు. మా సభ్యులు మాట్లాడే ముందు వారు పర్సనల్ క్లారిఫికేషన్ కొరకు అవకాశం కావాలని అడిగారు. తమరు వారికి అవకాశం యిచ్చారు. అందుకు వారు ఒప్పుకున్నారు. వారు మాట్లాడిన తరువాత మా సభ్యులు మాట్లాడాలి కదా. కావాలంటే తరువాత వారికి క్లారిఫికేషన్స్ కొరకు అవకాశం యివ్వండి. ఇప్పుడు మా సభ్యులకు అవకాశం యివ్వండి.వారు పర్సనల్ క్లారిఫికేషన్ అన్న తరువాత నాగం జనార్దనరెడ్డిగారు, చంద్రశేఖర్ గారు మాట్లాడారు. వారు, వారు తప్ప మేము మాట్లాడకూడదా?

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్మన్: రాజశేఖరరెడ్డిగారూ, త్వరగా క్లోజ్ చేయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మేము మాట్లాడినప్పుడే యివన్నీగుర్తు వస్తాయి. మంత్రిగారు మాట్లాడినప్పుడు గుర్తుకు రావు. పర్సనల్ ఎలిగేషన్స్‌కు జవాబు చెప్పాలి కదా. వారు మాట్లాడిన దానికే జవాబు చెబుతున్నాను. జివికె, స్పెక్ట్రమ్‌కు, ఎపిజిపిసియల్‌కు ప్రొడక్షన్ కాస్ట్ గడచిన మూడు,నాలుగు సంవత్సరాలుగా యిస్తున్నారు కదా. జివికె అండ్ స్పెక్ట్రమ్‌కు, ఎపిజిపిసియల్‌కు ఒక్క విషయంలో అయినా తేడా వుందా చెప్పండి. ఫ్యూయల్‌లో కాని, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ యిన్‌స్ట్రుమెంటేషన్‌లో కాని తేడా వుందా? ఎటువంటి తేడా లేనప్పుడు కాస్ట్ దీనికి ఎందుకు ఎక్కువ చేయాలండీ?

వీటన్నింటికంటే ముఖ్యంగా రు. 120 కోట్లకు కిక్‌బ్యాక్స్ స్ట్రెయిట్‌గా వున్నట్లుగా డాక్యుమెంటరీ ఎవిడెన్స్ చూపినప్పుడు , గవర్నమెంట్ ఒక ఎగ్రిమెంట్ ఎంటర్ అవుతున్నప్పుడు విత్ ఆల్ ఫెయిర్‌నెస్ I would like to say... ఎగ్రిమెంట్ ఎంటర్ అయి , గవర్నమెంట్ ప్రమోటర్ ఎంటర్ అవుతే , అతనికి బ్యాడ్ మోటివేషన్‌లో ఎంటర్ అవుతే ఎలా? తాను నిజంగా పెడతాను అనుకున్న క్యాపిటల్ పైన రిటర్న్ ఆన్ ఈక్విటీ చూపించాలి. ఆరకంగా రిటర్న్ ఆన్ ఈక్విటీ చూపించే విషయంలో రు. 120 కోట్ల కిక్‌బ్యాక్ వున్నవన్న విషయం కేటగారికల్‌గా అర్థం అయిన తరువాత కూడా మరలా అగ్రిమెంట్‌ను తిరగతోడవలసిన అవసరం లేదా? కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా జడ్జికి సమానమైన హోదా కలవారు. ఒక కేంద్ర ప్రభుత్వ అధికారి నిర్ద్వంద్వంగా ఇటువంటి పరిస్థితుల్లో ఎగ్రిమెంట్‌ను తిరగతోడమంటే ఎందుకు దాటవేస్తుంది గవర్నమెంట్?
మ. 2.20

ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం తేలు కుట్టిన దొంగలాగా ఉంది అంటే అంత బాధనా? మీరు ఒకటి చెప్పండి, పర్ యూనిట్ కాస్ట్ దానికి, దీనికి ఎంత? గడిచిన మూడు సంవత్సరాలుగా ఈ రెండు కంపెనీల యొక్క పర్ యూనిట్ కాస్ట్ ఎంత, వారికి ఎంత ఇచ్చారు? వారు ఎంత సప్లయ్ చేశారో చెప్పండి. ఎపిజిపిసిఎల్ ఎంత సప్లయ్ చేసింది, వాళ్ల పర్ యూనిట్ కాస్ట్ ఎంత? ఒక చిన్న వైట్ పేపర్ ఇవ్వగల్గుతారా?

ఛైర్మన్ : జనార్దనరెడ్డిగారు చెప్పండి.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గౌరవ రాజశేఖర్ రెడ్డిగారు ప్రతి దానికి సవాలు చేస్తారు. గతంలో కూడ పులివెందులలో జరిగిన సంఘటన గురించి చెపితే దమ్ము ఉంటే, ధైర్యం ఉంటే కేసులు పెట్టండి, విచారణ చేయండి అని అంటారు. ప్రతి దానికి ఎంక్వయిరీ వేయమంటారు.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ .

(అంతరాయం )

డా.ఎన్. జనార్దనరెడ్డి : ఆనాడు ఆయనే గ్యారంటర్‌గా సంతకం చేశారా లేదా చెప్పమనండి. అధ్యక్షా, ఇందులో చాల క్లియర్‌గా ఉంది, ఈరోజున రాజశేఖర్ రెడ్డిగారు అక్కడకు వెళ్లాలంటే తన కారుకు కూడ వాళ్ల లోగోనే పెట్టుకొని వెళ్లవలసి ఉంటుంది.

శ్రీ డి. నాగేందర్ : సార్ మైక్ ఇస్తారా లేదా చెప్పండి.. మైక్ అక్కడ కట్ చేయండి. అక్కడ, ఇక్కడ ఎట్లా ఇస్తారు?

డా.ఎన్. జనార్దనరెడ్డి : ఆనాడు ఆయనే గ్యారంటర్‌గా సంతకం చేశారా లేదా చెప్పమనండి. అధ్యక్షా, ఇందులో చాల క్లియర్‌గా ఉంది, ఈరోజున రాజశేఖర్ రెడ్డిగారు అక్కడకు వెళ్లాలంటే తన కారుకు కూడ వాళ్ల లోగోనే పెట్టుకొని వెళ్లవలసి ఉంటుంది.

శ్రీ డి. నాగేందర్ : సార్ మైక్ ఇస్తారా లేదా చెప్పండి.. మైక్ అక్కడ కట్ చేయండి. అక్కడ, ఇక్కడ ఎట్లా ఇస్తారు?
ఛైర్మన్ : చెప్పండి మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో?

శ్రీ డి. నాగేందర్ :: పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటంటే, ఇంద్రసేనారెడ్డిగారికి ఏ పాయింటాఫ్ ఆర్డర్ క్రింద ఇచ్చారో నాకు

దాని కిందే ఇవ్వమని అడుగుతున్నాను. సార్ పవర్ ప్రాజెక్ట్సు సబ్జెక్టు వచ్చినపుడు వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలు వస్తున్నాయి. అయితే దురదృష్టం ఏమిటంటే, ఒక సభ్యుడికి క్లారిఫికేషన్ కొరకు ఇచ్చినపుడు, మిగిలిన మంత్రులంతా అదే పనిగా తామే నీతిమంతులం అన్న విధంగా క్రియేట్ చేస్తున్నారు. అధ్యక్షా, నేను ఒక చిన్న సమాచారాన్ని ఈ సభకు అందచేస్తాను. ఏ.పి. ట్రాన్స్‌కో నిర్వాకం గురించి నేను రెండు రోజుల క్రిందట ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను .......

ఛైర్మన్ : చెప్పండి మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో?

శ్రీ డి. నాగేందర్ :- పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటంటే, ఇంద్రసేనారెడ్డిగారికి ఏ పాయింటాఫ్ ఆర్డర్ క్రింద ఇచ్చారో నాకు దాని కిందే ఇవ్వమని అడుగుతున్నాను. సార్ పవర్ ప్రాజెక్ట్సు సబ్జెక్టు వచ్చినపుడు వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలు వస్తున్నాయి. అయితే దురదృష్టం ఏమిటంటే, ఒక సభ్యుడికి క్లారిఫికేషన్ కొరకు ఇచ్చినపుడు, మిగిలిన మంత్రులంతా అదే పనిగా తామే నీతిమంతులం అన్న విధంగా క్రియేట్ చేస్తున్నారు. అధ్యక్షా, నేను ఒక చిన్న సమాచారాన్ని ఈ సభకు అందచేస్తాను. ఏ.పి. ట్రాన్స్‌కో నిర్వాకం గురించి నేను రెండు రోజుల క్రిందట ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను .......

ఛైర్మన్ : అది పాయింటాఫ్ ఆర్డర్ కాదండీ, కూర్చోండి.. విద్యాధరరావుగారు మాట్లాడండి....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. విద్యాధరరావు :అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు ......

( కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ : సార్ మీరు నాకు మైక్ ఇచ్చి కట్ చేస్తారేమిటి?

ఛైర్మన్ : నాగేందర్‌గారు కూర్చోండి. .Otherwise, I will adjourn the House.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, నేను ఏదో ఆరోపణలు చేసినట్లు, నాకు అవగాహన లేకుండా మాట్లాడినట్లు అన్నారు. అధ్యక్షా, స్పష్టంగా చెప్పితే, వారు అవగాహన చేసుకోలేక, ఆవేశాన్ని తగ్గించుకోక మరింత ఆవేశంతో మాట్లాడి,అది టన్నల్, ఇది టన్నల్ కాదు, ఇది కెనాల్ మీద కాబట్టి తేడా వచ్చింది అని చెప్పారు. అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒకటే చెప్పదలచుకున్నాను. అవగాహన చేసుకొని మాట్లాడవలసింది రాజశేఖర్‌రెడ్డే గాని మేము కాదు. మేము ఏమి మాట్లాడామో తెలుసుకొనే మాట్లాడడం . అది కాదు అధ్యక్షా, మాట్లాడితే, ముఖ్యమంత్రిగారి ఆస్థుల గురించి విచారణ చేయాలంటారు. వారికి అవగాహన ఉందో లేదో తెలియదు కాని, వారు అధికారంలో ఉన్నప్పుడు, సమరసింహారెడ్డి రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు సుదీర్ఘమైన ఎంక్వయిరీ చేయించి, చివరికి ఆరోపణలు ఋజువు కాక, క్లీన్ చిట్ ఇచ్చిన ఘనత కూడ వాళ్లకే దక్కింది. దానిని ఈనాడు వారు మరచిపోయి, దానిని కప్పిపుచ్చుకోవడానికి ఇంకో ఎంక్వయిరీ అంటున్నారు. ఎంక్వయిరీలో ఏనాడు ఈ ముఖ్యమంత్రి మీద చేసిన ఆరోపణలు ప్రూవ్ కాలేదు. మీరు ఋజువు చేయలేకపోయారు. కాని గౌరవ ప్రతిపక్షనాయకుల మీదే ఆర్.ఆర్. యాక్ట్ కింద కేసు పెట్టి వసూలు చేయడం అయింది. దానిని మరచిపోతే ఎట్లా ? అంచేత ఇప్పటికైనా సరే, బురద చల్లే కార్యక్రమానికి స్వస్తి పలకవలసిందిగా కోరుతూ, నెక్స్ట్ అజెండాలోకి వెళ్లదాం .

ఛైర్మన్ : హరిబాబు గారు ......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

CHAIRMAN: Whatever unparliamentary and objectionable words found will be removed from the record. హరిబాబుగారు చెప్పండి.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, ఇది పక్షపాత వైఖరి .....

ఛైర్మన్ : నో ....ప్లీజ్, హరిబాబుగారు మాట్లాడండి. .

(అంతరాయం )

శ్రీ కె. హరిబాబు : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం చేయడానికి వీలుగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్న అంశం గురించి 304 కింద జరుగుతున్న చర్చ మీద నేను హృదయవిదారక మనస్సుతో మాట్లాడుతున్నాను. ఎందుకంటే అటు ప్రతిపక్షం వారు అధికారపక్షం వారు దోపిడి చేస్తున్నారని, దోచుకొని తింటున్నారని మాట్లాడుతున్నారు, ఇటు అధికార పక్షంలో ఉన్నవారు, కర్ణాటక ముఖ్యమంత్రిగారికి మీరు ఎన్ని కోట్లు లంచం ఇచ్చారని మాట్లాడుతున్నారు. ఈవేళ ఇక్కడ మనం మాట్లాడుతున్నటువంటి విషయాలను ఏడు కోట్ల రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నది. మనమందరం ఇక్కడ కూర్చొని మీరు దోచుకొని తిన్నారు అంటే మీరు దోచుకొని తిన్నారని అనుకొంటుంటే, ఇవ్వాళ దోచుకొని తినడానికే మనం ఇక్కడ కూర్చొన్నాం అనే అభిప్రాయం ప్రజల్లో కల్గిస్తున్నామేమో, మనకు మన మీద చులకన భావం కల్గించుకొంటున్నామేమో అని అనిపిస్తున్నది . ప్రజలకు మన మీద ఎటువంటి గౌరవం ఉంటుందో ఆలోచించుకోవలసిన అవసరం అన్నిపక్షాల మీద ఉందని మనవి చేస్తున్నాను .

మ.2.30

ఈ విషయంలో చులకన భావాన్ని శాసనసభ్యులుగా మనం కలిగించుకుంటే ఈ శాసనసభ సమావేశ మందిరంలో మనం కూర్చునే అర్హత మనకు ఉందా ? ఇదే కార్యక్రమాన్ని మనం కొనసాగించుకుందామా? లేక క్రమబద్ధంగా మనం ముందుకు వెళ్లాలా? ఒక్క విషయాన్ని మీ ముందు ఉంచుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి గమనంలోకి తీసుకుందాము. శాసనసభలో ఒక నిముషం పాటు విద్యుత్తుకు అంతరాయం కలిగితే మనం అవహేళనగా కేకలు వేసుకుంటున్నాము. ఒక్క సెకండుకే మనం ఇట్లా చేస్తే, ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో 8 గంటల నుంచి 10 గంటల పాటు విద్యుత్ లేకుండా ఉంటున్నారు. నగరాలలో మనం ఏర్‌కండిషన్‌కు నిరంతరాయంగా విద్యుత్ కావాలంటే గ్రామాలలో ఉన్న ప్రజలకు కనీసం ఫ్యాను సౌకర్యం కూడా లేని పరిస్థితిలో ఉన్నారు. మరి ఈ విధంగా ఎలా ముందుకు వెడతాము? రాష్ట్రంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి ఏకైక మార్గం ఈ రోజు 9,850 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో 1 కోటీ 39 లక్షల వినియోగదారులకు అందిస్తూ వుంటే వారికి సరిపడా అందించలేని పరిస్థితిలో ఉన్నాం. మనం మన ఉత్పాదకతా సామర్థ్యాన్ని పెంచుకోవలసిన అవసరం ఉంది. కొత్త ప్రాజెక్టులను నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఉంది. కొత్త ప్రాజెక్టులు ఎక్కువ వస్తే అవసరాలు తీర్చుకోడానికి అవకాశం ఉంటుంది. విశాఖపట్నంలో ఎన్‌టిపిసి, సింహాద్రి ప్రాజెక్టు ఉత్పాదన జరుగుతూ వుంటే ఉత్తరాంధ్రలో కరెంటుకి అంతరాయం ఉండదు. కొత్త విద్యుదుత్పాదన ప్రాజెక్టులు వస్తేనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విషయంలో రెండవ అభిప్రాయానికి తావు లేదు. అయితే ప్రభుత్వం వద్ద నిధులు లేవు. ఈ విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉంది. కాంగ్రెసు పార్టీ ఈ విద్యుత్ సంస్కరణలకు అనుకూలం. బీజేపీ ఈ విద్యుత్ సంస్కరణలకు అనుకూలం. తెలుగుదేశం పార్టీ ఈ విద్యుత్ సంస్కరణలకు

అనుకూలం. మరి విద్యుత్ సంస్కరణలకు మనం అనుకూలం అయినపుడు ఎందుకు వాటిని సాధించలేకపోతున్నాము? ఎందుకు ప్రాజెక్టులను నిర్మించలేకపోతున్నాము? 1994లో ఒప్పందం కుదుర్చుకున్న బిపిఎల్ ప్రాజెక్టు ఇంతవరకూ రాష్ట్రంలో నిర్మాణం కాలేదంటే దానికి కారణం ఏమిటి? ఎందుకు నిర్మాణం చేసుకోలేకపోయాం? ఈవేళ రాష్ట్రంలో ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడంలో ఆలస్యం కావడం వల్ల కాస్టు పెరుగుతుంది, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. విద్యుత్ ఒప్పందాలు, ప్రాజెక్టులు ఎంత త్వరగా నిర్మాణం చేసుకుంటే అంత త్వరగా ఈ సమస్య తీరుతుంది. ప్రతిపక్ష నాయకులు కొన్ని విషయాలు చెప్పారు. బిపిఎల్ రూ. 3 కోట్ల 26 లక్షలు పర్ మెగావాట్ ఉంటే, తర్వాత అది రూ. 5 కోట్ల 39 లక్షలకు పెరిగి, అది రూ. 5 కోట్ల 53 లక్షలు ఈ వేళ ఉందని అన్నారు. 1994 లో ప్రతిపాదించిన ప్రాజెక్టు 10 సంవత్సరాలు అవుతోంది ఇప్పటికి. 9 సంవత్సరాల వరకూ ఈ ప్రాజెక్టు నిర్మించుకోలేకపోతే ఆ ప్రాజెక్టు వ్యయం పెరగకుండా ఎట్లా వుంటుంది? రూ. 5 కోట్ల 53 లక్షలు మెగావాట్టు ఈ వేళ అయ్యే పరిస్థితి వచ్చింది. రూ.2 .16 పైసలకు సింహాద్రిలో ఉత్పత్తి అవుతూవుంటే, ఎన్‌టిపిసిలో రూ.2.70 అంటున్నారు. నేను మనవి చేసేది, రాజశేఖరరెడ్డి గారికి దీనిలో అనుభవం ఉంది. విద్యుత్ ఖర్చు ఎంత అవుతోందో, ఎంత వసూలు చేస్తున్నారో చెబుతున్నారు. రూ.3.30 లకు ఇస్తున్నారన్నారు. ప్రాజెక్టు కాస్టు రూ.6 కోట్లుకు పెరిగిందని తెలుసుకున్నాం. ఈవేళ విద్యుత్ ప్రాజెక్టులు రూ.4 కోట్ల నుంచి రు.6 కోట్ల వరకూ ఉన్నాయని తెలుస్తోంది. అందువల్ల వెంటనే విద్యుత్ ప్రాజెక్టుల యొక్క ఒప్పందాలు ఖరారు చేసుకుని ఉత్పత్తులు చేయాలని మనవి చేస్తున్నాను. విద్యుత్ సంస్కరణలు వచ్చి, వాటి వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు. టెలికమ్యూనికేషన్సు రంగంలో ప్రభుత్వ గుత్తాధిపత్యం పోయి సెల్ ఫోన్సు వచ్చి, నిముషానికి రూ.4 నుంచి రూ.8 వసూలు చేసిన ప్రైవేటు కంపెనీలు ఈవేళ వాళ్లల్లో వాళ్లు పోటీ పడి ఉచిత ఇన్‌కం కాల్సు అని, ఏర్ టైం 50 పైసలు తగ్గిస్తున్నామని పోటీ పడుతున్నారు. సంస్కరణల ద్వారా టెలికమ్యూనికేషన్సు రంగంలో ఇది వచ్చింది. నా ఆశాభావం ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో వీలైనన్ని విద్యుత్ ప్రాజెక్టులు వచ్చి, ఉత్పాదన పెరిగి, పోటీ పెరిగి మేము ఒక రూపాయికి ఇస్తాం, 50 పైసలకిస్తాం, పావలాకి ఇస్తాం అనే పరిస్థితి దేశంలో రావాలని, సంస్కరణల ముఖ్యోద్దేశం అదే కావాలని, ఆ విధంగా విద్యుత్ రంగంలో ముందుకు పోవాలని మనవి చేస్తున్నాము.

ఈ సంస్కరణలపై మనందరకూ ఏకాభిప్రాయం వచ్చి, పోటీ తత్వం పెరిగి పబ్లిక్ ప్రాజెక్టులు, ప్రైవేటు ప్రాజెక్టులు అతి తక్కువ ధరకు వినియోగదారులకు, వ్యవసాయదారులకు, గృహ వినియోగదారులకు, పారిశ్రామికవేత్తలకు అందిస్తే ఈ రాష్ట్రం ముందుకు వెడుతుంది. అపుడు ప్రజలకు కావలసిన విద్యుత్ ఇస్తాము. ఈ సభ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది, ఈ ప్రాజెక్టుల విషయంలోను, విద్యుత్ ఒప్పందాల విషయంలోనూ ఆలస్యం చేశాము. అందువల్ల చాలా వెనుకబడి ఉన్నాము. 1994లో మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఈనాటి వరకూ ఒప్పందం కుదుర్చుకుని ముందుకు వెళ్లకపోతే కొత్త ప్రాజెక్టులు పెట్టడానికి ఈ రాష్ట్రంలో ఎవరు ముందుకు వస్తారు? విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో మనం విభేదాలు విడనాడి, అతి తక్కువ ధరకు విద్యుత్తును సరఫరా చేయడానికి ఈ ఒప్పందాలు చేసుకుని, ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ప్రజలకు సంబంధించి చాలా స్పష్టంగా ఉంది. సభలో వాడి వేడి చర్చలు, గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుముకునే పెద్దలు ఉన్నారు. ఒక విషయం గమనించాలి. ఈ ప్రశ్న వేసింది కాంగ్రెసు పార్టీ . రాజ్యయంత్రం మీ చేతిలో ఉంది. దానికి తగిన ఏర్పాటు చేయలేకపోతే మీరు నిస్సహాయులే. దీనికి సంబంధించి కొన్ని క్లారిఫికేషన్సు అడుగుతాను. సుబ్బారాయుడు గారు, విద్యాధరరావు గారు బిపిఎల్ కంపెనీకి సంబంధించిన ఒప్పందాలు బహిర్గతం చేయడం లేదు. అలా బహిర్గతం చేయకపోవడం వల్ల దీనిని స్వీకరించడం లేదని ఎపిఇఆర్‌సి చెప్పింది. అంత గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏమిటో మంత్రి గారు చెప్పాలి. ' కాగ్' నిర్దేశించిన, తెలియజేసిన కొన్ని అంశాలు ఏమిటంటే, విద్యుత్ కొనుగోలులో అవకతవకలు, స్పెక్ట్రమ్, జివికె, లాంకోలకు సంబంధించి బహిరంగపరచవలసిన అవసరం ఉంది. ఈ లోపాల వల్ల వినియోగదారుల మీద భారం పడుతుందని చెప్పారు. దీని విషయంలో సుబ్బారాయుడు గారు తమ 4 పేజీల ఉపన్యాసంలో

చెప్పలేదు . ప్రాజెక్టు ఖర్చు విపరీతంగా పెరిగింది. చట్టవ్యతిరేకమైన పద్ధతులలో విద్యుత్ కొనుగోలు టారిఫ్ ఉన్నదనేది ఖచ్చితంగా మన ముందున్న అంశం. చేతికి కంకణం కట్టుకుని అద్దంలో చూసుకుంటామని అంటే నేను చెప్పేది లేదు.

మ 2 . 40

ఇది కాగ్ చెప్పింది ప్రజలు చెబుతున్నారు . ఈ భారం అమాయక ప్రజలు ఎత్తుకోవలసి వచ్చింది . దీనిపై వివరంగా చెప్పాల్సిన అవసరం ఉంది . చెప్పరు . కాని చెప్పాలి . కాకినాడకు సంబంధించన స్పెక్ట్రం 220 ఎం వి పెద్ద అవకతవకలు నిలువెత్తు సాక్షంగా ఉంది . మంత్రిగారి కంటే మనకంటే పెద్దఎత్తున సాక్షంగా ఉందని చెప్పారు . దీని విషయంలో తేల్చింది లేదు . ఈ బిల్లి మోరియా చార్టర్డ్ ఎకౌంటెంటి కంపెని వారు చెప్పిన అవకతవకలు, బోగస్ సంస్థలు ఉన్నా యని తేల్చి చెప్పారు . ఆ అవకతవకలకు సంబంధించి 304 వచ్చింది కాబట్టి దీని విషయంలో తేల్చి చెప్పవలసిన అవసరం ఉంది . ఇది మంత్రిగారికి కనిపించడంలేదా ? స్పెక్ట్రం ఒప్పందానికి సంబంధించి అప్పుల, ఆస్థుల నిష్పత్తి 70:30 శాతం ఉందని ఎగ్రిమెంట్ రోజు కబుర్లు చెప్పారు . ఈరోజున 88 : 12 శాతం గా ఉంది . ఇంత అప్పులు ఎక్కువ ఆస్థులు తక్కువ అయితే ఈ విషయంలో ప్రజలను మోసగిస్తున్నారు . మరొక విషయం ఎవరినో నిందించాల్సిన అవసరం లేదు . కాంగ్రెస్ కాలంలో రాజశేఖర రెడ్డిగారు, మరొకరు గానీ చేసి ఉంట ఈ ప్రభుత్వం తిరగదోడాలి . మీ కాలంలో చేస్తే మీ చెతగానితనం కాదా ? బిపిఎల్ గాని ఇంకొకరికి గానీ ఒప్పందరం కుదుర్చుకునేప్పుడు ఎన్‌టిపిసి ఎంత ఓర్పుతో చేస్తున్నదో అంతే ఓర్పుతో చేయాలని ఎందుకు అడగలేదు ? చెప్పండి . ఆ మాటే ఎందుకు అడగడంలేదు ? యజమాని ప్రభుత్వం . ఎందుకు అడగడంలేదు అనే విషయం చెప్పాలి . జెన్‌కో వాళ్లు రడీగా వున్నారు . ఫద్దలు బ్యాంకు గ్యారంటీ ఇచ్చి కొనుగోలు గ్యారంటి ఇచ్చి కొనకపోయినా డబ్బులు కట్టి ఇంతచేస్తే జెన్‌కో కు చేస్తామని అంటున్నారు . దీనిని ఎందుకు చంపుతున్నారు ? చేయడానికి ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలి . సంస్కరణలు పెట్టడం వలన మేలు జరగాలి తప్ప రీడు జరగరాదు . సుబ్బారాయుడుగారి సంస్కరణలు కీడు చేస్తున్నాయి . మూడు సంవత్సరాల నుండి శాసనసభలో చర్చిస్తున్నాము . వందలాది పేజీల స్టేట్‌మెంట్లు ఉన్నాయి . చెప్పమని తమరిద్వారా అడుగుతున్నాను . ఎవరు ఏమైనా ఫరవాలేదు . బిపిఎల్‌కు సంబంధించి దోచి పెడుతున్న విషయం పలుమార్లు చర్చకు వస్తుంది . దీనిని తిరగదోడడానికి అడ్డు ఉంది . వారు 1, 2 ఉంటే మీరు 20, 30 మంది తిని బ్రతికేవాళ్లు ఉన్నారా ? తేల్చండి . దీనిని రద్దుచేసి ప్రజలమీద భారం తగ్గించండి . ఆ విధంగా ఎందుకు ప్రయత్నం చేయడంలేదు ? నేరం చేస్తే చూస్తూ వూరుకుంటాను అంటే అది అంతకంటే పెద్ద నేరం అవుతుంది . ప్రభుత్వవైఖరి ఏమి చేస్తున్నారో చూడండి .

( అంతరాయం )

ఆగండి , అరుపులు, బొబ్బలు ఎందుకు ? మీద్వారా అడిగేది ఒకటే . చెట్టుక్రింద ఉంటే తప్పు, చెట్టుమీద ఉంటే ఇంకా పెద్ద తప్పు . ఈ విద్యుత్‌రంగం వలన ప్రజలు భారీగా ఇబ్బందులకు లోనవుతున్నారు . నష్టపోతున్నారు . ఇప్పటికయినా ఆలోచించండి . జెన్‌కో రడీగా ఉంది . పిపిఎను ఇంకొక పద్ధతిలో మంత్రిగారు ఆలింగనం చేసుకోవచ్చు . జెన్‌కో పవర్ ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధంగా ఉంది . దానికోసం ప్రయత్నం చేయండి . కాలు తొక్కింది ప్రపంచబ్యాంకు దగ్గర నుండి, అప్పు తెస్తున్నది ప్రపంచ బ్యాంకు నుండి , వారికి ప్రజలను దోచిపెడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు . పెట్టుబడిదారీ వ్యవస్థలో మనం తీసుకుని వచ్చిన గొప్పతనం ఇది . పివి నరసింహా రావుగారు స్వాగతం చెప్పారు. అమలుచేసిన పెద్దలు కొద్దో గొప్పో తిన్నారు గానీ దాంట్లో ఎక్కువ మీరు తింటున్నారు . మీ తిండి, వారి తిండి వదిలివేసి బిపిఎల్ రద్దు చేయండి . అది కాకుండా మీరు తిన్నారు, మీరు కోర్టుకు వెళ్లారు అంటే అది అసమర్థత తప్ప తప్పు వారిది ఎట్లా అవుతుంది ? ఈ విషయంలో సుబ్బారాయుడుగారం తేటతెల్లంగా సమాధానం చెప్పాలని మీద్వారా మనవిచేస్తున్నాను .

డా ఎం వి మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, ఈ 304 చూస్తే రెండు విషయాల మీద ఇచ్చాము . ఒకటి బిపిఎల్ పిపిఎ రద్దు చేయాల్సిన అవసరం ఉంది అనేది ఒక పాయింట్ మిగతా జివికె ఎక్స్‌ప్యాన్షన్, వేదగిరి, గౌతమి, కోనసీమ ఓక్‌వెల్ ఈ నాలుగు ప్రాజెక్టులు ఎపిఇర్‌సి ట్రాన్స్‌కో వారు ప్రతిపాదించారు . కేంద్రప్రభుత్వం కూడా ఒక ప్రక్క బిల్లు ప్రవేశపెట్టారు . వచ్చినంతవరకు మీరు ఎందుకు పిపిఎ చేసుకోవాలనే దానికి 304 ఇచ్చాము . అది ఎక్కడెక్కడో తిరిగి, చివరకు జివికె స్పెక్ట్రం దగ్గరకు పోయింది . మంత్రిగారు ఎలిగేషన్ చేశారు కాబట్టి జివికె గురించి చెప్పవలసి వస్తున్నది . లేకపోతే సబ్జక్టు గురించి డీవియేట్ కాను . జివికె వస్తే మామూలుగా రు 518 కోట్లకు 440 ఎంవి కి జివికెను 1990లో సెలక్ట్ చేశారు . గవర్నమెంట ఆఫ్ ఇండియా సి ఏ వారు రు 827 కు 230 ఎంవి లేకపోతే 261 ఎంవి టెక్నికల్ కండిషన్స్‌కు సంబంధించి 1993, నవంబరులో 997 ను 821 క్రింద ఇచ్చారు . రివైజ్డ్ అండ్ రిజిస్టర్డ్ పిపిఎ ఆ రోజులలో చేసుకున్నప్పుడు ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నష్టం జరుగుతుందా, లాభం జరుగుతుందా, దీనివలన ప్రజలకు అధికభారం పడుతుందా అనేది చెప్పాల్సినది ప్రభుత్వం . ఇది 19, ఏప్రిల్, 1996 లో జరిగింది . దీనివలన రు 826 కోట్లకు గాను రు 816 కోట్లు చేద్దామని అనుకున్నాము . ఉన్న సమస్య ఏమిటంటే మాకు కూడా పిపిఎ చాలాకాలం అర్థం కాలేదు . తరువాత ట్రాన్స్‌పరెన్సీతో అన్నీ బయటకు వచ్చాయి . ఈ స్పెషల్ ప్రాజెక్టులో వున్న ఓనర్స్ అంతా వారిలో వారు కొట్లాడుకుని వారిలో ఎక్కడ మతలబు చేశారనే విషయం బయటకు వచ్చింది . ఇందులో స్పెక్ట్రం బార్‌సన్స్, రోల్స్‌రాయిస్ కంపెనీ ట్రవోండా అన బినామీ కంపెనీని ఏర్పాటుచేసి కమీషన్ ఇచ్చారు . రు 74 కోట్ల ఫారిన్ ఎక్స్చేంజి ఫ్లక్చుయేషన్ ఇస్తారు కాబట్టి అప్రాక్సిమేట్‌గా రు 74 కోట్లకు దీనిని మొన్న ఎపిఆర్‌సి లో కూడా చెప్పాను . వింటారు, చూస్తారు గానీ నిర్ణయం మాత్రం తీసుకోలేరు . పేరుకు మాత్రం రెగ్యులేటరీ కమీషన్ . వారు వినడం వరకే . చెవిటివాడు శంఖం విన్నట్లు . అది అటానమస్ బాడీ కాదు . ప్రజలకు మేలు చేయడానికి లేదు . ప్రయివేటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిదారులను సంరక్షించడానికి ఉంది తప్ప వినియోగదారులను సంరక్షించే పరిస్థితిఏమాత్రం లేదు . ఈ బిల్ తీసివేశారు ఫరవాలేదు . జివిక్ స్పెక్ట్రం డబ్బు సంపాదించుకోడానికి వచ్చింది . 5 సంవత్సరాల నుండి లాభం ఉంది . రు 74 కోట్లకు క్యాపిటల్ కాస్ట్ తీసుకుని దాదాపు 5 సంవత్సరాలలో రు 85 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకోవాలని రెగ్యులేటరీ కమీషన్ చెప్పారు . అదేవిధంగా జివికె వస్తుంది . అది ప్రాజెక్టు కాబట్టి రెండు ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు . ఆ రోజుకు టెండర్లు లేవు . దానిని సిబిసి ఐడికి పంపమని మంత్రిగారు అన్నారు . నేను రెండు సంవత్సరాల క్రితం సంతకాలు, ఎగ్రిమెంట్లతో సహా సి ఐడికి ఇస్తే ఇన్నిరోజులు ఏమి ఎగ్రిమెంట్ చేశారు ? భారతప్రభుత్వం నుండి సిఎ క్లియరెన్స్ అయిన ప్రాజెక్టు కాబట్టి నిర్ణయం తీసుకోవాలంటే మీ యాక్ట్ ప్రకారం రికార్డులు అన్నీ ఎపిఆర్‌సి పరిశీలించవచ్చు . తరువాత భారతప్రభుత్వానికి పంపవచ్చు కదా ?

మ.2.50

ఈ మతలబులు జరిగాయి, మా దృష్టికి వచ్చాయి, మా దృష్టికి వచ్చిన విషయాలను మీకు పంపిస్తున్నానని చెప్పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కాని, సి.బి.ఐ.కు కాని మీరు ఎందుకు పంపించకుండా వున్నారు ? మీరు సి.బి.ఐ. నుంచి ఏమి రిపోర్ట్ తీసుకున్నారు ? ఒకటిన్నర సంవత్సరాలవుతోంది, మీరు ఎందుకు ఇన్వెస్టిగేషన్ చేయించలేకపోయారని ప్రశ్నిస్తున్నాను. నేను అగ్రిమెంట్స్ వారి చేతికి మీ ద్వారా ఇచ్చాను. హార్సన్స్, రోల్స్‌రాయస్, తీసుకున్న అగ్రిమెంట్స్ కాని, సివిల్ వర్క్స్‌లో మోసం చేసారని స్పెక్ట్రమ్ కంపెనీలో వచ్చాయి. దానిని ఆధారంగా చేసుకుని జి.వి.కె. వారి రేటు ఫిక్స్ చేయవచ్చు. ఈ శాసన సభలోనే మీకు నేను అందజేసాను. ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేకుండా వుంది ? వారు రెగ్యులేటరీ కమీషన్‌ను ఎందుకు డైరక్ట్ చేయలేకపోతున్నారు. గవర్నమెంట్ రెగ్యులేటరీ కమీషన్‌ను డైరక్ట్ చేయవచ్చు. ఎందుకు చేయలేదని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇక బి.పి.ఎల్. విషయానికి వస్తే, ఒక్కసారి మంత్రిగారిని రికార్డ్ పరిశీలించమనండి. బట్ట కాల్చి ఎవరో ఒకరి నెత్తి మీద వేసి తప్పించుకోవాలని చూస్తున్నారు కాని, మొత్తం ఈ వ్యవహారంలో ఆత్మవంచన లేకుండా కొంచం ఆలోచిస్తే బాగుంటుంది. ఇది ఒక

ప్రాజెక్ట్‌తోనే సరిపోదు. 7 కోట్ల మంది ఆంధ్ర ప్రజానీకానికి సంబంధించింది. బి.పి.ఎల్. ప్రాజెక్ట్‌లో, డిసెంబర్ 1993లో ఇంటర్నేషనల్ బిడ్డింగ్‌కు పిలిచారని మంత్రిగారు చెప్పారు. 1993లో ఇంటర్నేషనల్ బిడ్డింగ్‌కు పిలిచిన తరువాత ఇంటర్నేషనల్ బిడ్డింగ్‌లో పాల్గొన్నపుడు కొన్ని కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసారని, రు.1852 కోట్లకు ఎల్.ఒ.యు. ఇచ్చినా, వారు ఎల్.ఒ.యు. తీసుకోలేదు.

జూలై 1995లో ఎవరు వున్నారో అందరికీ తెలుసు. అప్పుడు డి.పిఆర్. రు.2,191 కోట్లకు ప్రొడ్యూస్ చేసారు. ఈ ప్రాబ్లమ్స్ అన్నీ వున్నాయని 'కాగ్' రిపోర్ట్‌లో కూడా వచ్చాయి. ఇ.పి.సి. కాంట్రాక్ట్‌ను మీరు సెలక్ట్ చేసినపుడు internationally EPC contract accepted bid procedures were not followed with the result the accepted contract price was not competitive and reflective in the market. అంటే రేట్లు తగ్గిపోయినా కాని బిడ్స్ సరిగ్గా పిలవకపోవడం వల్ల ఇ.పి.సి. కాంట్రాక్ట్‌కు ఎక్కువ రేట్లకు ఇచ్చారని అన్నారు. The foreign exchange component of the project cost was increased substantially which has the tendency to increase the tariff. ఈ ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ పెట్టడం వల్ల ఈ నష్టం జరిగిందని అన్నారు. The contention of the Board is that the increase in the project cost was not justifiable. తగ్గిపోవాలి. తగ్గిపోవడానికి బదులు పెరిగిందని కాగ్ రిపోర్ట్‌లోనే చెప్పారు. No specific date for financial closure was fixed అని చాలా కండిషన్స్‌తో వారు చెప్పారు.

చెప్పిన తరువాత ఇప్పుడు ఏమి తొందర వచ్చింది ? ఈ ప్రాజక్ట్‌ను ఎ.పి.ఇ.ఆర్.సి.కు పంపించవలసిన అవసరం ఏమొచ్చింది ? పంపించిన తరువాత ఇందులో టారిఫ్ మాత్రం ఫిక్స్ చేసింది రెగ్యులేటరీ కమీషన్ అందువల్ల సంవత్సరానికి రు.60 కోట్లు చొప్పున వేసుకున్నా, ఈ ప్రాజక్ట్ 30 సంవత్సరాల వరకూ వుంటుంది కాబట్టి మొత్తం రు.1800 కోట్లు తగ్గుతుందని అంటున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి కదా. మరి మీకెందుకు తొందర ?

నేను మంత్రిగారిని సూటిగా ఒకటే అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో కెపాసిటీ జనరేషన్ వినియోగదారుడికి సరిపోయినంత వుంది, అందువల్ల సామర్థ్యం పెంచుకోవాలి, అందువల్ల బి.పి.ఎల్., వేమగిరి, గౌతమి, కోనసీమ ఓక్‌వెల్ ఇట్లా అన్నిటికీ ఇద్దామని అనుకుంటున్నారా ? లేదూ, మన రాష్ట్రంలో మన అవసరాలకు ఎటూ సరిపోతోంది, ఇంకా మిగిలిన విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు అమ్మి లాభాలు సంపాదించి, వాటి ద్వారా నష్టాలను తగ్గించుకుందామని అనుకుంటున్నారా ? 1997లో శాంక్షన్ అయిన ప్రాజక్ట్‌ను క్యాన్సిల్ చేయకుండా ఎందుకు ఊరుకున్నారు ?

( బెల్ )

సర్, 12 గంటల నుంచీ టైమ్ వేస్ట్ అయింది, అసలు సమస్యలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి. ఒక్క 10 నిమిషాలు టైమ్ ఇవ్వండి, ఎందుకంటే ఇది చాలా పెద్ద సబ్జక్ట్. మీరు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుందామనే ఆలోచనలో వున్నట్లయితే, అక్కడా ఇవే సమస్యలున్నాయి. ఇదే పెద్దమనుష్యులు అక్కడకూ వెళుతున్నారు, అక్కడా ఇదే పరిస్థితి వస్తోంది. అటువంటప్పుడు ఇతర రాష్ట్రాలకు అమ్మే పరిస్థితి ఎక్కడ వస్తుంది ? రిఫార్మ్స్ వచ్చిన తరువాత పైసా జేబులోంచి తీయకుండా ప్రతి రాష్ట్రంలోనూ ఒక్కొక్కడు ప్రాజక్ట్స్ కట్టాలని ఎగబడిపోతున్నపుడు మీరు ఇతర రాష్ట్రాలకు అమ్మే పరిస్థితే రాదు. ఈ రాష్ట్రంలో మనకు ఉత్పత్తయ్యే పవర్ సరిపోవడం లేదు కాబట్టి బి.పి.ఎల్., జి.వి.కె. ఎక్స్‌పాన్షన్, గౌతమి, వేమగిరి, ఇవన్నీ రెడీగా వున్నాయి, ఉత్పత్తి పెరగాలి, పవర్‌కట్స్ లేకుండా చేయాలి అనుకున్నపుడు నేను మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను.

ట్రాన్స్కో మీ బల్క్ పర్చేజర్. ఎ.ఆర్.ఆర్. 2003-04 కు సబ్మిట్ చేసారు. అయితే ఇందాక మంత్రిగారు సమాధానం చెబుతూ, బి.పి.ఎల్. ఉత్పత్తి చేస్తే, యూనిట్ రు.1.90 టారిఫ్ పడుతుందని చెప్పారు. దీంట్లో చాలా టారిఫ్‌లు వున్నాయి. బి.పి.ఎల్. ఉత్పత్తి ప్రారంభిస్తే మీకు ఇంటర్నల్‌గా ఈ రాష్ట్రంలో సామర్థ్యాన్ని పెంచుకోవాలని అనుకున్నపుడు, .........

( శ్రీ కె.సుబ్బారాయుడు చే అంతరాయం )

సర్, మీరు మాట్లాడినపుడు నేను చాలా సేపు ఒపిగ్గా విన్నాను. నేను మాట్లాడుతున్నపుడు మీరు కనీసం 5 నిమిషాలు కూడా నిలబడలేకపోయారు. మీరు మంత్రిగారు, మీకు రిప్లై ఇచ్చుకోడానికి అవకాశం వుంది, మరి మాకు ఆ అవకాశం లేదు.

శ్రీ కె.సుబ్బారాయుడు : మీరు హౌజ్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు, నేను క్లారిఫై చేద్దామనే ఉద్దేశ్యంతో లేచాను. బి.పి.ఎల్. టారిఫ్ విషయంలో నేను చెప్పింది ఏమిటంటే, లెవెలైజ్డ్ టారిఫ్ చూసినపుడు యావరేజీన రు.1.97 వస్తుంది. తరువాత ఎండింగ్‌లో రు.1.50 పైసలు, స్టార్టింగ్ రు.2.33 మించడానికి లేదని చెప్పడం జరిగింది. దానిని టోటల్‌గా మిస్‌లీడ్ చేసి వేరే విధంగా చెప్పడం సరియైన విధానం కాదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : సర్, మంత్రిగారికి ఏమి అర్థమైందో నాకు అర్థం కాలేదు. ఆయన చెప్పిన లెవెలైజ్డ్ టారిఫ్ గురించే నేనూ చెప్పాను. ఆయన రు.1.97 అంటారు, మరొకటి అంటారు, రకరకాలుగా చెబుతున్నారు. ఎ.ఆర్.ఆర్. ప్రకారం ఎన్.టి.పి.సి. నుంచి 2001-02 సంవత్సరంలో 9,216 మిలియన్ యూనిట్లు రు.1.81 చొప్పున బల్క్ పర్చేజ్ చేసారు.

( బె ల్ )

సర్, కన్‌క్లూడ్ చేస్తాను, లేదా వద్దు అంటే ఒదిలేస్తాను. నాకేమి పట్టింది ? రెగ్యులేటరీ కమీషన్‌లో చెప్పాను, హౌజ్‌లో కూడా ఇంతకు ముందు చెప్పాను,అన్ని చోట్లా చెబుతున్నాను. ఊరికే కంఠశోష. నాకేమి బాధ ? ఇంత పెద్ద సబ్జక్ట్ పెట్టి రెండు నిమిషాలలో మాట్లాడమంటే కష్టమవుతుంది అధ్యక్షా. గ్రీకు, లాటిన్ భాషలను నేర్చుకోగలుగుతాము కాని, కోట్లాది రూపాయలు తీసుకుని, యాండర్‌సన్, కూపర్‌సన్‌లు తయారు చేసిన లెక్కలు ఇవి. నేను ఏదో మెడిసిన్ చదువుకున్న వాడిని, పామర భాషలో మాట్లాడుతున్నాను. 2002-03 వచ్చేసరికి ఎన్.టి.పి.సి. పవర్ 7009 మిలియన్ యూనిట్స్ యావరేజ్ కాస్ట్ రు.1.75 చొప్పున కొన్నారు. 2003-04 వచ్చేసరికి 5,690 మిలియన్ యూనిట్లు యావరేజ్ కాస్ట్ రు.1.81 చొప్పున ఎన్.టి.పి.సి. నుంచి దొరుకుతున్నా, దాదాపు 3000 మిలియన్ యూనిట్లను మీరు కొనకుండా ఆపారు. When you are not purchasing the power in bulk, where is the need and urgency for the APERC or for the Government or for the licensed and authorised organisations to give clearance?
మ. 3.00

పార్లమెంట్‌లో 2001సంవత్సరంలో బిల్ ప్రవేశపెట్టారని మంత్రి గారు చెప్పారు. అందులో ఒక క్లాజ్ ఉంది. దాని ప్రకారం, ప్రయివేటు విద్యుత్ ప్లాంట్లను ఎవరైనా పెట్టుకోవచ్చు. ఎక్కడైనా అమ్ముకోవచ్చని అన్నారు. కానీ వీరు కాంపటీషన్ క్రియేట్ చేస్తే కదా. ఎ.పి.ఎస్.ఇ.బి.ని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కామ్స్ గా విడగొట్టి వాళ్లల్లో వాళ్లని విభజించారు. ఈ ప్రభుత్వం ఎక్కడెక్కడో కాంపటీషన్‌ని క్రియేట్ చేస్తోంది. మొండానికి కాళ్లకు పోటీ పెడితే కుదురుతుందా. యూనిఫామ్‌గా అంతా క్రియేట్ అయింది. ఎచీవ్‌మెంట్ ఏమి చేసినా ప్రయోజనం లేదు. ఎ.పి.ఎస్.ఇ.బి.ని అలాగే పెట్టి, నీవు ప్రయివేటు జనరేషన్‌ని ప్రోత్సహించి, వారిని అమ్ముకోమని చెపితే పోటీ తత్వం వస్తుంది. టెలిఫోన్ ఇండస్ట్రీలో పోటీ తత్వం వచ్చాక రేట్లు తగ్గాయి. ఎంత విద్యుత్‌ని ఉత్పత్తి చేసినా, బల్క్ పర్చేజ్ చేయాల్సి వచ్చినప్పుడు monopoly trade increase చేస్తుంటే, what is the use of privatising the power sector and what is the use of introducing the reforms in the power sector when power tariff is

going on increasing every year? ప్రయివేటు విద్యుచ్ఛక్తికి సబంధించి బి.పి.ఎల్. విషయమై రేపు బిల్ వచ్చే వరకు ఆగుమని ప్రభుత్వంకి చెపుతున్నాము. మరి అగ్రికల్చరల్ కనెక్షన్స్ విషయమేమి చేస్తారని మిత్రులు నన్ను అడుగుతున్నారు. రేపు ప్రొద్దునే 30 పైసలకు హైడల్ విధ్యుచ్ఛక్తి వస్తుందేమో. అదీకాక మన జెన్కో పవర్ కూడా ఉంది. ఆ క్లాజ్ ప్రకారంగా ప్రయివేటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకొనే అవకాశం వస్తే, దాని మంచి చెడులు చూడాలి. నేను చెప్పేది కరక్టని అనడం లేదు. 2001లో పెట్టిన బిల్ వస్తుంది. అప్పటి వరకు ఆగండి. అలా ఆగిన తరువాత విశ్లేషణ చేయండి. ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలి. వారికి మేలు ఎట్లా చేయాలో ఆలోచించండి. ఆ విధంగా చేస్తే ఈ శాసనసభకి మంచి పేరు వస్తుంది, ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నది ఆలోచించాలి. మేము ఈ విషయాలు చెపుతుంటే 'గుమ్మడికాయల దొంగ ఎవరంటే, భుజాలు తడుముకొన్నట్లు'గా మీరు వ్యవహరిస్తే మేము ఏమీ చేయగలం. అసలు, ప్రభుత్వం బి.పి.ఎల్.కి సపోర్టు చేయాల్సిన అవసరమేమిటి? ఈ నాలుగు ప్రాజక్టులను నెత్తిన వేసుకొని, అగ్రికల్చర్‌కి ఇబ్బందౌతుందని ముందుగానే ఆలోచన చేయాల్సిన అవసరం ఏమి ఉంది. అలా వారిని ఎందుకు సపోర్టు చేస్తున్నారు. వారు ప్రయివేటు వారు. జి.వి.కె. వారు చేసింది చూస్తే, మామూలుగా వేరే దేశంలోనైతే ఆయన్ని ఉరి తీసే వారు. మళ్లీ జీ.వి.కె. ఎక్స్‌ప్యాన్షన్ అని ప్రాజక్టు పెట్టారు. దాని ప్రకారంగా గౌతమికి 99 పైసలకు ఇచ్చారు. ఎక్స్‌ప్యాన్షన్‌లో కొంత వాడుకొంటున్నారు. మరో మూడు పైసలు తగ్గించారు. 96 పైసలకు జి.వి.కె. ఎక్స్‌ప్యాన్షన్ ప్రాజక్టు పెట్టారు. అదే స్థలంలో ఎక్స్‌ప్యాన్షన్‌కి వాడుకొంటున్నామని అన్నారు. ఎ.పి.ఇ.ఆర్.సి.లో రిప్లయ్‌లో నేను చూశాను. రూ. పదికోట్లు మాత్రమే వాడుకొంటున్నామని పది కోట్లకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాత్రమే వాడుకొంటున్నామని అందుకు మరో మూడు పైసలు తగ్గించి 93 పైసలకు చేశామని అన్నారు. అక్కడే ప్లాంట్, అదే స్థలంలో అదే గ్యాస్ అదే మిషనరితో ప్లాంట్ కన్‌స్ట్రక్షన్ చేసి 93 పైసలకు ఇచ్చారు. జి.వి.కే. ఒరిజినల్ ప్రాజక్టు 5 సంవత్సరాల క్రితంది. జి.వి.కె.. ఎక్స్‌ప్యాన్షన్ కొత్తది. క్రొత్త ప్రాజక్టు 93 పైసలకే సప్లయి చేస్తున్నప్పుడు పాత ప్రాజక్టులపైన అంత ధర ఎందుకు పే చేస్తున్నది. కాంగ్రెస్ వారు చేశారా, తెలుగుదేశం వారు చేశారా, లేక ఎల్లంపల్లి స్వామి చేశారా అన్నది అనవసరం. In the larger interest of the consumers, I am speaking. ఆ క్రొత్త ప్రాజక్టు 93 పైసలకే చేస్తామన్నప్పుడు, పాత ప్రాజక్టుకి ఇచ్చిందంతా నష్టం కాదా. Consumer పైన భారం పడలేదా అని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పండి. బిల్ ని పార్లమెంట్‌లో పెట్టారు. అది మంచో, చెడో యాక్టు గా తయారై వచ్చిన పిమ్మట మీరు చేయండి. బి.పి.ఎల్. ఒక సంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉండగా చేయలేదు. షార్ట్ గెస్టేషన్ ప్రాజక్టులు 9 నెలల్లో పూర్తి చేయాలి. అటువంటివి, ఎప్పుడో ఇవ్వాల్సినవి మూతపడ్డాయి. ప్రతి శాసనసభలో వీటి విషయమై చర్చ జరగాల్సిందే. పార్లమెంట్‌లో బిల్ పాసయ్యే వరకు వీటిని పెండింగ్‌లో పెట్టడం జరుగుతుందని మీరు క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇస్తారా? అన్ని అంశాలను పరిశీలించిన తరువాత క్యాన్సిల్ చేసుకోండి. ఈ మాదిరిగా, పి.పి.ఏ.లు ట్రాన్స్‌కో ఎంటరయ్యే వరకు ఆగితే బాగుంటుంది. భారతదేశంలో ఎవరైనా తక్కువకి చేస్తామని అంటే ఈ బిల్ వచ్చిన తరువాత ఆలోచించండి. ఈ ప్రాజక్టుల పి.పి.ఏ.ల విషయమై, ఈ బిల్ వచ్చేంత వరకు ఆగుతామని మీరు సభకి అస్యూరెన్స్ ఇస్తారా?

(అంతరాయం )

జి.వి.కె. స్పెక్ట్రం, లాంకో ప్రాజక్టులకు ఒకే రకంగా ఫిక్స్ చేయండి. నాకు అభ్యంతరం లేదు. లాంకో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారని ముద్దు పెట్టుకోవడం లేదు. మొన్న ఇదే విషయాన్ని ఎ.పి.ఇ.ఆర్.సి.లో కూడా చెప్పాను. జి.వి.కె. స్పెక్ట్రం, లాంకో ఈ మూడింటిని కలిసి కొట్టండిరా కావేటిరంగా అని అన్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, మేము చేసిన చర్యల వల్ల జి.వి.కె.కి, అంత కంటే ముందున్న రేటు తగ్గించడం వల్ల 30 కోట్ల రూపాయలు సంవత్సరానికి సేవింగ్ వచ్చాయి. స్పెక్ట్రంకి రేటు తగ్గడం వల్ల 8 కోట్ల సేవింగ్స్ వచ్చాయని అన్నారు. అలాగే ఇప్పుడు బిపిఎల్ కి పి.ఎల్.ఎఫ్‌ని 68 నుంచి 80 కి పెంచడం వల్ల మరో 60 కోట్ల

రూపాయల సెవింగ్ వస్తుందని అన్నారు. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. ఇన్ని రకాల సేవింగ్స్ ఇన్ని చోట్ల నుండి వస్తుంటే ఆ సేవింగ్స్ కనిపించడం లేదు, షేవింగ్స్ కనిపిస్తున్నాయి లేదు. దీని మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. ప్రతి సంవత్సరం రెండు వేల కోట్లు, మూడు వేల కోట్లు సబ్సిడీగా ఇస్తున్నామని గొప్పగా చెప్పుకొంటున్నారు. దీంట్లో గొప్పేమిటో నాకు అర్థం కావడం లేదు. జి.వి.కె. మరియు స్పెక్ట్రం, కొండపల్లి ప్రొడక్షన్‌కి వచ్చినప్పటి నుండి, గడచిన మూడు, నాలుగు సంత్సరాలుగా దీనికి సంబంధించిన cost of production, A.P.G.P.C.L. కిసంబంధించిన cost of production లెఖిస్తే, వారు సప్లయ చేసింది యూనిట్‌కి A.P.G.P.C.L కంటే ఎంత ఎక్కువగా ఇచ్చారన్న విషయాన్ని చెప్పగలుగుతారా? గడచిన మాడు, నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రయివేటు ఉత్పత్తి దారులు A.P.G.P.C.L కంటే ఎంత ఎక్కువ పర్ యూనిట్ ఇచ్చారు. టోటల్‌గా ఎంతకు ఇచ్చారు, ఇయర్‌వైజ్‌గా ఎంతకిచ్చారు. A.P.G.P.C.L క్వాసి గవర్నమెంట్ కంపెని వీరు మరింత ఎఫిషియంట్‌గా ప్రొడ్యూస్ చేయాల్సిన పని ఉంది. వారు తక్కువకి ఇవ్వాలా లేక A.P.G.P.C.L కి తక్కువకి ఇవ్వాలా డిఫరెన్స్ చెప్పాలి. మంత్రి గారు మాట్లాడుతూ, ఎన్‌టిపిసి 25 వేల మేగా వాట్లు యూనిట్ ఉంది. దీనికి పెద్ద పవర్ ఫెసిలిటీ ఉంది. దానికి సంబంధించి ఎప్పటి నుంచో ప్రాజక్టులు ఉన్నాయి. కాబట్టి, average cost తక్కువగా ఉంటుంది. దానితో బి.పి.ఎల్.ని మీరు కంపేర్ చేయవద్దని అన్నారు. నిన్నకాక మొన్న ఎన్.టి.పి.సి. వారు సింహాద్రి వద్ద కట్టిన యూనిట్‌కి, బి.పి.ఎల్.కి ఇస్తున్న రేటు పర్ యూనిట్‌కి 54 పైసల తేడా ఉంటే, సంవత్సరానికి 3400 మిలియన్ యూనిట్స్ బి.పి.ఎల్. దగ్గర కొంటే, సంవత్సరానికి 200 కోట్ల రూపాయలు ఎన్.టి.పి.సి. సింహాద్రి యూనిట్ కంటే అదనంగా ఇచ్చినట్లు ఔతుందా, కాదా.

మ. 3.10

అధ్యక్షా, మరో ఆర్గ్యుమెంట్ వచ్చింది. బిపిఎల్ ది 1994 వ సంవత్సరానికి సంబంధించిన అగ్రిమెంట్. 1994 వ సంవత్సరంలో పర్ మెగావాట్ కాస్ట్ రూ. 3.40 కోట్లో లేక రూ. 3.50 కోట్లో ఎంతో వుంటే ఈ రోజు అది రూ. 5.50 కోట్ల అవడం నథింగ్ బట్ నార్మల్ అని బిజెపి సభ్యులు చెప్పారు. ఇది నథింగ్ బట్ నార్మల్ అయితే నిన్నగాక మొన్న ఎన్‌టిపిసి రూ.4 కోట్ల 15 లక్షలు మటుకే ఎందుకైంది. పర్ మెగావాట్ కాస్ట్ ఎందుకు ఇస్తున్నారు? ఇవ్వవలసిన అవసరం ఏమిటి? ఇంటర్నేషనల్‌గా ఉన్న కాంపిటీషన్ వల్ల రేట్లు తగ్గాతాయి. ఒక మాలిఫైడ్ ఇంటెన్షన్‌తో ప్రమోటర్ చేస్తున్నాడనే విషయం మేము ఎవిడెన్స్ ఇచ్చిన తర్వాత మీరు సిబిసిఐడికి పంపించామన్నారు. ఎంక్వైరీ వేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది. అయినా అది ఇంకా పూర్తి కాలేదు. ప్రక్కన మహారాష్ట్రలో ఎన్‌రాన్‌కు సంబంధించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కౌంటర్ గ్యారెంటీ ఉన్నా , వారు ఈ విధంగా మాలఫైడ్ ఇంటెన్షన్‌తో చేశారు కాబట్టి ఆ అగ్రిమెంట్ నుంచి వీళ్లు తప్పుకున్నారు మరి అటువంటి ప్రయత్నాలు జివికె, స్పెక్ట్రం కొండ పల్లి వారితో మీరు ఎందుకు చేయలేదు?

అధ్యక్షా , ముఖ్య మంత్రి గారు పర్పస్ ఆఫ్ రిఫార్మ్స్ గురించి రోజూ చెబుతున్నారు. రేట్లు ఈ రిఫార్మ్స్ వల్ల తగ్గాయని చెప్పారు. కానీ ఎక్కడా తగ్గలేదు. గడచిన 5, 6 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి గారు ఇదే అసెంబ్లీలో ఇదే విషయం చెబుతున్నారు. రేట్లు పెరిగాయి తప్ప తగ్గలేదు. రేట్స్ కన్స్యూమర్స్ మీద కాకపోతే గవర్నమెంటుకు సంబంధించిన సబ్సిడీ ఎక్కువ ఇస్తున్నారు. నిజానికి రిఫార్మ్స్ అంటే రేట్లు తగ్గాలా, పెరగాలా? చెప్పండి. . ఎపి జెన్కో కంటే , ప్రైయివేటు ఉత్పత్తిదారులకు రేట్లు ఎక్కువ ఇస్తున్నపుడు అసలు రిఫార్మ్స్ యొక్క ఉద్దేశ్యం పూర్తిగా నిష్ఫలం అయినట్లు కాదా? దీనిని మీరు ఒప్పుకుంటారా? రిఫార్మ్స్ అంటే nothing but competitiveness. అల్టిమేట్‌గా వినియోగదారులకు రేట్స్ తగ్గాలి. కానీ ఆ విధంగా జరగడం లేదు.

మరి ఈ రోజు ఎన్‌టిపిసి నుంచి వస్తున్న పవర్ తక్కువ రేటుకు వస్తున్నదా? ఎపి జెన్కో పవర్ యొక్క ప్రొడక్షన్ తగ్గించుకుంటున్నారు. ఈ నాడు అవసరానికంటే ఎక్కువ కరెంటు వుందని మీ కరెంటు లెక్కలలో వుంది. కానీ రైతులకు కరెంటు ఇవ్వడంలో మాత్రం మీరు 6 గంటల నుంచి 5 గంటలు, 5 గంటల నుంచి 4 గంటలు చేస్తున్నారు. రేపు మార్చి 31 నాటి నుంచి పూర్తిగా కట్ చేస్తామని అంటున్నారు. మీ వద్ద కరెంటు లెక్కలలో మాత్రం ఎక్కువ కరెంటు అని వుంది.

జివికె, స్పెక్ట్రం, కోనసీమ, వేమగిరి పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన పిపిఎలలో సంతకాలు పెట్టే కార్యక్రమాన్ని ఆపు చేసి 2001 బిల్లు చట్టం అయిన తర్వాత దానివల్ల ఏ విధమైన మేలు జరుగుతుందో చూసుకొని, అల్టిమేట్‌గా చేయడంలో రాష్ట్ర ప్రయోజనం కాపాడబడతాయి. ఆ కార్యక్రమాలు ఎందుకు చేయడంలేదో స్పెసిఫిక్ గా జవాబు చెప్పాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ రోజు ఐపిపి ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. ఒకసారి హిస్టరీ చూసినట్లైతే , ఆ విషయాలను ఇంతకు ముందు చాలా మంది ఒప్పుకున్నారు. తేదీ. 31.10.1994 లో బిపిఎల్ అగ్రిమెంట్ పై మొదట సంతకం పెట్టారు. ఏ సంవత్సరంలో పెట్టారో అందరికీ తెలుసు. అది 26.6.1997 సంవత్సరంలో అయింది. ఇండియాలో ఏ ప్రాజెక్ట్‌నైనా ఎనలైజ్ చేయాలంటే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఎవాల్యుయేట్ చేయాల్సి వుంటుంది. కాంపిటీటివ్ అథారిటీ సిఇఎ. సిఇఎ వుందని సుప్రీం కోర్ట్ అ విధంగా ఇటీవలి కాలంలోజడ్జిమెంట్ ఇచ్చింది. అప్పటి నుంచి భారత దేశంలో ఏ ప్రాజెక్టును ఎవాల్యుయేట్ చేయాలన్నా మనం తప్పని సరిగా ఇక్కడి నుంచి నిగోషియేట్ చేసి ఫైనలైజ్ చేసిన తర్వాత సిఇఎ కి పంపిస్తున్నాము. అది అది ఇవాల్యుయేట్ చేసిన తర్వాత ప్రాజెక్టులన్నీ క్లియర్ అవుతాయి. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము. సిఇఎ తర్వాత 26.6.1997 సంవత్సరంలో రూ. 2,387.57 కోట్లకు ఫైనలైజ్ చేశారు. ఆ రోజు సంతకం చేసినపుడు కూడా కాస్ట్ చూస్తే ఎక్చేంజ్ రేట్ ఒక యు.ఎస్. డాలరుకు 31.37 శాతం వుంటే ఈ రోజు అది 58.28 శాతం అయ్యే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా 2006 సంవత్సరానికి 58.86 శాతం అవుతుంది. ఈ రోజు 48.5 శాతం అయింది. అదే విధంగా యుఎస్ మిలియన్ డాలర్స్ పై ఎక్చేంజ్ వుంది. ఆ విధంగా ఇన్‌ఫ్లేషన్ కింద ఇవన్నీ వేరియస్ క్లాజెస్ పెట్టుకుని దీనిని కాలిక్యులేట్ చేశారు. ఆ విధంగా చేసిన తర్వాత ఆ రేటు ఈ రోజు వుంటే రూ. 3,515.81 కోట్లు అయ్యేది. రూ. 3,150 కోట్లు వేరియస్ టైమ్స్‌లో నిగోషియేషన్ చేసిన తర్వాత డిస్కస్ చేసిన తర్వాత తగ్గించడం జరిగింది. ఈ రోజు మినిస్టర్ ఆఫ్ ఫైనాన్స్ గాని, మినిస్టర్ ఆఫ్ పవర్ గానీ, సిఇఎ లేక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గానీ వేరియస్ టైమ్స్ వారికి పంపించి వారి ఒపీనియన్ తీసుకుని ఆ విధంగా ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకుని ఈ ప్రాజెక్టును చేస్తే 1994 లో మొదలు పెడితే ఈ రోజు 2003 లో మనం వున్నాము. సుమారు 9 సంవత్సరాల కాలం కావస్తున్నది. అదే విధంగా amended and reestimated power projects agreement on 29.1.1999 సంవత్సరంలో సూపర్‌సీడింగ్ ది పిపిఎ 31.10.1994లో మనం ఫైనలైజ్ చేశాము. అదే విధంగా ఎస్టిమేటెడ్ సేవింగ్ రూ. 84 కోట్లు అక్కడ వచ్చింది. ఎపిఇఆర్‌సి ఇప్పుడు వుంది. 27.1.2000 సంవత్సరంలో మళ్లీ హియరింగ్ మొదలైంది. జూలై 2, 3 తేదీ 2001 లో హియరింగ్ చేశారు. 17.8.2001, 6.11.20001, 29.7.2002 లలో ట్రాన్స్‌కో మళ్లీ నిగోషియేషన్ చేసి పంపితే ఫైనలైజ్ చేయమని అన్నారు. 17 పైసలు పర్ యూనిట్ ను తర్వాత తగ్గిస్తూ 18.11.2002 లో మళ్లీ ఒకసారి దీనిని సబ్మిట్ చేశారు. 68.5 నుంచి త్రెస్ హోల్డ్ లెవెల్ పిఎల్ఎఫ్ 80 శాతం పెంచారు. Incentive allowed on actual generation of 80% power ఇచ్చారు. అదే విధంగా enhanced backing down per day చూస్తే 3401 మిలియన్ యూనిట్స్ వుంటే దానిని ఇప్పు 833.6 మిలియన్స్‌కి పెంచాము. మొత్తం చూసినట్లైతే ఏ ప్రాజెక్ట్ అయినా ఎంత అని మనం చెప్పలేము. మనం పిపిఎ చెప్పలేము. ఆవిధంగా లైఫ్ టైమ్ 30 సంవత్సరాల తీసుకుని ఓవర్ పీరియడ్ ఆఫ్ టైము ఆలోచించుకున్నట్లైయితే అది రూ. 1800 కోట్లు తగ్గించడం జరిగింది. ఈ విధంగా చూస్తే జివికె , గౌతమి, కోనసీమ, వేమగిరి ల గురించి వారు మాట్లాడారు. ఇవన్నీ కూడా 1995 సంవత్సరంలో మొదలైనాయి. ఆ రోజు ఇంటర్నేషనల్ బిడ్డింగ్ తీసుకుని అక్కడి నుంచి ఐపిపి కావాలంటే భారత దేశం మొత్తం నాప్తాతో పోవాలి అనుకున్నాము. అందరూ పవర్ కావాలి అనుకున్నారు. ఇండియా మొత్తం మీద కాంపిటీషన్ వుంది. నాప్తా ఇంపోర్ట్ చేసుకుంటే బాగుంటుందని ఆ రోజు నేను కూడా వున్నపుడు అనడం జరిగింది. పోటీ పడి నాప్తా ఎలకేషన్ తీసుకుని ఐపిపికి ముందుకు పోయాము. ఆ విధంగా ప్రాజెక్టులు తీసుకున్న తర్వాత దేశంలో వేరేవి కొన్ని వచ్చాయి. వాటి రేట్స్‌ని చెప్పాము. మనం వాటిని గురించి ఎప్పటికప్పుడు రెవ్యూ చేశాము. ఆ విధంగా చేసిన తర్వాత మనం ఈ ప్రాజెక్టులను ఆలోచించిన మనం అన్నింటి కన్నా గౌతమి తక్కువ గా 99 పైసలకు కోట్ చేస్తే ఇదే హౌస్‌లో డిస్కస్ చేసిన తర్వాత

మనందరం ఏకాభిప్రాయంతో వేరే ఎవరైనా సరే 99 పైసలకు వస్తే ఇద్దామని యునానిమస్‌గా ఇదే హౌస్‌లో నిర్ణయం తీసుకున్నాము. ఆ విషయాన్ని ఎవరూ మరచి పోలేదు. ఆ విధంగా రికార్డు చేశాము. ఆ నాడు ప్రతి పక్ష నాయకులు ఈ హౌస్‌లో అభినందించారు. బ్రహ్మాండంగా చేశారు అన్నారు. 99 పైసలకు వచ్చింది, భారత దేశంలోనే లోయెస్ట్ టారిఫ్ వచ్చిందని అభినందించారు. మళ్లీ ఈ రోజు ఇది ఎందుకు చేశారంటున్నారు.

మ.3.20

ఈరోజు మళ్లీ ఇది ఎందుకు చేశారు, ఎందుకు చేయవలసి వచ్చింది తిరిగి మీరు మాట్లాడే పరిస్థితి వస్తే, మైసూరారెడ్డిగారు ఉన్నారు హౌస్‌లో, అందరు మెంబర్సు ఉన్నారు, రికార్డ్సు ఉన్నాయి, యు గో త్రూ రికార్డ్సు........................

(అంతరాయం)

డా.ఎం.వి. మైసూరారెడ్డిః నేను ఒప్పుకోలేదు

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మీరు ఒప్పుకోకపోతే ఇక్కడ అందరూ ఒప్పుకున్నారు, ఒ.కె. మనం ఇవి అన్నీ ఫైనలైజ్ చేశాము. జివికె, స్పెక్ట్రమ్ చూసినప్పుడు వాళ్లకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నది ఇంకా తగ్గించవలసిన అవసరం వుంది అని ఇంకా మూడు పైసలు తగ్గించి వాళ్లకి ఇచ్చాము. ఆ విధంగా ఇవి అన్నీ ఒక పద్ధతి ప్రకారం చేశాము అయినా కూడా మళ్లీ ఎపిఇఆర్‌సికి వెళ్లాయి 19-12-2002లో ఇవి అన్నీ హియరింగ్ చేశారు. అయిన తరువాత ఎపిఇఆర్‌సి వాళ్లు ఆర్డర్ ఇవ్వబోతున్నారు. మీరు వచ్చి మళ్లీ ఇవి అన్నీ ఇవ్వడానికి వీలులేదు, కొత్త చట్టం వస్తుంది ఆ చట్టాన్ని రానీయండి, ఆ చట్టం వచ్చిన తరువాత చూద్దాము, ఏమి అవసరం అని వారు మాట్లాడుతున్నారు. పార్లమెంటులో బిల్లు పెట్టారు, ఆ బిల్లు ఎప్పుడు పాస్‌అవుతుందో తెలియదు, అది రెండు సంవత్సరాలకు అవుతుందో, 5 సంవత్సరాలకు అవుతుందో, కన్‌సెన్‌సస్ వస్తుందో రాదో అది తెలియని పరిస్థితి. సీడ్ అడల్‌ట్రేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపాము, 5 సంవత్సరాలు అయినది, ఇంతవరకుచట్టం కాలేదు. ఒక వేళ చట్టం వచ్చినా, ఇంకొక ప్రక్క చూస్తే చాలా క్లియర్‌గా చట్టంలో చెప్పారు. 61.2 అయితే the appropriate Commission has determined the power tariff in accordance with the provisions of this Act for the purpose of supply of electricity to the State. మనం ఆలోచించవలసింది ఒక ఐడియల్ సిట్యువేషన్,రాబోయో రోజుల్లో ఒక ఐడియల్ సిట్యువేషన్ టెలిఫోన్సులో మనం ఎవ్వరికి ఇన్‌సెంటీవ్స్ ఇవ్వడంలేదు, సబ్సిడీలు ఇవ్వడం లేదు కాని పవర్ విషయం చూస్తే వీకర్ సెక్షన్సు హౌసింగ్‌కు సబ్సిడీ ఇస్తున్నాము, వ్యవసాయానికి పూర్తిగా 30 పైసలకే పవర్ ఇస్తున్నాము. పవర్ జనరేట్‌చేసే వాళ్లు ఎవరుపాటికి వాళ్లు అమ్ముకొనే పరిస్థితికి వస్తే పేద వాళ్ల కోసం, రైతుల కోసం ఎవ్వరు సబ్సిడీ ఇవ్వాలని మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఆ విధంగా రెగ్యులేషన్ తప్పదు అని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. పిపిఎ చేయకపోతే ఎవ్వరు డబ్బులు ఇవ్వరు, బ్యాంక్‌లు, వేరియస్ ఆర్గనైజేషన్సు మనకు ఫ్రీగా డబ్బులు ఇవ్వరు, వారికి నమ్మకం ఉంటేనే ఇస్తారు. భారతదేశంలో సుమారు 10 సంవత్సరాల నుంచి మనకు ఒక యూనిట్ కూడా రాలేదు. అందుకని పవర్ సెక్టార్ మొత్తం క్రైసెస్‌లో వుంది. పదే, పదే ప్రధాన మంత్రిగారు కాని అందరి గవర్నమెంట్సులో ప్రతి ఒక్కరు కూడా ఒప్పుకుంటారు. సమ్మర్ వస్తే కరెంటు ఇవ్వలేకపోతున్నాము, పరిశ్రమలకు ఇవ్వలేకపోతున్నాము, కోత పెడుతున్నాము, ఈ హౌస్‌లో రెండు సెకండ్సు కరెంటు ఆఫ్ అయితే మీరు అందరు మమ్ములను ఎగతాళి చేస్తారు,గేలిపట్టిస్తారు, రాష్ట్రంలో చాలా గ్రామాల్లో మనం పవర్ ఇవ్వలేకపోతున్నాము. దీనిని మాత్రం మనం పట్టించుకోలేకపోతున్నాము. ఇండస్ట్రీస్‌కు ఫోరు కాస్టు చేసుకున్నాము. ముందుకు పోయే పరిస్థితిలో లేము, మీరు చెప్పిన మాటలు వినివుంటే. అనుకొన్న పవర్ మనం ఉత్పత్తి చేసే వాళ్లం కాదు, ఎన్‌టిపిసి తేవడానికి నేను కృషి చేశాను. ఏక్కడైతే ఒక పవర్ స్టేషన్ పెడితే రీజన్ మొత్తానికి ఇస్తారు, అంటే 3,4 రాష్ట్రాలకు వర్తింప చేస్తారు. అవి అన్నీ కూడా ఒక్క రాష్ట్రానికి ఇవ్వలేదు. మనకు ఉండే లైసన్సు ఇచ్చి నేను కేంద్రంతో పోరాడి ఈ ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్రానికి

పెట్టినప్పుడు పూర్తిగా డెడికేటెడ్ యూనిట్‌గా పెట్టాలని నేను ఫైట్ చేశాను. దానివల్ల వెయ్యి మెగావాట్లు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చింది కాని అది రాకపోయివుంటే ఈరోజు ఏమి అయి వుండే వాళ్లమో మనకు తెలియని పరిస్థితి..........

( డా. ఎం .వి. మైసూరారెడ్డి నుండి అంతరాయం)

ఏమి కాదు, నీకు ఏమి నష్టం లేదు, నీవు గమ్మున పడుకోగల్గుతావు, కాని అంత ఓపిక మాకు లేదు, కాని రాష్ట్రం కోసం పనిచేస్తున్నాము. కాబట్టి దూరదృష్టితో ఆలోచించి, ఈ రోజు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అంటే మంచి పనులకు అడ్డంపడ్డారు, నేను చేశాను కాబట్టి ఈ రోజు ముందుకు పోగల్గాము. మీ మాదిరిగా అభివృద్ధిని ప్రతి రోజు అడ్డుకుంటూవుంటే ఆ అభివృద్ధిని అడ్డుకున్నప్పుడు నేను భయపడి వుంటే ఒక్క కార్యక్రమం అయ్యేది కాదు. ధైర్యంగా ముందుకు పోయాము, హైటెక్ సిటీ, ఐఎస్‌పి లేకపోతే పవర్ స్టేషన్లు ఏ కార్యక్రమమైనా చేయగలిగాము కాబట్టే ముందుకు పోయాము. పోయినసారి అసెంబ్లీ ఎన్నికల మునుపు ఈ కాంగ్రేస్ పార్టీ ఊరూరాపోయి చెప్పారు. మీ మాటలు నమ్మలేదు, మీ మీద విశ్వసనీయత లేదు, మిమ్ములను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. మీరు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అందుకనే ప్రజలు మిమ్ములను నమ్మరు విశ్వసించరని మీకు తెలియచేసుకుంటున్నాను. 1995 ముందు గత చరిత్రను ఆ రోజు చూస్తే పూర్తిగా పవర్ సెక్టారే కాకుండా రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి మీరు ఎప్పుడు ఏమన్నా చేశారు అంటే దేనికోసం చేశారో ప్రజలు ఆలోచించే పరిస్థితి వచ్చింది. రైతులకు కాని, విద్యార్థులకు కాని గ్రామీణ ప్రాంతాలలో కాని కరెంటు సరఫరా లేదు అంతా ఇబ్బంది పడినారు. ఆరోజు ప్రతి ఒక్కరికి తెలుసు, చేలు ఎండిపోవడం, పంటలు పెట్టుకొని నష్టపోవడం పూర్తిగా నష్టపోయిన పరిస్థితి. ఈరోజు ధైర్యంగా చెప్పగల్గుతాము కరెంటు ఇచ్చి కొంతవరకైనా అందరిని కాపాడిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. చేతులు ఊపవద్దు, కాళ్లు లేపవచ్చు కాని ప్రజలను అడిగితే వాళ్లే చెబుతారు. మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. వాస్తవాలను ఎవ్వరు వక్రీకరించలేరు, ఇది మీరు గుర్తు పెట్టకోవలసిన అవసరం వుంది. ఇది రికార్డు, రికార్డును ఎవరు చెరపలేరు, చరిత్రను ఎవ్వరం మర్చిపోలేము. ఈ రోజు మన అసెంబ్లీలో చర్చలో చాలా విషయాలు బయటకు వచ్చాయి. మీరు అనుకుంటున్నారు గట్టిగా మాట్లాడి దబాయిస్తే చరిత్ర మారిపోతుందని, చరిత్ర ఎప్పుడు మారిపోదు. 1995-96లో 6163 మెగావాట్సు ఉత్పత్తి వుంటే ఈ 7 సంవత్సరాలలో అదనంగా 3929 మెగావాట్సు ఉత్పత్తి చేశాము. భారతదేశంలో మహారాష్ట్ర తరువాత హైయెస్టు పవర్ ఉత్పత్తి చేశాము అంటే అది ఆంధ్రప్రదేశ్‌లోనే. 7 సంవత్సరాలలో నాలుగు వేల మెగావాట్సు ఉత్పత్తి చేసింది ఒక్క ఆంధ్ర రాష్ట్రం తప్ప ఎక్కడ లేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. రిఫార్మ్స్ వల్ల లాభం అర్థం చేసుకోవలసిన అవసరం ఏమిటో, 1545 సబ్ స్టేషన్లు ను 2327కు పెంచాము, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సుఫార్మర్స్ అయితే లక్షా 32 వేల నుంచి రెండు లక్షల 32 వేలకు పెంచాము, అదే విధంగా ట్రాన్సిమిషన్, డిస్ట్రిబ్యూషన్ పైన ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయల చొప్పన సుమారు 4300 కోట్ల రూపాయలు మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టాము. ఇదేకాకుండా 5 సంవత్సరాలలో 7,200 కోట్ల రూపాయాలు ఖర్చుపెట్టాము. కనక్షన్సు మీరు చూస్తే 87 లక్షల నుంచి కోటి 44 లక్షల వరకు పెంచాము, ఇవి అన్నీ మీరు చూస్తే పర్‌క్యాపిటా భారతదేశంలో మహారాష్ట్ర తరువాత హైయెస్టు ఉత్పత్తి 510 మెగావాట్సు మనం వాడుతున్నాము. ఈ 7 సంవత్సరాలలో 17,500 కోట్ల రూపాయలు సబ్సిడీగా ఎలక్ట్రిసిటీ బోర్డ్సుకు ఇచ్చాము. ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ మెరుగైనా సేవలు ఇవ్వడంకోసం ముందుకు పోతున్నాము. మీకు అసూయ వుంది, బాధ వుంది ఇవి అన్నీ జరిగితే రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్ములను పూర్తిగా మర్చిపోతారు కాబట్టి బురద మా మీద చల్లాలని అనుకుంటున్నారు., మీరే బురదలో కూరుకుపోయి తిరిగి మా మీద బురద చల్లాలని అనుకుంటున్నారు ఇది జరగదు. కాంగ్రేస్ ఎంఎల్‌ఏలు మీరు ఆత్మ విమర్శ చేసుకోండి, ఆత్మవిమర్శ చేసుకొని మీరు ఏ విధంగా పనులు చేస్తున్నారో, దేని పైన విమర్శిస్తున్నారో ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మీ ఆత్మ సాక్షిగా మీరు మాట్లాడితే నాకు ఏమి అబ్జక్షన్ లేదు, మీరు ఆలోచించుకోవలసిందిగా మరొకసారి కాంగ్రేస్‌పార్టీ శాసన సభ్యులందరిని కోరుతున్నాను.

మ.3.30

మీరు కోర్టులకు వెళ్లారు, పేపర్లలోకి ఎక్కారు. అదేవిధంగా రెగ్యులేటరీ కమిషన్‌కు ఇస్తానంటే ఇవ్వనీయకుండా చేయడం కోసం స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడి ఏవిధంగానైనా ఇవ్వనీయకుండా స్టాల్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. మీరు మరొకటి ఆలోచించుకోవాలి. ఈనాడు ఆంధ్రరాష్ట్రం ఒకటి లేదు, వేరే రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ప్రక్కన కర్ణాటక, మద్రాసు, మహారాష్ట్ర ఉన్నాయి. వారు ఏవిధంగా ఇవ్వగలరో, ఎన్ని ఇచ్చారో, ఏ రేటుకు ఇచ్చారో ఇవన్నీ కూడా ఒకసారి ఆలోచించుకోవాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అవ్వండి. మీరు లీడర్, మిగిలినవారికి ఆదర్శప్రాయంగా ఉండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: సబ్జక్ట్‌కే వస్తున్నాను. రఘువీరారెడ్డిగారూ, ఎందుకు రిఫామ్స్ తేవాలి, ఎందుకు రిఫామ్స్‌గురించి మాట్లాడుతున్నాము అనేది డిస్కస్ చేస్తున్నాము. సబ్జక్ట్‌కే వస్తున్నాను. రిఫామ్స్‌గురించి మాట్లాడుతున్నాము కాబట్టి అన్నీ నేర్చుకోవలసిన అవసరం ఉన్నది. అధ్యక్షా, ఈరోజు కొన్ని ప్రాజెక్ట్స్ కంపేర్‌చేశాము. ఇంతకుముందు కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ అన్ని ప్రాజెక్ట్‌లను ఒకటిగానే కంపేర్ చేశారు. ఏ ప్రాజెక్ట్‌కు అయినా 30 సంవత్సరాల జెస్టేషన్ పీరియడ్ ఉంటుంది. సింహాద్రిగురించి ముందే చెప్పాను. 25,000 మెగావాట్స్ సామర్ధ్యం వారికి ఉన్నది. ఈనాడు భారతదేశంలోనే ఎన్.టి.పి.సి. సింహాద్రి సమర్ధవంతంగా పవర్‌ను జనరేట్ చేశారు, ఎక్స్‌పర్టైజ్ ఉపయోగించుకున్నారు. ఇంట్రస్ట్ రేటు తక్కువకు తెచ్చి చాలా శ్రద్ధతో సమర్ధవంతంగా ప్లాంట్ నడుపుతూ ముందుకుపోయారు కాబట్టే తక్కువ కాస్ట్‌తో ఇవ్వగలుగుతున్నారు. ఈనాడు మిగిలిన ప్రాజెక్ట్స్ ఎక్కువ కాస్ట్ అవుతున్నాయి. ఎప్పుడైనా ఒక ప్రాజెక్ట్‌ను మనం కంపేర్ చేసేప్పుడు ప్రైవేట్ టు ప్రైవేట్ కంపేర్ చేయాలి, సిమిలర్ కండిషన్స్‌లో కంపేర్ చేయాలి. ఈనాడు ప్రతి సంస్థను చూసి సి.ఎ.గాని, రెగ్యులేటరీ కమిషన్‌గాని ఎనలైజ్ చేస్తున్నారు. సింహాద్రి ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైమ్‌లో యూనిట్‌కు రూ.1.66 పైసలు పడుతుంది. అదేవిధంగా ఆర్.టి.పి.పి.-2 అయితే రూ.1.78 పైసలు పడుతుంది. బి.పి.ఎల్. రూ.1.97 పైసలు పడుతుంది. అదేమాదిరిగా చత్తీస్‌ఘడ్‌లోని కోర్బా చూస్తే రూ.2.09 పైసలు పడుతోంది. సేమ్ ఇదే పవర్, ఇదే థర్మల్‌తో వారికి అంత కాస్ట్ పడుతోంది. మీకు ఆ కంపారిజన్ అవసరం లేదు. మహారాష్ట్రలోని 1000 మెగావాట్స్ ప్రాజెక్ట్ భ గవతికి రూ.2.95 పైసలు పడుతోంది. కర్ణాటకలోని మంగుళూరువద్ద 1050 మెగావాట్ల ప్రాజెక్ట్ ఉన్నది. వారికి రూ.3.08 పైసలు పడుతోంది. తమిళనాడులోని వీడియోకాన్‌వారి ప్రాజెక్ట్‌వద్ద రూ.2.35 పైసలు పడుతోంది. అన్ని రాష్ట్రాల్లో ఏవిధంగా చూసినా ఎక్కువ కాస్ట్ అవుతున్నాయి. ఈనాడు గౌతమిగాని, ఎన్.సి.సి.గాని, వేమగిరిగాని, కోనసీమగాని 99 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ ఉన్నది. ఒక్క వేరియబుల్ కాస్ట్ మాత్రం అప్పుడప్పుడు మారుతోంది. అదేవిధంగా జి.వి.కె.వారి జేగురుపాడు చూస్తే 96 పైసలే పడుతోంది. 3 పైసలు తగ్గించామని మీకు తెలియచేస్తున్నాను. మనం గ్యాస్‌కు వెళ్లాము. మిగిలిన వారంతా నాఫ్తాలోనే ఉన్నారు. జి.ఎమ్.ఆర్. వాసవి మద్రాస్‌లో ఉన్నది. రూ.5.06 పైసలు ఇప్పటికీ వారు పే చేస్తున్నారు. వేరే రాష్ట్రాల్లో రూ.4 పైన ఉన్నది. తన్నీరుబావి అయితే రూ.5.46 పైసలు పే చేస్తున్నారు. స్మిత్ జనరేషన్, కో జనరేషన్ అయితే రూ.5.49 పైసలు పే చేస్తున్నారు. ఇదే ఎన్ .టి.పి.సి. కేరళలో అయితే రూ.4 పైన ఉండి ఆ యూనిట్‌ను క్లోజ్ చేసి వారు ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అక్కడా నాఫ్తాకు పోయారు. కోయంకుళంలో ఎన్.టి.పి.సి. పెట్టారు. రూ.4.79 పైసలు అక్కడ ఛార్జ్ చేస్తున్నారు. ఇవన్నీ వాస్తవాలు. ఈ ప్రాజెక్ట్‌లన్నీ ఒకొక్క చోట ఒకొక్క విధంగా ఉన్నాయి. ఆవిధంగా ఇవన్నీ పనిచేస్తున్నాయి.

ఇంతకుముందు నేను చెప్పినట్లుగా మనం గడచిన 3, 4 సంవత్సరాలుగా పెంచగలిగినంత పవర్ ఎవరూ పెంచలేకపోయారనేది నేను మీకు తెలియచేస్తున్నాను. 2003 నుండి రాబోయే 5, 6 సంవత్సరాలకు మనకు 5,251 మెగావాట్ల విద్యుత్ అదనంగా అవసరమౌతుందని సి.ఇ.ఎ. ఎనలైజ్ చేసి చెప్పింది. ఈనాడు ఒక ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేస్తే పూర్తికావటానికి 3, 4 సంవత్సరాలుపడుతోంది. 1995లో షార్ట్ జేస్టేషన్ ప్రారంభించాము. 1994లో బి.పి.ఎల్. స్టార్ట్ చేశాము. ఇప్పటికి కూడా కొంతవరకు మాత్రమే అయ్యింది. బి.పి.ఎల్. వారు రూ.237 కోట్లు, కోనసీమ రూ.182 కోట్లు, వేమగిరి రూ.125 కోట్లు, గౌతమి

రూ.102 కోట్లు, జి.వి.కె. ఎక్స్‌టెన్షన్ రూ.55 కోట్లు ఖర్చుపెట్టారు. లేటు అయినదానివల్ల వీరికి కూడా ఫైనాన్షియల్ క్లోజర్ వచ్చే పరిస్థితి లేదు. ఈనాడు అన్ని రాష్ట్రాలకంటే పవర్ యుటిలిటీలో మనవి బాగా పనిచేస్తున్నాయి. ఈరోజు క్రిసిల్ ఆరు నెలలకు ఒకసారి ఎనలైజ్ చేస్తున్నారు. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా ఎనలైజ్ చేయించి రేటింగ్ ఇచ్చి వారికి ఏవిధంగా ఆర్థికసహాయం చేయాలో చేసే పరిస్థితికి వచ్చారు. ఆవిధంగా మనం మొదటి స్థానంలో ఉన్నాము కాబట్టే వేరే ఫైనాన్షియర్స్ కొంతమంది ఆలోచిస్తున్నారుగాని, చాలా రాష్ట్రాలకు డబ్బులు కూడా ఇచ్చే పరిస్థితి లేదని నేను మీకు తెలియచేస్తున్నాను. అందుకని ఇంతకుముందే నేను మీకు చెప్పాను. ఈనాడు బి.ఎస్.సి.యొక్క ఆంధ్ర పవర్ అయితే ఫిక్స్‌డ్ కాస్ట్, వేరియబుల్ కాస్ట్ రెండూ కలుపుకుని రూ.1.75 పైసలు అవుతోంది. గౌతమి రూపాయి 75.7 పైసలు, వేమగిరి రూపాయి 77.33 పైసలు, కోనసీమ రూపాయి 78.32 పైసలు, జి.వి.కె. రూపాయి 73.40 పైసలు, స్పెక్ట్రమ్ రూపాయి 73.40 పైసలు అవుతోంది. జి.వి.కె. ఇండస్ట్రీస్ ఒకటవ యూనిట్ చూస్తే రూ.2.15 పైసలు, స్పెక్ట్రమ్ రూ.2.04 పైసలు, ఇటీవల లాంకో కొండపల్లి చూస్తే రెండు రూపాయల 26.72 పైసలు అవుతోంది. ఆ విషయం గురించి మీలో ఒక్కరు మాట్లాడరు. మీ పార్టీలో చేరారు కాబట్టి, మీరు మూసిపెట్టుకోవాలి కాబట్టి ఆవిధంగా చేస్తున్నారు. మా పార్టీని మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడండి, ఏమైనా చేయండి. లాస్ట్‌లో మాట్లాడారుగాని ఇంతవరకూ మాట్లాడలేదంటే మీ ఉద్దేశ్యమేమని నేను అడుగుతున్నాను. ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను. అడగండి, మీరే తేల్చుకోండి. మీరిద్దరూ తేల్చుకోండి, సరిపోతుంది. అవన్నీ నేను చెప్పక్కర్లేదు. ఎవరెవరు ఏవిధంగా మాట్లాడినా మీరు తేల్చుకుంటే సరిపోతుంది.

అధ్యక్షా, ఈరోజు చాలా యూనిట్స్‌కు సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి కాంపిటెంట్ అథారిటి. ఈవెన్ రాజశేఖరరెడ్డిగారు పెట్టిన ప్రాజెక్ట్స్ కూడా వారే క్లియర్ చేశారని అనుకుంటున్నాను. దేశంలో టెక్నికల్ శాంక్షన్ ఇచ్చే కాంపిటెంట్ అథారిటి సి.ఇ.ఎ. 27 ప్రాజెక్ట్స్ వారు క్లియర్ చేశారు. అన్నీ ఏవిధంగా క్లియర్ చేశారో, ఏవిధంగా ఫైనలైజ్ చేశారో మీరే చూసుకోవచ్చు. అన్నింటిలో లోయస్ట్ కాస్ట్‌కు వచ్చిన ప్రాజెక్ట్స్ ఆంధ్రరాష్ట్రానికి రావటం మనకు గర్వకారణం. ప్రభుత్వం డిటర్మిన్డ్‌గా ఉన్నది, చాలా స్పష్టంగా ఉన్నాము. చాలా స్పష్టంగా మెస్సేజ్ ఇచ్చాము కాబట్టే చాలావరకు తగ్గించారు తప్ప ఇంకొకటి కాదని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇక్కడ కొన్ని పాయింట్స్ చెప్పాలి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మీరు భోజనం చేసి వచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీకు కూడా బయట అరేంజ్ చేశాము. ఈనాడు కోల్ వాషింగ్ ఏవైతే పెట్టామో అవన్నీ మనం పెట్టామని మాట్లాడారు, ప్రైవేటువారికి ఇచ్చామని మాట్లాడారు. ఇందులో వాస్తవం లేదు. ఈ వాషింగ్ అరేంజ్‌మెంట్స్ అంతా మహానంది కోల్‌ఫీల్డ్స్‌వారికి ఇచ్చాము. వారే వాష్ చేపిస్తారు, వారు వాష్ చేయించిన తరువాత కోల్ మనకు ఇస్తారు. ఆవిధంగా దీంట్లో మనకు ఏ మాత్రం సంబంధంలేదని తెలియచేసుకుంటున్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా ఈవిధంగా మాట్లాడటం కరెక్ట్ కాదని తెలియచేస్తున్నాను.
మ. 3.40

అదేమాదిరిగాకొంతమంది కొన్ని విషయాలు మాట్లాడారు. మరికొంతమంది స్పెక్ట్రమ్ గురించి మాట్లాడారు. స్పెక్ట్రమ్‌కు ప్రమోటర్స్ డబ్బులు పెడుతున్నారు. ప్రమోటర్స్ డబ్బులు పెట్టడమే కాకుండా ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా డబ్బులు ఇస్తున్నారు. మేజర్‌గా IDBI ఇచ్చారు. మీరు డబ్బు ఇచ్చారు కాబట్టి ఏమైనా అవకతవకలుంటే యాక్షన్ తీసుకొమ్మని నేను వారికి స్పష్టంగా చెప్పాను. అందుకే వాళ్లు ఇద్దరు, ముగ్గురు డైరెక్టర్లను పెట్టారు. ఈ ఇష్యూను CBCID కి రెఫర్ చేశాము. వారు ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇచ్చిన తరువాత చర్యలుంటాయి తప్ప ఎవ్వరినీ వదిలే సమస్యే లేదు. ఇక గ్యాస్ ప్రాజెక్ట్స్ గురించి మాట్లాడారు. మొత్తం దేశంలో మన కంటే తక్కువగా ఎక్కడా లేదు. ఆ డీటెయిల్స్ కావాలంటే సభ్యులందరికీ ఇస్తాను.

ఈవిధంగా మొత్తం ప్రాజెక్ట్స్ చూసినప్పుడు మన కంటే ఎక్కడా మెరుగైనపరిస్థితి లేదు. ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అసూయతోనే మీరు బురద చల్లే కార్యక్రమం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టులు రాకూడదని, ఇక్కడ కరెంట్ లేకపోతే ఆందోళన చేయించి ప్రజలను రెచ్చగొట్టాలన్న దురుద్దేశంతోదనే మీరు ఈ హౌస్‌లోనూ, బయటా, రెగులేటరీ కమీషన్ ముందు రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఈ ప్రాజెక్టులు క్లియర్ కాకూడదనే దురుద్దేశం తప్ప మరొకటి కాదు. రేపు కేంద్రంలో ఈ బిల్లు వస్తే 20, 30 సంవత్సరాల్లో మన రాష్ట్రం ఎంత కావాలంటే అంత ఉత్పత్తి చేసి ఎక్కడికైనా పంపించగల స్థితికి చేరుకుంటుంది. అలా వచ్చినట్లయితే చాలా సంతోషించదగ్గ విషయం. కాని అది త్వరలో వచ్చే పరిస్థితి లేదు. అంతవరకు వెయిట్ చేయాలంటే PPA లు చేసుకుంటే తప్ప డబ్బులు రావు. డబ్బులు ఇచ్చే వారు కూడా ఉండరు. ఈ కరెంట్ విషయంలో గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో కష్టాలు పడి ఎన్నో రకాలుగా మేనేజ్ చేసుకుంటూ రాగలిగాము. ఈ సంవత్సరం వర్షాలు బాగా వుంటే కోత విధించే పరిస్థితి వచ్చేది కాదు. ఇన్ని ఇబ్బందులు వచ్చేవి కావు. కాబట్టి ఇప్పటికైనా సహకరించండి. కనీసం సహకరించకపోయినా సరే. బురదలో కూరుకుపోయిన మీరు మీ బురదను మాకు అంటించడానికి మాత్రం ప్రయత్నించవద్దని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ప్రసంగంతో మాకు నిజంగా కనువిప్పు కలిగింది. We really got enlightened Mr.Chief Minister....అధ్యక్షా, ఆయనగారు అంటారూ... గవర్నమెంటుకు, ప్రయివేటుకు కంపేర్ చేయవద్దట. ప్రయివేట్‌కు, ప్రయివేట్‌కే కంపేర్ చేయాలట. అసలు reforms యొక్క నిర్వచనాన్నే పూర్తిగా మార్చేశారు అధ్యక్షా, ఈయన. reform is totally about compititiveness. రిఫార్మ్స్ వల్ల అల్టిమేట్‌గా ధరలు తగ్గే కార్యక్రమం వుండాలి. ఇంకా మేలైన సర్వీసెస్ రావలసివుంది. కాని ఈ విధంగా కంపేర్ చేయడంలో మీకు బుద్ధి లేదంటున్నారు. గవర్నమెంటుకు, గవర్నమెంటుకు కంపేర్ చేయండి లేదా ప్రయివేట్‌కు ప్రయివేట్‌కు కంపేర్ చేయండి. కాని గవర్నమెంట్‌కు, ప్రయివేట్‌కు కంపేర్ చేయకూడదంటున్నారు. గవర్నమెంటు పూర్తిగా inefficient అని, పనికిరానిదని పర్ యూనిట్ కాస్ట్ ఎక్కువగా వుందని, ప్రయివేటైజ్ చేస్తే తగ్గిపోతుందని ఇదే సభలో ఐదారు సంవత్సరాల క్రితం తమరే చెప్పారు కదండీ. మరి ఇప్పుడు రేట్లు తగ్గించారా? అప్పట్లో లాభాల్లో వున్న Electricity Board కు మీరు సబ్సిడీలు పెంచుతున్నారా, లేక తగ్గిస్తున్నారా? ఈ రోజున సబ్సిడీలు మూడు వేలకోట్లకు చేరుకున్నాయే? చాలా గొప్పగా వుంది. అన్నీ అసత్యాలూ, సత్యదూరాలూ చెపుతారు. 1994లో BPLకు ఇచ్చినప్పుడు డాలర్ రేటు రు.31 వుంది.ఆ డాలర్ రేటు ఇప్పుడు రు.48కి పెరిగింది కాబట్టి పెంచడం జరిగింది తప్ప వేరే కారణం లేదు అంటున్నారు. 1994లో BPLతో అగ్రిమెంటు చేసుకున్నప్పుడు foreign exchange component 15.56 శాతం మాత్రమే వుంది. తమరి దయ వల్లే అది ఏకంగా 35 శాతం పెరిగి 15.56 శాతం నుండి 38 శాతానికి చేరింది. ఆవిధంగా పెంచిన ఘనకీర్తి ఎవరిదండీ? అలా ఎందుకు పెంచారు? ఆ విషయాన్ని చెప్పగలరా? మీరు ఇంకా చాలా చెప్పారు. మేము చేసిన అభివృద్ధి వల్లనే ఈరోజున రాష్ట్రం బ్రహ్మాండగా వుంది. విపరీతంగా అభివృద్ధిపథంలోకి పోతున్నది అన్నారు. అందుకే వేలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారి ఉసురు తగలకుండా పోదు. వారి భార్యాబిడ్డలు ఎన్నో రకాల ఇబ్బందుల్లో వున్న సంగతి దేశమంతా తెలుసు. అయినా పిల్లి కళ్లుమూసుకొని పాలు తాగుతూ ఎవరూ చూడలేదనుకున్నట్లు మేము చూడము అంటున్నారు. రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు వీటిని మీరు పట్టించుకోకుండా ఈ రోజున పవర్ సప్లయ్ బ్రహ్మాండంగా వుందంటున్నారు. ఇదే అసెంబ్లీలో మీరు ఈ వైపున వుండి ఆ రోజు కాంగ్రెస్ పార్టీ రోజుకు 13 గంటలపాటు పవర్ సప్లయ్ ఇస్తున్నా 13 గంటలు సరిపోదు 18 గంటలు ఇవ్వాలని అడిగిన మాట మరచిపోయారా? ఎవరిని నమ్మిస్తారండీ? దబాయింపు సెక్షన్ మాట్లాడుతున్నారు తప్ప నిజంగా రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనే మీకు లేదు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. APGPCL, BPL, Spectrum, Kondapalli ఇవన్నీ ఒకే మూసలో వున్నాయి కాబట్టి, వీటన్నిటికి సంబంధించి equipment supplies,mechanical supplies, electrical supplies కాని, fuel కాని ఒకటే కాబట్టి వాటికి సంబంధించి yearwise కంపారిటివ్ స్టేట్‌మెంట్ ఇవ్వండి. ఎందుకు ఏదేదో చెబుతారు? తమిల్‌నాడులో డీజిల్ బేస్‌డ్ పవర్ ఫెసిలిటీకి అక్కడ ఐదు రూపాయలట. ఇక్కడ రెండున్నర లేక మూడు రూపాయలు మాత్రమే ఇస్తున్నారట. ఇది చాలా గొప్ప అట. ఎక్కడయినా కంపేర్ చేయాలనుకున్నప్పుడు సిమిలారిటీ వుండాలి. గవర్నమెంటు కంటే ప్రయివేటు ఉత్పత్తి సామర్థ్యం మేలుగా వుందా లేదా అని

కంపేర్ చేయాలి. గవర్నమెంటు యుటిలిటీ, ప్రయివేట్ యుటిలిటీ రెండూ ఒకేసారి ప్రొడక్షన్ స్టార్ట్ చేసినప్పుడు గవర్నమెంటు యుటిలిటీ కంటే ప్రయివేట్ యుటిలిటీ పర్ యూనిట్ కాస్ట్ ఎందుకు పెరిగిందో కనీసం ఇప్పటికైనా కారణాలు తెలుసుకొని తప్పులను సరిచేస్తారా? ప్రతి సంవత్సరం కొన్ని వందల కోట్ల రూపాయలు అధికంగా పే చేయడంలో మతలబు ఏమిటి? వందల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ప్రయివేట్ పవర్ జనరేషన్ ఫెసిలిటీస్‌కు ఎందుకు పే చేస్తున్నారు? వీటికి సంబంధించి ఒక కంపారిటివ్ స్టేట్‌మెంట్ ఇవ్వండి. నిన్న గాక మొన్న ప్రారంభించిన NTPC, సింహాద్రి కంటే BPL తక్కువ ధరకు ప్రొడ్యూస్ చేయాలి. ఎందుకంటే సింహాద్రికి కోల్ సీ రూట్ ద్వారా ఇంపోర్ట్ చేసుకోవాలి కాబట్టి దాని ఉత్పత్తి వ్యయం ఎక్కువవుతుంది. కాని BPLకు నేరుగా కోల్ సప్లయ్ అవుతుంది కాబట్టి దీని ఉత్పత్తి వ్యయం తక్కువ అవుతుంది కాబట్టి దీని యొక్క పర్ యూనిట్ కాస్ట్ తక్కువగా వుండాలి. నిన్న గాక మొన్న రాయచూర్‌థర్మల్ యూనిట్‌ను సోనియాగాంధీ గారు రెండువారాల క్రితం ఇనాగురేట్ చేశారు. దానితో కంపేర్ చేయండి.

అధ్యక్షా, అవన్నీ వద్దు. ఒక్క NTPC, సింహాద్రి 54 కంటే పైసల చొప్పున యూనిట్ కాస్ట్ ఎక్కువ అవుతున్నది కాబట్టి BPL ప్రొడ్యూస్ చేసే దాదాపు 3,600 మిలియన్ యూనిట్ల ద్వారా కనీసం 196 కోట్ల రూపాయలు అదనంగా ఎందుకు పే చేయాలనుకుంటున్నారు? ఇందులో మతలబు ఏమిటి? ఈ విషయం మాకు చెప్పకపోయినా కనీసం ప్రజలకైనా చెబుతారా?
మ. 3.50

ఇందులో మతలబు ఏమిటి? మాకైతే చెప్పకండి గాని కనీసం రాష్ట్ర ప్రజలకైనా చెప్పవలసిన అవసరం వుంది కదా. మేము ఏమీ చెప్పం, ఏమీ పట్టించుకోం, మాకు ఐదు సంవత్సరాల కోసం ప్రజలు అధికారం ఇచ్చారు, మా ఇష్టం వచ్చినట్లు పరిపాలిస్తాం, మా ఇష్టం వచ్చినట్లు రేట్లు పే చేస్తామంటే సరే అల్టిమేట్‌గా ఆ ప్రజలే మీకు జవాబు చెబుతారు. స్పెసిఫిక్‌గా ఎందుకు ఈ రెండింటికి జవాబు చెప్పరు? ఈరోజు అధికంగా కరెంటును ఉత్పత్తి చేసుకోవలసిన అవసరం లేదు. మీరే చెబుతున్నారు, గడిచిన ఏడు సంవత్సరాలుగా నాలుగువేల మెగావాట్లను అధికంగా ఉత్పత్తి చేసుకున్నామని. ఈరోజు ఈ నాలుగు పిపిఏ లను ఆపుతారా? బిపిఎల్‌కు సంబంధించిన పిపిఏ ను రీనెగోష్యేట్ చేస్తారా? లేదా? సెంట్రల్ యాక్ట్ వచ్చేంత వరకు మనకు వెంటనే పవర్ జనరేషన్ అవసరం లేదు కాబట్టి జివికె, స్పెక్ట్రమ్ పిపిఏ లను ఎన్‌రాన్ విషయంలో చేసిన విధంగా వ్యవహరిస్తారా? లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఏవైతే పవర్ ప్రాజెక్టులున్నాయో వాటికి సంబంధించి ప్రైవేటు – ప్రైవేటు కు ఎందుకు కంపేర్ చేశామంటే వేరియస్ కన్సిడరేషన్స్ వుంటాయి. ఈరోజు ఎన్‌టిపిసి వుంది. దానికి ఫైనాన్షియల్ వయబిలిటీ వుంది, వాళ్ల దగ్గర డబ్బులు వున్నాయి కాబట్టి ఆటోమేటిక్‌గా ఇచ్చే వారు కూడా తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌కు నిధులు ఇస్తున్నారు. అదేవిధంగా దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సపోర్టు వుంది కాబట్టి ఇతర దేశాల నుంచి కూడా తక్కువ వడ్డీ రేటుతో నిధులు వస్తున్నాయి. తక్కువ ఖర్చుతో పవర్‌ను జనరేట్ చేసే పరిస్థితికి వాళ్లు వచ్చారు. అదే విధంగా కేరళలో వున్న నా ఫ్తా బేస్డ్ వాళ్లు కూడా రూ. 4.70 పైసలకు ఇచ్చే పరిస్థితికి వచ్చారు, అది జరిగింది కూడా . ప్రాజెక్టుకు ప్రాజెక్టుకు కొన్ని తేడాలు వస్తుంటాయి. కొంతమందికి కోల్‌గాని, ఎక్విప్‌మెంటు గాని తక్కువ కాస్ట్‌కు వస్తుంటాయి, కొంతమందికి ఆవిధంగా రావు. . ఆవిధంగా వున్న చోట్ల కంపేర్ చేయమన్నాం తప్ప మరొకటి కాదు. అల్టిమేట్‌గా రీఫార్మ్స్ వల్ల లాభాలు వుంటాయి, తప్పకుండా లాభాలు వుండి తీరుతాయి. ఈరోజు కూడా రీఫార్మ్సకి పోతున్నాం, నూటికి నూరు శాతం థెఫ్ట్, ట్రాన్స్‌మిషన్ లాస్ , టెక్నికల్ లాసెస్‌ను కంట్రోల్ చేయగలిగితే చాలా బెనిఫిట్ వస్తుంది. ఆవిధంగా ఆలోచించి రీఫార్మ్స్‌లో ప్రైవేటు–ప్రైవేటుకు కంపేర్ చేయమని చెప్పడం జరిగింది. భారతదేశంలో ఏఏ యూనిట్స్ వచ్చాయి, సిఇఏ ఏఏ యూనిట్లను ఫైనలైజ్ చేసిందో చెప్పమన్నాం . ఈరోజు కోల్ తోబాటు గ్యాస్ ఆధారంగా వచ్చే పవర్ కూడా రూ. 1.75 పైసల నుంచి రూ. 1.78 పైసలకు మనకు వస్తోంది. అదే విధంగా ఎ.పి. ట్రాన్స్‌కో నుంచి కూడా అదే రేటుకు వస్తోంది. ఈవిధంగా ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం వుంది. ఎ.పి. ట్రాన్స్‌కో క్రింద హైడల్‌తోబాటు థర్మల్ పవర్ కూడా వుంది. ఇంతకు ముందు కర్ణాటక గురించి చెప్పారు. కర్ణాటకలో వున్న ఉన్న యూనిట్

అది గవర్నమెంటు ఆర్గనైజేషన్‌లో వుంది, ప్రైవేటు కాదు. ఒకవేళ మీరు చెప్పిందే వాస్తవం అయితే , వాళ్లు ఎందుకు రేట్లను తగ్గించలేకపోతున్నారో అడిగి తెలుసుకుని మాకు చెప్పండి. అధ్యక్షా, వాళ్లు ఒకే వాదన చేస్తుంటారు. ఆ వాదనేమంటే, వేరే రాష్ట్రాలతో మాకు పని లేదంటారు. అయితే ఎపుడైనా కంపేర్ చేయదలుచుకుంటే, వేరే రాష్ట్రాలతో కంపేర్ చేసి వాళ్లు బ్రహ్మాండంగా చేస్తున్నారు, మీరెందుకు చేయలేకపోతున్నారని అంటారు. కంపేరిజన్ ఎప్పుడూ కూడా యూనిఫార్మ్‌గా వుండాలేగాని మీ ఇష్టం వచ్చినట్లు చేయడంలో ఔచిత్యం లేదని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఎపిజిపిసిఎల్ గురించి చెప్పారు. అది ఒక ప్రైవేటు సంస్థ. ఐదారు మంది ఇండస్ట్రియలిస్టులు కోఆపరేషన్‌తో ఒక యూనియన్‌గా ఏర్పడి, ఆ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసుకుని అందులో ఉత్పత్తి అయ్యే పవర్‌ను వాళ్ల పరిశ్రమల కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి సంబంధించింది హై పిపిఏ కాదు, అసలు పిపిఏ నే కాదు. ఇది ఒక రకంగా క్యాప్టివ్ పవర్ జనరేషన్. అక్కడ గ్యాస్ వుంది కాబట్టి మనకు వీలింగ్ ఛార్జెస్ పే చేసి రాష్ట్ర వ్యాప్తంగా వాళ్ల ఇండస్ట్రీస్‌కు పవర్‌ను వాడుకుంటున్నారు, మిగిలితే అమ్ముకుంటున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః దానికి ఎం. డి. ఎవరు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఎం .డి. కు కూడా కొద్దిగా షేర్స్ వున్నాయి. కాని major shares are with private people. అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారిని అప్పుడప్పుడు చూస్తుంటే నాకు భయమేస్తుంటుంది. ఎంత రెక్‌లెస్‌గా మాట్లాడుతున్నారో చూడండి. హౌస్‌లో మాట్లాడేటపుడు హుందాగా, డిగ్నిటీతో మాట్లాడాలి. ఆయన ఎన్ని మాట్లాడినా గమ్మున కూర్చున్నాం, ఆయన నన్ను తిట్టినా గమ్మున కూర్చున్నాను. ఎంతో క్యాజువల్‌గా కామెంట్ చేయడం, భయపెట్టే విధంగా మాట్లాడడం మంచిది కాదు. హుందాతనం పెంచుకోవాలే గాని ఆవిధంగా ప్రవర్తించరాదు. ప్రతిపక్షంలో వుండే వ్యక్తులు ఎప్పుడూ కూడా బాధ్యతగా వ్యవహరించాలి. లీడర్ ఆఫ్ ది హౌస్‌కు ఎంత రెస్పాన్సిబిలిటీ వుంటుందో లీడర్ ఆఫ్ అపోజిషన్ కు కూడా అంతే రెస్పాన్సిబిలిటీ వుంటుంది. హౌస్‌లో గౌరవం పెంచుకునే విధంగా మాట్లాడాలేగాని ఆవిధంగా మాట్లాడడం భావ్యం కాదు.

అధ్యక్షా, ప్రభుత్వం చాలా స్పష్టంగా వుంది ప్రజల కోసం ఏమైనా సరే చేయడానికి. దూరదృష్టితో ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఈరోజు తాత్కాలికంగా ఈ పిపిఏ లన్నింటినీ క్యాన్సిల్ చేస్తే ఏమీ ఇబ్బంది ఉండదంటే, రేపు ఇబ్బంది వచ్చినపుడు అప్పటికపుడు పవర్ జనరేట్ చేయలేము కదా! ఒక ప్రాజెక్టు అనుకుంటే దాన్ని పూర్తి చేయడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. దీనికి డబ్బులు రావాలి, కన్‌స్ట్రక్షన్ పీరియడ్ వుంటుంది. ఇవన్నీ అయితే తప్ప పవర్ జనరేషన్ వచ్చే అవకాశం లేదు. దయచేసి మీరు కూడా ఒకసారి ఆలోచించండి. అనవసరంగా అడ్డుపడవద్దు. ఈరోజు ఏవైతే పిపిఏ లు చేసుకున్నామో, వాటికంటె చీపెస్ట్ రేట్లు వచ్చే అవకాశం లేదు. అలాంటి ప్రాజెక్టులకు అడ్డుపడి లేనిపోని రాజకీయాలు చేయాలనుకుంటే అది జరిగేది కాదు. దయచేసి ఆలోచన చేసి ప్రభుత్వానికి పూర్తిగా సహకరించవలసిందిగా మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow

**(The House then adjourned at 3.56 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 27th of February, 2003.)**